THE HISTORY OF

# UDAHARANA LITERATURE

(WITH ORIGINAL TEXTS)

BY


VIDYARATNA

NIDADAVOLU VENKATA RAO, M.A.,

*Head of the Department of Telugu,*

University of Madras



శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయము,

విభాగము ....................

విభాగ సంఖ్య ....................



1950

# ఉదాహరణ వాఙ్మయ

రచయిత

విద్యారత్న నిడుదవోలు వేంకటరావు, M.A.,
ప్రధానాంధ్రోపన్యాసకులు.

ప్రాచ్యపరిశోధన సంస్థ
మదరాసు విశ్వవిద్యాలయము.

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయము,
విభాగము ..........
విభాగ సంఖ్య ..........

మదరాసు - 1950.

# PREFACE.

Udaharana is a kind of "Desi" or indigenous poetical composition which is peculiar to the Telugu language. Like many other branches of Desi Literature, it is a much neglected one and very little is known about it, even to modern Scholars. Its importance to the history of Telugu Literature lies in the fact that it represents a stage in the history of the development of literary types in Telugu—when compositions in Sanskrit metres, began to be mixed up with those of the Desi metres. This reminds us of the "Chattana" and "Bendende" tyeps of old Kannada compositions referred to by Nripatunga in his *Kavirajamarga*. Like the latter Bendende, which is said to have consisted of verses in Sanskrit (vritta) metres interspersed with compositions in Desya metres like akkara, gitike, tivadi, etc., Udaharana in Telugu also consists of verses written in Sanskrit metres, interspersed or regularly coming between Kalikas and Utkalikas which are only forms of Desi metre called Ragada. One peculiarity to be noted here is that each verse ends in one of the seven case terminations, and for each of the seven or eight cases including sambodhana, a vritta followed by a Kalika and an Utkalika is composed, eulogising the greatness of a deity or the glory of a victorious king; the closing verse is again a vritta where all the eight cases are to be used—that is the composition must end with a Sārvavibhaktika verse. The Kalikas and Utkalikas, being forms of Ragada, bear 'ādyanta prasa', *i.e.*, rhyme

at the beginning as well as at the end of each verse besides the 'Vadi' in the middle. These are made up of Matra ganas peculiar to Desi versification and are generally set to music. The 'Vadi' and 'Prasa' correspond to the Monai and Yedugai in Tamil prosody and their observance is almost a compulsory feature of the Telugu versification.

These are some of the peculiar features of 'Udaharana' compositions in Telugu and the earliest works that we have got are those written by Saiva poets—Palkuriki Somanatha of the 13th century A.D. and Tripurantaka of the 14th century A.D. Though we meet with some references to Kalikas or Utkalikas in some earlier works like Bharata's *Natyasastra*,[1] or even to a kind of Jayodaharana in Kalidasa's *Raghuvamsa*[2] where Raghu's glory was said to have been sung by the Kinnaras by means of a 'Jayodaharana' and also in *Vikramorvasiya*.[3] But we have no means of knowing definitely the nature of those compositions. When a Udaharana is said to be sung, it is the Saivite poet Palkuriki Somanatha himself that has given us the earliest available Udaharana written in Sanskrit as in Telugu.

It is nearly thirteen years ago, that I published th finest specimen of this literature, known as *Tripuranta kodaharanamu* from a single manuscript copy obtainea from the Tanjore Manuscripts Library, taking into consideration the printed edition of the same work

1. Bharata's *Natya Sastra* Chapter XV.
2. *Raghuvamsa*, 4th Canto 78th Sloka.
3. *Vikramorvasiyam*, 2nd act 15th Sloka.

published by the veteran Oriental Scholar, Sri M. Ramakrishna Kavi, M.A., in 1912. I have not only edited the text, but also appended, notes, and prefixed to it a long introduction in which I have shown, for the first time that this type of literature, is the basis for all subsequent types of literature in Telugu. I have also traced chronologically the origin and development of this important but forgotten branch of literature and brought to the notice of the Telugu scholarly world, that being an original contribution of Telugu to the South Indian vernaculars in general and Sanskrit in particular it demands a study and investigation both from literary and linguistic point of view.

The introduction and the publication was highly appreciated by all the Telugu scholars in general and particulary Sri C. R. Reddy, the then Vice-Chancellor of the Andhra University, who opined that the introduction is a "masterpiece of literary criticism and historical research and it is a grand performance".

The valuable opinion expressed by such an eminent scholar and educationalist in the field of Telugu Letters encouraged me to take up the investigation of this peculiar type of Telugu Literature, and completed it during my term as Junior Lecturer in the Madras University.

Last year I was awarded joint prize for *Tripurantakodaharanamu* by the Government of Madras for best books in Literary Criticism through the Telugu Bhasha Samiti, Madras.

The public recognition of my efforts in bringing out a complete history of Udaharana Literature necessitated

its printing, and I thank the Syndicate of the Madras University for having readily granted me permission to publish the work myself.

I owe a debt of gratitude to Sri B. Madhava Rau Garu, Proprietor of the Ananda Press for promptly undertaking the work for printing. He evinced a keen interest in the publication of the work and completed it in the specified time. I have to acknowledge specially the assistance rendered by (1) Sri Bulusu Venkata Ramanayya Garu the well-known Telugu Pandit of Madras in going through the Sanskrit Texts, by (2) K. Venkata Subba Sastry Garu, Ex-Pandit of the Government Oriental Manuscripts Library, now Pandit in the Ananda Press, for going through the proofs with great patience and scrutiny and (3) by Pandit N. S. Sundareswara Rao for examining the whole with originals in Palm leaf and paper manuscripts.

I cannot close the introduction without paying my respects to one of our greatest living Telugu Scholars Dr. G. V. Sitapati Pantulu Garu, the chief compiler of the *Telugu Encyclopaedia*, for the many valuable suggestions he has given, and for the paternal care he is taking in the advancement of my linguistic and literary studies.

To
My wife
KANTAM

—*Venkata Rao*

# విషయసూచిక


| | | పుట. |
|---|---|---|
| విజ్ఞప్తి | ... | ... |
| అవతారిక | ... | ... |
| ఉదాహరణములు వాని లక్షణము | | ... 1 |
| ఆంధ్రకవితాపరిణామము | ... | ... 3 |
| సంగీతసాహిత్యముల సంబంధము | ... | ... 4 |
| ఛందస్సు | ... | ... 4 |
| వ్యాకరణము | ... | ... 6 |
| ఉదాహరణముల ప్రాముఖ్యము | ... | ... 8 |
| ఉదాహరణములు సాహిత్య సమీక్ష | | ... 9 |
| వ్యాకరణము - విభక్తి ప్రత్యయములు | | ... 13 |
| గ్రంథాదిని శ్రీతోనుండుట | ... | ... 35 |
| మంగళమహా శ్రీ వృత్తము | ... | ... 40 |
| విభక్తిప్రత్యయ విశేషములు | ... | ... 42 |
| తృతీయావిభక్తి - తో, తోడ | ... | ... ,, |
| చతుర్థీవిభక్తి - కై, కొఱకు | ... | ... 43 |
| విభక్త్యాభాస సంప్రదాయము | ... | ... 47 |
| సంస్కృతోదాహరణములు వాని లక్షణములు | | ... 53 |
| సార్వవిభక్తికము | ... | ... 54 |
| అంకితాంకపద్యము | ... | ... 56 |
| కలికోత్కలికల లక్షణములు | ... | ... 57 |
| ఛందస్సు - రగడలు | ... | ... 63 |
| ఉదాహరణ మూలములు | .. | 73-198 |
| పరిశిష్టము | ... | 199-215 |

# విజ్ఞప్తి

ఇప్పటికి పదమూఁడేండ్లక్రిందట నీయుదాహరణ గ్రంథములలో కాలక్రమమునందు ద్వితీయమైన, కవితాప్రకర్షయందద్వితీయమగు రావిపాటి తిప్పన త్రిపురాంతకోదాహరణమును ప్రకటించితిని. దాని మాతృకను తంజాపూరినుండి తెప్పించి క్రీ. శ. 1912 లో విద్వద్వర్యులు మా. రామకృష్ణకవిగారు ప్రకటించిన గ్రంథమును తోడుచేసికొని, విపులపీఠికావివరణాదులతో వెలయించితిని. ఆపీఠికలో ఉదాహరణ శాఖయనునది వాఙ్మయమున నొక ప్రత్యేక విశిష్టతగల శాఖయని సోపపత్తికముగ నిరూపించితిని.

ఈ గ్రంథప్రకటనమునకు కీర్తిశేషులు గిడుగు రామమూర్తి పంతులుగారెంతయో నన్ను ప్రశంసించి, అచ్చటచ్చట సవరణలను సూచించిరి. పండితప్రభాకరులు ప్రభాకరశాస్త్రులవారీగ్రంథమునందుగల సహజాభిమానముచే, గ్రంథప్రకటనము గొనియాడుచు పాఠభేదములను దెల్పిరి. స్వామి శివశంకరులు 'ప్రతిభ'లో నీగ్రంథము సమీక్షించి గ్రంథవ్యాప్తికిఁ దోడ్పడిరి. పలువురు ప్రసిద్ధపండితులు పత్రికాధిపతులు గ్రంథప్రకటనమును సంభావించిరి. ప్రకటనమైన తోడనే, ఆంధ్రవిశ్వవిద్యాలయము వారు భాషాప్రవీణ ప్రిలిమినరీ పరీక్షకొకసారియు, మదరాసు విశ్వవిద్యాలయము వారు క్రీ. శ. 1944 నుండి 1950 వఱకు నాఱేండ్లును దీనిని విద్వాను పరీక్షకు పఠనీయ గ్రంథముగ జేసి నాకృతజ్ఞతకుఁ బాత్రులైరి. నేటికిని నీయుభయవిశ్వవిద్యాలయములయందు నిది భాషాప్రవీణ శాస్త్రోపాధ్యాయ పరీక్షలకుఁ బఠనీయ గ్రంథముగనున్నది.

క్రీ. శ. 1947 లో దీనిని పునర్ముద్రణము గావించితిని. విశ్వఖ్యాతవిమర్శకాగ్రేసరులు, విశ్వకళాపరిషదధ్యక్షులు శ్రీకట్టమంచి రామలింగారెడ్డిగారీద్వితీయముద్రణమును మిక్కిలి శ్లాఘించి, యిందలి పీఠిక అత్యుత్తమవిమర్శన శ్రేణికిఁ జెందినదిగా తమయమూల్యాభిప్రాయము దెలిపిరి.

మదరాసు విశ్వ విద్యాలయమున తెనుఁగు భాషా శాఖలో నేను సహాయాంధ్రోపన్యాసకుఁడనుగా నియమితుఁడ నైననాటనుండి తగిన యవకాశములభించుటచే, నీవాఙ్మయ పరిశోధనకూడ నిర్ణీత కార్యక్రమమున చేర్చుకొని ఆమూలాగ్రముగ విషయములను సేకరించి దీనిని సంపూర్ణముగ రచియించి విశ్వవిద్యాలయము వారికి పంపుకొంటిని.

పైని వివరించినరీతిని పరీక్షలకు పఠనీయగ్రంథమగుటయేగాక భాషావాఙ్మయ పరిశోధకులు, పండితులు నీ గ్రంథమూలముననే నీయుదాహరణ శాఖావిశిష్టత నెఱుఁగఁగల్గిరి. మఱియు నీగ్రంథప్రకటనమువలననే, యధునాతన కవులలో నగ్రగణ్యులీగ్రంథప్రాశస్త్యము నెఱిఁగి యుదాహరణములను రచించిరి. కాబట్టి త్వరలో సమగ్రముగు నీశాఖావాఙ్మయమంతయు ముద్రింపవలసిన యవశ్యకత యేర్పడినది.

ఇంతలో క్రిందటి యేడు, మద్రాసు రాష్ట్రీయ ప్రభుత్వము వారు, తెనుఁగు భాషలోని యుత్తమ గ్రంథములకేర్పాటుచేసిన బహుమతులలో, విమర్శన గ్రంథశాఖలో నుత్తమ గ్రంథములుగా నెంచఁబడిన రెండింటిలో త్రిపురాంతకోదాహరణము నొకటి. ఆ శాఖలో దీనికి తెనుఁగుభాషా సమితివారిద్వారమున బహుమతి లభించినది.

ఇంతచిన్న గ్రంథమునకిట్టి గొప్పవ్యాప్తి, విశిష్టత గలిగిన కారణముగా, దీనిని నేను ముద్రించుటకు మద్రాసు విశ్వ విద్యాలయమువారి ననుజ్ఞ వేడితిని. అడిగినదే తడవుగా నాకనుజ్ఞయొసఁగిన మదరాసు విశ్వవిద్యాలయ కార్యనిర్వాహక వర్గమువారికి నేనెంతయుఁ గృతజ్ఞుఁడను.

ఈగ్రంథము నేను వ్రాసినదానికన్న, దీనిముద్రణ ప్రకటనలకు హేతుభూతులైన, ఆనందముద్రాక్షరశాలాధ్యక్షులు శ్రీ బి. మాధవ రావుగారి కీర్తియే చిరస్థాయియై యాంధ్రవిద్వల్లోకమున వెలయఁగలదు. ఈగ్రంథమునింత శీఘ్రకాలములో నింతచక్కఁగ ముద్రించి,

యందించినందులకు ఆనందముద్రణాలయాధిపతులకు పదివందల వందనములు.

గ్రంథము ముద్రిత మగుచున్నప్పుడు సంస్కృతభాగము నంతను సరిచూచిన సుప్రసిద్ధాలంకారికులు, సంస్కృతాంధ్రపండితులు నగు శ్రీ బులుసు వేంకటరమణయ్యగారికి నానమస్కారములు. ప్రూఫులను దిద్దుటయందు మిగుల శ్రద్ధవహించి, మిక్కిలియోపికతో నింత శుద్ధముగా నీగ్రంథము వెలువడుటకు కారణభూతులైన ఆనంద ముద్రాక్షరశాలాపండితులు శ్రీ కే. వెంకటసుబ్బాశాస్త్రిగారికి నాధన్యవాదములు.

మూలతాళపత్రమాతృకలతోడను, వ్రాతప్రతుల తోడను నీగ్రంథమునామూలాగ్రముగ సరిచూచి పరిశీలించిన చిరంజీవి శివసుందరేశ్వరరావునకు నాయాశీస్సులు.

గ్రంథరచనారంభమునుండియు నమూల్యమైన సలహాల నొసగుచు, నిరంతరము నాశ్రేయస్సునాకాంక్షించు నాంధ్రవిద్వదగ్రేసరులు నాంధ్రవిజ్ఞానసర్వస్వ ప్రధానగ్రాహకులునగు డాక్టరు శ్రీ గిడుగు సీతాపతి పంతులుగారికి నాహృదయపూర్వక నమస్సులు.

ఎంత జాగ్రతగఁ జూచినను అనివార్యముగనచ్చు తప్పులచ్చటచ్చటఁ బడినవానిని క్షమించి దిద్దుకొన పాఠక మహాశయులు ప్రార్థితులు.

ఇతి శివమ్.

ఇట్లు విధేయుఁడు:

స్వాతంత్ర్య దినము
15—8—50
చెన్నపురి.

నిడుదవోలు - వేంకటరావు, ఎమ్. ఏ.,
మదరాసు విశ్వవిద్యాలయాంధ్ర భాషాశాఖాధ్యక్షుఁడు.

# అవతారిక

ఉదాహరణ గ్రంథములు తెలుఁగుసాహిత్యమున నొక ప్రతే
శాఖగా పరిగణింపఁదగినవి - తెలుఁగుసాహితీరీతులును కవితా
నలును పుట్టుకచేత, తెలుఁగుభాషవలె, దాక్షిణాత్య సంప్రదా
మునకు సంబంధించినవి. సాంస్కృతికముగు నార్యభాషాసన్నిహి
సంబంధము వలన, నా సంప్రదాయములను మేళవించుకొని వెం
జెందినవి. తెలుఁగున పదపద్యకవితలలో, పదకవిత దాక్షిణాత్య సం
దాయమునకు, పద్యకవిత యార్య సంప్రదాయమునకుఁ జెందిన
వీనినే దేశియనియు, మార్గమనియు ప్రాచీనులు వ్యవహరించి
కావున నైసర్గికముగ నాయాదేశముల నుత్పన్నమైన కవిత
యనియు, నట్టి దేశి కవిత యార్య సంస్కారమును పొందినది మా
మనియుఁ జెప్పవచ్చును.

తెలుఁగుసాహిత్యములో, మహాకావ్యములు, పురాణము
చంపువులు, ప్రబంధములు, మార్గకవితలనియు, ద్విపదలు, యక్షగా
ములు, శతకములు, ఉదాహరణములు, దండకములు దేశికవితలని
చెప్పనొప్పును. ఈ రెండు పథకములయందు రచనలు వేయేండ్ల ను
యవిచ్ఛిన్నముగ సాగుచున్నవి. తెలుఁగున నొక కాలమున నుత్త
సాహితీశ్రేణికి పద్యరచనయొక్కటియే చెందినది యను అభిప్రాయ
ప్రబలమగుటచేత పదకవితలయందాదరణ సన్నగిల్లినది. అయిన
దేశీయమగుట చేతను, ప్రజాసామాన్యమంతయు దానినే యా
రించువారగుటచేతను, చరిత్రకెక్కకపోయినను నెంతయో యభివృ
గాంచినది. దీనికి మతసంప్రదాయములు తోడుపడినవి. ఆర్షేయమ
వైదికమతసంప్రదాయకముగు మార్గకవితయే రాజాదరణముగాం
నది. అవైదికముగు శైవమతసంప్రదాయములు ప్రజాదరణ
గాంచినవి - ప్రాచీనకాలమున నా సంప్రదాయములకు మతదృ
సాహిత్యదృష్టి ప్రధానమైనది. మఱియు నేటి చారిత్రకదృ

ృగ్యమనియే చెప్పనగును. కాలక్రమముననాయాదృష్టి పథకములు
తైనవి.

నవీనకాలమున, చారిత్రకదృష్టియు సాహిత్య సామరస్య
ృష్టియు ప్రధానములైనవి. కాబట్టి తెలుఁగున విలసిల్లిన నాయాశాఖల
రిత్రమును సమగ్రముగను, సప్రమాణముగను శాస్త్రీయముగను
లిసికొనవలసినయవశ్యకత యేర్పడినది. కాని యట్టిప్రయత్నములు
క్రమముగా నీవఱకు జరిగినట్లు కానరాదు. ఒక్క శతక వాఙ్మయ
ాఖకుమాత్రమట్టి చరిత్రకలదు. నేఁడుదాహరణశాఖకు నట్టి క్రమ
రిత్రమును సమకూర్చితిని. ఇంకను తక్కినశాఖలను గూర్చి నెంతయేని
ిశ్రమజరుగవలసియున్నది. ఇంకనిట్టి శాఖలలోఁ జేయఁదగినపరి
మను దెలుపుచున్నాఁడను.

తెలుఁగున ప్రధానమైనది కావ్యప్రబంధశాఖ. ఏశాఖయం
ను నీశాఖయందుఁబుట్టినన్నియుత్తమగ్రంథములు పుట్టియుండలేదు.
లో నెన్నింటినిగూర్చియో విశేషము తెలుఁగఁదగియున్నవి.

## పద్యకవితలు

వ్యప్రబంధశాఖ :— సాహిత్యము - చరిత్ర

పురాణ మహాకావ్యములు - కేవల కావ్యములు - ప్రబంధములు - ఇతిహాసములు - పురాణములు - మహాత్మ్యములు - వీని చరిత్ర - చంపూపథకము - సాహిత్యరీతులు. ప్రబంధవాఙ్మయము శృంగారప్రబంధములు - చారిత్రకప్రబంధములు - ప్రబంధ పరిమాణము - తెలుఁగుభాషలోగల ప్రత్యేకత.

కశాఖ :— ఈశాఖయందు పరిశీలన జరిగినది - శతకకవులచరిత్ర దీని ఫలితము.

పదశాఖ :— తెలుఁగున ప్రత్యేక విశిష్టత గల యీశాఖాచరిత్రమును నేను చేయుచున్నాఁడను. ఇది ప్రబంధశాఖవలె, మిక్కిలి విలువగలది.

**యక్షగానములు** :— మధురకవితలో నగ్రస్థానమునువహించి నాటకములకు మూలములగు నీయక్షగానములఁ గూర్చిన పర్యాప్తమైన పరిశీలన లేదు - ఇది ముఖ్యముగ జరుగఁదగినది.

**ఉదాహరణములు** :—ఈచరిత్రము నిపుడు పూర్తియైనది.

**దండకములు** :—ఇదియును నపరిశీలితము - ఇందు భక్తి, శృంగార, చారిత్రకవిభాగములు గలవు.

## పదకవితలు

**గేయకృతులు** :—ఇవి సంగీతశాస్త్రమునకేగాక సాహిత్యశాస్త్రమునకు సంబంధించినవి. స్వరప్రధానమగు సంగీతమునకును వర్ణప్రధానమగు సాహిత్యమునకు నైక్యతఁగూర్చిన తెలుఁగు భాషలో నా రెండింటి పరస్పర సంబధము విడదీయుట కంటె యజ్ఞత వేఱొకటిలేదు - ఇవియును సారస్వతమున నుత్తమ శ్రేణిలోఁ జేరఁదగినవి యే - ఇది యతి విస్తృతమైనశాఖ - 1. వచనములు - 2. పదములు - 3. సంకీర్తనలు -

**సుసంస్కృతములు**—వీనిలో పదములు తాళ్లపాక, క్షేత్రయ, యాగంటి సారంగపాణి పదములు -

**అసంస్కృతములు**—స్త్రీల పాటలు - తందానతాన పదములు, పురాణ కథారూపమున పదములు, ఏల, జోల, సువ్వాలపాటలు.

**వచనకావ్యశాఖ** :—ఆంధ్రగద్య వాఙ్మయ చరిత్రయనుపేర నీ విషయమై కొంత పరిశోధన ప్రారంభమై యొక సంపుటము వెలువడినది.

**శాస్త్రీయగ్రంథములు** :—గణిత, వైద్య, వేదాంత, జ్యోతిషములు - వ్యాకరణచ్ఛందోఽలంకారగ్రంథములు - నిఘంటువులు.

పై శాఖలన్నియు ప్రాచీనకాలమునుండి నేటివఱకు ననఁగా నవీన వాఙ్మయము ప్రవర్ధిల్లినదాక వర్తిల్లుచున్నవి. కాబట్టి నవీన వాఙ్మయశాఖ లిందు చేర్పఁబడలేదు.

పై శాఖలలోని గ్రంథసముదాయము చాలవఱకు ముద్రితము గాలేదు. ముద్రితమైన గ్రంథములలో, శాస్త్రీయ పద్ధతిని సమ్యక్పరిష్కృతములైన గ్రంథములు చాలతక్కువగనున్నది. వానిలోనైన చారిత్రకపరిణామము, సాహితీపరిణామము నెఱుంగుటకు వీలైనరచనలు విశేషముగ లేవు. ఈ కారణముచేత మనకు సర్వాంగ సంపన్నమైన యాంధ్రవాఙ్మయ స్వరూపమును సంపూర్ణముగ గోచరింపఁజేయు సాధనసంపత్తి సమకూడకున్నది. ఆంధ్రవాఙ్మయస్వరూపము సమూలాగ్రముగ నెఱుంగుటకు 'ఆంధ్ర గ్రంథసూచికాసర్వస్వము' అను గ్రంథ మత్యావశ్యకము. దీనినే యాంగ్లేయభాషలో Bibliography లేక Catalogus Catalogorum అని యందురు. సంస్కృతమునకిట్టియుద్గ్రంథము నాఫ్రేటు (Aufret) అను శార్మణ్య (జర్మను) విద్వాంసుఁడరువదియేండ్ల క్రిందట ప్రకటించినాఁడు. దానినే తిరిగి సంస్కరించి మదరాసు విశ్వవిద్యాలయమువారు ప్రకటించుచున్నారు.

అట్లే దేశభాషలన్నింటికి సందుముఖ్యముగ తెనుఁగునకు నిట్టి సూచికాగ్రంథములుండుట[1] యత్యవసరము. ఇట్టి గ్రంథము లేని కారణముననే 'ఉదాహరణము' అను ప్రత్యేక వాఙ్మయశాఖయొకటి యున్నట్లుగా పండితులకేని తెలియరాలేదు. ఏ వాఙ్మయ చరిత్రమునందును నుదాహరింపఁబడియుండలేదు. కావున నీవాఙ్మయ చరిత్రమును నొక్కచోట కూర్చిన. సాహితీ వేత్తలకు, చరిత్రకారులకు నుపాదేయము మందునని యీగ్రంథమును రచియించి ప్రకటింప సాహసించితిని.

---

1. తెనుఁగుభాషలో నిట్టి గ్రంథమును క్రీ. శ. 1926 లో, ఆంధ్రవాఙ్మయ సూచిక అను పేర కీర్తిశేషులు కళాప్రపూర్ణులు, దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుగారు ప్రకటించియున్నారు. అదియుపయోగకరమైనదే కాని యీనాఁడు, అనేక సంఖ్యాకముగా లభించిన నూతన గ్రంథసామగ్రితోఁగూడ, నా గ్రంథము పూర్తిగ సంస్కరించి పునర్ముద్రణము చేయఁదగినది. అందులకు ఆంధ్రపత్రికాధ్యక్షులే పత్రిలో పూనుకొందురుగాత !

# ఉదాహరణములు - వానిలక్షణము

ఉదాహరణమనఁగా భాషయందుగల సప్తవిధ విభక్తులు సంబోధన విభక్తిని నుదాహరించు లఘుకృతి.

ఇందులో వృత్తములు, కళికలు - ఉత్కళికలు - సార్వవిభక్తిక పద్యము కవికృతి నామాంకిత పద్యములు నుండును.

వృత్తములలో చంపకోత్పల మాలికలును, శార్దూల మత్తేభములును నుపయుక్తము లగును.

కళిక యనఁగా-మాత్రాచ్ఛందస్సునకు సంబంధించిన రఘటాలేక రగడ భేదము - 8 పాదములు.

ఉత్కళిక యనఁగా కళికలో సగము భాగము - అర్థకళిక.

ఇదియంతయు సంబోధనయందు దప్ప తక్కిన వానియందు ననఁగా 8 పాదములయందును నొకే సమాసముగా నుండవలెను.

సార్వవిభక్తికము - ఒక్క పద్యముననే నన్నివిభక్తులునుండుట. ఇది సాధారణముగ శార్దూల వృత్తముతో నుండును.

కవికృతి నామాంకిత పద్యము - దీనియందుదాహరణము రచించిన కవిపేరు, కృతిపేరు నుండును.

ఉదాహరణములయందు విభక్తి ప్రత్యయము లన్నియు నుదాహృతములు కానక్కఱలేదు. ఆ ప్రత్యయము వృత్తములయందు నొక్కచోటను సాధారణముగ నాలవ పాదమునందు భాసింపవలెను. కళికయందు ప్రతి పాదాంతమునను భాసింపవలెను. ఉత్కళికయందు నాఱు పాదములయందు భాసింపనక్కఱలేదు. చివఱి రెండింటియందు కన్పట్టవలెను. ఒక్క చతుర్థియందు మాత్రము ప్రతి పాదాంతమునను 'కై' అను ప్రత్యయము, విభక్తి కాకపోయి

నను భాసింపవలెను. ఇది విభక్తివలె తోపింపఁజేయును గాని, కేవ
విభక్తి కాకపోవుటచే విభక్త్యాభాసమైనది.

ఉదాహరణములలో నియతముగా పై వృత్తములు తక్క
పద్యజాతు లేవియు నుపయుక్తములు కావు.

రగడలలో త్ర్యస్ర, చతురస్ర, మిశ్ర జాతులు ప్రకటితమ
లగును త్ర్యస్ర (త్రిస్ర) సరియగు రూపము - కాని సంగీతశాస్త్రమ
నిట్లే వాడుక,

త్ర్యస్రము - మూఁడక్షరముల లఘుకాలము. చతురస్రము -
నాలుగక్షరముల లఘుకాలము. మిశ్రము - ఏడక్షరముల లఘు
కాలము. ఇవి, త్రిపుట, జంపె, రూపక తాళములతో పాడవలెను.

ఉదాహరణములు, సంస్కృత భాషలో నతిప్రాచీనకాలమ
నుండి యున్నట్లు మనకుఁ దెలియుచున్నది. ఋగ్వేదమున కుంతాప
సూక్తమున నిట్టివిగలవు. లౌకిక సంస్కృతమున కవికుల గురుఁడు
కాళిదాసు కాలమున నున్నట్లు, రఘువంశమునుండి,[1] విక్రమోర్వ
శీయమునుండి[2] తెలియుచున్నది. కాని యాకాలమునివి యేరూపము
ననున్నవో తెలిసికొనుటకు మన కేయాధారము లేదు. భరతుని
నాట్య శాస్త్రమున కళికోత్కళికలు ప్రపంచింపఁ బడియుండుటచేత
నట్టి కేవల మాత్రాచ్ఛందస్సులుగల రచనలే యందుండి యుండునని

౧. రఘువంశము—"జయోదాహరణంబాహ్వోర్గాపయామాస కిన్నరాన్"
—4 సర్గ. 78 శ్లోకము.

౨. విక్రమోర్వశీయము - ద్వితీయాంకము ౧౫ శ్లో.
'పత్రే నివేశిత ముదాహరణం ప్రియాయాః'

3. 1. పాల్కురికి సోమనాథకృత సంస్కృత బసవోదాహరణము—
ముద్రితము.

2. చిక్కదేవరా యోదాహరణము - అముద్రితము.

3. శివోదాహరణము. 4. సిద్ధరాముని యుదాహరణము అముద్రితము.

యూహింపనగును. నేఁడు మనకు లభించిన మూఁడు సంస్కృతో దాహరణములును నాంధ్రోదాహరణ లక్షణ లక్షితములై యున్నవి.

కావున నుదాహరణములు, మార్గ దేశికవితా భేదముచే రెండు తెఱఁగులుగా నేర్పడిన పథకములలో, తెలుఁగున దేశికవితా శాఖలో ప్రత్యేక విశిష్టతగలవిగా నెన్ననగును.

సంస్కృత భాషలోనే లేనప్పుడు, తక్కిన దేశభాషలయందివి లేకుండుట యాశ్చర్యము కాదు. తెలుఁగునకన్న ముందుగా పెక్కు సాహితీరీతుల వెలయించిన కన్నడ వాఙ్మయమున నిట్టి యుదాహరణములు లేవు. అఱవమునం దంతకంటె లేవు. ఇది యొక్కటియే, దక్షిణహిందూ దేశమున నాంధ్ర సారస్వత విశిష్టత తెలుపఁగలదు.

ఈయుదాహరణములు భాషావాఙ్మయ చరిత్రల కెట్లు తోడ్పడునో వివరించెదను.

## ఆంధ్రకవితా పరిణామము

## (Evolution of Telugu Poetry)

ఆంధ్రకవితా పరిణామమును దెలిసికొనుట కుదాహరణములు సాధనములు. తెలుఁగు కవిత యేకపదమై, ద్విపదమై, త్రిపదమై, చతుష్పదమై పరిణతిఁ జెందినట్లు కానవచ్చుచున్నది. ఏకపదములగు పాటలును, ద్విపదములగు ప్రబంధములును, త్రిపదాది సంయుక్తములై సంపూర్ణగాన యోగ్యములగు యక్షగానములును, లక్షణ చతుష్పాద వృత్తకవితా సమన్వితములగు భారతాది గ్రంథములును వాఙ్మయ వీథిని ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థఘట్టములు. ఉదాహరణము లీతృతీయ ఘట్టమునఁ జేరినవి. ఇవి కేవలము ఏకపదములుగాక, ద్విపదాదులవలె నొకే ఛందస్సు ననుసరింపక, యక్షకవితయందలి యేదేనొక ఛందోవిశేషము ననుసరించును. యక్షగానములవలె గాన యోగ్యములైన పదములను హెచ్చుగాఁ గలిగియుండకపోయినను లయ, తాళసమన్వితములగు పదములతోఁ గూడిన వృత్తములు గలిగియుండును. కావున నివి ద్విపదకవితకును, యక్షగాన కవితకును మాధ్యమికములని నిశ్చయింపవచ్చును.

## సంగీత సాహిత్యముల సంబంధము

## (Relation between Music & Poetry)

సహజమాధుర్యప్రధానమగు నాంధ్రభాష సంగీతమునకను వగునట్లితర భాషలు కాఁజాలవు. ఆంధ్రభాషయందుఁ బద, పద్య కవితలలో పదము సంగీతమును, పద్యము సాహిత్యమును దెలుపును. ఆంధ్రకవితావిషయమునఁ బ్రయుక్తములగు మార్గదేశి పదములు సంగీతశాస్త్రమునుండి సాహిత్యమునఁ బ్రసక్తములైనవి. భరతాచార్యుని నాట్యశాస్త్రముననే మార్గదేశిభేదములు ప్రపంచితములైనవి. ఉదాహరణములలో నియతములగు రగడలు తాళాంగ ప్రధానములు.

తాళాంగమున త్ర్యశ్ర, చతురశ్ర మిశ్రజాతులు ప్రకటితములగుచుండును. ఉదాహరణములోని రగడల నాయా తాళములతోడ గానముచేయవలెనని మనయాంధ్రలాక్షణికులు నిర్దేశించియున్నారు. హరగతియను రగడకు నాటతాళమును, హయప్రచారము, తురగవల్గనము, విజయమంగళము నను వీనికి రూపకతాళమును, మధురగతికేకతాళమును, ద్విరదగతి, విజయభద్రలనువానికి జంపెతాళమును, హరిణగతి, వృషభగతులకు త్రిపుటతాళమును ఛందోగ్రంథములందు నియతములైయున్నవి. అనఁగా నీ రగడ లాయాతాళముల ననుసంధింపఁబడవలెనని లాక్షణికులమతమని తెలియుచున్నది. మఱియు నవ్యక్తమధురమగు గానమునకు సువ్యక్తమధురమగు తెలుఁగుకవితకు నుదాహరణములే కుదిరికఁ గూర్చినవి.

## ఛందస్సు

## (Prosody)

ఉదాహరణములలో వృత్తములు మార్గకవితానుసరణములు. రగడలు దేశికవితానుసరణములు. ఉదాహరణములలో నుపయుక్తములగు చంపకోత్పలములు, మత్తేభ శార్దూలములు నక్షరగణప్రధానమగు సంస్కృతచ్ఛందస్సునుండి జనించినవి. రగడలు

మాత్రాగణనిబద్ధములై దేశికవితకు నాధారమగు నాంధ్రచ్ఛందస్సు నుండి పుట్టినవి. ఈ ఛందస్సమ్మేళనము తొలుత గ్రంథరూపమున నాంధ్రవాఙ్మయమునం దుదాహరణములయందే కానవచ్చుచున్నది. మఱియు నీవిషయము సంస్కృతాంధ్రచ్ఛందస్సుల పౌర్వాపర్యనిర్ణయ మునకుఁ గూడఁ దోడ్పడఁగలదు. చంపకోత్పలములు సంస్కృతమున నున్నను వానికి సంస్కృతమునఁ బ్రచారము లేదు. రగడకు 'రఘట' మనియు, సీసమునకు 'శీర్షక' మనియు సంస్కృత నామములు కలవు. కాని సంస్కృతమున రఘటకును, శీర్షకమునకును ప్రచారమే లేదు. ఇట్లే ద్విపదలక్షణము సంస్కృతమున నున్నను తెలుఁగుననే ద్విపదకుఁ బ్రచారము మెండు. సంస్కృతమున లేదు. రగడ, సీసము, ద్విపద మున్నగు ఛందస్సులు దేశికవితకు సంబంధించినవి. ఏజాతి వారికైన జాతీయ వాఙ్మయముతొలుత పదరూపముగనుండఁగ, దానినుండియే ఛందస్సు లావిర్భవించుచుండును. ద్రావిడభాషలలో, నందు ముఖ్యముగఁ గర్ణాటాంధ్రభాషలలో సంస్కృత భాషాసంస్కారమును, సంసర్గమును హెచ్చుగానుండుటచే ద్రావిడభాషాసహజములగు ఛందస్సులే సంస్కృతములై భారతీయ వాఙ్మయమునఁ బ్రపంచింపఁ బడెనని ఛందశ్శాస్త్రవిమర్శకులు కొందఱు తలంచుచున్నారు. వారి తలఁపులకు నేఁడు తావులేకపోలేదు. నేఁడు సంస్కృతభాషయందు ద్రావిడ భాషలనుండి తీసికొనిన పదములు పెక్కువ్యవహారముననుండి సంస్కృతముగాఁ బరిగణింపఁబడుచున్నవి[1]. ఆ విధముగానే ద్రావిడ భాషలలోని ఛందస్సులుకొన్ని సంస్కృతమునఁ జేరి సంస్కృతము లయ్యెననుటయు సమంజసముగఁ గన్పట్టుచున్నది. దక్షిణాపథమున నార్యనాగరకతావిజ్ఞానములు వ్యాపింపకపూర్వము తద్విలక్షణమగు ప్రత్యేక దాక్షిణాత్య విజ్ఞానమును, నాగరకతయును బెంపొందినట్లు చరిత్రవలన మనకుఁ దెలియుచున్నది. పై విషయములఁ బట్టి దేశి భాషాసహజములగు ఛందస్సులంగూర్చి మన మెంతయేని పరిశ్రమ

1. ఇట్టి పదముల పట్టికకు కిట్టెలు దొరగారి 'కర్ణాటాంగ్లభాషానిఘంటువు' భూమికను జూడఁదగు.

భాగమునఁగాని, యాకాలమున మనకు లభ్యములైన శాసనములలోఁగాని యీ ప్రత్యయములు కన్పట్టవు.* ప్రాచీన వ్యాకరణములలో నాంధ్రభాషలోఁ బద్యరూపమున వెలసిన తొలివ్యాకరణమగు నాంధ్రభాషా భూషణమున 'కొఱకు' ప్రత్యయము లేదు. నన్నయభారతమున 'కై' ఉపయోగింపఁబడినను నది 'కు+అయి' అని విభజింపఁబడినది. ఆ ప్రత్యయము ప్రయుక్తమైనపుడెల్ల స్వరయతియేగాని, వ్యంజనయతి లేకుండుటచే నన్నయకాలమున నీ ప్రత్యయము వాడుకలో లేదని చెప్పనొప్పును. కేవలము 'అయి' అను ప్రత్యయమే 'కొఱకు' అనునర్థమునఁ బ్రాచీనకాలమున వాడుకలో నుండెను. ముందు పేర్కొనిన బసవోదాహరణమునను, త్రిపురాంతకోదాహరణమునను చతుర్థీవిభక్తి రూపము 'కునై' అని కలదు. ఇది షష్ఠీవిభక్తి ప్రత్యయమగు 'కున్' అనుదానికి చతుర్థీవిభక్తి ప్రత్యయము 'అయి' చేర్చుటవలన నేర్పడినది. ఇట్టి ప్రత్యయరూప నిష్పత్తి క్రమము మనమెఱింగినచో వ్యాకరణములోఁ జెప్పఁబడిన చతుర్థికి షష్ఠియే నిలుచునను సూత్రార్థమును సులభముగ గ్రహింపఁగలము. ఆంధ్రవిభక్తి ప్రత్యయముల చరిత్రము మన మీవిధముగఁ బరిశీలించిన భాషాతత్త్వశాస్త్ర మెంతయేని యభివృద్ధినందఁగలదు.

విభక్తి ప్రత్యయముల వాడుక నియతముగా నుదాహరణములనున్నను, నాంధ్రప్రబంధములయందును, యక్షగాన, శతకాదులందును విభక్తి నియమము కానవచ్చుచున్నది. ఇది యావాఙ్మయములపైని ఉదాహరణ వాఙ్మయ ప్రభావలక్షణమేయని నిరూపింప

---

* ఆచార్య చిలుకూరి నారాయణరాయ విరచితము 'ఆంధ్రభాషా చరిత్రము' ద్వితీయభాగము.

1. విభక్తి ప్రకరణము. పుట. 1060.

2. పదునొకండవ శతాబ్దమునాఁటి తెనుఁగుభాష. పుట. 1388.

3. ఆంధ్రశబ్ద చింతామణి - అజన్త పరిచ్ఛేదము. పుట. 1622.

పై యాకరములవలన 'కై, కొఱకు' 'చతుర్థ్యాః స్తః' అని సూత్రింపఁబడిన ఆంధ్రశబ్ద చింతామణి నన్నయకృతమనుట చెల్లదుకదా!

భాగమునఁగాని, యీకాలమున మనకు లభ్యములైన శాసనములలోఁగాని యీ ప్రత్యయములు కన్పట్టవు. ప్రాచీన వ్యాకరణములలో నాంధ్రభాషలోఁ బద్యరూపమున వెలసిన తొలివ్యాకరణమగు నాంధ్రభాషా భూషణమున 'కొఱకు' ప్రత్యయము లేదు. నన్నయభారతమున 'కై' ఉపయోగింపఁబడినను నది 'కు+అయి' అని విభజింపఁబడినది. ఆ ప్రత్యయము ప్రయుక్తమైనపుడెల్ల స్వరయతియేగాని, వ్యంజనయతి లేకుండుటచే నన్నయకాలమున నీ ప్రత్యయము వాడుకలో లేదని చెప్పనొప్పును. కేవలము 'అయి' అను ప్రత్యయమే 'కొఱకు' అనునర్థమునఁ బ్రాచీనకాలమున వాడుకలో నుండెను. ముందు పేర్కొనిన బసవోదాహరణమునను, త్రిపురాంతకోదాహరణమునను చతుర్థీవిభక్తి రూపము 'కునై' అనికలదు. ఇది షష్ఠీవిభక్తి ప్రత్యయమగు 'కున్' అనుదానికి చతుర్థీవిభక్తి ప్రత్యయము 'అయి' చేర్చుటవలన నేర్పడినది. ఇట్టి ప్రత్యయరూపనిష్పత్తి క్రమము మనమెఱింగినచో వ్యాకరణములోఁ జెప్పఁబడిన చతుర్థికి షష్ఠియే నిలుచునను సూత్రార్థమును సులభముగ గ్రహింపఁగలము. ఆంధ్రవిభక్తి ప్రత్యయముల చరిత్రము మన మీవిధముగఁ బరిశీలించిన భాషాతత్త్వశాస్త్ర మెంతయేని యభివృద్ధినందఁగలదు.

విభక్తి ప్రత్యయముల వాడుక నియతముగా నుదాహరణముల నున్నను, నాంధ్రప్రబంధములయందును, యక్షగాన, శతకాదులందును విభక్తి నియమము కానవచ్చుచున్నది. ఇది యావాఙ్మయములపైని ఉదాహరణ వాఙ్మయ ప్రభావలక్షణమేయని నిరూపింప

ర. ఆచార్య చిలుకూరి నారాయణరాయ విరచితము 'ఆంధ్రభాషా చరిత్రము' ద్వితీయభాగము.

1. విభక్తి ప్రకరణము. పుట. 1060.
2. పదునొకండవ శతాబ్దమునాఁటి తెనుఁగుభాష. పుట. 1388.
3. ఆంధ్రశబ్ద చింతామణి - అజన్త పరిచ్ఛేదము. పుట. 1622.

పై యాకరములవలన 'కై, కొఱకు' 'చతుర్థ్యాః స్తః' అని సూత్రింపఁబడిన ఆంధ్రశబ్ద చింతామణి నన్నయకృతమనుట చెల్లదుకదా!

వచ్చును. కొన్ని ప్రాచీనాంధ్ర ప్రబంధములయం దాశ్వాసాంతములు సంబోధనాంతములుగానుండక, యొక యాశ్వాసమే విభక్తితోనంత మొందినఁ దరువాతి యాశ్వాస మావిభక్తితోడనే మొదలిడుట కానవచ్చుచున్నది.

ఇఁక సర్వాంధ్ర ప్రబంధసాధారణములగు షష్ఠ్యంతములు కూడ నీయుదాహరణ లక్షణమేయని చెప్పనొప్పును. ఆంధ్రప్రబంధములలోఁ గృత్యవతరణికతొల్లి సార్వవిభక్తికముగా నుండెడిదనియుఁ, గాలక్రమమున నాపద్ధతిమాఱి, శేషషష్ఠియు, సంబోధనయు నుపయుక్తమై షష్ఠ్యంత సంబోధన విభక్తి రచనము నియతమయ్యె ననియు, నూహింపఁదగియున్నది. యక్షగానములయం దంతములు ద్వితీయా విభక్తితోనుండును. శతకములన్నియు సంబోధనతో నుండుట యందఱెఱింగినదే! పద్యమయములగు ప్రాచీనాంధ్రభాషా శాసనములయందు సంస్తుతులయందు విభక్తులు వెలయుచుండుటచే, స్తుతిపరమగు నుదాహరణముల ప్రాచీనతకు నీవిషయము తోడ్పడుచున్నది.

## ఉదాహరణముల ప్రాముఖ్యము

(General Importance in Literature)

ఆంధ్రవాఙ్మయమునఁ బురాణేతిహాసకావ్యనాటకాదులయందలి లక్షణములన్నియు నంతర్భూతములై యుండుటచే నుదాహరణములా యాగ్రంథములవలనఁ గల్గుప్రయోజనములన్నిటి నొసంగి యానందముఁ జేకూర్చుచున్నవి. భక్తిరస ప్రధానములగు మతములకు, ముఖ్యాంగమగు గానకళకు సంబంధించిన యుదాహరణములు పండ్రెండవ శతాబ్దికిముందే వెలయుచున్నట్లు శైవవాఙ్మయమువలనఁ దెలియుచున్నది.

# ఉదాహరణములు సాహిత్యసమీక్ష

తెలుఁగుకవిత, ఆశు, మధుర చిత్రవిస్తర కవిత్వములని నాలుగు విధములు. వీనికే 'చతుర్విధ కవిత'లనిపేరు. ఈ కవితా విభాగములు క్రీ.శ. 1050. నన్నయకాలమునుండి తెలుఁగున వెలయు చున్నవి. నన్నయ భారతావతారికలో, "మృదుమధుర చిత్రవిస్తర నవరస భావభాసుర కవితారచనా విశారదులైన మహాకవులు" న్నట్లు ఆదిపర్వము (1-8) లో చెప్పియున్నాఁడు. దీనినే శ్రీనాథమహాకవి నైషధములో[1] (1-11) "మృదు మధురచిత్ర విస్తర కవితా విలాస వాగీశ్వరులగు కవీశ్వరులును," అని యనువదించినాఁడు. నన్నయ శ్రీనాథు లిరువురును నాశువునకు 'మృదువు' అనుపేరును వాడి యున్నారు. తక్కినవారు పైరీతినే ఆశు మధుర చిత్రవిస్తరము లని పేర్కొనిరి. అప్పకవి (క్రీ. శ. 1656) నాఁటినుండి యీ సంప్రదా యము మఱుఁగుపడి ఆశు, బంధ, గర్భ, చిత్ర కవిత్వమను మతభేద మేర్పడినది. అయినను చాలమంది కవులును లాక్షణికులును ప్రాచీన సంప్రదాయమునే పాటించిరి.

అష్టభాషల మధురాశు విస్తర చిత్ర
కవితలు చెప్ప సత్కవులు మెచ్చ (6-13)

—వెన్నెలకంటి అన్నయ్య - షోడశకుమారచరిత్ర. 14 వ శతాబ్ది.

ఆశు మధుర చిత్రవిస్తార కవిత్వతత్త్వ కోవిదత్వప్రసక్తి

—పరమయోగివిలాసము - పుట 206 క్రీ. శ. 1540.

ఆశు మధుర చిత్ర విస్తారములు. 1-11

—పింగళి సూరన - కళాపూర్ణోదయము క్రీ. శ. 1560.

ఆశువు, మధురము చిత్రము, విస్తరము నా చతుర్విధకవితలు

గణపవరపు వేంకటకవి - క్రీ. శ. 1676.

చిత్ర విస్తర మధురాశు లీల కవితల్ రచియింపఁగ నేర్చి (2-54)

—శేషము వేంకటకవి తారాశశాంకవిజయము. క్రీ. శ. 1720.

1. నైషధము సర్వంకషవ్యాఖ్యానమున నీ విషయము తెలుపఁబడలేదు.

తెలుఁగు లాక్షణికులలో వార్త్రాకవి రాఘవయ్యయను కవి లక్షణదీపిక'[1] అను గ్రంథములో నీ కవితాస్వరూపములను చక్కఁగా వివరించినాఁడు. ఈతఁడు క్రీ. శ. 1600 ప్రాంతమువాఁడు కాదగును.

"ఆశు మధుర చిత్ర విస్తార కవిత్వంబుల నివి విలసిల్లె, అందు ఆశుకవిత్వంబన్నది :—

ఏకపాద త్రిపాద కఠినప్రాస విషమసమస్యాపూర్తులు వ్యస్తాక్షరీసంఘటిత పద్యంబులును, ఇష్టార్థ దేవతా వరప్రతిపాది నిషేధాక్షర రచనాచమత్కృతియు, అష్టావధానంబులు, ఘటికాశతగ్రంథకల్పనయు, ఆకాశపురాణంబులని తత్కాలోచితాతిత్వరితగతిని రచియింపఁబడునది యాశుకవిత్వంబును,

మధురకవిత్వంబన్నది :—

నాటకాలంకారంబులు, కళికోత్కళికలు, విభక్త్యధి దేవతోదాహరణములు, సప్తతాళనటనలు, నట్టొట్లు, గీతప్రబంధములు, చతుర్భద్రిక అష్టభద్రికలు, బిరుదావళి, నామావళి, భోగావళి, రంగఘోష, జయఘోష, చతురుత్తరసంఘటనలు యక్షగానంబున వెలయు పదంబులు, దరువులు, లీలలు, ధవళంబులు, మంగళహారతులు, శోభనంబులు, ఉయ్యాలజోలలు, జక్కులరేకుపదంబులు, చందమామ సుద్దులు, అష్టకంబులు, ఏకపద, ద్విపద, త్రిపద చతుష్పదషట్పదాష్టపదులు, నివియాదిగానన్నియు లయప్రమాణంబులనొప్పి, మృదుమధుర వచనరచనలఁ బ్రసిద్ధంబైనయవి మధురకవిత్వంబులు.

చిత్రకవిత్వంబన్నది :—

పాదగోపనంబును, పద్యభ్రమకంబును, పాదభ్రమకంబును, నామగోపనంబును. అనులోమ విలోమ గతి పద్యంబులు కందగీత

1. లక్షణదీపిక అముద్రితము మద్రాసు ప్రాచ్యలిఖితపుస్తకశాలలో గలదు. వ్రాతప్రతి-సంఖ్య డి. 1929. ఈ గ్రంథమును క్రీ. శ. 1740 ప్రాంతముల విలసిల్లిన కస్తూరిరంగకవి ఆనంద రంగరాట్ఛందస్సు" అను గ్రంథమున దీని నుదాహరించి యున్నాఁడు. గ్రంథమున నుదాహృతులైన కవులను బట్టి కాలనిర్ణయము చేయంబడినది.

గర్భితవృత్తంబును, కందద్వయ గర్భితమణిగణ నికరంబును, క్రౌంచ పదగర్భిత కందద్వయంబును, ద్విపద, చౌపద లాలి సువ్వాల మంగళ హారతి ధవళంబులు శోభనార్థ చంద్రికాది పదదరువులాది లయ గర్భితసీసంబును, కంకపటహమండూక తురంగ నట భేరీనినాద నాలుక రంపవృత్తంబులును, ఓష్ఠ్య నిరోష్ఠ్య, సంకరజిహ్వా అచలజిహ్వా వృత్తంబులును, రగడ భేదంబులును, తాళగతులును దండక వృత్తంబులును, అష్టదళ, షోడశదళ, ద్వాత్రింశద్దళ పద్మబంధంబులును నవావరణ ద్వాదశావరణ చక్రబంధబులును రథ, నాగ, ద్వినాగ, కులాలచక్ర, ఆందోళికా చ్ఛత్రబంధంబులును గోమూత్రికా, పుష్పమాలికా, పుష్పగుచ్ఛ, మృదంగ డమరు ఖడ్గ త్రిశూల, కంకణ సర్వతోభద్ర, కవికల్పిత కల్పవల్లరి నివి యాదిగాగల్గు బహువిధచమత్కారంబుల చిత్రంబులు రచియించుటంజేసిన నిది చిత్రకవిత్వము.

విస్తర కవిత్వంబన్నది :—

ఇష్టదేవతాప్రార్థనయు, కృతికర్తవంశావళియు, పుర, గిరి, మృగయాయాత్రవనజలనిధి వర్ణన, ద్యూతవినోద, రాయబార, వివాహోత్సవ సురతక్రీడ పుత్రోత్సవ, సూర్యోదయ సూర్యాస్తమయ, చంద్రోదయ చంద్రోపాలంభన విరహవర్ణనలు, షడృతువుల వర్ణనలు, జలక్రీడలు, మధుపాన, దండయాత్ర రణక్రీడ దిగ్విజయంబులు నివియాదిగా గలుగు నష్టాదశవర్ణనలు అలంకారములు, రీతులు, శయ్యలు, వృత్తులు, పాకంబు లుత్ప్రేక్షలు శ్లేషోల్లేఖలు, ధ్వనులు, వ్యంగ్యంబులు నివియాదిగాగలుగు కావ్యలక్షణంబులు గలిగి పంచలక్షణ దశలక్షణంబుల నొప్పి, కథాసరణి వర్తిల్లుటంజేసి యది విస్తర కవిత్వంబన్నది మహాప్రబంధంబు.

ఇట్టి కవిత్వంబు కావ్యలక్షణంబునంజెప్పిన వాక్యపదదోషంబులు, చతుర్వింశతి దోషంబులు పరిహరింపవలయు. దోషంబులు వర్జించి, కవిసమయ సిద్ధప్రయోగంబు లరసి, అభినవకావ్యంబుపక్రమించునతడు భారత భాగవత రామాయణానేక పురాణ ప్రసిద్ధంబులైన యితిహాసంబునంగల కథ విస్తరించుట యిహపరసాధనంబని

మహాకవి శ్రేష్ఠులకభిమతమది కవిత్వరచన సన్మార్గంబు ... (ప్రథమా శ్వాసము)''

ఇక నీవిభాగ మెందుండి గ్రహింపఁబడినదో తెలిసికొనుట యావశ్యకము- సంస్కృతమున నీ విభాగము లేకుండుటచే తెలుఁగువారం దుండి గ్రహింప లేదనుట నిర్వివాదాంశము. కావున నిది సుసంస్కృతమైన దేశిపద్ధతిపైననే విభాగింపఁబడియున్నట్లూహింపనగును. కన్నడ భాషలో నిట్టివిభాగము లేదు-తమిళమున క్రీ.శ.12 వ శతాబ్దమునుండి ప్రసిద్ధిగాంచిన "పాట్టియల్" అను గ్రంథములో ఆశు, మధుర, చిత్తర విస్తరె అని యీవిభాగము తెలుపఁ బడియున్నది. మఱియు నంతకుఁ బూర్వము, అనగా దశమ శతాబ్దికి పూర్వమే విలసిల్లిన యాళ్వారులలో నొకనికి మధురకవినామముండుటచేతను నిది ద్రవిడ లేక తమిళ సాహిత్యమున చిరకాలమునుండి సంప్రదాయసిద్ధముగానున్నది. కన్నడమున 'భిక్షాటన' కావ్యములో క్రీ. శ. (1550 లో) నొక కవి వీనిని పేర్కొనినాఁడు. తెలుఁగున 10 వశతాబ్దికి ప్రచారములోనుండుటచేతను, నంతకుముందు తమిళమున ప్రచారమునుండుటచేతను, నీ విభాగము, కేవలము తమిళమునుండి, తెలుఁగువారు గ్రహించిరనుట కాధారములు లేకపోవుటచే నిది, దాక్షిణాత్య సాహిత్యమునకుఁ బూర్తిగ సంబంధించినదనియు, నిది దేశికవితలలోనే తొలుత వర్ధిల్లినదనియు చెప్పనగును.

పైని యుదాహరించిన భాగము ననుసరించి, ఉదాహరణములు మధుర కవితాశాఖకుఁ జెందిన వనుట స్పష్టము గదా!

మార్గదేశి భేదములచే రెండు విధములుగా నేర్పడిన సంప్రదాయములలో నుదాహరణములు పై విభజనమునుబట్టి దేశిసంప్రదాయమునకు సంబంధించినవిగా నెన్నవగును. మధుర కవితలోఁ జెప్పఁబడిన యక్షగానములకు నీయుదాహరణములే మూలమని చెప్పనొప్పును. ఉదాహరణములలో నియతముగాఁ బ్రయుక్తములగు రగడలు యక్షగానమున కొలది మార్పులతో నుపయుక్తములగును. అప్పకవి యీ విధానము నిట్లు తెలిపినాఁడు:—

యక్షగాన లక్షణము :—

సీ॥ తుదనేడు లఘువులు తొలఁగించి చదివిన
త్రిపుటకు వృషభ గతి పదయుగము
లలిగడపల నొక్కలఘువు మానిన జంపె
మను ద్విపదగతిసమ పదయుగము
గురుతగు రచ్చరేకుఁ దురగ వల్గనా
హ్వాయ మేకతాళి యా మధురగతికి
నంఘ్రి కిర్వదినాలుగట తాళమున మాత్ర
లోలి విశ్రాంతి ప ద్మాలుగింటఁ
గీ॥ దెలియనర్థంబు నర్థ చంద్రికలు వీన
యక్షగానప్రబంధంబు లకుకవచ్చు
రగడ భేదంబు లివి యంద్రు రసఁగవీంద్రు
లవిత నిజసేవకస్తోమ ! యబ్ధిధామ !

(4-ఆ-304)

పైని రగడలు తాళమున కెట్లు సరిపోవునో 'ఛందస్సు-రగడలు' అను శీర్షికక్రిందఁ జూడనగును.

---

# వ్యాకరణము - విభక్తిప్రత్యయములు

ప్రథమాది సప్తవిధవిభక్తుల నుదాహరించుచు నియతములగు నక్షరగణములతోకూడిన యొక వృత్తమును, లేక పద్యమును ననియతములగు మాత్రగణములతో కూడిన యొకపదభేదమునుగూర్చి చెప్పఁబడినవి కావుననే వీనికి యుదాహరణములని పేరు వచ్చినది. ఈ యుదాహరణస్వరూపము, మనకుపలబ్ధములైన కావ్యవాఙ్మయమునకంతకు మూలమని నేఁటికి మనకుపలబ్ధములైన కావ్యములలోని లక్షణములు తెలుపుచున్నవి. కావున తెలుఁగున సాహితీపరిణామమును దెలిసికొనుటకు నీయుదాహరణగ్రంథము లత్యంతోపయుక్తములు.

విభక్తులు కేవలము వ్యాకరణశాస్త్రమునకు సంబంధించినవే యైనను, విభక్తిప్రత్యయముల పరస్పరసంబంధ మాశాస్త్రమువలన నే తెలియదగిన దే యైనను, తెలుఁగున మాత్రము వ్యాకరణశాస్త్రమునకు సాహిత్యమునకు నవినాభావసంబంధముగలుగఁ జేసినవి యుదాహరణ ములు. తెలుఁగు భాషలోని కావ్యరచనాప్రణాళికను గమనించిన మనకీవిషయము స్పష్టముకాఁగలదు. తెలుఁగుకృతులలో ప్రాచీనమున ప్రాయికముగా గద్యపద్యమిశ్రితములగు చంపువులు వెలసినవి. సాహితీపథకమున నుత్తమశ్రేణికిఁ జేరఁదగినగ్రంథము లన్నియు నీ చంపూపద్ధతి నే రచితమగుటచేత, సారస్వతమునవిలసిల్లిన, శతకయక్ష గాన ద్విపదోదాహరణాది రూపముల రచితములైన గ్రంథములను, లక్ష్యలక్షణవివేచనము గావించినపుడు లాక్షణికు లంతగాపాటింపరైరి. కావున కావ్యరచనాపద్ధతినుండియే యుదాహరణములెట్లు, విభక్తి ప్రత్యయవిషయమున, విశిష్టతఁజూపినవియు వివరించెదను.

ఉదాహరణములు సాధారణముగ దైవపరములుగను, క్వాచి త్కముగ మానవపరముగను నుండును. కావ్యములును నంతియే. తెలుఁగున, సాధారణముగ, దైవమునకుఁగాని, రాజునకుఁగాని, గురు వునకుఁగాని యంకితముగానికృతి యుండ నేరదు. కావున యంకిత మునకంగములుగ తెనుఁగుకావ్యములలో కృత్యవతరణికయం దీక్రింది లక్షణములు గలవు :—

1 ఇష్టదైవస్తుతి. 2 కవితాప్రశంస. 3 సుకవిస్తుతి. 4 కుకవి నింద. 5 కృతిపతికీర్తనము. 6 కవిస్వవిషయము. 7 కృతిపతివర్ణన. 8 కవివంశవర్ణన. 9 షష్ఠ్యంతములు. 10 కథాభాగమంతయునాశ్వాస ములుగావిభాగింపఁబడి, ప్రతియాశ్వాసము చివర కృతిపతిప్రస్తావన (సంబోధన) లేక విభక్తిభేదము, 11 కవిగద్య స్వవిషయము. 12 ప్రథమాశ్వాసముగాక, తక్కిన యాశ్వాసప్రారంభములలో నొక సంబోధనము.

పై కృత్యవతరణికలోను, ఆశ్వాసాద్యంతములలోను, ఇష్ట దేవతాస్తుతి, షష్ఠ్యంతములు, కృతిపతివర్ణన, ఆశ్వాసాంత పద్య

రచనయనునవి వ్యాకరణమునకును నందు ముఖ్యముగ విభక్తులకు సంబంధించినవి. ఏలయనఁగా మన తెలుఁగుకృతులలో నంకితములు రెండువిధములు. 1 సంబోధనాంతములు. 2 విభక్త్యంతములు. వీనిలో విభక్త్యంతములు చాలతక్కువ. ప్రాయికముగ సంబోధనాంతములే యెక్కువ. కాని విభక్త్యంతములు మనప్రాచీనసంప్రదాయమును తెలిసికొనుటకు నుపయుక్తమగును. మన కుపలబ్ధములైన ప్రాచీనములైన తెలుఁగుకృతులలో నన్నయరచితమహాభారతము మొదటిది. దానితరువాతి కొలఁదికాలముననే వెలసిన నన్నెచోడ కవికుమార సంభవము రెండవది. తరువాత నెన్నియో కావ్యములు వెలసినవి. వీనిలోఁగొన్ని విశేషలక్షణములు కన్పట్టుచున్నవి. 1 కావ్యము 'శ్రీ'తో ప్రారంభమగుట. 2 కావ్యాదియందు సంస్కృతశ్లోకము. 3 కావ్యాంతమున మంగళమహాశ్రీ వృత్తము.

కావ్యములలోని పై లక్షణములు కొన్ని యుదాహరణములలో వెలసియున్నను, ఉదాహరణములలోని కొన్నిలక్షణములు కావ్యములకు ముందుగా వెలసిన పద్యమయశాసనములయందు వెలయుటచే, నుదాహరణముల వెనుకనే కావ్యములలో నీలక్షణములు పాటింపఁబడెనని నిరూపింపవచ్చును.

కృతినిచ్చిన యభీష్టదైవతవాచకపదమునకో మహాపురుష వాచకపదమునకో, విశేషములు చేర్చినపుడు, విశేష్యమునకున్న విభక్తియే, విశేషణములకుఁ జేర్చుట తెలుఁగుభాషాసంప్రదాయము. ఈ సంప్రదాయము సంస్కృతము ననుసరించినదియే. సంస్కృతమున విశేష్యమునకు, విశేషణమునకును తత్సమానవిభక్తిప్రత్యయము చేర్చుట సంప్రదాయము. కాఁబట్టియే యాశ్వాసాద్యంతములలో సంబోధనలున్న సంబోధనలును, విభక్త్యంతములుగానున్న విభక్త్యంతములతోడను రెండుపద్ధతులేర్పడినవి. మరియు, కృతిపతికిని, కథానాయకునికి యభేదవ్యవసాయము చేసినప్పు డీపద్ధతితప్పక పాటింపఁబడవలెను. అట్లుకానిచో కథావస్తువునందలి ఘట్టములకుఁ బరస్పరా

న్వయముకుదురదు. పై విషయమును స్పష్టపఱచుటకు నన్నయ నన్నె చోడ మహాకవులకావ్యములనుండి లక్ష్యములను చూపుచున్నాఁడను.

నన్నయ తొలుత సంస్కృతశ్లోకముతో నారంభించి, శ్రవ్య కావ్యమునకు దృశ్యకావ్యమువలె మంగళాశాసనము గావించినాఁడు. ఆ వెనుక "రాజకులైకభూషణుఁడు ... ... సర్వలోకాశ్రయుఁ డాది రాజనిభుఁడు ... ... విష్ణువర్ధనుండు వంశవర్ధనుండు" అని ప్రథమా విభక్తి విశేషణములతో ప్రారంభించి, "అయినను దేవా ! నీయను మతంబున ... ... నానేర్చువిధంబున నిక్కావ్యము రచియించెద"నని భారతము ప్రారంభించినాఁడు.

కావ్యకథా ప్రారంభమున సంబోధనకలదు కావున, ప్రథమా శ్వాసము సంబోధనలతో ముగించినాఁడు.

ఉ॥ రాజకులాగ్రగణ్య ! మృగరాజపరాక్రమ ! రాజరాజ ! వి
భ్రాజితశుభ్రకీర్తి పరిపాండురసర్వదిగంతరాళ ! ఘో
రాజిముఖోపలబ్ధవిజయప్రమదాశ్రిత బాహుదండ ! ని
స్తేజితవైరివీర ! కులదీప ! మృడప్రియ ! విష్ణువర్ధనా !

క॥ ఆదిక్షత్త్రచరిత్ర ! ధ,
రాదేవాశీః పరంపరావర్ధితని
త్యోదయ ! సత్యోదిత ! విమ
లాదిత్యతనూజ ! విక్రమాదిత్యనిభా !

తోటకము—నిరవద్యనరేశ్వర నిత్యనిరం,
తరధర్మమతీ ! గుణధామ ! జగ
త్పరిపూరిత కీర్తివిభాసి ! విభా
కరతేజ ! నృపోత్తమ ! కాంతినిధీ !

ద్వితీయాశ్వాసము మొదల—

శ్రీవనితావల్లభ ! వేం
గీవిషయాధీశ ! కావ్యగీతిప్రియ ! నా
నావనినాథకిరీటత
టీవిలసద్రత్న సంఘటిత పదకమలా !

అని సంబోధనతోఁ బ్రారంభించినాఁడు. ఇట్లే నన్నయరచిత భాగమం దంతటను గలదు.

భారతావతరణికలో, రాజరాజు, తనకు పాండవ వృత్తముల చరిత్ర వినవలయు నని కుతూహలముగావున తెనుఁగున రచియింపుమని యానతిచ్చినాఁడు. ఇచ్చట 'నాకు వినవలయునని' రాజరాజు చెప్పియున్నాఁడే కాని, తరువాతిరాజులవలె, నాకుఁ గృతినొసంగుమని యనఁగా నంకితముసేయుమని కోరకుండుటచే, నిచట తరువాతి తెలుఁగుకావ్యములలోనున్న షష్ఠ్యంతము లుండవలసిన యవకాశము లేదు*. ఇచ్చట నన్నయ 'లోకజ్ఞత' యెంతయుఁ బ్రస్ఫుటమగుచున్నది. 'నాకు వినన భీష్టము' అని రాజరాజుచేఁ బలికించినను, నచ్చట 'నాయొక్కనికే' అను నహంభావద్యోతకమగు నభిప్రాయ మెంతమాత్రమును లేక, 'నాయొక్క ప్రజల కందఱకును' ననఁగా తెనుఁగువారందఱకును, నను మహోదారాశయము రాజరాజునందు వ్యక్తమగునట్లుగా నన్నయ రచించియున్నాఁడు. ఇచ్చట సభలో రాజరాజుకూడ నొక శ్రోతయే. ముఖ్యశ్రోతకాని నిశ్చయముగాకృతిపతికాఁడు. శ్రోతయే ప్రధాన పురుషుఁడుకాబట్టి, కావ్యముతోపాటు కవియొక్కయు, కథాశ్రోతయొక్కయు కీర్తులు శాశ్వతముగ నుండును గావునను, శ్రోతయొక్క వ్యక్తివిశేషమును వర్ణించుట సమంజసమేకాక యావశ్యకముగూడ నగుచున్నది. నన్నయకావ్యమునందలి యీలక్షణమే శివకవులయందు పాల్కురికి సోమనాథుఁడు తన ద్విపదకావ్యములయందు పాటించి వానికి చంపూకావ్యపద్ధతినుండు భారతాదులతో సమానప్రతిపత్తి గడించినాఁడు. నన్నయ రాజరాజు కుల, వీర్య, శౌర్య, గుణాదికము వర్ణించినట్లు, పాల్కురికి సోమనాథుఁడు తనకావ్యములకు శ్రోతలగు గొబ్బూరి సంగనామాత్యుని, గోడగి త్రిపురారిని, పాల్కురికి సూరనామాత్యుని వారివ్యక్తివిశేషాదులను వర్ణించినాఁడు. కాఁబట్టి నన్నయ రాజరాజునకు, తరువాతివాఁడనుకొనినట్లు, తనకృతి నాతనికంకితము చేయలేదనియు, 'నీకు భారతముఁ జెప్పెదనని' షష్ఠీవిభక్తిలోఁ జెప్పక,

*షష్ఠ్యంతములు కేవల వ్యక్తిపరములు.

"దేవా! నీ యనుగ్రహంబున" నని సంబోధనతోఁ జెప్పుటచేత, శ్రోత గానే యెన్నుకొనెననియు స్పష్టమగుచున్నది. 'నీకు' అని చెప్పినపుడది కేవలము వ్యక్తిగతమగుచున్నది. 'నీ యనుగ్రహమున తెనుఁగులో రచియించెద' నని చెప్పినపుడు, తెనుఁగు భాషను మాటలాడుప్రజలం దఱి కొఱకును రచియించితిననియు, నీవు రాజవుగావున, దైవస్వరూపుఁడవుగావున, నీవు దీనిని విని ప్రజానీకములో వ్యాప్తినొందింపు మనియు నన్నయ భట్టారకుని యభిప్రాయమైనట్లు స్పష్టము. కావున నేఁడు కొందఱు, తెలుఁగు కావ్యములన్నియు, రాజాంకితములనియు, కేవలవ్యక్తిపరములనియు, ప్రజాసామాన్యముకొఱకుద్దేశించి వ్రాయఁ బడినవి కావనియు, రాజులయుత్కర్షకొఱకే కవులు వ్రాసిరనియు తలంచి, విమర్శించుట యెంతమాత్రమును సరికాదని యెన్నదగును. కాఁబట్టి నన్నయ భారతమున షష్ఠ్యంతములుండ నవకాశము లేదని సారాంశము.

ఇఁక నన్నిచోడని కుమారసంభవకావ్యమునందలి యాశ్వాసాంతవిషయములను జూడుఁడు. కుమారసంభవము నన్నిచోడని గురువగు జంగమ మల్లికార్జునున కంకితము. ఇచ్చట కవి, కృతిపతి యగు జంగమ మల్లికార్జునునకు, శ్రీశైలమల్లికార్జునునకు ననగా శివునకు నభేదవ్యవసాయము చేసినాడు. నన్నిచోడమహాకవి, యిష్టదేవతాస్తుతినొనరించి, యావెనుక గురుప్రశంసకావించి, "సద్గురుండైన జంగమ మల్లికార్జున దేవునకున్, క. శ్రీకంఠ మూర్తికమలశ్లోకు నకు . మల్లికార్జునమునికిన్. పరమభక్తి యుక్తినావర్జితహృదయుండనై ... ... నాచెప్పంబూనిన దివ్యకథాసూత్రం బెట్టిదనిన" అని షష్ఠ్యంతముగా బేర్కొనుటచేత షష్ఠ్యంతములు చెప్పినాఁడు. ఇచట షష్ఠ్యంతములు వేఱుగా నేలచెప్పవలయుననిన, నన్నిచోడనికావ్యమున షష్ఠ్యంతములతోనుండు విశేషణములు లేక నామావళులు, నన్నిచోడని కాలమున పద్యమయశాసనములలో కూడ కానవచ్చుట చేత, నాతఁడాసంప్రదాయమును నొకప్రత్యేకవిషయముగ తనకావ్యమున నెలకొల్పెనని యూహింపఁదగును. ఈ నామావళిసంప్రదా

యము ననుసరించి నన్నెచోడుఁడు షష్ఠ్యంతములు వ్రాయుట యావశ్యకమేయగుచున్నది.

పద్యమయశాసనములలో నీవిభక్తిప్రత్యములు పాటింపఁబడినట్లుగా ననేక యుదాహరణము లీయవచ్చును. ఒక్కొక్క విభక్తితో తాను స్తుతించుమహాపురుషుని గుణములను, విశేషణములుగఁ జెప్పు వానినే నామావళు లందురు.

ప్రథమావిభక్తికి:—క్రీ.శ. 1108 కొమ్మనాని శాసనము.

ఉ॥ శ్రీరమణీయుఁ డర్థిజనసేవ్యుఁడు భవ్యుఁడు దివ్యమూర్తి శౌ
ర్యారభటీధుతాతినిశితాసి విదారిత శత్రువర్గుఁ డా
ధారిత బంధు మిత్ర జనతామణి గొంకనరేంద్రు మంత్రిప్రో
త్సారిత లోభమోహావృతసత్త్వుఁడు ప్రోలఁడు ధన్యుఁ డున్నతిన్.

క॥ శ్రీరాజప్రోలిశాసనుఁ
డారాధిత నీలకంఠుఁ డభినవమదనా
కారుఁడు ప్రోలఁడు విబుధా
ధారుండన పొన్నరాంబతనయుఁడు నెగడన్.

ద్వితీయావిభక్తికి:—క్రీ.శ. 1132. మారపండని శాసనము

సీ॥ లాటవిలాసినీ లాలాట తిలకుని
గేరల కరలగ్న కేళిపద్మం
గర్ణాట సుందరీ కర్ణావతంసుని
కుంతలీ కుంతల కుసుమదాము
గౌడ సతీనేత్ర కాలాంజనుని వంగ
భామా కపోలాప్తపత్రరచను
నేపాల కామినీ నీరంధ్రకుచహారు
నంధ్రీ తనూకుంకుమాంగరాగు
రమణతో నాదిదానుల రాశికెక్కి
దీనజనముల యుడతెల్ల దీర్చుచున్న
అనఘు చారిత్రు మారపండనిన తగిలి
పొగడవిందుము నెల్ల భూభుజుల సభల.

తృతీయావిభక్తికి:—క్రీ.శ.1161. శరణయ తిమ్మాపురశాసనము.

శ్లో॥ శ్రీజయలక్ష్మీ... పరమండలి కాన్వయాబ్జరే ... హిమధామః
వైభవజితమహేంద్రో జయతి కులోత్తుంగ చోడగొంకనరేంద్రః

ఇట్టి గొంకరాజుల కిష్ట భృత్యుండైన సరణయనామావళి యిట్టిదె.

ఉ॥ శ్రీవిలసద్విలాస జితజిష్ణునిచే నహిం (హరి ?) సీమకృష్ణుచే
దేవసమానుచేత నరదేవశిఖామణిచేత ధాన్యవా
టీవరవృత్తిశాసన పటీయసినాంటగి మేలునాయక
శ్రీవిభుఁడొప్పె బోతయవశీకృతసజ్జనలోకుఁడై భువిన్.
వెల్లకి గంగాధర మంత్రి కరీంనగర శాసనము.

— తెలింగానాశాసనములు.

స్ర॥ శ్రీకాంతాకాంతుచే నాశ్రితవిబుధజనాళిః స్థిరప్రాజ్యరాజ్య
శ్రీకాంతాకాంతుచే విస్తృతనిజభుజ నిస్త్రింశనీతాన్యరాజ
శ్రీకాంతాకాంతుచే దిక్ క్షితి గగన సమాశ్లిష్ట విస్పష్టకీర్తి
శ్రీకాంతాకాంతుచే నూర్జితరిపుమృగరాజీమృగారాతిచేతన్.

చ॥ పరనరపాలమౌళిమణి భాస్వరదీప్తిలతానితాంతవి
స్ఫురితపదాబ్జుచే, నహితభూతలనాథవరూథినీసరో
వరమథనప్రభూతమదపద్వీరదాధిపుచే, విరోధిభూ
ధరశిఖరప్రభిన్నవిదితత్రిదశేంద్ర నిశాతహేతిచేన్.

క॥ సురకరిపతి, మృగపతి, హరి
సురసతిధవళసరసిరుహ-శుక్తిరుహసదృక్
సురుచిరవిశద యశోభా
సురనిధిచే సుకవితరణి సురనిధిచేతన్.

క॥ శరనిధిపరీతధాత్రీ
పరిపాలితదక్షిణప్రభాసితభుజవి
స్తరుచేత నన్మకొండా
పురనాథుండైన రుద్రభూపతిచేతన్.

చ॥ వెలయ నమాత్యసంపదలు ... ... దగువృత్తులంబడసి.

పంచమీవిభక్తికి:—క్రీ.శ. 1132. భీమరాజుశాసనము

ఉ॥ అందు గిరీశుకంటె సుభటాగ్రణి, యర్కజుకంటె దాని శ్రీ
నందనుకంటె రూపి, సురనాథునికంటె విలాసుఁడాపగా
నందనుకంటె శౌచి, నలినప్రియుకంటె ప్రతాపి, దండభృ
న్నందనుకంటె సూనృతుఁడనందగు భంగి ధరాతలంబునన్.

సంబోధన:—క్రీ.శ. 1161. శరణయశాసనము.

వసంతతిలకము—శ్రీరామ రామ నృపశేఖర విష్ణుమూర్తీ!
వీరాగ్రగణ్య భుజవిక్రమ పార్థివేంద్రా!
మారారి యంఘ్రియుగమానసరాజహంసా!
కారుణ్యదాన సహకార మహీజరాజా!

తెలుఁగుకావ్యములలో నీ విభక్తులు పద్యరచనయం దుప యోగించి ప్రాచీనులైన తెలుఁగుకవులు నొక విశిష్టమగు సంప్రదాయముగా పాటించిరి. పద్యము మొదలుగా నొకవిభక్తితో ప్రారంభించి దానితో పద్యమును చివరవఱకు నడిపించిన, నది శ్రుతిమనోహరమై, సహజముగా చెవుల కింపగు తెలుఁగుభాషాకవిత్వమున కొక వన్నె తెచ్చుచున్నది. దీని కెన్నియేని యుదాహరణములు చూపఁదగును. సాధారణముగా చంపూకావ్యములన్నియు సంబోధనాంతములు. ద్విపదలలోఁ గొన్నింటియందును యక్షగానములలోను ద్వితీయాంతములు. శతకములు- సంబోధనాంతములు. చంపూకావ్యములలో సంబోధనాంతములుకాక విభక్త్యంతములుగా నుండుట తెలుఁగు భాషలో నీక్రింది కావ్యములలో గలదు:—

1. నన్నెచోడని-కుమారసంభవము,

2. భాస్కరుని-అరణ్యకాండము.

(భాస్కరరామాయణమున)[1]

3. కేతన-దశకుమారచరిత్ర
4. తిక్కన-నిర్వచనోత్తర రామాయణము
5. మంచన-కేయూరబాహుచరిత్ర
6. కొరవి గోపరాజు-సింహాసనద్వాత్రింశిక
7. విన్నకోట పెద్దన- కావ్యాలంకార చూడామణి
8. పరవస్తుచిన్నయసూరి - శబ్దలక్షణ సంగ్రహము [2]

ఈ సంప్రదాయము నవీనుఁడగు చిన్నయసూరి పాటించినను, పదునాల్గవశతాబ్దము తరువాత పాటింపఁబడలేదని పై పట్టికయే తెలుపఁగలదు.

ఏదేని యొక్కొక విభక్తితో పద్యము ప్రారంభించిన నా పద్యము కడపటను నావిభక్తి ప్రత్యయముతోడనే పూర్తి చేయుట యను పద్ధతి శాసనములయందు ముందు మనము చూచియున్నారము. ఈపద్ధతియే క్రమముగా కావ్యములలో నొక విశిష్టసంప్రదాయముగా పరిణమించి, నిసర్గమనోహరమగు తెలుఁగుభాషారీతికి నిరుపమాన శ్రుతిసౌఖ్యము నొడగూర్చినది.

ఇఁక మనకావ్యములనుండి యుదాహరణములఁ జూపెదను.

ప్రథమావిభక్తి:—నన్నయ భారతము- తొలి తెలుఁగుపద్యము-

ఉ॥ రాజకులైకభూషణుఁడు రాజమనోహరుఁ డన్యరాజతే
జోజయశాలి, శౌర్యుఁడు విశుద్ధయశశ్శరదిందుచంద్రికా
రాజితసర్వలోకుఁ డపరాజిత భూరి భుజాకృపాణధా
రాజలశాంతశాత్రవపరాగుఁడు రాజమహేంద్రుఁ డున్నతిన్.

---

1. ఆంధ్రపత్రిక-విక్రమసంవత్సరాదిసంచికలో 'భాస్కర రామాయణ సమస్య' అనువ్యాసమున డాక్టరు శ్రీ నేలటూరి వేంకటరమణయ్యగారు, ఆంధ్ర గ్రంథములలో విభక్త్యంతముల నాశ్వాసాద్యంతంబులఁ బ్రయోగించినకవులు ముగ్గురు: నన్నెచోడుఁడు-తిక్కన-కేతన'' అని వ్రాసియున్నారు. పుటలు (57-69)

2. ముద్రణము. 1853

ద్వితీయావిభక్తి [1]:—పోతనభాగవతము సప్తమస్కంధము ప్రహ్లాద చరిత్ర-

చ॥ వెఱచినవాని, దైన్యమున వేదుఱు నొందినవాని, నిద్రమై
మఱచినవాని, సౌఖ్యమున మద్యముద్రావినవాని, మగ్నుడై
పఱచినవాని, సాధుజనభావమువానినిఁ గావు మంచువా
చఱచినవానిఁ గామినుల జంపుట ధర్మము గాదు ఫల్గునా!

తృతీయావిభక్తి :—శ్రీనాథుఁడు-శృంగారనైషధము—

చే ప్రత్యయము

ఉ॥ హాటకగర్భుచేత కమలాసనుచే
చతురాస్యకంఠశృం
గాటకవీథికాకృతి విగాహ
చతుశ్శ్రుతిచేత, దేవతా
కోటికిరీట సంఘటిత
కోమలపాదసరోజుచే జగ
న్నాటకసూత్రుచేత కృతి
నాథుఁడు గాంచు చిరాయురున్నతుల్.

తో [2] ప్రత్యయము

మ. భటసంఘంబులతో, రథావళులతో,
భద్రేభయూథంబుతో
పటువేగాన్విత ఘోటక ప్రజముతో
బంధుప్రియశ్రేణితో
కటుసరంభముతో విదర్భతనయన్
గైకొందు నంచున్ విశం
కటవృత్తిన్ జనుదెంచె చైద్యుఁడు
గడున్ గర్వించి యుర్వీటికిన్.

—పోతన భాగవతము - దశమస్కంధము - రుక్మిణీ కల్యాణము.

---

1. నల్లనివాఁడు పద్మనయనంబులవాఁడు, కృపారసంబు పై
జల్లెడువాఁడు మౌళిపరిసర్పితపింఛమువాఁడు నవ్వురా
జిల్లెడు మోమువాఁడొకఁడు...... —భాగవతము దశమస్కంధము.

2. చూ. పారిజాతాపహరణము - 5-45. ఖంచుపల్లి - తెలుఁగు పోలుపు. పుట 45-27 పద్యము.

**చతుర్థీ విభక్తి :—**

చ॥ విరహిత వైరికై, భువన విశ్రుత సద్గుణ రత్నహారికై
నిరుపమకీర్తికై యువతి నిర్మథ నతమచారుమూర్తికై
విరచితవృద్ధికై సమర వీర విరాజిత జైత్రసిద్ధికై
పరిచితశక్తికై గిరిశపాదపయోజనిషక్త భక్తికై.

—కావ్యాలంకార చూడామణి - విన్నకోట పెద్దన.

క॥ పరగండభైరవునకై
అరి మానస చండడిండి మారావునకై
కరవాలభైరవూర్జిత
బిరుదునకై నతవిమతనిభృతవరదునకై.

తరల - సుజనపోషణశాలికై రణశూరతావనమాలికై
రజనినాథకులాగ్రగణ్యవిరాజికై జయవాజికై
గజభుజంగమభారవారణ కారికై యవికారికై
విజయవిక్రమధర్తకై మనవిశ్వభూవరభర్తకై.

(షష్ఠోల్లాసము 144, 145, 146.)

సప్తమోల్లాసము.

క॥ శ్రీవిశ్వేశ్వరునకునై, భావితవిశ్వేశ్వరాంఘ్రిపద్మునకై సం
భావితపదవాక్యకళా, కోవిదుకై నయవిశేషగుణ విదునకునై.

౧ వ పద్యము.

పంచమీవిభక్తి :—కేతన - దశకుమార చరిత్ర. 1 ఆ.

ఉ॥ కర్ణునికంటె దాత, రతికాంతునికంటెను సౌమ్యమూర్తి దృ
క్కర్ణకులాధినాయకున కంటెను ...
షష్ఠ్యంతములు - కావ్యములలో నియుతములు.

**షష్ఠీవిభక్తి :—**పోతన భాగవతము - కృత్యాది -

---

సీ॥ ఆణిముత్యాలతో, అలవేల్పుతేనెతో,
మంచుతో మేటిరాయంచతోడ. - 47 పుట.

సప్తమీవిభక్తి :—నన్నయ-ఆదిపర్వము 5-139.

లయగ్రాహి—చందనతమాలలతలందు నగరుద్రుమము
లందు కదళీవనము లందు లవలీ మా
కంద తరుషండముల యందు ననిమిాలదర
విందసరసీరుహము లందు వనరాజీ
సందళితపుష్పమకరందరసముందగులు
చుందనుపు సౌరభము....

స్థాలీపులాకన్యాయమున గొన్ని చూపితిని గాని యిట్టి యుదాహరణములు లెక్కకు మిక్కిలిగాఁగలవు.

సంబోధన :—ఆశ్వాసాద్యంతములు

చంపువులయందును శతకములయందు సంబోధనాంతములే యున్నను, దేశిరచనములగు ద్విపదలయందును, యక్షగానముల యందును ద్వితీయాంతములు వెలసిన వనుట కుదాహరణములు చూపుచున్నాఁడను. ఇదియును, దేశి వాఙ్మయముపై కావ్యవాఙ్మయ ప్రభావమెంతవఱకుఁ బ్రసరించినదో తెలిసికొనుట కుపయుక్తమగును. తొలుత ద్విపద కావ్యములయంతములఁగూర్చి వివరించెదను.

మన కుపలబ్ధములైన ద్విపదలలో పాల్కుఱికి సోమనాథుని బసవపురాణము మొదటిది - దీనియందును, సోమనాథుని యద్వితీయ ద్విపదకృతి పండితారాధ్య చరిత్రముననను నాశ్వాసప్రకరణాంతముల సంబోధనాంతములు కలవు. కాని తరువాత వెలసిన ద్విపదకృతులలో ప్రాయికముగా ద్వితీయాంతములే గానవచ్చుచున్నవి. రంగనాథ రామాయణము వీని తరువాత ద్విపదకృతులలో మొదటిది. అందులో కాండాంతములలో—

"ద్వి॥ అని యాంధ్రభాష భాషాధీశనిభుఁడు

భూలోకసుధ గోనబుద్ధ భూవిభుఁడు
తమ తండ్రి విఠ్ఠలధరణీశు పేర

కమనీయగుణధైర్య కనకాద్రిపేర
పనిబూని పరగండభైరవుపేర
.... .... ....
కరమర్థి ... ... ... కాండంబు సెప్పె."

అని ద్వితీయాంతములో గలవు. తరువాతికృతి మడికిసింగన భాగవత దశమస్కంధము ద్విపద - ఇది వాణసవంశీయుఁడును, పద్మపురాణ కృతిపతియగు కందన మంత్రికి కృతి-

"ద్వి ॥ అని యిట్లు నిత్యధర్మారంభుపేర
జనలోక నవపారిజాతంబు పేర
చతురకళాపూర్ణ చంద్రుని పేర
అతులవైభవనిర్జరాధీశు పేర
శోభితనవరూపసూనాస్త్రు పేర
ఔబళమంత్రి కందామాత్యు పేర
.... .... ...
సింగనామాత్యుఁడు చెలువగ్గలింప
... . ఆకల్ప మగుభంగి చెప్పె."

ఇది నేఁటివఱకముద్రితము. తంజావూరి పుస్తకభాండాగారము సంఖ్య 307. కట్టా వరదరాజకృతి రామాయణద్విపద (సంఖ్య 351) క్రీ. శ. 1600[1].

ద్వి ॥ విలసిల్లెనన వేదవేద్యుని పేర
అలమేలుమంగాంగ నాధీశు పేర
అంచిత కరుణాకటాక్షుని పేర
కాంచనమణి మయాకల్పుని పేర
ఆదిత్యకోటి ప్రభాంకుని పేర
వేదవేదాంతార్థవినుతుని పేర

---

1 ఈ ద్విపద వాల్మీకిరామాయణము నాచే పరిష్కృతమై మద్రాసు రాష్ట్రీయ ప్రభుత్వమువారివలన తంజావూరి సరస్వతీ పుస్తక భాండాగారపక్షమున ప్రకటింపబడుచున్నది.

కంకణాంగద రత్న కటకాఢ్యు పేర
వేంకటేశుని పేర విశ్వాత్ము పేర
...     ... వరదరాజు
రచియించు వాల్మీకి రామాయణంబు
విపులార్థ రచనల విలిసిల్లుగాత.

మహాప్రసిద్ధుఁడు తంజావూరి రఘునాథరాయని నలచరిత్ర ద్విపద (ముద్రితము. 1921)          (క్రీ. శ. 1614-1633)

"అని జానకీహృదయానందు పేర
భానుమద్వంశవైభవకరు పేర
నానాజగద్భవనాస్థిరు పేర
పరమదయాది శోభనగుణంబులను
పరగెడు శ్రీరామభద్రుని పేర. .
...     ...     ...     ...
రఘునాథభూపాల ... సుఘటిత శబ్దపటిమఁ
దనరెడు నలచరిత్రంబు ... ...

19 వ శతాబ్దమువఱకు నీ సంప్రదాయమే కలదనుటకు క్రీ. శ. 1810 ప్రాంతములనున్న పోచిరాజువీరన కృతి విభూతిరుద్రాక్ష మాహాత్మ్యమునుండి గద్య నుదాహరించుచున్నాఁడను-

"ద్వి ॥ అనుదిన శివసపర్యాసక్తు పేర
అభియుక్తి వీరశైవాచారు పేర
శుభకరోద్యద్గుణ శోభితు పేర
విజయవాటీపుర విభుకృపాలబ్ధ
నిజమహత్వోదార్యనిర్ణయు పేర
పటుశమీశాఖానిబద్ధ వస్త్రాంత
ఘటితవైశ్వానరకల్పను పేర-"

అని ముగించినాఁడు.

పైని చూపినట్లు పాల్కురికి సోమనాథుని నుండి యధునాతన కాలమువఱకు ద్విపదలలో నీద్వితీయాంతములున్నను, నడిమి కాల

మున ననఁగా 15, 16 శతాబ్దములలో వెలసిన తాళ్లపాక వారి కృతులలో నీ నియమము గానరాదు. అందు షష్ఠ్యంతములే కలవు.

తాళ్లపాకచిన్నన్న-అష్టమహిషీకల్యాణము. (క్రీ.శ. 1560 ప్రాంతము)

ద్వి. "అని సుధాపాణికి నబ్జపాణికిని
వనజాస్యమాతకు వనధిజాతకును
నను గన్నతల్లి కనభ్రమల్లికిని
కనకగాత్రికినిఁ బ్రకామధాత్రికిని
... ... ... ...
మృగమదాంగకు నలమేలుమంగకును
అంకితంబుగను ... తిరువేంగళనాథ
విరచితంబు ... ...

ఇట్లే యీతని "ఉషాకల్యాణమున" గూడ పాటింపఁబడినది. దీనికి కారమేమి. చిన్నన్న ద్విపదరచనమున కొన్ని సంస్కారములు గావించినాఁడు. ద్విపదసాహిత్యమున చిన్నన్నకృతులొక ఘట్టము. ద్విపదల యందు ప్రాసయతు లుపయోగింపకూడదను సంస్కరణమీతనిదే. కావున నాశ్వాసాంతమున కూడ సంస్కారముచేసి షష్ఠ్యంతము లుపయోగించినాఁడు. సోమనాథుని కృతులలో సంబోధనల నిందు చూపుచున్నాఁడను.

బసవపురాణము—

మొదలు - శ్రీగురుదేవు నంచితగుణోత్తంసు
యోగీంద్రహృదయ పయోజాతహంసు
... ... ... ...
భక్తజనత్రాణు భక్తధురీణు
భక్తజనప్రాణు పరమకల్యాణు
మన్మనోరమ్యు నిర్మలభావగమ్యు
జిన్మయు సౌమ్యు భజించి కీర్తించి

అని ద్వితీయాంతములుగా బ్రారంభించి, కథారంభమున సంబోధనతో నిట్లు ప్రారంభించినాఁడు.

"శ్రీకీర్తిసంచితాంచితవరభక్తి
సాకార! వినమితామాత్యసంగాఖ్య"!

ఆశ్వాసాంతమున.

బసవపురాణార్థ పరిచయస్ఫీత!
బసవపురాణార్థ పరిమళాఘ్రాత!
బసవనామావళి పరమానురక్త
బసవనామావళి పాఠకాసక్త!
... ... ... ...
బసవసన్నిహిత సద్భక్తాత్మ సఖ్య!
బసవసన్నిహిత సద్భావసంగాఖ్య!

ఇట్లే యాశ్వాసాద్యంతము లేడింటియందుగలవు. పండితారాధ్య చరిత్ర:—

మొదలు - శ్రీగురుమూర్తి నూర్జిత పుణ్యకీర్తి
నాగమాంతస్ఫూర్తి నానందవర్తి
... ... ... ...
మల్లికార్జున దేవు మహితరూపంబు
దానయాబసవన దండనాయకుని
జానొంద నుత్కృతిస్వామి గావించి.

అని ప్రారంభించి, కథారంభమున

"దీవించి నిన్ను సంభావించి శ్రోత
గావింతు సచివాగ్రగణ్యా సూరార్య;

అని సంబోధించి- ప్రకరణాంతమున

పండితారాధ్య ప్రబంధ నిస్తార
పండితారాధ్యప్రబంధవిస్తార
... ... ... ...
సూరకవీంద్ర మందార! శుభప్ర
కార విన్నదియు దీక్షా ప్రకరణము

పాల్కురికి సోమనాథుఁడు తనకృతులకు తాను కథాశ్రోతలనే యెన్నుకొనినవాఁడుగావున, శ్రోతలను సంబోధించి, కథాభాగము నుపక్రమించుట సమంజసమే కదా! మఱియు నీపద్ధతి సోమనాథుని, కంటె పూర్వుఁడగు నన్నయ భట్టారకుఁడే, భారతమున రాజనరేంద్రుని శ్రోతగాఁ జెప్పి, "అయిన దేవా! నీయనుగ్రహంబునం జేసి" అని సంబోధించినాఁడనియు, నీమహాకావ్యలక్షణము నే సోమనాథుఁడు తన ద్విపదకృతులలో వెలయింపఁజేసినాఁడని మున్ను తెలిపితిని. కావుననే నన్నయ భట్టారకునివలె సోమనాథుఁడును షష్ఠ్యంతములు వ్రాయవలసిన యగత్యము లేదు. ఇచట పాల్కురికి సోమనాథుఁడు నన్నెచోడ మహాకవి కుమారసంభవకావ్యమునుండి సాహిత్యరీతులు, పదజాలము నెంతయేని గ్రహించినవాఁడుగదా! నన్నిచోడని కృతియందు గల షష్ఠ్యంతము లెట్లు విడచినాడని ప్రశ్న రాకమానదు. దీనికి సమాధానము సోమనాథుని గ్రంథములయందే యున్నది. సోమన కథాశ్రోతలు మానవులు- నన్నెచోడని కృతికధినాథుఁడు జంగమ మల్లికార్జునుఁడు. ఇతఁడు నన్నెచోడని గురువు. ఈతఁడు మానవుఁడయ్యును నన్నెచోడుడీతనికి పరమేశ్వరుఁడగు జంగమ మల్లికార్జునుని కథేదవ్యవసాయము చేసినవాఁ డగుటచే నాతని కావర్జిత హృదయుఁడై షష్ఠ్యంతములు చెప్పినాఁడు. కేవల మానవస్వరూపులు గాన, యెదుటనే యున్నవారుగావున, నన్నయ, సోమనలకు వారిని సంబోధించుట లోకస్వభావము ననుసరించియే యున్నది. కాని నన్నిచోడఁడు గురువును నమూర్తమును, అలౌకికమునగు దైవముగానే భావించుటచే నాతనికి షష్ఠ్యంతములు చెప్పవలసివచ్చినది. ఇఁక తిక్కన హరిహరనాథుని కేవల దైవస్వరూపునిగా నర్చించి, యారాధించుటచేత, నాతనికి షష్ఠ్యంతము లావశ్యకములే యగుచున్నవి. అయిన నిందొక్కవిశేషముగలదు. నన్నిచోడనివలె, భారతమున తిక్కన కృతియందు ఆశ్వాసాద్యంతములలో విభక్త్యంతములు లేవు. సంబోధనాంతములే కలవు. దీనికి తిక్కనసోమయాజి షష్ఠ్యంతములు చెప్పిన వెనుక తిరిగి హరిహరనాథుని సంబోధించి కథాప్రారంభము గావించియుండుట

చేత, గ్రంథాంతమువఱకు సంబోధనలే కలవు. తరువాతి వారందఱును నీ తిక్కనపథకమునే యవలంబించిరి. తిక్కన నిర్వచనోత్తర రామాయణమున, మనుమనృపతి కేవలమనుష్యమాత్రుఁడగుటచే షష్ఠ్యంతము లుపయోగింపలేదు. "మనుమజనవిభునకు నమ్మనుజపతి కభ్యుదయమ్ముగనేఁ జెప్పఁబూనునట్టి కథకు" అని ప్రారంభించినాఁడు. షష్ఠ్యంతములు చెప్పిన తరువాతివారికందఱకు నిది యేమార్గమైనది. కాబట్టి దీనివలన మనకెఱుకపడిన దేమనగా షష్ఠ్యంతములు దైవపరములే యనియు, క్రమముగా నివి మానవులకు గృతినిచ్చుటకుఁగూడ నుపయుక్తములనియు, నివి సంస్కృతమునందునుగాని, కన్నడభాషయందు గాని లేకుండుటచే, తెలుఁగు సాహిత్యమున నొక ప్రత్యేక లక్షణముగా వెలసినదనియు, దానిని తరువాతి కవులు నియతముగా పాటించిరనియు, నిశ్చితవిషయములనియు తెలియనగును.

పాల్కురికి సోమనాథుని ద్విపదకృతులలో సంబోధనము లుండుట చంపూకావ్య లక్షణమే. ద్విపదలయందు ప్రత్యేకముగ నది పట్టింపఁబడినదనియు నంతకు ముందుగాని, వెనుకగాని యట్టి సంప్రదాయము లేదనియు, నాతని కృతులవలనను, తరువాతి కృతులనుండి నేనుదాహరించిన వానివలనను తెలియుచున్నది. కేవల దేశికవితలో నున్నద్విపదకు మహాకావ్యముతో సమానప్రతిపత్తి గడించుటకే సోమనాథుఁడీ కావ్యలక్షణము నందు నెలకొల్పినాఁడు. తరువాతికృతులలో నియతముగ నీసంప్రదాయ ముండుటచే, సోమనకు ముందును నిట్టిసంప్రదాయమే కలదనియు, సోమనప్రత్యేకత ద్విపదలో పాటించినదది కావ్యప్రభావమే యనియు చెప్పనొప్పును.

ద్విపదలలో కావ్యాంతములు ద్వితీయాంతములే యను సామాన్యసూత్రమున కపవాదముగా సోమనాథుని వెనుక, తాళ్లపాకవారి కృతులలో నున్నట్లు చూపితిని. కాని యిదియును కావ్యప్రభావమే. కావ్యములలోనున్న షష్ఠ్యంతములను, లక్షణమును, ద్విపదలలో తాళ్లపాక చిన్నన్న పట్టించెననియు, నాతనివెనుకఁగూడ ప్రాచీన సంప్రదాయమునే తరువాతికవు లనుసరించిరనియు తేలుచున్నది.

దీనినిబట్టి దేశికృతులలో ద్వితీయాంతములే సర్వసామాన్యములని నిశ్చయింపనగును.

ద్విపదలలోనేగాక యక్షగానములయందు ద్వితీయాంతములే సామాన్యముగ గన్పట్టుచున్నవి. దేశివాఙ్మయములో ద్విపదలవలె నివియును ప్రాచీనకాలమునుండి ప్రచారమున నున్నను నుత్తమ సాహిత్య శ్రేణిలోనికివి నేటివఱకుఁ బరిగణితములు కాలేదు. ఈ యక్ష గానరచనలు గ్రంథరూపము దాల్చునాటికి, కావ్యపథకమే ప్రచార ములోనున్నను, వీనియందు దేశిలక్షణములే చాలవఱకు కన్పించు చున్నవి. దీనికి కారణము, యక్షగానము లెంతసంస్కారదృష్టితో రచితము లైనను నవి ప్రజాసామాన్యముకొఱకే గాని, సహృ దయులగు ప్రౌఢవిద్వాంసులకుఁగాదను నభిప్రాయము ప్రబలము గానుండుటయే యని చెప్ప నొప్పును. పద కవిత్వప్రధానము లగు యక్షగానములలో పద్యరచన లుండుటయే దేశివాఙ్మయముపై కావ్యప్రబంధరీతుల ప్రభావము నెఱుకపఱచుచున్నది. అయినను, దేశిరచనా సంప్రదాయములనే యక్షగానరచయితలు పాటించిరి.

'ఉ॥ శ్రీవిభుఁగొల్చి, శంకరుఁభజించి, చతుర్ముఖునెంచి, భార్గవీ
గ్రావసుతా సరస్వతులఁ బ్రార్థనసేసి, గణేశపాదపూ
జావిధిసల్పి, దేశికులసంస్తవనం బొనరించి, కావ్యవి
ద్యావిదుల న్నుతించి, కవితాజడుల న్నిరసించి వేడుకన్.'

సుగ్రీవ విజయము యక్షగానమున కందుకూరి రుద్రకవి—

అని ద్వితీయాంతములతో ప్రారంభించి, చివఱ ద్వితీయాంత ముగానే పూర్తి చేసినాఁడు.

ద్వి॥ అని సమస్త సురారాతికదంబ
వినమిత నిజభుజా విక్రము పేర
ఆతతార్చన లాలనాతిశయాళు
భీతరక్షణు పేర స్పృహయాళు పేర
నిగమగోచరు పేర నిఖిలలోకేశుఁ
డగు కందుకూరి జనార్దను పేర

సంకితంబుగ ... ... ... రుద్రధీర
విరచిత సుగ్రీవవిజయాభిదాన
... ... ...
యక్షగాన ప్రబంధ మొప్పంగాత.

శాహాజీ మహారాజ (1648-1710) కృతపంచరత్న ప్రబంధము యక్షగానము అముద్రితము. - తంజావూరి పుస్తకభాండారము. సంఖ్య. 540.

మొదలు—

సంబోధన :—ద్విపద. జయ రమాపురవాస, జయ చంద్రికాహాస
జయ సుమేరుశరాస, జయ కృత్తివాస.

చివర—

ద్వితీయాంతములు. శ్రీకంధరుని పేర సితదేహు పేర
లోకనాయకు పేర రుద్రుని పేర
పురుహూతనుతు పేర పురహరు పేర
కరుణాంబునిధి పేర గౌరీశు పేర
... ... ...
సాహితీపుంభావ శారదమైన
శాహ భూపాకశాసనుడు రచించె.

కంకంటి పాపరాజు విష్ణుమాయా విలాసము యక్షగానము అముద్రితము. (495 సంఖ్య).

మొదలు—ప్రథమావిభక్తి.

ఉ॥ శ్రీలలితాంగి నిత్యము ధరించియురంబున లోకరూఢిగా
నేలిన సన్నొకప్పు డిది యేటి ప్రియంబని సన్నునాత్మ నే
వేళ వహించు టీ వెఱుఁగవే యని రాధను గారవించు గో
పాలక శేఖరుండురు కృపావిభవంబున మమ్ము బ్రోచుతన్.

చివఱ—ద్వితీయాంతములు.

ద్విపద॥ అని దయాధిక గుణోదారుని పేర

... ... ...

అతులకౌస్తుభ రత్నహారుని పేర

యతిమనః కమలవిహారుని పేర

... ... ...

కృతి పాలు పేర భక్తకృపాళు పేర

ప్రతిలేని మదనగోపాలుని పేర

అంకితంబుగ ... ... ... ...

... పాపరా జొనరించె.

పాపరాజరచిత మగు నుత్తరరామాయణమునకు నత్యధిక వ్యాప్తియున్నను నాతనిరచనమే యగు నీయక్షగానము నేటివఱకు ముద్రణమే కాలేదు. యక్షగాన శాఖయందు గల యాదరణ మెంతయో దీనినిబట్టి గ్రహింపనగును.

యక్షగానములలో ద్వితీయాంతములు నియతములే యైనను, వీనిని సంస్కరించి, నాటకపద్ధతి నుత్తమ సాహిత్యశ్రేణికి దీసికొని వచ్చిన తంజాపూరి నాయకరాజులును మహారాష్ట్రరాజులును, వారి యాస్థానకవులును చివరషష్ఠ్యంతములను గూర్చినవారు. విజయ రాఘవనాయకుఁడు శాహజీ, గిరిరాజకవి మున్నగు వారీనియమము పాటించినారు. నాదబ్రహ్మత్యాగయ్య మాతామహుఁడు గిరిరాజకవి రాజకన్యాపరిణయములో (సంఖ్య 569) మంగళము చివఱను చెప్పినాఁడు.

మహారాజ శాహేంద్రునికి మంగళం - మిగుల

మహనీయశీలునికి మంగళం

వాసవవిభునికి, వరసాహిత్య భోజునికి

మంగళం.

ఇట్లు మంగళము, శోభనములు, చెప్పునపుడు షష్ఠీవిభక్తి యుపయుక్తము కావలెను. కాని యీ సంస్కారము, పై ద్విపదలలోని

సంస్కారమువలె తాత్కాలికమేగాని, సార్వత్రికము కాదు. కావ్య లక్షణ ప్రభావమును సూచించునని తెలియఁజెప్పుట సారాంశము.

## —: గ్రంథాదిని 'శ్రీ'తోనుండుట :—

సర్వసాధారణముగ తెలుఁగుభాషలో నే గ్రంథమైనను మొన్న మొన్నటివఱకును 'శ్రీ'తో ప్రారంభ మగుచుండెడిది. ప్రాచీనము నందిది నియతముగ పాటింపఁ బడెనని వేఱుగఁ జెప్పనక్కఱ లేదు గ్రంథము 'శ్రీ'తో ప్రారంభింపవలయు నన్ననియమము సంస్కృత భాషలో లేదు. ప్రాచీన సంస్కృత కావ్యముల యందిది కానరాదు. కన్నడభాషలో నీనియమము కానవచ్చుచున్నది. కవిరాజమార్గము (క్రీ శ. 840) నుండి యీనియమము కలదు. పంప, పొన్న, రన్న కవిత్రయము వారితోపాటు కన్నడకవులును నీ నియమము పాటించి నారు. తెలుఁగున నన్నయ, నన్నెచోడాది మహాకవులందఱును 'శ్రీ'తో ప్రారంభించినారు. తెలుఁగు భాషలో కావ్యముల యందు 'శ్రీ' మొదలుగానుండుటచే లక్షణ గ్రంథములలో శ్రీకార ప్రభావము చెప్పఁబడినది.

నన్నయకు ముందు నోక శాసనములోను, నన్నయకు వెనుక శాసనములలోను 'శ్రీ'తో ప్రారంభమైనవి కలవు గుణకవిజయా దిత్యుని కాలమున (848-892) వెలసిన శాసనములో "శ్రీనిరవ ద్యుండుచిత్త (బాత) సముండు" అనికలదు. అద్దంకి శాసనము మొదలు మనకు లభ్యము కాలేదు. అందు "'శ్రీ' యుండునని యే నా యభిప్రాయము. యుద్ధమల్లుని శాసనము "స్వస్తి" తో ప్రారంభమైనది. నన్నయకు వెనుక శాసనము లన్నింటిలో నీ నియమము కానవచ్చుచున్నది. శ్రీనిష్ణువర్ధను .. (సోముల దేవి శాస నము 1065), శ్రీకకునేండులు (1075) వనపతి శాసనము. శ్రీరమణీ యుఁడు కొమ్మనసాని శాసనము (1106) ఇత్యాదిగా కానవచ్చు చున్నవి. కావున తెలుఁగులో గల ప్రాచీన సంప్రదాయమునుబట్టి చూచినచో, తొలుత శాసనములు వ్రాయుట 'శ్రీ'తో ప్రారంభ మైనవి యనియు, నదియే కావ్యములందు అనగా మార్గకవిత

యందు త్తమములుగా పరిగణింపఁబడిన గ్రంథములయందు నియతమై యుండెననియు, వానినుండి దేశికవితలో గ్రంథములయందు గూడ నుపయుక్తమయ్యె ననియు మనము గ్రహింపనగును. కావుననే, దేశి రచనలని చెప్పదగిన ద్విపదలు, యక్షగానములు నుదాహరణములు మొదలగునవి 'శ్రీ'తో ప్రారంభమైనవి.

దేశిరచనలలో తొలుత పదరచన మే ప్రవర్తిల్లినపుడు 'శ్రీ'తో ప్రారంభమగుట కవకాశములేదు. తత్సమేతర భాషయందు శవర్ణ మును, పదాదిసంయుక్తములు నుండనేరవుగదా ! కాబట్టియే అచ్చ తెలుఁగున కావ్యములు వ్రాసినవారు శ్రీవర్ణమునకు 'సిరి' యను తెలుఁగుపదము నుపయోగించిరి. ఇది తత్సమకావ్య ప్రారంభాను కరణమే యైనను దీనివలన తత్సమేతరములగు దేశిరచనలలో 'శ్రీ'తోగాని 'సిరి'తో గాని ప్రారంభింపవలసిన యగత్యము ప్రాచీన కాలములో లేదని తెలియుచున్నది. మఱియు 'శ్రీ'తో శుద్ధముగా దేశీయములగు సీసములు, తరువోజలును, ప్రాచీనకాలమున ప్రారంభమగుటచేతను 'శ్రీ' అక్షరగణ మగుటచేతను, మాత్రాగణ ప్రధానములగు నీ వృత్తములకు ముందుండుటచే, సంస్కృత వృత్త ముల ననుసరించి, జాతీయము లగు వృత్తములను సంస్కరించిన తరువాత "శ్రీ" ప్రచారమునకు వచ్చెననియు, నదియే, శాసనముల లోనికి బద్యరచనకు నెంతయోపూర్వము నుండియు మన భాషలో వెలసి యున్నదనియు గ్రహింపవచ్చును.

మఱియు ఛందస్సులో వృత్తములలో తొలిది 'శ్రీ' వృత్తము గలదు. ఇది వృత్తముగా పేర్కొన్నను నేకాక్షరమే. ఇది హ్రస్వము లేని దీర్ఘము. సంస్కృతచ్ఛందస్సున యక్షరములు ప్రధానము కావున 'శ్రీ' యక్షరమైనది. ఇది దీర్ఘమగుటచే గురువును నిండు రెండు లఘువులు లేక రెండు మాత్రలును గలవు. కాని సంస్కృత చ్ఛందస్సు గురువునాదియందుంచి ప్రస్తరింతురు. దేశీయచ్ఛంద స్సును రెండు లఘువులతో ప్రస్తరింతురు. దీనివలననే, యక్షర గణములేర్పడి తత్ప్రధానములగు వృత్తములు తెలుఁగున వాడుక

లోనికి వచ్చినవి. ఇట్లు మూడును దీర్ఘాక్షరములగు 'మగణము' నాదియందుగలది యగుటచే శార్దూలవృత్తము శుద్ధసంస్కృత వృత్తమైనది. ప్రాచీన సంస్కృతమునందు లేకపోయినను దాక్షిణాత్య సంస్కృత సంప్రదాయము ననుసరించి, తెలుఁగుకవులు కృత్యాదిని శ్రీతో ప్రారంభించి, సంస్కృత వృత్తమగు శార్దూలముతోడనే ప్రారంభించిరి. కావున శ్రీతో కావ్యము ప్రారంభమగుట, కేవలము మంగళవాచకముగా ప్రారంభమునకు మాత్రమే కాక, కృతిముఖమున నుపయోగించు వృత్తము కూడ నియమించుటకు, హేతువైనది. కాబట్టి సంస్కృత శ్లోకమును శార్దూలవృత్తమునే నన్నయ యుపయోగించినాఁడు. నన్నయ ననుసరించి, కావ్యాదిని సంస్కృత శ్లోకములు వ్రాసినవారందఱును, శార్దూలమునే యుపయోగించిరి.

పావులూరి మల్లన గణితమున 'శ్రీకంఠం సగుణమ్' అనియు, తిక్కన నిర్వచనోత్తర రామాయణమున 'శ్రీరాస్తాం మనుమక్షితీశ్వర' అనియు, మడికిసింగన జ్ఞానవాసిష్ఠమున 'శ్రీమద్దివ్యమునీంద్ర' అనియు, విన్నకోటపెద్దన కావ్యాలంకార చూడామణిలో 'శ్రీవాగాస్పదయో' అనియు శార్దూలవృత్తముతో ప్రారంభించి యున్నారు. తరువాతి కవులలో కృతిముఖమున సంస్కృత శ్లోకములు చెప్పునాచారము లేదనియే చెప్పవచ్చును. అధునాతన కాలమున మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్నము పంతులవారు, తమ బిల్వేశ్వరీయ మహాకావ్యములో "శంనోమామ్" అని శార్దూల వృత్తమును రచించి యున్నారు. శ్రీకారముతో కూడిన మగణ ప్రధానమగు శార్దూలవృత్తమునే, తెలుఁగునవ్రాసి, నన్నయతరువాతికవులు నియమమును పాటించినారు. కేతన 'శ్రీవాణీగిరిజేశ' అని విజ్ఞానేశ్వరము, నాంధ్రభాషాభూషణము, ప్రారంభించినాఁడు. శ్రీనాథుఁ డీనియమమును తక్కినవారందఱికన్న చక్కగా పాటించినాఁడు. 'శ్రీరామా స్తనమండలీ' నైషధము - శ్రీకాశీనగరాధి రాజ్యపదవీ - కాశీఖండము - "శ్రీగౌరస్తన" శివరాత్రి మహాత్మ్యము - శ్రీకైవల్యపదంబు - పోతన - శ్రీగౌరీకుచకుంభ - జక్కన - తరువాతి

ప్రబంధకవులు నల్లసాని పెద్దనాదులును విరివిగా శార్దూలవృత్తమునే కృతిముఖమున వాడినారు.

ప్రాచీనకవులలో నన్నెచోడుఁడు శార్దూలవృత్తమునకు మగణమాదియందుగల స్రగ్ధరావృత్తమును వాడియున్నాఁడు. ఇట్లే మల్లియరేచన కవిజనాశ్రయమున 'శ్రీకాంతాతిప్రియవాక్ శ్రీకాంత జగత్త్రయైకసేవిత' అని కందపద్యము నుపయోగించి యున్నాఁడు. ఇచ్చట వీరు మగణమునకు ప్రాధాన్యమిచ్చియున్నారు. కాని కవిజనాశ్రయమున గల కందమును నాశ్వాసాదులయందుతప్ప కావ్యాది నెవ్వరును వాడియుండలేదు. మఱియు కందము కేవల సంస్కృత వృత్తము కాదు. జాతులలో జేరినది. స్రగ్ధర సంస్కృత వృత్తమే యైనను, నాఱింట 'త' యుండుటచేతను నదియశుభప్రదమగుటచేతను నెవ్వరును దానిని వాడియుండరైరి. కాబట్టి నన్నయ సంస్కృత శ్లోకము శార్దూలవృత్తమును వాడినరీతిని గమనించి నన్నెచోడుఁడు దేశిమార్గములను దేశీయములుగాఁ జేయఁదలఁచినవాఁడుగావున మగణప్రధానమగు స్రగ్ధరను తెలుఁగు కావ్యముఖమున నలరించి నన్నయకన్న భిన్నమగు మార్గము త్రొక్కినాఁడు. కాని తరువాతి కవులు నన్నయవలె సంస్కృత శ్లోకమునే కావ్యముఖమున పాటించుటయు, తెలుఁగుపద్యము కావ్యముఖమున రచియించుటకు నన్నెచోడుఁడే ప్రాథమికుడైనను, నాతనిమార్గమునుమాత్ర మనుసరించి, తెలుఁగు పద్యమును స్రగ్ధరతో చెప్పక నన్నయననుసరించి శార్దూలవృత్తములతోఁ జెప్పువారనియుఁ జెప్పనగును.

తిక్కనసోమయాజి నన్నయ ననుసరించి నిర్వచనోత్తర రామాయణమున సంస్కృత శార్దూలవృత్త ముపయోగించినను, భారతమున మాత్రము, ఉత్పలమాలను 'శ్రీయన గౌరినాఁబరగు' అని ప్రారంభించినాఁడు.

ఉత్పలమాల కేవలము సంస్కృతవృత్తము కాదు. మఱియు మగణముతో ప్రారంభము కాదు. భగణముతో మొదలిడును.

అయిన నందలి యాదిగురువు (దీర్ఘము) శ్రీకారమునిడి, తిక్కన కృతి ముఖమున ఉత్పలమాలను రచియించుటకు ప్రారంభకుఁడై నాఁడు. శ్రీకారప్రాధాన్యమువలన నగణముతో గాని, మఱి యేలఘ్వాది గణములతోగాని మొదలిడు ఛందస్సులెంతమాత్రము నుపయోగింప కూడదనియు నీ కారణముచేత లఘ్వాదిగణములు లో రెండు లఘువు లొకగురువుగా జేసి, దాని నాదియందునిలిపి, సీస, గీత, తరువోజ అక్కర, రగడాది ఛందస్సులేవియు కావ్యముఖమున నిలుపరాదనియు తిక్కనరచనమువలన సంప్రదాయసిద్ధమైనది. కందమున నాదిని శ్రీకారమిడుటకు నవకాశమున్నను, కావ్యాదిని, కందము సమవృత్త ముకాకపోవుటచే ననగా నాల్గుపాదము లొకేరీతిని యుండకపోవుట చేతను కృతిముఖమున, కవిజనాశ్రయములోను శివతత్త్వసారములోను తప్ప తక్కినచోట్ల కానరాదు. కాబట్టి తిక్కనకాలముననను, నా వెనుకను, కృత్యాదిపద్యములు రెండు విధములుగా రచియింపబడుట యేర్పడినది. ఇదియే సంప్రదాయమైనది.

తిక్కనసోమయాజి, నన్నయకన్న భిన్నముగ శుద్ధసంస్కృత వృత్తమువీడి, సంస్కృతచ్ఛందస్సువలె నజరగణప్రధానమయ్యు సంస్కృతమున ప్రచురప్రచారములేని ఉత్పలమాలిక నుపయోగిం చుట, యాతఁడు దేశిసంప్రదాయమును, మార్గసంప్రదాయముతో మేళగించి యాపథమునకు నాచార్యపురుషుఁడైనవాఁడు. తిక్కనకు ముందుగ వెలసిన మల్లికార్జునపండితుఁడు వ్రాసిన శ్రీగిరిమల్లికార్జున శతకములో 'లోకములన్ని నీతనువులోనివ' అని ఉత్పములున్నట్లు కన్పట్టుచున్నవి. పాల్కురికి సోమనాథుఁడు గ్రంథములనన్నింటను శ్రీకార ముపయోగించినాఁడు. వృషాధిపశతకమును ననుభవసార మును నుత్పలమాలలతో ప్రారంభించినాఁడు. ఉత్పలమాలయంతకు ముందు మూఁడు శతాబ్దములక్రిందటనే కావ్యములఁ బ్రయుక్తమై యున్నది. నన్నయకన్నడమున పోకడలెఱింగియు, సంస్కృతపద్ధతి నవలంబింపవలసిన వాఁడగుటచే కావ్యాదిని సంస్కృతశ్లోకము వాడినాఁడు. నన్నయ పలుమారు పారాయణముచేసి జీర్ణించుకొన్న

పంపభారతమున నాది యుత్పలమాలయే కర్ణాటభాషలోఁ గలదు. కావున శివకవు లుపయోగించిన యీ యుత్పలమాలను గ్రహించి, తిక్కన, దేశిమార్గరచనల సమ్మేళనమును దేశీయపద్ధతిని చేసినాఁడు.

కేతన దశకుమారచరిత్రమున, మంచన కేయూర బాహుచరిత్రమున, మారన మార్కండేయ పురాణమున, శ్రీనాథుఁడు భీమఖండ, హరవిలాసములలోను, ఎఱ్ఱాప్రెగడ నృసింహపురాణమునను, ప్రౌఢకవిమల్లన రుక్మాంగదచరిత్రమునను, అయ్యలార్యుఁడు, యుద్ధకాండ శేషమునను నుత్పలమాలల రచియించియున్నారు.

పై దాని ననుసరించి, తిక్కన భారతరచనముగావించి, మార్గకవితాపథకమున నున్న దేశి సాహితీరీతులను, దేశీయములుగా చేసిన వెనుక, ముందుభాగమును రచియించిన నన్నయపథకమును, తరువాత విరాటాది పదునేను పర్వములురచించిన తిక్కన పథకమును, నా వెనుక వెలసిన వాఙ్మయమునకంతకు ప్రమాణమైనది. కావున నే కావ్యముఖమున శ్రీకారము నిలిపినపు డీరెండు మార్గములును పాటింపఁబడినవి.

ఉదాహరణములలో నొక్కసంబోధన విభక్తియందుతప్ప తక్కినచోట్ల ఉత్పలమాలయు చంపకమాలయు మాత్రమే యుపయుక్తములగును. తెలుఁగున మొదటి యుదాహరణము బసవోదాహరణమునుండి యిట్లే పాటింపఁబడినది. కాని బసవోదాహరణమున సంబోధనమునకూడ యుత్పలమాలిక కలదు. తక్కినవానిలో శార్దూలవృత్తములు కలవు. వృత్తములలో విభక్తులయందు తరువాతికవులు మత్తేభమునుకూడ వాడిరి. ఉదాహరణ ప్రారంభము శ్రీతో నుత్పలమాలతో ప్రారంభముగాన నిది దేశిరచనమే యని చెప్పనగును.

—: మంగళ మహాశ్రీవృత్తము :—

శ్రీకారము కృత్యాదినే గాక కృత్యంతమునఁగూడ నొకనియమముగా తెలుఁగు కవులు పాటించిరి. నన్నిచోడఁడు, శ్రీతో ప్రారం

తో ముగించినవారిలో తొలివాఁడు. ఈతఁడు మంగళ
వృత్తమును గ్రంథాంతమున నుపయోగించినాఁడు. దీని
పాల్కురికి సోమనాథుఁడు పండితారాధ్యచరిత్రమున
రమున మంగళమహాశ్రీలతో సంపూర్తిగావించినాఁడు.
వులలో నన్నెచోడని నియమము పాటించినవారు జక్కన
చరిత్ర) ముక్కుతిమ్మన (పారిజాతాపహరణము) వెన్నె
న (విష్ణుపురాణము) కాణాదము పెద్దనసోమయాజి
రామాయణము) మొదలగువారుకలరు.

ుఁగు ఛందస్సులలో మంగళమహాశ్రీ వృత్తముకలదు.
స్సులో కన్పట్టదు. మాలావృత్తములలోని లయగ్రాహి,
కన్నడమున లలితవృత్తముతో సరిపోవును. ఈవృత్తము
ప్రాథమికచ్ఛందో గ్రంథమని చెప్పఁబడిన కవిజనాశ్ర
దు. తరువాతిఛందో గ్రంథములయందు గలదు.
ముున కాకపోయిన తిక్కన గ్రంథమధ్య భాగమునందు
ాగించియున్నాఁడు[1]. వృత్తములపేరు, వృత్తములయంది
భావముగల[2] నన్నెచోడఁ డిట్లొకమాలా వృత్తమును
శ్రీతో వ్రాయగా తరువాత దీనికిని ప్రత్యేకముగ ఛంద
ము చెప్పిరాయని యూహపొడమక మానదు. లక్ష్య
లక్షణము బయలుదేరుట! కావున నీయూహ సరియైనదే
ుట్టివింకను నున్నవేమో యని పరిశీలించుట కర్తవ్య
నము గ్రహింపవచ్చును.

హారణములలో మొదటిదియగు బసవోదాహరణమున
ములే యున్నవి. కాని త్రిపురాంతకోదాహరణములో
ందు శార్దూలము ప్రయుక్తమైనది. ఇదియే తరువాతి
వడియైనది. సంబోధనలయందు నందఱును శార్దూలవృత్త

---

ర్యము. 2-29.

కొం ముద్రాలంకారము.

ములనే వాడిరి. ఉదాహరణ మధ్యమున హనుమోదాహరణము నుండి శార్దూలమత్తేభములను వాడుచుండిరి.

ఇట్లు కేవల సంస్కృతవృత్తములుగాని, సంస్కృతముగా చేయబడిన దేశివృత్తములుగాని నియతముగా వాడుటయు, నుదాహరణములో రెండవభాగమున ప్రయుక్తమగు పదకవితలో మార్పు లేక రగడలే ప్రధానముగ వాడుటయు జూడ, తెలుఁగుకవితలో సంస్కృతవృత్తములు వాడుకొనుటకు ప్రయత్నములు జరుగుచున్న ప్రాథమికావస్థనుండియు నుదాహరణ రచనము సాగుచున్నదని గ్రహించుట కవకాశముకలదు. కావున శతక, యక్షగాన, కావ్యాదులకన్న గ్రంథరూపమున తెలుఁగున తొలుత వెలువడినవి యుదాహరణములే యని చెప్పనగును.

## —: విభక్తి ప్రత్యయ విశేషములు :—

ఉదాహరణకావ్యములు విభక్తిప్రత్యయములనే నియతముగా నిరూపించుటకుఁ బుట్టినవని వ్యాకరణశాస్త్రీయదృష్టిని చెప్పవచ్చును. ఏలనన విభక్తిప్రత్యయములు భాషలో ప్రాథమికరూపముల నే రూపమున నుండునో, ఆ రూపముననే తరువాత నొక్కయుదాహరణములమాత్రమే ప్రయుక్తమగును. కావ్యాదులలో విభక్తిప్రత్యయముల నాయాకాలముల నేర్పడినవి యన్నియు నొకే కాలమున ప్రయుక్తమగుటకు వీలున్నది - ఉదాహరణముల నట్లుకాదు. ఇది మన తెలుఁగువిభక్తిపరిణామమును తెలిసికొనుట కెంతయు నుపయోగపడుచున్నది. ముఖ్యముగా తెలుఁగుననున్న విచిత్రపద్ధతి - భిన్నార్థకములగు రెండుప్రత్యయము లొకేవిభక్తినుండుట - యనునది తెలుఁగునకు, భాషాతత్త్వమునుబట్టి సరియైనదే యని నిశ్చయించుట కిది తోడ్పడును.

### తృతీయా విభక్తి, తో, తోడ.

ఇందులకుదాహరణముగా, తృతీయావిభక్తి ప్రత్యయములగు చే, చేత, తో, తోడ, అనువానిలో, తో, తోడ అను ప్రత్యయము

లే యుదాహరణమందునను ముందునకైన కానరావు. చే, చేత, మాత్రమే ప్రయుక్తమగును. నన్నయభారతమున, తృతీయావిభక్తి యందు రెండును ప్రయుక్తములై యున్నవి. కనుక నంతకుముందు తో, తోడ, అనునవి ప్రత్యయముల క్రింద పరిగణితములు కాలేదనియు వానికి ముందు చే, చేత మాత్రమే ప్రత్యయములనియు, క్రమముగా తో, తోడలు తృతీయావిభక్తిగా పరిగణితము లయ్యెననియు నూహింపవచ్చును. ఆంధ్రభాషాభూషణమున 'తోడ' తృతీయా విభక్తిలో నీయబడియుండలేదు. కావున క్రమముగా లక్ష్య గ్రంథమగు భారతమునుండి యీప్రత్యయము వ్యాకరణములలో తరువాత పరిగణితము కాదగును. కావ్యాలంకారచూడామణిలో (14 వ శతాబ్దమున) చేతకు, 'తోడ' నామాంతరముగా నిచ్చియున్నాఁడు. కాని 14 వ శతాబ్దముతరువాత నేటివఱకు రచితములైన యేయుదాహరణములలో, తో, తోడ ప్రత్యయము లుపయుక్తము కాలేదు. కావున "తోడ" 14 వ శతాబ్దమువఱకు తృతీయావిభక్తిప్రత్యయముగా పరిగణితము కాలేదనియు, నిది యుదాహరణములు గావున, నా నియమము ననుసరించి, ప్రాచీనసంప్రదాయము ననుసరించి, తొల్లి వెలసిన ప్రత్యయమే రచయిత లుపయోగించి, యాప్రత్యయ చరిత్ర మునకు తోడ్పడినారని తెలియగలము.

ఇట్లు తెలుఁగులో తృతీయావిభక్తిప్రత్యయములలో 15 వ శతాబ్దివఱకు, తో, తోడలు పరిగణితములగుటకు నవకాశమే లేక పోగా, నాంధ్రశబ్దచింతామణిలో "తోడ సహార్థేలూనః"-అని కారక- పరిచ్ఛేద సూత్రింపఁబడుటయు, దానిని రచించినవాఁడు నన్నయ భట్టనియు వాదించుట యెంత యసమంజసమో, విచక్షణులగు విద్వాంసు లూహింపగలరు. శాసనపద్యములలోగూడ తో, తోడలు లేవని ముందుదహరించినదానిని బట్టి గ్రహింపనగును.

## చతుర్థీ విభక్తి, కై, కొఱకు.

ఇట్టిదే చతుర్థీవిభక్తిప్రత్యయము. కై - కొఱకు - అనునవి. ఇందులో 'కొఱకు' అనునది - కావ్యాలంకారచూడామణిలో నామాం

తరముగా చతుర్థికిఁ జెప్పఁబడుటచేతను, నంతకుమున్ను ప్రయోగములు కానరాకుండుటచేతను, నాంధ్రభాషాభూషణమున చెప్పఁబడియుండకపోవుట చేతను, వ్యుత్పత్తిననుసరించి "కొఱ-కు" అని యొక స్వతంత్రపదమును నొకప్రత్యయమును గలిగిన సమస్తపదమగుట చేతను, నిది విభక్తి కాకపోయినను, తరువాతి కావ్యములలో ప్రయోగములు కానవచ్చుటచేతను, నవీనవ్యాకరణములలో నిదియును విభక్తిగా నంగీకరింపఁబడినది. ఇది యుదాహరణములయందెంతమాత్రమును ప్రయుక్తము కాలేదు. నన్నయభారతమున లేదు - శాసనములలో లేనేలేదు. అయినను, కై-కొఱకు "కొఱకు కయి చతుర్థ్యాస్తః" అని ఆంధ్రశబ్దచింతామణియందు సూత్రింపఁబడినదనియు, నది ప్రాథమిక వ్యాకరణమనియు, నది నన్నయకృతమనియు, వాదించువారింకను గలరు!

బసవోదాహరణములో చతుర్థీవిభక్తికి "కునై" "కినై" అను ప్రత్యయము లుపయుక్తములైనవి. ఇది వాస్తవముగా కున్+ఐ కిన్+ఐ=(కునయి) (కినయి) అనునవి - కాగా 'ఐ' లేక 'అయి' అను నదియే చతుర్థీవిభక్తిప్రయుక్తము. ఈ ప్రత్యయము తక్కిన యుదాహరణములలో ప్రయుక్తము కాలేదు. నీకునై - చేరుటకునై అను ప్రాచీన ప్రయోగములు, గలవు. కావున సోమనాథుఁడు దీని నుపయోగించియున్నాఁడు. కాని తెలుఁగునకు సంబంధించిన వ్యాకరణములలో తక్కిన వానివలె లాక్షణికులు దీనిని నిరూపించలేదు. దీనికి కారణము, 'కొఱకు' అను విభక్తిప్రత్యయము పై నొక్కొక్కప్పుడు, సిద్ధించుకొఱకునై - మర్దించుకొఱకునై అని వచ్చుచుండుట చేత దీనిని ప్రత్యేకింపలేకపోవుటయే యని యూహింపవచ్చును. మొదట 'కొఱకు' విభక్తి కానప్పుడు దానిపై వచ్చిన ప్రత్యయమునుమాత్రము విభక్తిగా నెట్లు పరిగణింతురు? కాని ప్రాచీనకాలమున నిట్టి చతుర్థీవిభక్తిరూపమున్నట్లును, నది యుదాహరణముల మూలముననే మనకు తెలియవచ్చుచున్నదని మనము గ్రహింపవచ్చును. ఇట్టివానివలన వీనిప్రత్యేకత తేటపడును.

త్రిపురాంతకోదాహరణమున "కై" అనునది నియతముగా ప్రయుక్తమై, ఆవెనుక "కై" ప్రత్యయమే తక్కినవానిలో గ్రహింపబడినది. ఒక్క కృష్ణోదాహరణమున నప్పకవి దీని సంప్రదాయమును విస్మరించి పద్యాలలో యడుగువైచినాఁడు. అదిముందు తెలుపుదును. ఉదాహరణములలో విభక్తిప్రత్యయములు పద్యములయందు పాదాంతముల భాసిల్ల నేరవు. కళికోత్కళికయందు మాత్రమే భాసిల్లును. అందును కళికలో ప్రతి పాదాంతమునను, ఉత్కళికలో చివరి రెండుపాదముల యందును భాసిల్లవలెను. దీని కుదాహరణముగా నీ క్రిందివిభక్తి నిచ్చుచున్నాఁడను.

చ॥ వసిగొని యెవ్వఁడేని బసవాఖ్యను నీ సుకృతాక్షరత్రయం
బొసగఁబఠించె నేని గిరి-జేశుని కాతని వక్త్రగహ్వరం
బసదృశగేహమన్న యవి-యార్యులవాక్యము లట్లకావునన్
బసవనఁ బుణ్యమూర్తిఁ దలపంగదె చిత్తమ! పాయకెప్పుడున్

కళిక

వెండియును భక్తాభివృద్ధిఁ జెందినవాని
బండమాయావాదపథము ద్రుంచినవాని
అద్వైత వాక్యసంహారుఁడై చనువాని
విధ్వస్తముల గెల్చి వీరుడయి మనువాని
మీమాంసకుల ముక్కు మిగుల గోసినవాని
తామసధ్వాంతంబు తగులు బాసినవాని
పెక్కుదైవంబులని పేరు మాపినవాని
ఒక్కఁడే రుద్రుఁడని యుక్తిఁ జూపినవాని

ఉత్కళిక

ప్రకృతివాదముఁ దుడిచి
వికృతవేషము లుడిచి
సకలవాదుల నోర్చి
సుకృతవాదము దీర్చి

భూమిభారము మాన్ప
గామించుగతిఁ జూప
నెమ్మి జాలినవాని
మమ్ము నేలినవాని

పై యుత్కళికలో చివర రెండు పాదంబులలో ద్వితీయావిభక్తి భాసించినది. తక్కినవానిలో పాదాంతమున విభక్తిప్రత్యయము లేనేలేదు. పై పద్యమును ద్వితీయావిభక్తిప్రత్యయము చివర కది గురువు అంతమునందు గల పద్యమగుటచే నిలుచుట కవకాశమే లేదు. ఇట్లే ప్రథమావిభక్తికూడ వృత్తములలో నిలువదు. ప్రథమ ద్వితీయా విభక్తుల ప్రత్యయములు రెండింటియందు యక్షరములు లఘువులు. కాని తృతీయావిభక్తి ప్రత్యయము చే, చేతలలో మొదటి అక్షరములు గురువులు. కాని 'నే' అనునది గురువైనను, స్వత్వమగుట చేతను, ద్రుతాంతముగ నుండినగాని శ్రవణసుఖదముగ నుండకపోవుట చేతను, శ్రుతిమనోహరమగు తెలుఁగు భాషకు నిట్టి పద్ధతి యస్వాభావికమగుటచే, దీనిని ఉదాహరణ పద్యములలో కవులుపయోగింపలేదు. దీనివలన 'చే' ప్రత్యయము మొదల ద్రుతాంతము కాదనియు, (ఒరుచేపడవు), మొదలగు తిక్కనాది మహాకవుల ప్రయోగములచే నదికళగానే యుండెననియు, నన్నయ ప్రయోగములలోగల 'చేన్' అను దాని ననుసరించి తరువాత నిది ద్రుతాంతముగా నెన్నబడియెననియు నూహింపవచ్చును. ఇక కై ప్రత్యయము.

బసవోదాహరణమున చతుర్థి 'కునై, కినై' అనుప్రత్యయములతోనున్నట్లు ముందు తెలిపితిని. త్రిపురాంతకుఁడు తనయుదాహరణములో చూపిన విశేషమేమనఁగా తక్కిన తృతీయాదిప్రత్యయముల యందువలె నుత్కళికయందు చివర రెండు పాదములయందే గాక, తక్కిన పాదములారింటియందును దీనిని చూపియున్నాఁడు.

పద్యమున - "త్రిపురాంతకదేవునకై నమస్కృతుల్"
అని చూపి, కళికయందు - శృంగారికినై

హారికినై
బావకునై
త్రోవకునై
జోగికినై
త్యాగికినై
దేవునకై
భావునకై

అని సోమనాథుని కునై, కినై, ప్రత్యయముల నుపయోగించి చివఱ రెండు పాదములలో మనకు నేటివఱకు నిలిచియున్న కై ప్రత్యయముతో ముగించినాఁడు. మఱియు నుత్కళికయందు-

కడు దీనతతో ముదితాపసికై
పడి నింటికిఁ జని వెడకప్పెరగై
కొని యాలుమగల వెనురచ్చలకై
చనుదెండని నిక్కము సేయుటకై
వెనుద్రిప్పిన గుండములోపలఁ గై
కొని చన యెప్పటి రూపముఁగై
కొని గుండయ మెచ్చిన వేల్పునకై
వినతపితా మహాఫణితల్పునకై ''

అని యన్నిపాదముల యందును నీ ప్రత్యయము పాటించినట్లుగా రచియించియున్నాఁడు.

—: విభక్త్యాభాస సంప్రదాయము :—

కాని వాస్తవముగా తాపసికై, రచ్చలకై, సేయుటకై, వేల్పునకై, తల్పునకై, అను చోట కై విభక్తి ప్రత్యయముగాని, తక్కిన చోట్ల, కప్పెర కైకొని లోపలఁగైకొని రూపముఁ గైకొని మున్నగువానిలోని "కై" విభక్తి ప్రత్యయ మెంతమాత్రమును కాదుకదా! ఇది కేవల శబ్దగతమే యైనను, దీనిని ప్రతిపాదాంతమున నుపయోగించి, యాపాదాంతము చతుర్థ్యంతముగాఁ దోపింపఁ

జేయుట యనునది యొక సంప్రదాయముగా తరువాతి యుదాహరణములందెల్ల పాటింపబడినది. ఈ సంప్రదాయమునుగూర్చి కావ్యాలంకార చూడామణిలో విన్నకోట పెద్దన్న—

అంత్య చాతుర్థికళికోత్కళి కాఖ్యఁజూడ
బడి చతుర్థియుఁబోలె చూపట్టపలయు

—4-ఉ. 18 పద్యము

అని చెప్పియున్నాఁడు. ఇది పై త్రిపురాంతకోదాహరణమునుఁ గూర్చిన చతుర్థీవిభక్తి పద్ధతినుండియే పెద్దన గ్రహించినాఁడనియు నంతకు ముందీపద్ధతి యనఁగా సోమనాథుని కాలమున లేదనియు మనము గ్రహింపవచ్చును. ఇచ్చట విభక్తిప్రత్యయము చివర భాసించి, తక్కినచోట్ల, ప్రత్యయరూపముగనే భాసించి, విభక్తి కాకపోయి, విభక్తి యనుభ్రమ కలుగఁ జేయుటయే "విభక్త్యాభాసమనియు" నది చతుర్థీవిభక్తియందు మాత్రము తప్పక చూపవలయుననియు, కావ్యాలంకార సంగ్రహమున (నరసభూపాలీయమున) నిట్లు చెప్పఁబడియున్నది.

కం॥ కలికోత్కలికలు పద్యము
లలరారు విభక్తులుం దదాభాసయుతో
త్కలికలు సజయతిపదమా
నల మానిని మొదలుగా నుదాహరణంబుల్.

కం॥ అందు విభక్త్యాభాసము
లందుఁ జతుర్థికిని; తెనుఁ గుదాహరణము పెం
పొందు గలికోత్కలికల
సందీప్తవిభక్తి తాళసప్రాసంబై.

ఇందు స్పష్టముగా చతుర్థీ విభక్తియందు మాత్రమే విభక్త్యాభాసము గలుగుననియు, నందు నుత్కలికయందే యొకదానియందు విభక్త్యాభాసముండుటచే "నాభాసయుతోత్కలికలు" అనియు చెప్పఁబడియున్నది. పై నరసభూపాలీయపద్యము విన్నకోట పెద్దన

సంప్రదాయముననుసరించి సరిగా నున్నది. అయినను నీనడుమ కావ్యాలంకార సంగ్రహమునకు (నరసభూపాలీయమునకు) బృహద్ వ్యాఖ్యరచించిన శిరోమణి సన్నిధానము సూర్యనారాయణశాస్త్రుల వారు, వారి వ్యాఖ్యానములో పై 'అందువిభక్త్యాభాసము' అను పద్యముదాహరించుచు, యిట్లు వ్రాసియున్నారు. (పుట 247).

"ఈ పద్యముయొక్క యర్థమస్పష్టము ... ఆంధ్రమున ... మరియు విభక్త్యాభాసాంకితములైన వాక్యములుగల యుత్కళిక లును లేవు."

పై వ్రాఁతవలన విమర్శకశిరోమణులకు నుదాహరణ సంప్రదాయమే తెలియులేదని చెప్పనగును. వారిట్టి విభక్త్యాభాసాంకిత ములైన యుదాహరణములను చూచినట్లు 254 పుటలో వారిచ్చిన యుదాహరణపట్టికలోని, "త్రిపురాంతకోదాహరణమే" సాక్ష్యము. మఱియు పరిశీలనలేకుండ వారిట్లు వ్రాయుటయేగాక యుదాహరణ లక్షణమును గూర్చి చర్చించినపుఁ డప్పకవియుదాహరణము ప్రమాణ ముగా గ్రహించుటచేత, వారియభిప్రాయములు మఱియును తల్ల క్రిందులైనవి. పై పద్యముయొక్క యర్థమస్పష్టముగాదు. వారికే యస్పష్టముగు నభిప్రాయముగలుగుటచే నర్థముచేసికొన లేకపోయి నారు.

అప్పకవి, తనకుముందుఁ మూఁడు దాహరణములలో త్రిపు రాంతక, వేంకటేశ్వర, హనుమోదాహరణములలో నీవిభక్త్యాభాస ములు కనుపట్టుచుండఁగా, నరసభూపాలీయమున నది లక్షణముగా చెప్పబడగా అప్పకవి, తనయుదాహరణమున దీనిని పాటింపకపోవుట యతని పరిశీలనలోపమేగాని వేఱొండుగాదు. అప్పకవి వెనుకఁ బుట్టిన శేషాద్ర్యుదాహరణమున నిది పాటింపఁబడుటచే నట్టిలక్షణము విస్మరించుట అప్పకవితప్పుగా నెన్ననగును. అట్టి తప్పులక్షణము నిచ్చినగ్రంథమును ప్రమాణీకరించుట యంతకన్న గొప్పతప్పిదము. అప్పకవి చతుర్థీవిభక్తి యుత్కళికలో—

"తొలిపుట్టువు నోముఫలంబున వే
బలువిడి నగు పేదతికంబున వే
సరికొందలమందుచు పయనంబై"

... ... ...

అని యిట్లు వ్రాసి, చివరపాదములలో
"కలిమిచ్చిన బాలస్నేహునకై
కలుములచే నేలినకృష్ణునకై"

అని యీ సంప్రదాయము మఱుఁగు పఱచినాఁడు.

ఒక్క చతుర్థీవిభక్తికే యిట్టి ప్రాధాన్యమెందులకని మనకు సందేహము గలుగవచ్చును. గాని యిట్లు చెప్పుటచేతనే తెలుఁగు కవు లుదాహరణములలో నొక విశిష్టమైన శాస్త్రీయ సంప్రదాయమును నిలిపినవారని మనమెంచవలసియున్నది.

తిక్కన శాంతిపర్వమున భీష్మధర్మజసంవాదమున విష్ణు మంత్ర ప్రభావముగూర్చి చెప్పుచు (4 ఆ-213) లో

"ప్రణవపూర్వకమగు నమఃపదము పొంత
మద్గుణైశ్వర్యవాచక సర్వవసన
నిర్వచనశబ్దములు క్రమనిష్ఠమెయి చ
తుర్థిగూర్పంగ మంత్రంబుఁ దోఁచు బెరసి."

అని చతుర్థినిఁ గూర్చిన సంప్రదాయము వివరించినాఁడు. ఉదాహరణము స్తోత్రరూపమగు గ్రంథమగుటచేతను, నది భగవంతునిఁ గూర్చియే ప్రధానముగ రచితమగుటచేతను, నిందు విభక్తిప్రత్యయములే నియతములగుటచేతను, చతుర్థిని నీ నియమము ప్రాచీన కవులు పాటించిరని తెలియుచున్నది.

## చతుర్థి

తెలుఁగునగల నీ విభక్త్యాభాససంప్రదాయము చిక్కదేవ రాయోదాహరణమున సంస్కృతమునగూడ పాటింపబడినది. విద్యానాథుని ప్రతాపరుద్రీయమునగూడ దీనికి లక్షణము వివరింపబడినది.

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయము,
విషయము సాహిత్యము
విభాగ సంఖ్య వ-33

అపిచ నూత్నరత్నఖచిత హర్మ్యరచిత తోషణాయ
విపులతర సమస్తదాన విహితవిబుధ పోషణాయ
సర్వచంద్ర చంద్రికావిభాసి కీర్తిమండనాయ
సర్వదేవతా వితానసన్నుతారి ఖండనాయ

ఉత్కలికా

సమరసమయ విహితమాయ
విమతకుమత రాడపాయ
కరణపటుత రోగ్రసాయ
కరణాకరణచణ దుపాయ
ఫలితమహిత జయనికాయ
విలసదతి మనోజ్ఞకాయ
కలితవివిధ భూషణాయ
లలితసరస భాషణాయ

వై వానిలో మొదటి యాఱుపంక్తులలోను విభక్తిప్రత్యయము లేదు గదా! ఇది తెలుఁగుననుసరించి విభక్త్యాభాసమేయని చెప్పనొప్పును.

మఱియు నీసందర్భమున తెలుఁగునకు తక్కిన ద్రావిడ భాషల లోవలె చతుర్థీవిభక్తియందొక్కటే ప్రత్యయమను విషయమును మనము మఱువరాదు.

“తక్కిన విభక్తులలో వివిధప్రత్యయములనొకటే యర్థమున ద్రావిడభాషలో వాడవచ్చునుగాని, చతుర్థీ ప్రత్యయముమాత్ర మొక్కటే యున్నది.”

“ఆయా ద్రావిడభాషలయందు ద్వితీయా, తృతీయా, పంచమీ సప్తమీ విభక్తులందు వివిధార్థములతో వివిధప్రత్యయము లున్నవి; కాని చతుర్థికి ప్రత్యయ మొక్కటి మాత్రమున్నది.” అని కాల్డువెల్లు ద్రావిడభాషా సామయిక వ్యాకరణము.

దీనినిబట్టి తెలుఁగున చతుర్థీవిభక్తికి రెండు ప్రత్యయములు లేవనియు 'కొఱకు' అనునది విభక్తి కాదనియు, నదివిభక్తిగా పరిగణింపక, తెలుఁగు వ్యాకరణమగు నాంధ్రభాషా భూషణమున నిచ్చట శాస్త్రీయమై యున్నదని గ్రహింపనగును. కావ్యాలంకార చూడామణిలో నది విభక్తికి నామాంతరముగా గ్రహింపబడుటయు పైయభిప్రాయమును బలపఱచుచున్నది.

చిన్నయసూరి బాలవ్యాకరణమున "కయి-కొఱకు" అని 'కై' ప్రత్యయమును రెండు లఘువులుగా నిరూపించినాఁడు. ఇది "కొఱకు కయి చతుర్థ్యాస్తః" యాంధ్ర శబ్దచింతామణిసూత్రము ననుసరించినది. కాని యిచ్చట 'కయి' అని గ్రహించిన మాత్రాగణ ప్రధానములగు సీసగీతాది పద్యములలో నెట్లయిన సరిపోవును గాని యితరగణప్రధానములగు శార్దూలాదివృత్తముల నెట్లు సరిపోవును? "నీకై వాక్పూజలొనర్తు." అని పాదమాదియందు "హరికై" యని పాదముచివఱను రెండులఘువులుగా నెట్లువీనిని సమర్థించుటయో దురూహ్యము. ప్రాచీనప్రయోగములు చూడక చిన్నయసూరి ఆంధ్రశబ్దచింతామణినే యాధారముగ గ్రహించినందువలన యిట్టి యవ్యవస్థ యేర్పడె నని చెప్పనగును. బాలవ్యాకరణవ్యాఖ్యాత లెవరును దీనినివఱకు తాఁక లేదు. కై ప్రత్యయమునకు నన్నయ కాలములో కు+ఐ=కై అని స్వరయతి యేకలదు. తఱవాతికవులు స్వరయతితోఁ బాటు 'కై' అను నేకాక్షరమేర్పడిన వెనుక దీనికి వ్యంజనయతికూడఁ బాటించిరి. 41 రకముల యతులను పేర్కొనిన గొప్పకవియగు నన్నెకవి దీనిని జాఱవిడచినాఁడు. చూడుడు :

(1) తే. అనఘ ! మామామశకుని నాకయిగడంగి.

—(సభా. 2-174 ఆనందప్రతి)

(2) " గాన యెంతవారికైన "

—భాగ. 7-8 పద్యము.

పంచమీవిభక్తియందు, 'వలన' అనుప్రత్యయము తప్ప తక్కినవి, "కంటె", "పట్టి" యుదాహరణములలో ప్రయుక్తముకా లేదు.

షష్ఠీవిభక్తియందు 'కు' ప్రత్యయమేగాని, యొక్క, లో, లోపల, వాడఁబడలేదు. సంబోధనలయందు 'ఓ' యనునది ప్రయుక్తము కాదు.

ఉదాహరణములలో పై వాడుకలను బట్టి చారిత్రకముగ విభక్తిప్రత్యయముల చరిత్రమును భాషాతత్త్వ సంప్రదాయాను సారముగ తెలిసికొనుటకు మనకెంతయేని యవకాశము కలదు. తెలుఁగు వ్యాకరణముల క్రమపరిణామముగూడ తెలిసికొనుటకుఁ దోడ్పడును.

---

# సంస్కృతోదాహరణములు

## వాని లక్షణములు

సంస్కృతమున మనకు లభ్యములైన మూఁడుదాహరణములలో నన్నియు తెలుఁగునఁగల నుదాహరణ లక్షణములే ప్రాయికముగా గలిగియున్నవి - దీనికి కారణము తెలుఁగులో నుదాహరణములు పుట్టినతరువాత సంస్కృతమున దానికి లక్షణ మేర్పడుటయే యని చెప్పనొప్పును. 12 వ శతాబ్దమున పాల్కురికి సోమనాథుఁడు బసవోదాహరణములను, తెలుఁగు సంస్కృతములలో వ్రాసిన వెనుక క్రీ. 1320 ప్రాంతమున సుప్రసిద్ధాంధ్ర దేశీయాలంకారికుఁడు విద్యానాథుఁడు ప్రతాపరుద్రీయమున నుదాహరణలక్షణ మిట్లు చెప్పియున్నాఁడు

> అథ క్షుద్ర ప్రబంధా నిరూప్యంతే—
> యేన కేనాపి తాళేన గద్యపద్యసమన్వితమ్।
> జయత్యుపక్రమమ్ మాలిన్యాదిప్రాసవిచిత్రితమ్॥
> తదుదాహరణం నామ విభక్త్యష్టక సంయుతమ్।

యత్రాదౌ జయత్యుపక్రమం మాలిన్యాదివృత్తం రమ్యం పద్యం నిబధ్యతే అనంతరమపి చేత్యుపక్రమమాణ అష్టవాక్యాని

సప్రాసాని సతాళాని ప్రతివిభక్తి నిబధ్యంతే అనంతరం విభక్త్యాభాసాః తదుదాహరణమ్.

వ్యాఖ్యానములో-అథ క్షుద్రప్రబంధేషూదాహరణస్య లక్షణమాహ యేనకేనేతి తాళేన చంచత్పుటాదినా గద్యైః క్రమేణ కలికోత్కలికా పరపర్యాయై ర్విభక్త్యా భాసాంకితై ర్వాక్యైః పద్యం ప్రతివాక్యమూదా తత్తద్వాక్య సమానవిభక్తి నాయకనామాంకిత శ్లోకైశ్చ సమన్వితమ్.

మాలినీనామ వృత్తవిశేషః 'ననమయయయుతేయం మాలినీ భోగిలోకై' రితిలక్షణాత్ - అత్ర లక్షణస్య న్యూనత్వాత్ వర్తమాన పదానాం చ సంకీర్ణత్వా దుభయం వారయన్ వ్యాచష్టే."

పై యుద్ధృతాంశమువలన నుదాహరణములు మాలినీ వృత్తముతోడను, జయతి యను నుపక్రమముతోడను నుండవలెననియు, నెనిమిది వాక్యములు లేక పాదములు తాళానుగుణములు కలిగినవి యుండవలెననియు, అవి కళికలనియు నందులోనగ ముత్కళికలనియు, నివి గద్య పదద్యములలో నుండుననియు నివి విభక్తులతోలుత నేది చెప్పబడునో, అది యే పద్యము, కళిక యుత్కళికల యందుండుననియు, నొకచో విభక్త్యాభాసము వెలయవలయు ననియు తెలియుచున్నది.

సంస్కృతోదాహరణములు పై దాని ననుసరించి మాలినీ వృత్తముతోడను, జయతిపదముతోడను ప్రారంభమగుచున్నవి. తక్కిన కళికోత్కలికలయందు విభక్తులు సక్రమముగా పాటింపబడినవి. ఇంతవఱకు నిట్లు తెలుఁగుదాహరణలక్షణము ననుసరించినను నావెనుక రెండిఁటికి కొంత భేద మగపడుచున్నది.

—: సార్వ విభక్తికము :—

తెలుఁగునందున్న ఉదాహరణములలో అష్టమీవిభక్తి చివఱ సార్వవిభక్తిస్వరూపమున నొక పద్యమున్నది - ఇది విద్యానాథుఁ డిచ్చిన యుదాహరణలక్షణమున లేదు. కావుననే వ్యాఖ్యాత

కుమారస్వామిసోమయాజి పై లక్షణవ్యాఖ్యానములో యింతకుముం దిచ్చినదాని వెనుక—

"యత్వేత్యాదినా అత్ర సంబోధన విభక్తి రష్టమీ ప్రబంధాంతే సర్వవిభక్త్యంకితో నవముశ్లోక శ్చేత్యాది విశేషాణామ్సాక్షి శ్లోకా సాహిత్యచింతామణౌ ద్రష్టవ్యాః" అని ప్రత్యేకముగ చెప్పినాఁడు.

ఈ సార్వవిభక్తిస్తవపద్యము పాల్కురికి సోమనాథుని సంస్కృత బసవోదాహరణమునం దున్నది - తెలుఁగు బసవోదాహరణమునకూడ నున్నది - విద్యానాథు డీలక్షణము నెట్లు విస్మరించెనో తెలియదు - ఈ సార్వవిభక్తిస్తవము తెనుఁగులో నుదాహరణమునకు ప్రత్యేకలక్షణముగా నున్నను, సంస్కృతమున కులశేఖరాళ్వారు ముకుందమాలలో నిట్లు సార్వవిభక్తికముగా నొక శ్లోకమున్నది.

కృష్ణో రక్షతు నో జగత్త్రయగురుః కృష్ణం నమస్యామ్యహం
కృష్ణేనామరశత్రవో వినిహతాః కృష్ణాయ తస్మై నమః
కృష్ణాదేవ సముత్థితం జగదిదం కృష్ణస్య దాసోస్మ్యహం
కృష్ణే తిష్ఠతి సర్వమేతదఖిలం హేకృష్ణ ! రక్షస్వ మామ్॥

కులశేఖరుఁడు సోమనాథునికిఁ బూర్వుఁడు. ఉదాహరణములలో సోమనాథుడే యీసార్వవిభక్తికస్తవమును నెలకొల్పెనని యూహింపనగును.

మఱియు నీ సార్వవిభక్తిక పద్యవిశేషమును సాహిత్యచింతామణి యను నలంకారశాస్త్రమునఁ జెప్పఁబడిన దని వ్యాఖ్యాత తెలిపినాడు. సాహిత్యచింతామణి తెలుఁగుదేశపు రెడ్డిరాజును, సర్వజ్ఞ బిరుదాంకితుఁడును శ్రీనాథుని కాశ్రయుఁడును నగు పెదకోమటి వేమభూపాలుఁడు రచించినది - ఇది సంస్కృతమైనను, దేశీయములగు రచనలఁగూర్చి, కృతికర్త తెలుఁగురాజగుటచే, విశేషముగఁ దెలిపినాఁడు.

## —: అంకితాంకిత పద్యము :—

ఈ సార్వవిభక్తిక స్తవమే గాక - అంకితాంక పద్యము కూడ వై వ్యాఖ్యయందు చెప్పఁబడియుండలేదు. ఇదియును సోమనాథుని సంస్కృతోదాహరణమునఁ జెప్పఁబడియున్నది - తెలుఁగునఁ జెప్పఁబడియుండలేదు.

సంస్కృతోదాహరణము చివర—

ఆర్యా :- శ్రీ బసవరాజగుణమణి
ఖచితమ్ జయతాత్ సువర్ణమేతత్
సోమసుకవినా రచితమ్
హృదయాభరణమ్ సదాముదాహరణమ్

అని అంకితాంకపద్యము చెప్పఁబడినది.

తెలుఁగున నుదాహరణములో బసవోదాహరణములో నిది లేక పోవుటచే త్రిపురాంతకోదాహరణమున నంకితాంకపద్యము లేదు - కాని తరువాతి దేయగు వేంకటేశ్వరోదాహరణమున—

ఉ॥ ఆరవితారకంబుగ నుదాహరణంబు రచించె భక్తి వి
స్తారతఁ దాళ్లపాకపుర శాసనుఁ డన్నయ తిమ్మనార్యుఁ డిం
పారఁగఁ జక్రనందక గదాంబుజధారికి శ్రీవధూమనో
హారికి, వేంకటాచల విహారికి శౌరికి నంకితంబుగన్.

అని కవిపేరు కృతి పతిపేరు, ఉదాహరణములోఁ జెప్పఁబడినవి-దీనిని తరువాత కవులందఱు ననుసరించిరి.

ప్రతాపరుద్రీయ వ్యాఖ్యానములో నీ యంకితాంకపద్యమును గూర్చి యిట్లు చెప్పియున్నాఁడు—

అంతే కవిప్రబంధనామాంకితాంక పద్యవిశేషం కుర్యాత్తదుక్తమ్ 'అంతేఽనుష్టుభ మార్యాం వా కవికృత్యాఖ్యయాన్వితాం । కుర్యాచ్చాటుప్రబంధానామయం సాధారణో విధిః.

[ప్రతాపరుద్రీయము - కావ్యప్రకరణము. పుట 83 వావిళ్లముద్రణాలయము 1927].

సాహిత్యచింతామణి యందిదియును చెప్పఁబడియుండుటచేత, పెదకోమటి వేమభూపాలుఁడు విద్యానాథుని లక్షణమును దేశీయపద్ధతులను గమనించి సంస్కరించి విశేషము చూపించినవాఁడని చెప్పఁదగును. ఈతనికి సోమనాథుని యుదాహరణమే లక్ష్యము - ఈ యంకితాంకపద్యమును సోమనాథుని కృతిలోని విశేషమే. కావున సోమనాథుఁడు, దేశీయవాఙ్మయమగు ద్విపదలోనే కాక, ఉదాహరణ వాఙ్మయములోకూడ ప్రత్యేకతను నిరూపించి, తరువాతివారికి మార్గదర్శకుఁడయ్యెను.

సంస్కృతమున, యతిప్రాసలు నిర్బంధములు కాకపోవుటచేత సోమనాథుఁడా భాషాలక్షణము ననుసరించి వానిని పాటింపలేదు. తరువాతి సంస్కృతోదాహరణములో, చిక దేవరాయోదాహరణమున, మాలినీ, కలికోత్కలికలలోను, శివోదాహరణమున నన్నింటి యందును యతిప్రాసలు పాటింపఁబడినవి.

పాల్కురికి సోమనాథునికి ముందు సంస్కృతభాషలో నతి ప్రాచీనకాలమునుండి యుదాహరణములున్నట్లు నీవలకే సూచించితిని. కాని యట్టి యుదాహరణ మొకటియేని, యుదాహరణమునకైన లభ్యముకాలేదు. మొత్తముమీద తెలుఁగున నున్నన్ని యుదాహరములు సంస్కృతభాషలో లేవనియే చెప్పనగును.

—: కలికోత్కలికల లక్షణములు :—

1. భరతనాట్యశాస్త్రమున—

శ్లో॥ గుర్వాదిరథ లఘ్వాదిర్యుగ్మస్సర్వలఘుస్స్మృతః।
చతుర్మాత్రాగణా జ్ఞేయాః పూర్వచ్ఛందోవికల్పనాః॥
పాతోర్ధకలికాన్ పాతాన్ కుర్యాల్లఘ్వక్షరేషు చ।
గుర్వక్షరే తాలగీతపాతాస్తు కలికా స్మృతాః॥

—31 అధ్యాయము 317-18 శ్లోకములు.

ఇందర్థకలికయన నుత్కలిక.

2. కావ్యాలంకారసూత్రవృత్తిలో వామనుఁడు—

గద్యం వృత్తగంధి చూర్ణముత్కలికాప్రాయం చ
పద్యభాగ వద్వృత్తగంధి
అనావిద్ధలలితపదం చూర్ణమ్
విపరీత ముత్కలికాప్రాయమ్.

దీనిపై గోపేంద్రతిప్పభూపాలుని కామధేనువ్యాఖ్య—

ఉత్కలికాప్రాయమితి - ఉత్కలికా ఉత్కంఠా. 'ఉత్కంఠోత్కలికేసమే' ఇత్యమరః. ఉత్కలికాయాః ప్రాయః ప్రయోగబాహుల్యమ్ యస్మింస్తత్ ఉత్కలికాప్రాయం గద్యమ్ యస్మిన్ శ్రూయమాణే శ్రోతౄణా ముత్కంఠా బహులా భవతీత్యర్థః. యద్వా కలికాశబ్దోఽత్ర లక్షణయా రుహిరుహికాయాం వర్తతే. ఉల్లసంతీ కలికాం రుహికాం ప్రైతి ప్రాప్నోతీత్యుత్కలికా ప్రాయమ్. యత్ర పదసందర్భపరిపాటీ కాండోపకాండ సందోహశాలినీ. కలికే ప్రోల్లసతి దదుత్కలికా ప్రాయమిత్యర్థః.

3. కేదారభట్టు వృత్తరత్నాకరమున—ఉక్తిచ్ఛందోభేదము.

ప్రథమమపరచరణ సముత్థంశ్రయతి యదిసలఘూ
ఇతరదితరగదితమపి, యది చ తుర్యమ్
చరణయుగళమవికృతమపరమితి కలికాసా.

పై వానిలోఁ గొన్నింటిని వివరించుచున్నాఁడను.

1. వృత్తగంధి - పద్యభాగముగలది-దీర్ఘసమాసములుగలది.

2. చూర్ణము - అల్పసమాసములుగలది - ఇదియేచూర్ణిక.

3. ఉత్కలికా - దీర్ఘసమాసరచనముగలది. వృత్తగంధికిని దీనికిని భేద మేమనిన, రెండును దీర్ఘసమాసరచనములే యైనను, నొకదానియందు వృత్తభాగము స్పష్టముగా కానవచ్చును, ఉత్కలికయందు కానరాదు.

ఉత్కలికలు దీర్ఘసమాసరచనములగుటచేతను, ద్రవిడభాష లోనిదగు తెలుఁగున దీర్ఘసమాసరచనము భాషాతత్త్వమువలన కుదురుపడక పోవుటచేతను, నుత్కలిక యేకసమాసముగా నుండవలయునని నియమ ముదాహరణములలో పేర్కొనఁబడినది. తెలుఁగున నేకసమాసము, క్త్వార్థకక్రియలతో నడిపి, చివఱ సమాపకక్రియతో నంతమునొందించి, విభక్త్యంతముగా జేయుటవలన నేర్పడును.

ఉదాహరణములలో నిట్టే యేకసమాసరచనము గావింపఁబడినది. పంచమీ విభక్తి యుత్కలిక. (త్రిపురాంతకోదాహరణము).

తన కినుకలోఁ బుట్టి
కనలి దక్షునిఁ గొట్టి
యడరి వేల్పులఁ బఱచి
తొడరి జన్నము చెఱచి
వీరభద్రుఁడు వచ్చి
జేరి మ్రొక్కిన మెచ్చి
యలరు నిత్యునివలన
దళిక దైత్యునివలన.

ఇచట సమాపకక్రియతోనున్న వాక్యము నేకసమాసముగా నుదాహరణముల కవులు వాడియున్నారు.

గద్యములనగా నిట్టిరచనలే కాని నేటి వచనము లెంతమాత్రమును గావు. ఈగద్యలే ప్రాచీనకాలమున వచనములుగా పరిగణితములు - చూడుఁడు:—తాళ్లపాక వారివచనములు - ఇవి వేంకటేశ్వరవచనము లనుపేర బరఁగుచున్నవి ఇవి యన్నియు రాగములతో, తాళములతో పాడఁదగినవి.

స్పష్టతకొఱకు నొక యుదాహరణము చూపుచున్నాను.

శ్రీ వేంకటగిరి దేవా! నాదేహంబు నీవుండెడి నిత్యనివాసంబు: నాజ్ఞాన విజ్ఞానంబులు నీయుభయపార్శ్వముల దీపంబులు, నాముఖఁ

జెటిమలయూర్పులు నీయిరుదెసలంబట్టెడి యాలవట్టంబులు. నామ నోరాగంబు నీకుం జంద్రకావివలువ ; నీకు మ్రొక్కనెత్తిన చేతులు రెండును మరకతతోరణంబులు ; నాభక్తియే నీకు సింహాసనంబు ; నామేనంబొడమినపులకలు నీకు గుదులుగ్రుచ్చి యర్పించిన పూదండలు ; నేమిమ్ము నుతించిన నుతులయక్షర రచంబులు భేరీభాంకార ఘంటికా నినాదంబులు నాపుణ్యపరిపాక ఫలంబులు నీకునైవేద్య తాంబులాదులు ; మదీయనిత్య నివాసమయనీరీక్షణంబులు నీసర్వాంగంబుల నలందిన తట్టుపునుంగు నాసాత్త్విక కగణంబు నీకు ధూపపరిమళంబు; నీవు దేవదేవుఁడవు నేనర్చకుండను; ఈరీతి నిత్యోత్సవంబు నాయందు నవధరింప శ్రీ వేంకటేశ్వరా[1] ! మఱియు

ఇదియే గుజ్జరియేకతాళిగా పాడఁదగినకీర్తన—

> శ్రీ వేంకటగిరిదేవా ! నాదేహంబు నీవుండెడి నిత్యావాసంబు
> నాజ్ఞాన విజ్ఞానంబులు నీయుభయపార్శ్వంబుల దీపంబులు
> నాముకుఁ జెటిమల యూర్పులు నీయిరుదెసలం బట్టెడి యాల
> వట్టంబులు
> నామనోరాగంబు నీకు చంద్రకావి వలువ
>
> ... ... ... ...
>
> ఈరీతి నిత్యోత్సవంబు నాయందునవధరింప 'శ్రీవేంకటేశ్వరా!'

ఇట్లే 'ఏగంటివారి' వచనములని, చిలుకపాటివారి వచనములని యమూద్రితములగు రచనములన్నియు సంకీర్తనలుగా రాగతాళములతో పాడఁదగినవియే కాని, నేడు మనము వ్యవహరించు వచనము (Prose) అనునది యెంతమాత్రమును కాదు. వచనములిట్టి వృత్తగంధులగుటచేతనే కొందఱు ప్రాచీనకవులు తాము పద్యకావ్యములు వ్రాసినను వానిని వచనములని పేర్కొనినారు. హరిభట్టు, ఉత్తరనారసింహపురాణమున నట్లే చెప్పినాడు. లోకేరావు

---

1. (The Minor works of Tallapakam Poets - Annamacharya & his sons (Peda Tirumalacharya) - వైరాగ్యవచన మాలికాగీతము. పుట 93.

సోమన శివరాత్రిమహాత్మ్యమును వచనకావ్యముగా రచియించితి నని తన బలభద్రవిజయమునఁ జెప్పుకొన్నాఁడు. అది పద్యకావ్యము-
1 "అల శివరాత్రిమహత్త్వము తెలుఁగు వలనుగా వచనకావ్యము చేసినాఁడ" అని యాతనివాక్యము.

మఱియు తిక్కన నిర్వచనోత్తరరామాయణమున—

వచనము లేకయు, వర్ణన
రచియింపఁగ నొంతవచ్చుఁ బ్రౌఢులకుఁ గథా
ప్రచయము బద్యములన పొం
దుచితంబగఁ జెప్ప టార్యులొప్పిదమనరే. (1-15)

అని చెప్పిన పద్యములో వచనమనగా నిట్టి సమాసభూయిష్ఠమై వృత్తగంధితోఁగూడిన గద్యరచన యని మనము తెలుసుకొనఁదగును.

తిక్కనకుముందు, గద్యపద్యమయములగు చంపూకావ్యములు వెలసినవి - అందును వస్తువిస్తరములగు ప్రబంధరీతిగల విశేషవర్ణనాత్మకములునైన, దీర్ఘసమాసభూయిష్ఠములునునగు కావ్యములు గలవు - తిక్కనతాత మంత్రి భాస్కరుడు రచియించిన రామాయణమున వచనములు దీర్ఘసమాస సంపూర్ణములై యున్నవి - దానికి కారణము అటవీవర్ణనము మున్నగువానియందు గద్యము శోభించినట్లు పద్యముశోభింపదను నాలంకారికోక్తినిబట్టి (యదాహి అటవీవర్ణనాదౌ గద్యం ప్రగల్భతే - సరస్వతీ కంఠాభరణము)- ప్రాచీనులైన తెలుఁగుకవు లిట్లు వ్రాసియుందురనియు, తరువాతనది శిష్టాచారమయ్యెననియు నూహింపఁదగును. [2] సమాసరచనము తెలుఁగునకు స్వభావసిద్ధము కాదనియే తిక్కన 'అలతియలతిఁపదములకాహాల సంధించనవిధమున, నా పథకమును వీడి జాతీయమగు తెలుఁగు కవిత రచనను సృష్టించినాఁడు.

1. తంజావూరి పుస్తకభాండాగారము - గ్రంథసూచి సంఖ్య 306 పుట 95.

2. బమ్మెరపోతన భాగవతమున 'గజేంద్రమోక్షణమున' అది మఱియు మాతులుంగలనంగ చూతకేతకీ భల్లాతకామ్రాతక పనస ... ... ... ... ... ... ... ఇత్యాది యంతయు గద్యతోఁకూడియుండుట పైసంప్రదాయము ననుసరించినది.

తిక్కనకుముందు వెలసిన తెలుఁగు మహాకావ్యములలో నన్నయ భారతభాగము, నన్నెచోడని కుమారసంభవము ముఖ్యమైనవి -

వీనిలో నన్నయభారతభాగమున వచనము వ్రాసినను నది వృత్తగంధిగానే రచియించియున్నాఁడు. దానికి నొకటి రెండుదాహరణముల నిచ్చుచున్నాను. "వ. ఇట్టి మహోత్పాతంబులు పుట్టిన ... ... ...

కం. ఇట్టి మహోత్పాతంబులు
పుట్టిన ... ... ...

వ. అని కుంతియును మాద్రియును ... సీ. అని కుంతియును మాద్రియును ..." అని సీసపద్యము* ఇక నన్నెచోడఁడు, వచనమును శబ్దాలంకారములతో సమాసభూయిష్ఠముగా రచియించినాఁడు. కాఁబట్టి తిక్కన యీ పథకమును వీడి దేశీయపద్ధతిని కృతిని నిర్వచనముగ రచియించినాఁడు. కావున తిక్కన "వచనములేకయ వర్ణన రచియింపఁగ" అనుచో నచ్చట వచనమన ప్రాచీన సంస్కృత సంప్రదాయ రచనానుసారులగు గద్యలేయని గ్రహించవలెను. తిక్కన కవితను నామూలముగ జీర్ణించుకొన్న విద్వత్కవి మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్నకవి తన బిల్వేశ్వరీయమును నిర్వచనోత్తర రామాయణమువలెనే రచియించి తన్మార్గదర్శియగు తిక్కన నిట్లు ప్రశంసించినారు.

ఉ. పేరిడి పద్యకావ్యమని పెద్దఁగ గద్దెను బెంచి నించి యీ
పేరు నిరర్థకంబుగను పెంపఱఁజేయుటకన్న మున్నె యీ
దారిని గాదటంచు దగ ధన్యుఁడు మాన్యుఁడు తిక్కయజ్వ దా
నేరిమిఁజేసె నిర్వచననిష్ఠను నుత్తరరామసత్కథన్.

ఇంతియేకాక, మనము దేశిరచనలనుకొనుచున్న ద్విపదలు శతకములు రగడలు మున్నగువానిలో, వచనములుండుటకే యవ

---

* చూడుఁడు. నా వ్యాసము నన్నయయుగము నాఁటి తెనుగు వాఙ్మయము- ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక. (1950-51) పుటలు 128-146.

కాశము లేదుగదా ! ఇక చంపూపద్ధతి (గద్యపద్యమయము) సంస్కృత సంస్కారము పొందిన దేశిరచనయగుటచే, తిక్కన యాపథకము వీడి ప్రాచీన సంస్కృత కావ్య సాంప్రదాయమును ననుసరించి, అనఁగా రఘువంశాది కావ్యములవలె, నిర్గద్యముగను, తెలుఁగున కావ్యరచనకు మార్గదర్శకుఁడయ్యెను. మఱియు నీ పద్ధతి జాతీయమగుటచే తిక్కన, తాను నిర్వచనోత్తర రామాయణములో, తెలుఁగున విశేష ప్రచారములోనున్న, కందము, తేఁటగీతి, ఆటవెలఁది, సీసము, చంపకము, ఉత్పలము, మత్తేభము, శార్దూలము, ఆశ్వాసాంతమున మాలిని, తప్ప తక్కిన వృత్తములుగాని జాతులుగాని వాడనే లేదు. ఇచట తిక్కన తక్కిన వృత్తరచన చేయకుండుటకు కావ్యరచనా పథకమును, నిట్టి నూతనమార్గమునకు ద్రిప్పుటకేగాని, యతనికి తక్కిన వృత్తరచనము చేయుట యసాధ్యమని కాదు. భారతమున నట్టిరచన తనకుసాధ్యమని తిక్కన చూపియే యున్నాఁడు.

పైనుదాహరించిన విషయమును బట్టి గద్యపద్యమయములగు చంపువులు మనభాషలో మార్గకవితలో దొలుత వెలసెననియు, నుదాహరణములో గద్యపద్య కవిత లంతకుముందు చాలకాలము క్రిందటనే వెలసియుండవలెనని తెలియుచున్నదిక దా. దేశి కవితకు సంబంధించినదొకటియు, మార్గకవితకు సంబంధిచినదొకటియు గలిసి తొలుత గ్రంథరూపమున కానవచ్చుచున్నవి గాన తెలుఁగులో తొలి గ్రంథరూపము లుదాహరణము లేయని చెప్పనొప్పును.

## —: ఛందస్సు - రగడలు :—

ఉదాహరణమున నుపయుక్తములగు రగడలు మాత్రాచ్ఛందస్సునకు సంబంధించినవి. ఈ రగడలు తెలుఁగులోఁ బ్రాచీనకాలమునుండి యున్నట్లు తెలియుచున్నను వీనికి తెలుఁగులో ప్రథమచ్ఛందో గ్రంథమని చెప్పఁదగిన కవిజనాశ్రయమున లక్షణము లేదు. తరువాత విన్నకోట పెద్దన కావ్యాలంకారచూడామణిలో నిట్లు చెప్పినాఁడు.—

కం॥ సరియగు పదితేకులచేఁ
బరువడి నుత్సాహవృత్త పదయుగళముచే
నిరవుగ వడి ప్రాసంబుల
నరుదుగ రచియింప రగడ యగు తగు వృత్తిన్.

—చతుర్థోల్లాసము. 40 పద్యము.

కాని వైలక్షణసమగ్రము - రగడలనుగూర్చి విపులముగాఁ జెప్పిన వాఁడనంతుఁడు. అతఁ డీక్రింది విధములను పేర్కొనినాఁడు.

రగడలక్షణము :—

కం॥ ఆద్యంత ప్రాసంబులు
హృద్యంబుగ రెంటరెంట నిడి పాదము లు
ద్యద్యతులఁ గూర్పఁదగు నన
వద్యంబగు రగడలందు వారిజనాభా !

1. హయప్రచార రగడ లేక తురగవల్గనరగడ—

హనచతుష్టయంబు బుతుల
జనితయతులఁ జరగుఁ గృతుల
జను హయప్రచార రగడ
వినుతశాస్త్రవిదులు బొగడ.

శ్రీసతీశుఁ బరమపురుషుఁ జిత్తమున దలంచువారు
వాసవాది నిఖలదివిజవంద్యు నాశ్రయించువారు
నిటజనింప రనఁగ నన్వయించుఁ దురగ వల్గనంబు
పటుదినేశలఘువిరామ భానుమద్గణాష్టకంబు.

వైలక్షణములో హనచతుష్టయమనఁగా 4 హగణములు (గలములు) 4 నగణములు = 3 లఘువులు నొక పాదమునందుండుననియు, నది రెండు భాగములనియు, నొక్కొక్క భాగమున 4 గలములు = X = 2 లఘువులు కావున హగణము 3 లఘువులు 4×3=12 లఘువులుండు ననియు రెండుపాదములు చేర్చినపుడు, దినేశలఘువు అనగా 12 వ లఘువు దాటినవెనుక యతియనియు ననంతుఁడు చెప్పినాడు.

మఱియు నొక్క పాదమున 12 లఘువులు నున్నప్పు డాఱవ యక్షరము (ఋతువిరామము) పై యతి యని చెప్పినాఁడు. లక్షణమునందు 'జనితయతులఁ - జరగుఁగృతుల' అనునది దీనిని ధృఢపఱచును. అనంతుఁడు లక్ష్యమున రెండుపాదము లొకటిగాఁజేసి, లక్షణమున నొకపాదమే చూపుటచే నా రగడ ప్రాచీనసంప్రదాయము తెలిసి కొనుటకు వీలుకలుగుచున్నది. సంగీతశాస్త్రమున లఘువనఁగా మాత్రయని నిర్వచనము.

కం॥ మాత్రయన నొక్క లఘువగు
మాత్రాద్వయ మైన గురుసమాహ్వయ మయ్యెన్
మాత్రాత్రయంబు ప్లుతమగు
మాత్రార్ధము ద్రుతము భరత మతమునఁ జెలఁగున్.

—తాళ్లపాక అన్నమయ్యగారి సంకీర్తనలక్షణము 38 పద్యము.

కాబట్టి మూఁడేసి మాత్రలకు విఱుగుచు నడచు నీరగడ త్రిస్రగతికి సరిపోవును - [1] త్రిస్రమనఁగ మూఁడుమాత్రలు లేక మూఁడక్షరముల కాలము - దీనికి నుదాహరణము - మఱియు, మట్టి, మ్రాని, మొదలమరగి యున్న గురునిచేత - ఇచట మట్టి, మ్రాని, ఉన్న, చేత, అను వానిలో గురువును రెండు లఘువులుగా నెన్నవలెను - దీనిలో తొలి భాగము - మఱియు, మట్టి మ్రాని, మొదల - అనునదియే మొదట హయప్రచార రగడ భాగమని 6 వ యక్షరము యతి తెలుపుచున్నది- మఱియు సాధారణముగ జనపద వ్యవహారమున నున్న పదములే, యిట్టి రచనల కాధారము లగుటచేత, నీ భాగము 12 అక్షరముల పాదములో 6 అక్షరములు గల పాదమే దీని మూలమని యీ క్రింది వ్యవహారములలోనున్న పాట వరుసవలె నుండు మాటలు వ్యక్తపఱచుచున్నవి.

ఏమి చెట్టు కడిమి చెట్టు
ఏమి కడిమి

---

1. సంగీతమున దీనికే త్ర్యశ్రమని వ్యవహారము,

పై దానిలో——ఏమిచెట్టు
కడిమి చెట్టు.

అనునపుడు ద్వితీయమగు నన్ప్రాసకూడ పాటింపఁబడినది. ఇందును నాలుగేసిలఘువులే - కాబట్టి తెలుఁగు భాషకు స్వతస్సిద్ధమగు నిట్టి జనపద గేయములనుండియే మన సంగీత సాహిత్యములు బయలు వెడలినవని తెలిసికొనఁదగును - దీనిసంగీతసంప్రదాయమును తెలిసిన నీ విషయ మింకను స్పష్టమగును - మాత్ర యనగా నొకలఘువని సంగీతశాస్త్ర సంప్రదాయమని యీవఱకుఁజెప్పఁబడినది - లఘు వనంగా మాత్ర. ఈమాత్ర స్వరసంప్రదాయము ననుసరించి, రెండు ద్రుతములు గలది. ఈద్రుతమునకు సంగీతశాస్త్రమున తాళ మునకు నక్షరమని పేరుండుట చేతను 6 ద్రుతములు లేక, 6 అక్షర ములకాలముగల రూపకతాళము దీనికి చెప్పఁబడినది - కాఁబట్టి యే రంగరాట్‌ఛందస్సులో దీనికి రూపకతాళము సరిగానున్నది-

2. విజయమంగళము - పై హయప్రచార రగడ లేక తురగ వల్గనము రెండుపాదము లొకదానినిగాఁజేసి, యట్టి రెండుపాదములకు ప్రాసపాటించుట-

శ్రీధరాయ శిష్ట జననిషేవితాయ భక్తలోక
జీవితాయ గర్వితోరుసింధురాజ బంధనాయ
గాధిపుత్రయజ్ఞ విఘ్నకార మహాసురీమహోగ్ర
కాయ శైల దళననిపుణఘనసురాధిపాయుధాయ
కేశవాయ తే నమోస్తు కృష్ణ కృష్ణ పాహి యనుచుఁ
కేలుమొగిచి మాటిమాటి కృష్ణు బలికె ననుచు నిట్లు
దేశభాషణములఁ జెప్ప ద్విగుణతురగవల్గనమునఁ
దేరు విజయమంగళంబు తీయ చెఱకురసమునట్లు.

ఈ రగడ హయప్రచారమునకు రెట్టింపుగావున నిందును మూఁడు మాత్రలకు విఱుగును. కావున దీనికిని రూపకతాళమే చెప్పబడినది.

3. ద్విరద గతిరగడ—

శ్రీయువతి నిజయువతిఁ జేసి యెంతయుమించి
కాయజునిఁ దనతనయుఁగా నెలమిఁ బాటించి
సకల దేవతలఁ బరిజనులుగా మన్నించి
ప్రకటగతి శ్రుతులనుతి పాఠకులఁ గావించి
హరియొప్పు ననవొప్పు నవతార లఘువిరతి
శరధితగనలల భలసలతరల ద్విరదగతి.

ఇది 5 మాత్రలు లేక లఘువులకు విఱుగునది. శ్రీయువతి, నిజయు వతి జేసియెం, తయుమించి. (2 లఘువులు = 1 గురువు) 5×4 = 20 మాత్రలు కావున అవతారవిరతి. అనగా 10 అక్షరముపైని 11 వ అక్షరము యతి.

దీనికి జంపెతాళము. ఇది ఖండగతిని నడచునది. అనగా 5 అక్షరము లకు విఱుగుచు నడచునది.

4. జయభద్రరగడ—

శ్రీకి నాథుండనఁగ జిత్తజుని గురుఁడనఁగ
శేషశయనుండనఁగఁ జెలువుగఁజతుర్భుజుఁడు
సాకాసుల నేలు నముచిసూదనుపూజ
నతఁడు దాఁగైకొన్న నందగోపాత్మజుఁడు
ఇతనిఁగొల్చినఁగాని యిహపరంబులు గలుగ
వితరసేనలననగ నెనగు నిర్విభుడంచు
జతురమతులొనరింప జయభద్రరగడ
లిటు సద్విరద గతిరెంటఁ బాటింపులుంబెంచు.

ఇది ద్విరదగతిరగడకు రెట్టింపుగాన 21 వ అక్షరము యతి. తాళము జంపెతాళము.

5. మధురగతిరగడ—

శ్రీవనితాధిపుఁ జేరిభజింపుఁడు
భావజజనకుని భక్తిఁదలంపుఁడు

అని గగనలభస లను నాల్గిటఁగృతి
జను గజలఘు వి శ్రమము మధురగతి.

ఇది 4 మాత్రలు లేక లఘువులతో విఱుగుచు నడచునది. శ్రీవని, తాధివు, జేరిభ, జింపుఁడు = (2 ల = 1 గ) $4 \times 4 = 16$ మాత్రలు గావున గజవిశ్రమము అనగా 8 వ అక్షరము పైని విశ్రమము. దీనికి ఏకతాళము. ఇది చతురశ్రగతిని నడచును. అనగా నాలుగక్షరములకు విఱుగును. ఏకతాళమునకు తాళాంగము 4 అక్షరముల కాలము. అనగా సంగీతసంప్రదాయమున నొకలఘుకాలమున 2 అనుద్రుతములు+2 ద్రుతములుండును. సంగీతము స్వరప్రధానముగావున, $4 \times 4 = 16$ అవి సాహిత్యమున వర్ణములు గావున 4 అక్షరముల కాలమైనది.

6. హరిగతియనురగడ——

శ్రీరామాకుచకుంకుమ పంకము
చేఁబొలుపగు విపులోరః ఫలకము
తార తుషార పటీరసమానో
దకవాహిని యొదవిన పదకమలము
అతిశయమై యలవడునే దేవుని
ననవరతోదారత నాహరిగతి
ఇతరులకలవడదని నృపలఘుయతి
నిభననలగ భభసలనగును హరిగతి.

ఇది మధురగతి రగడకు రెట్టింపుగావున - నృపయతి - 16 అక్షరముల పైని చెప్పఁబడినది. తాళము-ఏకతాళము.

7. వృషభగతిరగడ——

శ్రీమనోహరు నంబుజోదరు
చిత్తజాతగు రుందలంచెద
కామితార్థవిధాయి నిర్జిత
కాళియాహిని నాశ్రయించెద

నను వుగా భగణములు భానున
మన్వితద్వితయములు నాలుగు
ననిమిషాధిపలఘుయతి నిడగ
నలరు వృషభగమనము మేలగు.

ఇది మిశ్రజాతికిఁ జేరినది. అనగా నేడుమాత్రలకు లేక లఘువులకు విఱుగునది. శ్రీమనోహరు - నంబుజోదరు - చిత్తజాతగు - రుందలం చెద 7 × 4 = 28 కావున అనిమిషాధిపయతి - అనగా 14 వ అక్షరము పై యతి - ఇది మిశ్రగతి - త్రిపుటతాళము.

8. హరిణగతి—

శ్రీనివాసుభ జింతు నేనని
పూని కుజనుల పొంతఁబోవని
భానుయుతనల భసగగంబుల
లోన నిరుదోలును నగంబుల
నిరవుగా నిరువాఱులఘువుల
నెల్లవారును నొగి గణింపఁగ
విరతులను గావింప నిమ్మొల
హరిణగతి చెలువగు జగమ్మొల.

ఇది వృషభగతిలో నగము—

శ్రీనివాసు భజింతు నేనని
పూని కుజనుల పొంత బోవని.

ఇందు 7 అక్షరముపైన 8 అక్షరము యతిపాటింపబడినది.

అనంతుఁడిచ్చిన రగడలక్షణములలో లఘువులపైని విశ్రమము చెప్పినాడు. ఇది ప్రాచీనసంప్రదాయపద్ధతి ననుసరించినది. తొలుత చతుర్మాత్రాపద్ధతిని మాత్రాచ్ఛందస్సులు ప్రస్తరింపబడినవి. ఆపైని అక్షరగణములలోని శ్రుతిసౌఖ్యము కొఱకు చతుర్మాత్రా పద్ధతిని విడిచి నలములను విడచి గగములను చేకొనిరి. అనంతుఁ డీరెండు మార్గములనుకూడ పై లక్షణములలోఁ జూపినాఁడు. ఇందలి

యతి సంగీతశాస్త్రమున చెప్పఁబడినదియే - సాహిత్యమున కెక్కినది. ఇది యొక్కటియే తెలుఁగుభాషకు, సంగీతసాహిత్యములకుగల యవినాభావసంబంధమును తెలుపఁ జాలును. యతిస్థానమందు సాజాత్యవర్ణమున్న శ్రుతిహితముగనుండుట యీ కారణమువలననే యని యెన్ననగును.

రగడలు, నన్నయభట్టు భారతభాగమునను, నన్నిచోడుఁడు కుమారసంభవమున నుపయోగింపకపోయినను, తరువాతికవులు వీనిని చంపూకావ్యములనఁదగిన ప్రబంధములలో వాడుకచేసిరి. రగడలు కన్నడమున క్రీ.శ. 840 ప్రాంతములకే వర్ధిల్లుచున్నట్లు కవిరాజమార్గము తెలుపుచున్నది. క్రీ.శ. 940 లో పంపమహాకవి లలిత, మందానిలరగడల వాడియున్నాడు. క్రీ.శ. 990 ప్రాంతముల నాగవర్మ ఛందోంబుధియందు, లలిత, మందానిల, ఉత్సవ అను మూఁడు విధములగు రగడల నిచ్చియున్నాఁడు. వీనిలో మందానిలము తెలుఁగున మధురగతికి, లలిత ద్విరదగతికి, ఉత్సవ, తురగవల్గనరగడలకు సరిపోవును. తెలుఁగున ప్రథమచ్ఛందోగ్రంథమని చెప్పఁదగిన కవిజనాశ్రయమున నీరగడలక్షణములు లేవు. క్రీ.శ. 1402 ప్రాంతమున కావ్యాలంకార చూడామణిలో నలఁతిగను అనఁగా ఉత్సాహ ద్వితయ రగడగలదు. క్రీ.శ. 1435 లో అనంతుని ఛందస్సున సంపూర్ణముగను విపులముగను నీరగడలకు లక్షణము చెప్పఁబడినది. దాని ననుసరించియే తరువాతివారును లక్షణములను రచియించిరి.

సంస్కృతమున నీరగడ వృత్తము ప్రచారమునలేదు. ఇది దాక్షిణాత్య సంస్కృత కావ్యములయందు మాత్రము కన్పట్టుచున్నది. క్రీ.శ. 9 వ శతాబ్దినాటి సోమదేవసూరి 'యశస్తిలక' చంపువున రగడలుకలవు. అందొకరగడ వచనభేదముగా ముద్రితమైనది. (చూ. యశస్తిలక చంపువు - నిర్ణయసాగర ముద్రాక్షరశాల 1916 పుటలు 15-16.)

“ వికచకర్ణోత్పలస్పర్ధితరళేక్షణాః కేళితాళక్వణత్కనకమయ కంకణాః సరసనఖరాజివిస్ఫురిత భుజమండలాః కాంచికోల్లాసవశదర్శి

తోరుస్థలాః స్వైరసంజల్పనస్మేరబింబాధరాః కర్ణకండూమిషోద్వలిత కటాంతరాః పృథునితంబస్థలల్లటహాగతి విక్రమాః సహజ శృంగార రసభరితముఖవిభ్రమాః.''

పై వచనము—

వికచకర్ణోత్పల స్పర్థి తరళేక్షణాః
కేళీతాళక్వణత్కానక మయకంకణాః
సరస నఖరాజివిస్ఫురిత భుజమండలాః
కాంచికోల్లాస వళదర్శితోరుస్థలాః
స్వైరసంజల్పనస్మేర బింబాధరాః
కర్ణకండూమిషోత్కలిత కటాంతరాః
పృథునితంబస్థలల్లట హాగతివిక్రమాః
సహజశృంగారరసభరిత ముఖవిభ్రమాః

ఇది తెలుఁగున ద్విరదగతిరగడతో సరిపోవుచున్నది. రెండేసి పాద ముల కనుప్రాసముపాటింపఁబడినది - మాత్రాగణప్రధానములగునవి యిట్టివి యశస్తిలకచంపువునగలవు. ఇవి దేశీయచ్ఛందోవిశేషములగుటచే కేవలసాంస్కృతికుఁడగు యశస్తిలకవ్యాఖ్యాతకు వీనివిశిష్టత గోచరించలేదు.

తెనుఁగున రగడలు ప్రత్యేకముగ వందలకొలఁది చరణములతోనుండును. తెలుఁగున చక్రపాణి రంగనాథుని "నయనగతిరగడ" లేక శివభక్తిదీపిక యంతయురగడయే - ఇట్లే నమశ్శివాయరగడ - కొన్నివందల చరణములు గలవి - ఈ రెండును నేడు ప్రత్యేకముగ ముద్రితములైనవి.[1]

రగడలు నవీనప్రబంధములలో పుష్పాపచయము చేసినప్పుడు వర్ణితమగును - కాని ప్రాచీనకాలములో నవి దైవస్తుతిపరములు - శ్రీనాథుఁడు కాశీఖండమున మణికర్ణికాప్రశంస రగడలోచేసి

1. బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు - తిరుపతి వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయ సంచిక - 7 సం. 1 పుటలు. (17-40)

యున్నాఁడు - నాగులూటి శేషనాథుఁడు తన పర్వతపురాణమున రగడలు వ్రాసి యున్నాఁడు. తరువాతి ప్రబంధములలో పుష్పాపచయ వర్ణనమున నీరగడ నియతముగాఁ బ్రయుక్తమగుట ప్రాచీనకాలమున లేదు. పుష్పాపచయసమయమున నాడుచు, బాడుచు, యువతులుం దురుగాన, నట్టిసందర్భమున గానయోగ్యములగు నీరగడల నుపయోగించిరని తోఁచుచున్నది.

రగడలు తొలుత శాసనములందు ప్రయుక్తములైనవి. కన్నడ దేశమున చాళుక్యశాసనములలో నివి గానవచ్చుచున్నవి. తెలుఁగు దేశమునను తొలుత నిది శాసనములయందు కాననైనట్లు రాజరాజ నరేంద్రుని కోరుమిల్లిశాసనమునగుర్తించితిని.[1] ఇది సంస్కృతభాషామయమైనను, దేశిరచనయగుటచేత మనము ముఖ్యముగ పరిగణింపదగినది - ఇది కావ్యములలోతరువాత ప్రయుక్తమగుట చేతనే, దీనిని దేశిరచనక్రింద పరిగణింపవలెనని యు, నవియేప్రత్యేకముగ నుపయుక్తములగుట చే, నుదాహరణరచనము కావ్యరచనకంటె ప్రాచీనమనియు స్పష్టమగుచున్నది.

కన్నడమున నంతకుముందు కావ్యములలో వెలసిన నన్నయ నన్నెచోడులిరువురును దానిని గ్రహింపక పోవుట యాశ్చర్యముగ నున్నది. ఒక భారతమువంటి పురాణమున నన్నయ కవకాశము లేక పోయినను, ప్రబంధవర్ణనలఁ బాటించిన నన్నెచోడుఁడు తన కుమారసంభవమున దీనిని గ్రహింపలేదు. ఆనాఁటికి తెలుఁగున నుత్తమ కావ్యరచనలోఁ జేర్పదగిన, కొన్ని రగడ భేదములైన యుండితీరును. కాని యానాటికవి యింకను గేయప్రధానములై యుండి యుదాహరణములకెక్కి, యుత్తమ కావ్యవాఙ్మయమున ప్రయుక్తము కాలేదని యూహింపనైయున్నది.

---

1. ఆంధ్రపత్రిక-ఉగాది-1950-51. పుటలు 128-146.

# ఉదాహరణ మూలములు

## (తెలుగు)

| ఉదాహరణము పేరు | కాలము క్రీ.శ. | కవి | పుట. |
|---|---|---|---|
| 1 బసవోదాహరణము | 1220 | పాల్కురికి సోమనాథుఁడు | 74 |
| 2 త్రిపురాంతకోదాహరణము | 1380 | రావిపాటి త్రిపురాంతకుఁడు | 82 |
| 3 ఉదాహరణ లక్షణము | 1403 | విన్నకోట పెద్దన | 97 |
| 4 ఉదాహరణభేదము | 1430 | శ్రీనాథుఁడు | 100 |
| 5 ఉదాహరణలక్షణము | 1435 | అనంతుఁడు | 102 |
| 6 ఉదాహరణలక్షణసూచనము | 1530 | చింతలపూఁడి యెల్లకవి (రాధామాధవకవి) | 103 |
| 7 వేంకటేశ్వరోదాహరణము | ... | తాళ్లపాక పెదతిరుమలయ్య | 105 |
| 8 హనుమోదాహరణము | 1540 | చిత్రకవి పెద్దన | 123 |
| 9 ఉదాహరణ సూచనము | ... | భైచరాజు వేంకటనాథకవి | 136 |
| 10 ఉదాహరణ లక్షణము | 1550 | మూర్తికవి | 137 |
| 11 ఉదాహరణ సూచనము | ... | అయ్యలరాజు రామభద్రకవి | 138 |
| 12 హరిహరశ్లేషోదాహరణము | 1580 | చిత్రకవి అనంతకవి | 139 |
| 13 శ్రీకృష్ణోదాహరణము | 1656 | కాకునూరి అప్పకవి | 141 |
| 14 ఉదాహరణ రచనము | 1680 | గణపవరపు వేంకటకవి | 151 |
| 15 ఉదాహరణ సూచనము | 1700 | పోచన | 154 |
| 16 విశ్వేశ్వరోదాహరణము | 1720 | ఏనుఁగు లక్ష్మణకవి | ,, |
| 17 శేషార్యోదాహరణము | 1730 | బాలకవి అనంతయ్య | 157 |
| 18 ఉదాహరణరచనము | 1756 | పోడూరి పెదరామామాత్యుఁడు | 167 |

## ఉదాహరణ మూలములు (*contd.*)

### (తెలుగు)

| ఉదాహరణము పేరు | కాలము క్రీ.శ. | కవి | పుట. |
|---|---|---|---|
| 19 రఘునాథీయోదాహరణము | 1810 | సుదురుపాటి సాంబశివకవి | 168 |
| 20 ఆశ్వాసాంతవిభక్తులు | 1853 | పరవస్తు చిన్నయసూరి | 170 |
| 21 ముఖలింగేశ్వరోదాహరణము | 1896 | మచ్చ వేంకటకవి | 172 |
| 22 నాగేశ్వరోదాహరణము | 1937 | మండపాక పార్వతీశ్వరశాస్త్రి | — |
| 23 గోపాలోదాహరణము | 1940 | విశ్వనాథ సత్యనారాయణ | 173 |

పై యుదాహరణములలో (1) దైవపరములు :—

1. శివపరములు ... త్రిపురాంతక, విశ్వేశ్వర ముఖలింగేశ్వరోదాహరణములు
2. విష్ణుపరములు ... వేంకటేశ్వర, హనుమ, శ్రీకృష్ణోదాహరణములు.
3. హరిహరనాథుఁడు. హరిహరశ్లేషోదాహరణము.

2. మానవపరములు :—

1. బసవ
2. శేషార్య
3. రఘునాథీయ
4. నాగేశ్వర
5. గోపాలోదాహరణములు

# ఉదాహరణ మూలములు

## (సంస్కృతము)

| ఉదాహరణము పేరు | కాలము క్రీ.శ. | కవి | పుట. |
|---|---|---|---|
| 1 బసవోదాహరణము | 1220 | పాల్కురికి సోమనాథుఁడు | 174 |
| 2 ఉదాహరణ లక్షణము | 1400 | గౌరన | 181 |
| 3 చిక్కదేవరాయోదాహరణము | 1710 | తిరుమలార్యుఁడు | 183 |
| 4 శివోదాహరణము | 1710 | ఓరుగంటి రామయామాత్యుఁడు | 191 |
| 5 ఉదాహరణ రచనము* | 1800 | సిద్ధరాముఁడు | — |

*ఈ యుదాహరణరచనము లభ్యము కాలేదు.

పైవానిలో దైవపరములు—శివపరములు :—

4. శివోదాహరణము.

5. సిద్ధరాముని యుదాహరణము.

మానవపరములు :—

బసవ, చిక్కదేవరాయోదాహరణములు.

భోగావళి :—

చక్రవాళమంజరి, చతుర్భద్ర.

లక్షణలక్ష్యము లిందుగలవు.

# "ఉదాహరణములు"

మూలములు

# బసవోదాహరణము.

## పాలకుఱికి సోమనాథమహాకవి రచితము.

### ---: కవిజీవితము - గ్రంథవిషయము :---

[ఆంధ్రదేశ శైవవాఙ్మయమునకే గాక, కన్నడదేశశైవవాఙ్మయమునకు మూల పురుషుడని చెప్పఁదగిన పాల్కుఱికిసోమనాథుఁడు క్రీ.శ. 1190-నుండి 1260 వఱకు వెలసిన వాఁడు. ఈతని చరిత్రము సమగ్రముగ నా తెలుఁగు కవి చరిత్ర 3 వ భాగములో చూడనగును.

ఈయుదాహరణమున కన్నడదేశమున వీరశైవమతము ప్రతిపాదించిన బసవేశ్వరుని మహిమవర్ణితమైనది - సోమనాథుఁడు తన బసవపురాణమునను, వృషాధిపశతకమునను, గద్యలయందును పేర్కొనిన విషయములే యిందును పేర్కొనినాఁడు. ఈ యుదాహరణశాఖకు, సంస్కృతాంధ్రముల నితఁడే మూలపురుషుఁడు.]

ఉ॥ శ్రీగురులింగ తత్పరుఁ డ - శేషజగన్నిధి, శుద్ధతత్త్వసం
యోగసుఖప్రపూర్తి, వృషభోత్తమమూర్తి యుదాత్తకీర్తి, ది
వ్యాగమమార్గవర్తి, బస - వయ్య కృపాంబుధి మాకు దివ్యసం
భోగములం బ్రసాదసుఖ - భోగములం గరుణించుఁ గావుతన్.

### కళిక

వెండియుఁ ద్రిభువన - వినుతి సమేతుఁడు
మండిత సద్గుణ - మహిమోపేతుఁడు
సురుచిరశివసమ - సుఖసంధానుఁడు
పరమపరాపర - భరితజ్ఞానుఁడు
విదితానందా - న్వితమనస్కుఁడు
సదమల విపుల వి - శాలయశస్కుఁడు
శ్రీవిలసిత పద - చిరతర భద్రుఁడు.
[1] గావున సాక్షాత్ - కలియుగరుద్రుఁడు

### ఉత్కళిక

భువనోపకార [2]
భవమోద నీర

1. గావుత 2 కారా అన్నిపాదముల చివర వ్రాఁతలో దీర్ఘములు - వీరా, యోగా, భోగా.

భక్తి సంయోగ
ముక్తి సంభోగ
సౌఖ్యాబ్ధిలోన
ముఖ్యుఁడై తాన
వెలయు శుభకరుఁడు
[1] ఇల విశ్వగురుఁడు.

## ద్వితీయా విభక్తి

చ॥ వసిగొని యెవ్వఁడేని బస - వాయను నీసుకృతాక్షరత్రయం
బెసగఁ బఠించెనేని గిరి - జేశుని కాతనివక్త్ర గహ్వరం
బసదృశ గేహమన్న[2] యవి - యార్యులవాక్యము [3]లట్లకావునన్
బసవనఁ బుణ్యమూర్తిఁ దలఁ-పంగదె చిత్తమ! పాయకెప్పుడున్

## ద్వితీయావిభక్తి కళిక

వెండియును భక్తాబ్ధి - వృద్ధిఁ బెంచినవాని
[4]బండమాయావాద - పథముఁ ద్రుంచినవాని
నద్వైతవాక్యసం - హారుఁడై చనువాని
విద్వత్తముం గెల్చి - వీరుఁడై మనువాని
మీమాంసకులముక్కు - మిగులఁ గోసినవాని
తామసధ్వాంతంబు - తగులు బాసినవాని
పెక్కుదైవంబులను - పేరుమాపినవాని
నొక్కడే రుద్రుఁడని - యుక్తిఁ జూపినవాని

## ఉత్కళిక

ప్రకృతివాదముఁ దుడిచి
వికృతవేషము లుడిచి
సకలవాదుల నోర్చి
సుకృతమార్గముఁ దీర్చి
భూమిభారము మాన్ప
గామించుగతిఁ జూప

1. నలివిశ్వ 2. యది 3. నట్లు. 4. చండమాయా చారసరణి-ముద్రితము 1944.

నెమ్మిఁ బాలినవాని
మమ్ము నేలినవాని

## తృతీయావిభక్తి

ఉ॥ జంగమపాత్రుచే, సమయ - సన్నుతుచే, భవరోగవైద్యుచే
మంగళమూర్తిచే, గరళ - మర్దనుచే, నసమానశౌర్యుచే
లింగకుమారుచే, బసవ - లింగముచే, బసవయ్యచే, కృపా
సంగతుచేఁ బ్రసాదసుఖ - సౌఖ్యమునొందెద భక్తిఁ జెందెదన్.

### కళిక

వెండియును వేదోక్త - విలసచ్చరిత్రుచే
దండిభవబంధనల - తాచయ లవిత్రుచే
విధినిషేధాతీత - వినుతైకగణ్యుచే
బుధజనప్రోద్గీత - భువనాగ్రగణ్యుచే
ప్రవిమలశివాచార - భవ్యప్రసారిచే
భవిజనపరి[1]త్యాగి - భక్తి [2]బండారిచే
శివచిన్మయాపరి - చ్ఛిన్నప్రమోదిచే
పరమార్థతత్వాను - భవసుఖాస్వాదిచే.

### తృతీయావిభక్తి - ఉత్కళిక

సన్నుతులగరిగట్టి
మన్ననల తుదముట్టి
ప్రమథకవిలియకెక్కి
విమలసంపద నిక్కి
శివలీలఁ బెంపార
భువి బసవఁడను పేర
మెఱయు సువిధజ్ఞుచే
నెఱయుఁ దత్వజ్ఞుచే

1. త్యాగ. 2. భండారిచే.

## చతుర్థీ విభక్తి

చ॥ అతని ప్రసాదసౌఖ్యమున - కంగము, కీర్తికిఁ గర్ణముల్, గుణ
స్తుతులకు జిహ్వయుం జరణ - తోయజసంగతికి న్నమనంబు న
మ్మనోగుణదివ్యమూర్తికిన - మస్కృతియుం విధియించి కూడన
ట్లతులితపుణ్యుఁడైన బస - వయ్యకు నై ప్రణమిల్లు చిత్తమా!

### కళిక

వెండియును నిర్మల ప - విత్రగోత్రునకునై
పండిత[1] స్తవనీయ - పాత్ర గాత్రునకునై
దురితభంజనకళా - ధుర్యచరితునకునై
సరవి నిష్టవ్రతా - శ్చర్య భరితునకునై
సవిశేషవిమలగుణ - జాలలోలునకునై
శివయోగ సంధాన - శీలపాలునకునై
2. ... ... ... ... ... ... ... ... ...
... ... ... ... ... ... ... ... ... ...

### ఉత్కళిక

లింగచిహ్నాలు మోచి
దొంగలుండఁగఁ జూచి
కొంగులను బాదిగొన్న
వంగకాయలు మున్న
లింగములుఁగాఁ దెల్పి
జంగమేచ్ఛలు సల్పి
భవరోగ హారునకై
శివరూపధరునకై.

---

1. స్తవనైక.

2. ఈ రెండు పాదములును శ్రీబండారు తమ్మయ్యగారిచే నిట్లు పూరింపఁబడినవి.

“భక్తిసీమంతినీ ప్రాణనాథునకునై
భక్తగణసేవనవ్రతసనాథునకునై” —1944. ముద్రణము.

## పంచమీవిభక్తి

చ॥ పాసపరిహారు మాయకుల - పాంగణగించి వధించి మించి య
వ్విసము ప్రసాదితమై యనుభ - వించి జగంబులనెల్ల మించి వెం
పెసగఁగఁ దేజరిల్లెడు మ - హిష్ఠయశోనిధిగాన నెప్పుడున్
బసవనదండనాథువలె - నన్ [1]భజియింతుఁ బ్రసాదసౌఖ్యముల్

### కళిక

వెండియును జగదేక - వీరసత్తమువలన
బండారు బసవ స - త్పండితోత్తమువలన
వీరమహేశ్వరా - న్వీతవర్తనువలన
ఘోర సంసార సం - క్షోభ కర్తనువలన
సుకృతదుష్కృత శుభా - శుభవిదూరగువలన
సకలనిష్కల తత్త్వ - సౌఖ్యపారగువలన
నాదవిద్యాసుధా - ర్ణవవిహారుని వలన
[2] ఆది వృషభేంద్రా ప - రావతారుని వలన

### ఉత్కళిక

సారజీవన్ముక్తి
కారణంబగు భక్తి
చేకూరు సమ్మత[3]
మ్మేక లింగవ్రతము
త్రోవఁ బొందని పనుప
దైవజ్ఞులను మనుప
నోపుదీరునివలనఁ
బాపహరునివలన

---

1. గడియింతు. 2. సాది బుషభేంద్ర. 3. చేకూరు సమ్మతమ్మేక లింగ
వ్రతము ఇదియంతయు నొకేసమాసము - సమాసమధ్యమున 'ఏకలింగ' అని
యుండదు.

## షష్ఠీవిభక్తి

ఉ॥ దుస్తరకర్మభూసురులు - దూషకులై కులమెత్తిపల్కుచున్
నాస్తికులౌచుఁ జూడ శివ - నాగయగారిగుఱించి వారి శ్రీ
హాస్తతలంబునందు విభు - లామృతధారలు వెల్లిగుర్యనా
ర్యస్తుతిఁ [1] బేర్చు నబ్బసవ - రాజనకే నతిభక్తి సేయుదున్

## షష్ఠీవిభక్తి - కళిక

వెండియు నోంకారసార - విదితముదితమేళనునకు
పండితిండి పొలుపు సలుపు - భక్తియుక్తిపాలనునకు
భవ్యసేవ్యశరణ చరణ - పద్మసద్మఖేలనునకు
నవ్యదివ్యలలితగళిత - నాద భేద[2]లోలనునకు
యమ నియమ నిరంతరాంత - రాంగసాంగవర్తనునకు
సమిత శమిత విషమ విషయ - హారి భూరి కీర్తనునకు
సత్యనిత్యభోగయోగ - జంత్ర తంత్రదూరగునకు
సత్యనిత్య శుద్ధ బుద్ధ - సత్త్వ తత్త్వపారగునకు

## ఉత్కళిక

మహిఁ బురాతనోక్త భక్తి
మహిత తత్త్వ శక్తి యుక్తి
యిమ్ముఁ గొనగ లింగజంగ
మమ్ము ప్రాణలింగమునకు
సమ్మతముగ భువిని వెలసి
ప్రమథలీలసొలసి యొలసి
యున్న గణవిరాజితునకుఁ
[3] జన్న బసవపూజితునకు

## సప్తమీవిభక్తి

చ॥ అసమగుణాఢ్యునందు, శర - ణాగతవత్సలునందు, జంగమ
వ్యసనమహిష్ఠునందు, భవ - వారణ కారణమందు, భక్తమా

---

1. నించు. 2. లాలనునకు. 3. చెన్నబసవ.

ననపరిపూర్ణునందు, గణ - నాథునియందు దయాపయోధిమా
బసవనియందు మాబసవ - పాత్రునియందు వసింపు చిత్తమా!

కళిక

వెండియు[1] ... ... ... నందు
చండమదన - శౌర్యునందు
దురిత భయవి - దూరునందు
పరసభక్తి - సారునందు
సుకరశరణ - సూత్రునందు
సకలవిమయ - జైత్రునందు
భువనసత్త్వ - బుద్ధునందు
శివగణప్ర - సిద్ధునందు

సప్తమీవిభక్తి - ఉత్కళిక

శరణజనుల
పరువుబనుల
తనువుతగవు
ధనముసునము
సమసిసంగ
తముగలింగ
నిజమునందు
విజయునందు

సంబోధన

చ॥ ఎసగ లలాటవహ్నిఁగుసు - మేషుదహించినకాలరుద్ర! మున్
గసిమసఁజేసి దక్షునిమ - ఖంబు హరించిన వీరభద్ర! యి
వ్వసుమతిఁబుట్టి భక్తజన - వర్యుఁడవై నకృపానముద్ర! యో
బసవ! భవత్త్వపాదసుఖ - భాజనుఁజేయవె నన్ను నర్మిలిన్.

1. శివవీర్య - మాద్రితములు.

## కళిక

వెండియును సమస్తలోక - విదితవిమలభక్తిబీజ!
దండితేంద్రియప్రచండ - తరళ విషమగుణసమాజ!
జంగమప్రసాదభోగ - సారసౌఖ్యశరధి మగ్న!
లింగసంగతానుభావ - లీలశరధి [1]సంవిలగ్న!
అతులసకల భువనపావ - నావతారపుణ్యమూర్తి!
సతతవితత విమలతత్త్వ - సారసౌఖ్యజనహాతార్తి!
భవభయప్రసారదూర - భవ్యసులభసుకృతికాయ!
దివిజబృందవందితద్వి - తీయ శంభునామధేయ!

## ఉత్కళిక

పరమగురుమతానుకూల
భరితసుగుణ గతివిలోల
లింగపూజనా విధేయ
జంగమార్చ[2]నానపాయ
శ్రీవృషేంద్ర దివ్యమూర్తి
శైవసమయ చక్రవర్తి
భక్తిసత్క్రియాధురీణ
భక్తముక్తిదప్రవీణ!

## సార్వవిభక్తికము.

ఉ॥ నీవు దయాపయోనిధివి-నిన్ను నుతించినఁగల్గు భక్తి నీ
చే వరవీరశైవరతి - చేకుఱు, నీకయి యిత్తుఁ గబ్బముల్
నీ వలనం గృతార్థత జనించును, నీకు నమస్కరింతు నా
భావము నందు నుండి నను-బాయకుమీ బసవయ్య! వేఁడెదన్.

## వివరణము

| | |
|---|---|
| నీవు దయాపయోనిధివి | ప్రథమావిభక్తి |
| నిన్ను నుతించినఁగల్గు భక్తి | ద్వితీయా ,, |

1. సోవిలగ్న. 2. కానపాయ.

| | |
|---|---|
| నీచే వరవీరశైవరతి చేకురు | తృతీయా విభక్తి |
| నీకయి యిత్తుఁగబ్బములు | చతుర్థీ ,, |
| నీవలనం గృతార్థత జనించును | పంచమీ ,, |
| నీకు నమస్కరింతు | షష్ఠీ ,, |
| నీభావమునందు నుండి నను బాయకుమీ | సప్తమీ ,, |
| బసవయ్య ! వేఁడెదన్ | సంబోధన ,, |


గ్రంథసూచిక :—

1. ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారము - చెన్నపురి. తాళపత్రప్రతి సంఖ్య. డి. 2765

2 భారతి-సం. 5. సంచిక 2. (ఫిబ్రేవరు 1928) పుటలు-299-303. బ్రహ్మశ్రీయుత వేటూరి ప్రభాకరశాస్త్రిగారిచేఁ బ్రకటితము.

3. ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక. సం. 34. సంచిక 1-2 (చైత్ర-ఆషాఢముల) -పార్థివ- 9-17 పుటలు

శ్రీ బండారు తమ్మయ్యగారిచేఁ బ్రకటితము.


---

# త్రిపురాంతకోదాహరణము

## కవి జీవితము

[రావిపాటి త్రిపురాంతకుని వాడుక పేరు తిప్పన. [1] తెలుఁగుకవులలో నీతని చరిత్రము బహుసులభముగా వ్రాయవచ్చును. ఏలయన నితని పేరుతప్ప తలిదండ్రుల పేళ్లుగాని, కులగోత్రవిద్యావిషయము లితరములేవియుఁ దెలియరావు. త్రిపురాంతకుని నితరకృతులు సంపూర్ణముగా దొరకినచోఁ గొంత తెలియును గాని వానియందు కొన్ని పద్యములే లభించుచున్నవి గావున నీతని చరిత్రము నిగూఢమైయున్నది.

జన్మముచే నెవ్వఁడైనను భక్తిప్రపత్తిసంపత్తిచే నీతఁడు శైవుఁ డని చెప్పనొప్పును. ఈ యుదాహరణమునందలి శైవసంప్రదాయాభిజ్ఞతయందేమి, ప్రాచీనశివభక్త కథానూచనమునందేమి కవి శైవుఁడగుట స్పష్టమే ! పేరు శైవులదే ! ఈతఁడు శ్రీశైలమునకుఁ దూర్పువాకిలియగు త్రిపురాంతకక్షేత్రమున జనించి తద్దేవునకు భక్తుఁడై శృంగారకావ్యములను భక్తిరసప్రధానములగు కావ్యములు రచియించె

---

1. భాస్కర శబ్దమునకు బాచన్న, తిరుమలశబ్దమునకుఁ దిమ్మన, త్రిపురాంతకునికి తిప్పన, జగన్నాథశబ్దమునకు జగ్గన్న, ఆదిత్యునకు నైతన, భైరవునకు బయ్యన్న వికృతరూపములు.

నని రెండవప్రతాపరుద్రుని కాలములోనివాఁడని శ్రీరామకృష్ణకవిగారు త్రిపురాంతకోదాహరణము తొలికూర్పునను, మలికూర్పునను గూడ వ్రాసియున్నారు. దీని కాధారమూహ్యము.

## కాలనిర్ణయము

శ్రీరామకృష్ణకవిగారు, త్రిపురాంతకుఁడు ద్వితీయప్రతాపరుద్రుని కాలము వాఁడని వ్రాసినారు. త్రిపురాంతకుఁడనుకవి ద్వితీయప్రతాపరుద్రుని యాస్థానమున నున్నట్లు ప్రతాపచరిత్రమున [1] గలదు. కాకతీయచక్రవర్తులలోఁ గడపటివాఁడగు నీప్రతాపరుద్రుఁడు క్రీ. శ. 1295 మొదలు 1326 వఱకు బరిపాలించినవాఁడు. కావున నీతఁడా కాలమువాఁడు కావలెను. కాని దీనికొక ప్రతిబంధకము గలదు. రావిపాటి తిప్పన్న చాటుధారయని యప్పకవీయమున యతిప్రాస విషయికమగు మూడవ యాశ్వాసమున ననుస్వారబంధయతి కుదాహరణముగా నీక్రిందిపద్య ముదాహరింపబడియున్నది.

మ॥ సరివేసై రిపుడేలభాస్కరులు భాషానాథ! పుత్రా! వసుం
ధరయం దొక్కఁడు మంత్రి యయ్యె వినుకొండన్ ; రామయామాత్యభా
స్కరుఁడో? ఔ, నయినన్సహస్రకరశాఖల్లేవ వేయున్నవే
తిరమై దానముసేయుచోఁ, రిపులహేతిన్వ్రేయుచోఁ వ్రాయుచోన్.

పై పద్యమునందలి పాఠము ముప్పదియిద్దఱు మంత్రుల చరిత్రమున రాయనామాత్య భాస్కరుఁడని యున్నది. ఇదియ సరియగు పాఠము. ఈ భాస్కరులు పెక్కుఱు గలరు. వారిలో నీరాయని భాస్కరుఁడు దాతృత్వమున తెలుఁగునాఁటఁ బేరెన్నికఁ గన్నవాఁడు. ఈతనిఁ గూర్చి భట్రాజులు చెప్పినపద్యములు చాలకలవు. గ్రంథవిస్తరభీతి నుదాహరింపమానితిని. ఈతఁడు క్రీ. శ. 1386 సం॥ ప్రాంతమున రాజమహేంద్రవరమును పరిపాలించిన రెడ్డిరాజు కాటయవేముని యాస్థానమున నున్నట్లీక్రింది పద్యమువలనఁ దెలియుచున్నది.

చ॥ కలయఁ బసిండిగంటమునఁ గాటయవేముసమక్షమందు స
త్ఫలముగ రాయనిప్రభుని బాచఁడు వ్రాసినవ్రాలవ్రేఁతలన్
గలుగలు గల్లుగల్లురనఁ గంటకమంత్రుల గుండెలన్నియున్
జలుజలు జల్లుజల్లురనె సత్కవివర్యులు మేలుమేలనన్.

రాయనిభాస్కరుని స్తుతియించిన త్రిపురాంతకుఁడు క్రీ. శ. 1380 ప్రాంతమువాఁడు గావలెను.

ఇందులకు ప్రబలముగ శ్రీనాథకవిరచితమై వల్లభరాయనికృతిగా పేర్వెలసిన క్రీడాభిరామమున త్రిపురాంతకుని ప్రశంసగలదు.

---

1. ప్రతాపచరిత్రము. ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక. సం. 7. పుట. 7.

ఉ॥ నన్నయభట్టు, తిక్కకవినాయకుఁ డన్న, హుళిక్కిభాస్కరుం
డన్నను, జిమ్మపూడియమరాధిపుఁడన్నను సత్కవీశ్వరుల్
నెన్నుదుటం గరాంజలులు నింతురు 'జే' యని రావిపాటితి
ప్పన్నయునంతవాఁడ ! తగునా యిటుదోసపుమాట లాడఁగన్.

మఱియు నీత్రిపురాంతకుఁడు సంస్కృతమునరచియించిన ప్రేమాభిరామము ననుసరించి తెనుఁగునక్రీడాభిరామము రచియించినట్లా గ్రంథమునఁ గలదు.

"తిప్పమంత్రీంద్ర తనయుఁడార్యమణివల్లభామాత్యుఁడహరహంబు"

వ. ఆమంత్రిశేఖరుండు రావిపాటి త్రిపురాంతక దేవుఁడను కవీశ్వరుఁడొ నరించిన ప్రేమాభిరామనాటకము ననుసరించి క్రీడాభిరామంబను రూపకంబు తెలుఁగుబాసను రచియించినాఁడు."

వల్లభరాయని తండ్రి తిప్పన్న కర్ణాటకరాజ్యమును పరిపాలించిన మొదటి హరిహరరాయని రత్నభాండాగారాధికారి యగుటచేతను, నాతని పెదతండ్రి లింగన రెండవ హరిహరరాయుల సేనాధిపతి యగుటచేతను, వీరిరువురు 1404, 1412, సం॥ ప్రాంతమున నున్న వారు.

ఆంధ్రదేశమున భాస్కరుల చరిత్రమునుఁ దెలిసికొనఁగోరువారీ క్రింది గ్రంథముల చూడనగును.

(1) ముప్పది యిద్దఱు మంత్రుల చరిత్రము (1889).
(2) భాస్కరోదంతము. కాశీభట్ట బ్రహ్మయశాస్త్రి (1898).
(3) రాయని భాస్కరమంత్రి చరిత్రము. గురుజాడ శ్రీరామమూర్తి (1900).
(4) కొండవీటి సామ్రాజ్యము. మద్దులపల్లి గురుబ్రహ్మశర్మగారు (1915).
(5) చాటుపద్య మణిమంజరి. ప్రథమభాగము వేటూరి ప్రభాకరశాస్త్రి గారు 1924 పుట 78-83.

వల్లభరాయఁడును శ్రీనాథుఁడును సమకాలికులు (క్రీడాభిరామము పీఠిక 10 పుట.) కావున. క్రీ. శ. 1404-12 ప్రాంతముననున్న వల్లభరాయఁడు స్తుతించిన కవిత్రిపురాంతకుఁడు క్రీ. శ. 1380 ప్రాంతమువాడనుట సమంజసము.

శ్రీరామకృష్ణకవిగా రూహించినట్లే త్రిపురాంతకుఁడు ద్వితీయప్రతాప రుద్రునికాలమునఁ బెద్దవాఁడు కాకున్నను నాకాలమున ననఁగా క్రీ. శ. 1320 ప్రాంతమున జన్మించి యుండవచ్చును. మఱికొందఱు విద్వాంసులు త్రిపురాంతకుఁడు ద్వితీయప్రతాపరుద్రుని యాస్థానవిద్వాంసుఁడని వ్రాసియున్నారు. [1] దీనికి

---

1. Sources of Vizianagar History 17. Kridabhiramam of Vinukonda Vallabharaya. "This is a translation into Telugu of the Sanskrit Premabhiramam a drama belonging to the class called Vidhi in Sanskrit Dramaturgy of the poet Ravipati Tripurantaka of the court of Prataprudra II of Warrangal. Page 55 (1919) published by Madras University)

వ్రాతఁయే యాధారమై యుండనోపును. కవి 14 వ శతాబ్ది వాఁడని

## కవికృత యితర గ్రంథములు

పురాంతక కవికృతు లీక్రిందివి మనకుఁ దెలియుచున్నవి.

) త్రిపురాంతకోదాహరణము. (2) అంబికాశతకము. (3) చంద్ర
- (4) మదనవిజయము.

ంస్కృతమున ప్రేమాభిరామము.

పురాంతకోదాహరణముగూర్చి ముందు తెలుపఁబడును.

## 2. అంబికాశతకము

ందేడుపద్యములుమాత్రము లభించినవి. వాని నిటఁ బొందుపఱచెదను.
కంబికా యను మకుటము.

ఉ॥ ఆదిమశక్తి యాతరుణి యాద్యకుటుంబిని యాకుమారి, ము
త్తైదువ యాతలోదరి, చిదాత్మిక యాసతి, విశ్వమాత యా
పైదలి సర్వలోకగురుభామిని యాచపలాక్షియంచు బ్ర
హ్మాదులు వచ్చి నిచ్చలు హిమాద్రికి నిన్నుతియింతు రంబికా!

ఉ॥ కూడెడి వెండ్రుకల్ ముడుదకూఁకటిఁ బ్రోవఁగ, బొడ్డుపైవళుల్
జాడలుదోపఁ గ్రొమ్మొలకచన్నులు మించుదొలంక; సిగ్గునన్
జూడఁగ నేరముల్ మెఱుఁగుజూపులు నీన హిమాద్రియింట నీ
వాడుట కూలికిన్ మనమువాడుటగాదె తలంప నంబికా!

ఉ॥ భారతివై సరోజభవుపాల వసించి, రమావధూటివై
నీరజనాభుఁ జెంది, ధరణీధరనందనవై మహేశ్వరుం
గోరివరించితమ్మ నినుఁ గొల్వక యూరక యేలకల్గు సం
సారసుఖంబు లీమనుజసంతతి కెందలపోయ నంబికా!

—(ప్రబంధరత్నావళి. పుట 58).

చ॥ బెడఁగగు రత్నదర్పణముఁ జేరినవెన్నెల వోనినిచ్చలున్
దుడుపఁగ, పాలసంద్రమునఁ దోఁచి సుధాకరుమేనికందువో
గడుగఁగ, నేరెఁబోటసితకంజము ముంపఁగ, నైజకాంతితోఁ
జొడరినతల్లి నీమొగముతో సరిపోల్పఁగ జాలు నంబికా!

ఉ॥ కొప్పలఁ బోరుఁ దల్పులిసితేంకలు వాలెడుచూపు గుంచియున్
ద్రిప్పి తళుక్కనం దెఱచి తిన్ననిమోమునఁ గాయు వెన్నెలల్
మాప్పిరిగొన్న వేడుకలు మూఁగినసిగ్గసియాడఁ బ్రీతినీ
వప్పరమేశుఁ జూచి తనువర్థము గొంటివొ సంగ నంబికా!

(ప్రయోగరత్నాకరమునందు దాహృతము).

ఉ॥ వ్రాలినకన్నుమూఁగురులు వాతెఱకెంపుమెఱుంగు జంటిపై
గ్రాలెడుతారహారములు కంకణచారుకరంబు దాపలన్
దూలుచునున్న పయ్యెదయుఁ దోఁచినకన్నులు మోడ్చిమోడ్చి నీ
పాలగునీశు మేనుసగపాలు మనంబునఁ జేర్తు నంబికా!

ఉ॥ లాచిపరాంగనల్ వరవిలాసమనోహర విభ్రమంబులన్
చూచినఁ జూడఁ డుత్తముఁడు చూచినఁ జూచును మధ్యముండు దా
జూచిన చూడకుండి నను జూచు కనిష్ఠుఁడు నన్ను వీరిలో
చూచిన చూడకుండు గుణిఁ జూచిన చూపున చూడుమంబికా!

(తొలికూర్పునుండి)

ఈ శతకమునుఁ గూర్చి శ్రీ రామకృష్ణకవిగారి యభిప్రాయమునిటఁ బొందుపఱచుట యుక్తము.

"అంబికాశతకమునఁ బార్వతీనాయికాగుణవర్ణనాదులు రసజ్ఞులకింపుగా మృదుభావతోఁ గూర్పఁబడినవి. నేఁటి కాలమున శృంగారరస సముద్రసార విధురులు కొందఱును, భక్తిరస నియమప్రణాళికాపారీణులు గొందఱును నుత్తమదేవతావర్ణనముల శృంగారరసభావముల రసాభాసములుగఁ దలచుచున్నారు. దీనిలో నుత్తమదేవతలైనను నంబికాశివుల పరస్పరశృంగార రసోన్నతి వర్ణింపబడినది. కాని ధ్వనికారుల మతమున రసాభాసమనునది యెచటను గానరాదు."

## ప్రేమాభిరామము

ఇత్యాది సంస్కృతమున వీథిరూపకముగా రచియింపబడినది. క్రీడాభిరామము దీనియాంధ్రానువాదమని తెలిపితిని. ప్రేమాభిరామము సంపూర్ణముగా లభించినగాని గ్రంథపరిశీలనకుఁ గుదురుఁగలుగదు. ప్రేమాభిరామము పెదకోమటి వేముని "సాహిత్యచింతామణి" యనునలంకార గ్రంథమున నుదాహరింపఁబడినది. సాహిత్యచింతామణి యముద్రితమే - అందుండి.

పరారి సందర్శితసన్నివేశా
పరుత్పరాభూత పయోజకోశా।
ఇహైవమస్తాళ ఫలోపమానౌ
స్తనౌ కియన్తౌ పురతో భవేతామ్॥

అనుశ్లోకము సాహిత్యచింతామణియందుదాహృతము. దీని తెలుఁగుపద్యము.

దొరసెయునందు చుట్టుకొని తోరణకట్టె సరోవిభాగమున్
రుడు సరోజకోశరమణీయతఁ దాల్చెను వర్తమానవ
స్వరమున నొప్పె హేమకలశంబులచాగున నుందశేటికిన్
రిసిభయానచన్నుఁగవ కౌఁగిలిపట్టులు గాక యుండునే.”

—క్రీడాభిరామము (పుట 86).

మాభిరామము వృత్తరత్నాకర వ్యాఖ్యయం దుద్ధరింపఁబడినది.

తరుణం సర్షపశాకం
నవౌదనం పిచ్ఛిలాని చ దధీని ।
స్వల్పవ్యయేన సుందరి
గ్రామ్యజనో మృష్టమశ్నాతి ॥

పద్యము.

“శీతకాలంబు కడిమాడ నేఁగుడుచు
భాగ్యవంతుండు ఓపాడిపల్లెపట్ల
గొట్టెరోరెంబు నిగురావఁగూరతోడఁ
పిచ్ఛిలంబైన నేతితోఁ బెరుగుతోడ.”

—క్రీడాభిరామము. (87. పుట).

3. చంద్రతారావళి

పద్యములలో నాలుగుమాత్రమే లభించినవి.

రమత్నాధర చారుసింహముఖ దంష్ట్రాకోటి యానాఁగ నం
రశార్దూలనఖంబు నాఁగఁదిమిరే భద్రప్రస్వరద్గర్వసం
రణక్రూరత రాంకశంబనఁగ సుద్యల్లీల మీరేఖని
వ్యరుచిం బోల్పఁగ బెంపఁగుస్వైదియ చంద్రా ! రోహిణీవల్లభా !

మిశ్రధ్వాంత తమాలవల్లిలవన వ్యాపారపారీణదా
త్రమొ, సౌగంధికషండ కుట్మలకుటీరాజీసముద్ఘాటన
కమఃర్వాణధురీణ కుంచికయొ, నాఁగం బెంపునీనికశా
మణీయుత్యముఁ జూడ నొప్పెసఁగు చంద్రా ! రోహిణీవల్లభా !

తిబాఘుండను మాయజోగి చదలం దైత్రిలోక్య వశ్యాంజసం
తియన్నమ్మనఁ గూర్చి మూర్తికమయుంబై యున్న పాత్రంబునన్
తికంబేర్పడఁ గట్టి దాచెనన మీమధ్యంబునన్ మచ్చ నం
తముక్ కన్నులపండువై వెలయు చంద్రా ! రోహిణీవల్లభా !

లకయ్యంబులఁ గల్గుముద్దుటలుకన్ బుష్పాయుధారాతిప్రెం
ఁలఁదీర్పక్ దల మీదఁగాననగు నీక్రొమ్మేను పుణ్యాంగసా

తిలకంబైన భవానిపాదనఖ పంక్తిం జెంద డెందంబులన్
దలఁతొ చుక్కలతోఁడి మక్కువలు చంద్రా! రోహిణీవల్లభా!

—(ప్రబంధరత్నావళి. పుట. 54).

## 4. మదనవిజయము

ఇత్యాది యెనిమిదాశ్వాసముల గ్రంథమనియుఁ గామశాస్త్రవిషయికమనియు, నిందుసంజ్ఞాభియోగిక, భార్యాధికార, పారదారిక, వైశికాది ప్రకరణములు గలిగినదనియు వ్రాసి, ప్రతి క్రిమిదష్టమై యుంటనందుండి రెండు పద్యములు మాత్రమే తొలికూర్పున శ్రీరామకృష్ణకవిగా రుదహరించినారు.

క॥ సతిగుణవతి యగునేనియు
పతికది రత్నంబు ప్రాణ బంధువ యమృతం
బతివయ దుర్గుణియగునేఁ
బతికడపని చిచ్చు కాలుపక యది కాల్చున్.

మ॥ గుణమున్ సుందరరూపమున్ విభవమున్ గూటంబు సౌభాగ్యల
క్షణమున్ జారుచరిత్రమున్ వినయమున్ జాతుర్యమున్ ధర్మభూ
షణమున్ గల్గిపతివ్రతామహిమ మించంగల్గెనేఁ దత్సతీ
మణిచింతామణిఁ దానిఁ దాల్పఁగలగన్ మర్త్యుండె మర్త్యుండిలన్.

పై ప్రకరణవిభాగమును సంస్కృత కొక్కోకమునఁగలదు. ఇది కన్నడమున 'మదనతిలకము' అను గ్రంథమున కనువాదమని 'పూర్వసాహిత్య వీథులు' అను నా వ్యాసమునఁ జూపితిని భారతి - సం. 26. సం. 8.

కొక్కోకమును దెలుఁగున రచియించినకూచిరాజు ఎఱ్ఱన త్రిపురాంతకుని నుతియించుట నీగ్రంథకర్తృత్వము నిశ్చయమని చెప్పనొప్పను]

### ప్రథమావిభక్తి

ఉ॥ శ్రీనగచక్రవర్తి తుది - శృంగము చూచెదమంచు నేఁటికిం
బోననిశంబు నుండునిదె - పుట్టువుఁ జావును లేని మందునా
చేననుచుంబ తాకయును - చేఁదరుణాచలమెక్కి చీఱుఁ బం
చాననుఁ డిందుమౌళి త్రిపు - రాంతకదేవుఁడు భక్తలోకమున్.

కళిక - వృషభతిరగడ - త్రిపుటతాళము.

మఱియు సజ్జనభక్తగృహముల - మరగి తిరిగెడి కామధేనువు
కఱదలెఱుఁగక వేఁడు దీనులఁ - గదియు జంగమరత్నసానువు

శైలజాముఖ చంద్రరోచుల - చవులందవిలెడు నవచకోరము
వేలుపుందపసుల తలంపుల - వెల్లిగొల్పెడు నమృతపూరము
దేవతలు మువ్వురకు నవ్వలి - దెస వెలుంగుచు నుండు నెక్కటి
భావవీథులం గలసి పలుకులం - బట్టిచెప్పంగరాని చక్కటి
ఆఱురేకుల మంత్రకుసుమము - నందు వెలింగెడి చంచరీకము
వేఱుసేయక యోగిజనములు - వెదకిపొందెడు, నూర్ధ్వలోకము

### ఉత్కళిక

అడుగుం దమ్ములం జొప్పుపసిగని
యడరి శునకాకృతులు గైకొని
మీఱి చదువులుదవుల ముందట
బాఱు క్రోడము నేసి మందట
లాడి తనుమార్కొనంగ వచ్చిన
క్రీడికోరినవరము లిచ్చిన
యాటవికకులసార్వభౌముండు
జూటభాస్వత్తుహినధాముండు

### ద్వితీయావిభక్తి

ఉ॥ పామును హారమున్, నెలయుం - బాపటసేసయు, నేఱుమల్లికా
దామము, తోలుదువ్వలువు - దట్టపుభూతియు చందనంబుమై
సామునంజాలనందముగ - సన్నిధిసేసిన చూడగంటినే
నామదిలోం గుమారగిరి - నాథుని శైలసుతాసనాథునిన్.

కళిక - విజయభద్రరగడ - జంపెతాళము.

మఱియు వేలుపులేటి - మౌళినాంగినవాని
నెఱియం గన్నపనోటి - నీటం దోంగినవానిం
బాలంటితో నొక్కొడలం - బొత్తుంగూడినవానిం
దలంకిసేనమురాజు - దాడి కోడినవాని
శాఖ్యతొండని రాల - జడికి నోర్చినవాని
సౌఖ్యతరసాయుజ్య - సరణిం గూర్చినవాని

వెన్నెలలఁ బురుణించు - వెలఁదినవ్వులవాని
వెన్ననకు నలువకును - వెదుక దవ్వులవాని

ద్వితీయావిభక్తి - ఉత్కళిక

చిగురుఁగైదువు వెఱికి
మగల సిగ్గులు నఱికి
సతులఁబాటులు పఱిచి
యతులవ్రతములు చెఱిచి
అలులు చిలుకలు పిండు
లెలయఁగొలువఁగ నుండు
మరు జయించినవానిఁ
గరుణమించిన వాని

తృతీయావిభక్తి

ఉ॥ వాలినటించుముక్తివర - వర్ణినిపయ్యెదకొంగు చాడ్పునన్
గ్రాలు నిజాంకపుంబడగ - కన్నులఁ జూచినఁజాలు, నిమ్నగా
స్ఖాలితమాళిచేత, పుర-భంజనుచేత, కుమారపర్వతం
బేలెడు రాజుచేత ఫలి - యించు జనావళి కోరుకోరుకుల్.

కళిక - హయప్రచారము లేక తురగవల్గనము - రూపకతాళము.

మఱియు మఱ్ఱిమ్రాని మొదల - మరగి యున్న గురుని చేతఁ
గొఱలి తాపసులకు నెఱుకఁ - గొలుపు జటిలవరునిచేత
నంబివనుప కుంటెనలకు - నడచిన యెడకానిచేత
నంబరాదితత్త్వములకు - నవలయైన ఱేనిచేత
బల్లహుని వధూటికాస - పడిన దుండగీనిచేత
నల్లయులకనేలురాజు - ననుఁగు సంగడీనిచేత
భూతిపూయుమానవులకుఁ - బుట్టుమాన్పువైద్యుచేత
ప్రీతి ధాతపునుకకోర - భిక్షసేయునాద్యుచేత

### ఉత్కళిక

ఇలరథంబు లీలనొప్ప
నలువ నిగమహయులరొప్పఁ
భాసగఁ బాఁప నారిఁబట్టి
పసిఁడి కొండ యెక్కువెట్టి
జడధినిద్రవ్రావు శరముఁ
దొడఁగి నేలఁగూలఁ బురము
లేసియున్న జోదుచేత
దాసవర కణాదుచేత

### చతుర్థీ విభక్తి

ఉ॥ ఆఱడియాస నీరసధ - రాధిపలోకము లిండ్లువాకిళుల్
దూఱుటమాని శ్రీనగము - తూఱుపువాకిలిఁజొచ్చి పాపముల్
నీఱుఁగఁ జేసి గంధవతి - నీటనుఁ గ్రుంగి మనంబులోని చి
చ్చాఱఁగఁ జేయుటొప్పు త్రిపు- రాంతక దేవునకై నమస్కృతుల్

కళిక - వృషభగతిరగడ - త్రిపుటతాళము.

మఱియును మెఱయఁగ దిశలనియెడు నును
మడుగులు గట్టినశృంగారికినై
కొఱలినదయబాణాసురుమోసలఁ
గూరిమిఁ గాచిన ఫణిహారికినై
మేలపుఁ జదువులు చదివిన విని మది
మెచ్చినలక్ష్మీపతి బావకునై
యీలువుగల సద్భక్తులు ముక్తికి
నేఁగెడు చేరువ పెనుత్రోవకునై
కూటికిఁ గూరకు కూరిమిభక్తుల
కొడుకుల నడిగెడివెడజోగికినై

ఏటికి బోఁటికి జడలును నోడలును
నిచ్చిన జగదేకత్యాగికినై
ప్రొద్దును రేవెలుఁగును నేత్రములై
పొలయఁ గనుంగొనియెడు దేవునకై
సిద్ధములగు పెద్దల పేరెఱుకల
నెలకొనియెడు నిశ్చలభావునకై

### ఉత్కలిక

కడు దీనతతో ముదితాపసికై
వడి నింటికిఁ జని వెడకప్పెరగై
కొని యాలుమగలపెనురచ్చలకై
చనుదెండని నిక్కముసేయుటకై
వెనుద్రిప్పినగుండములోపలఁగై
కొని చని తనయొప్పటిరూపముకై
కొని గుండయ మెచ్చినవేల్పునకై
వినతపితామహ ఫణితల్పునకై

### పంచమీవిభక్తి

ఉ॥ పోయెడుఁగాల, మన్యగతిఁ బొందదు మోక్షము, వెండికొండకుం
బోయెడు త్రోవమీకెఱుఁగఁ - బోలదు మానవులార! రండు లేఁ
బ్రాయపుఁగొండ కందు శివ - భక్తులలోఁగొను నద్రిరాజక
న్యాయుతపుణ్యమూర్తివల-నం గడతేఱెడు జన్మఖేదముల్

### కళిక - జయభద్రరగడ - జంపెతాళము.

మఱియు సకలాశ్రితుల-మనుచు నర్థమువలన
వఱలు పరమానంద-వనధితీర్థమువలన
కొమరుమిగిలిన మంచుఁ - గొండయల్లునివలన
విమతపురదహన కర - విష్ణుభల్లునివలన

శివభక్తహృదయ సం - చితనిధానమువలన
వివిధరూపములలో - వెలయు జ్ఞానమువలన
అజ్ఞాన ఘనతమం - బడచు దీపమువలన
సుజ్ఞానులకును బొడ - సూపురూపమువలన

వంచమీవిభక్తి-ఉత్కళిక

తన కినుకలోఁ బుట్టి
కనలి దక్షునిఁ గొట్టి
యడరి వేల్పులఁ బఱచి
తోడరి జన్నము చెఱచి
వీరభద్రుఁడు వచ్చి
చేరి ప్రమొక్కిన మెచ్చి
యలరుదైత్యునివలన
దళితదైత్యునివలన

షష్ఠీవిభక్తి

చ॥ కమలజుతోరపుంబునుక - కంచేము, పాదసరోరుహార్చనా
కమలమువారిజోదరుని - కన్ను, కరంబున కాదిభోగి భో
గము రవణంబు చంద్రుఁడు శి - ఖాకుసుమంబటె యెవ్వరీ డుమా
రమణునకుం గుమారగిరి - రాజనివాసున కన్యదైవముల్.

కళిక - హయప్రచారములేకతురగవల్గనము - రూపకతాళము.

మఱియు మెఱయు వేదవాద - మథన కథనసారమునకు
మెఱయు దట్ట ముట్టి ముట్టు - మేటినీటితీరమునకు
బత్తులుత్తులొరసి యొరసి - పట్టు గట్టి తేజమునకు
నత్తుఁ జిత్తుదానయైన - సత్యనిత్యబీజమునకు
వలచి కొలుచు వారిఁ జేరి - వలపుఁదలపు దయ్యమునకు
నిలిచి నిలిచి చూడఁజూడ - నిండియుండు తియ్యమునకు
మునులు ఘనులు బోధవీధి - ముట్టినట్టి తత్త్వమునకు
పనులుఁ గనులునెఱుఁగనట్టి - పరమపదమహత్త్వమునకు

ఉత్కళిక

కదలి వదలి జూటకోటి
చదలఁబొదలనేటి నీటి
కడలఁగడలఁ జెంది చెంది
జడల నొడలఁ బొంది పొంది
బాలలీలఁ జూడ జూడ
సోలి లీలఁ గ్రీడలాడ
నాది నాథ జనకమునకు
వాదపూరి కనకమునకు

సప్తమీ విభక్తి

ఉ॥ వాచవిలోనుగా నొడలి - వాకిళులం జవిచూపుతీపులం
ద్రోచి శివార్చనానియతి - తో వెలిచూడక చూడనేర్చినన్
లోచవిఁ బోలునే చవులు - లోకముఁ జూడనిచూపులం గుమా
రాచలనాథునందు త్రిపు - రాంతకునందు కరంగు చిత్తమా!

సప్తమీవిభక్తి-కళిక

జయభద్రరగడ-జంపెతాళము.

మఱియునుఁ గటాక్షజిత - మారునందు
తఱిత్రాడు సొమ్మగు ను - దారునందు
బఱులూను భక్తపశు - పాలునందు
కరుణా సుశీతకరి - కాలునందు
జగములు జనించు తొలి - జాడయందు
నిగమార్థముల్ నిలుచు - నీడయందు
పొడవెల్ల శాంతియగు - పుణ్యునందు
కడలేక యొప్పునర - గణ్యునందు.

ఉత్కళిక

ఇలయు సలిలంబు
వెలుఁగు ననిలంబు

దివియు మిత్రుండు
కువల యాప్తుండు
పరగు యజమాన
పరిపూర్ణుండైన
యష్టతను నందు
శిష్టనుతునందు.

### సంబోధన

ఉ॥ శ్రీచనుదోయివై శరముఁ - జేర్చి, భుజంగమరాజ సజ్యహే
మాచల మెక్కుడించి నిగ - మావళి యత్తులు వీడ్చి, పద్మజుం
జూచి మొగంబులిచ్చి దివి - జుల్ గొనియాడఁ గనున్న నీరణాం
తా చరణంబు విందు చెవు - లారఁ గుమారగిరీంద్రమందిరా!

### కళిక - జయభద్రరగడ - జంపెతాళము.

మఱియు నానామంత్ర - మణిగణసుధాకల్ప!
కొలలు నేనుఁగుమోము - కొడుకుఁగాంచిన వేల్ప!
మూఁడుమోముల పోటు - ముట్టుఁ బట్టెడుశూర!
వేఁడిచూపులఁ దియ్య - విలుతుఁ ద్రుంచిన ధీర!
తాపసుల యీలువుల - తనరు తపముల పంట!
చూపులకు నెల్ల పర - సుఖవార్ధి పెన్నింట
తిలకాయమానదీ - ధితిసుధాసంసూతి!
వెలుఁగులకు నెల్లతొలి - వెలుఁగగు పరంజ్యోతి!

### ఉత్కళిక

వినుతముఖనలినమును
ఘనజఘనపులినమును
వరవళితరంగములు
గురుకుచరథాంగములు

కలిగిన యుమాసరసి
లలితముఖముల బెరసి
క్రాలునొక కలహంస!
బాల చంద్రోత్తంస!

సార్వవిభక్తికము

శా॥ నీవాద్యుండవు, నిన్నుఁదెల్పుచదువుల్ - నీచేత మేలొంద నీ
కై వాక్పూజలొనర్తు, నీవలన బ్ర - హ్మానందావళుల్ పుట్టు నీ
కేవేల్పుల్ సరి, అన్యదైవభజనం - బేనొల్ల నీయందు మ
ద్భావంబొందఁ దగున్ గుమారగిరినాథా! చంద్రచూడామణీ!

---

గ్రంథసూచి :—ముద్రితములు

1. త్రిపురాంతకోదాహరణము - విస్మృత కవులు -6. శ్రీమానవల్లి రామకృష్ణ కవి గారిచే, వనపర్తి, బ్రహ్మవిద్యావిలాసముద్రాక్షరశాలలో ముద్రితమై ప్రకటితమైనది - 1912.

2. శ్రీతిరుమల వేంకటేశ్వరపత్రిక - ఏప్రిలు 1933. ప్రకటనము. శ్రీరామకృష్ణకవి.

3. త్రిపురాంతకోదాహరణము. 1937- నిడుదవోలు వేంకటరావు, కాకినాడ ముద్రాక్షరశాల కాకినాడ.

4. ,, 1947 పునర్ముద్రణము, వావిళ్ల ముద్రణాలయము, మద్రాసు.

1. తాళపత్రప్రతి - ఒకటి మాత్రమే.

తంజావూరి శ్రీ సర్వతీ పుస్తక భాండాగారము. సంఖ్య. 166. M. 400. S. 16$\frac{3}{8}$×1$\frac{3}{8}$. L. 11 11·3. G. 110.

1. కవిజీవితము. తెలుఁగు కవులచరిత్ర. 4 వ భాగము.

2. గ్రంథవిషయము. త్రిపురాంతకోదాహరణము. ప్రత్యేకగ్రంథము చూడఁదగును.

---

## —: ఉదాహారణ లక్షణములు :—

విన్నకోట పెద్దన - కావ్యాలంకార చూడామణి

**పెద్దన జీవితము తెలుగుకవుల చరిత్ర ౪ వ భాగమున చూడనగును.**

కం॥ ధరఁ జాటుకృతులలోనం
బరగు నుదాహరణమను ప్రబంధము తద్వి
స్తరలక్షణంబు పరువడిఁ
బరికింపఁగఁ దగు నశేషభాషాకవులున్.

కం॥ చతురశ్రత్ర్యశ్రాదివి
తతయతితాళములు గలుగు దళములనెల్లన్
కృతగుచ్ఛానుప్రాసం
బతులితగతి నిలుపఁదగు నుదాహరణలకున్.

కం॥ సురభాషాది ప్రాకృత
పరిభాషలనైన నితరభాషలనైనన్
విరచించుట యుక్త ముదా
హారణ మిలాసురముఖాదులగు పుణ్యులకున్.

విభక్తులకు మాఱుపేరులు—

సీ॥ ప్రథమావిభక్తిచొప్పడు వాణినాఁగ, రెం
డవయది ఝుటనాఁగ నతిశయిల్లు
కీర్తిమూఁడవ విభక్తికిఁబేరు, నాలవ
యది దేవలాభిని యండ్రు గృతులఁ
బంచమి పాణినాఁబరగు, షష్ఠివిభక్తి
పాటిల్లు సుకవులు మోటినాఁగ
సప్తమీ ఘోటికా సంజ్ఞత సంబుద్ధి
సరసావళీనామ జగతివీని

విభక్తుల కధిదేవతలు—

కయినవేల్పులు వీరావళియును గీర్తి
మతి సుభగయును మటి భోగమాలినియును

మహిఁగళావతియును గాంతిమతియుఁగమల
యును జయవతియునాఁగ నొప్పు నెపుడు.

కం॥ ఈవిదితాష్ట విభక్త్యధి
దేవత లాత్మీయ నామధేయసమముఁగా
భావింపఁదగిన శుభములఁ
గావింతురు కర్తృనాయక ద్వయమునకున్.

కం॥ మును శుభగణవర్ణతఁబ
ర్వీన మాలినియొండె చండవృత్తము యొండెన్
దనరింపవలయుఁ బ్రథమకు
ఘనకలికాష్టక తదర్థకలికాయుక్తిన్.

కం॥ ఇంబడరఁగఁ బ్రథమాదుల
సంబుద్ధ్యంతములనైన సరళవిభక్త్యా
లంబనపద్యమ్ముల బిరు
దంబులు గలపౌరుషములుదగ నిడవలయున్.

తే॥ కళికయే తాళమునఁ బరిఘటితయయ్యె
నుత్కళికయును దానన యునుపవలయు
నంత్యచాతుర్థికోత్కళికాఖ్యఁజూడఁ
బడి చతుర్థినిఁబోలె చూపట్టవలయు.

కం॥ ఓజఃపదబహుళము, వి
భ్రాజితపటుగాఢరీతి బంధురమును ని
చ్ఛాజాతరసవిభావవి
రాజితమునుగా నుదాహరణఁ దగుఁజెప్పన్.

కం॥ నాయకవిభవమునకుఁ గవి
నాయకచతురతకు భాజనంబగు పద్యం
బాయితము సేసి యిడఁదగు
నాయతిగాఁదుదలయం దుదాహరణలకున్.

### స ద్ద ళి

కం॥ సంబుద్ధివిడిచి, మునుగల
సంబంధంబెడల కుండ, సప్తవిభక్త్యా
డంబరమొడలించిన నొడి
కంబగు సద్దళి యనంగఁగవులకుఁ జెప్పన్.

### వ ద్ద ళి

తే॥ సరివిభక్తులు సంబుద్ధిసహితఁగాఁగఁ
జెప్పనొప్పారుఁబద్దళి సిద్ధమగుచు

### వి ద్ద ళి

యుక్తసంబుద్ధి విషమవిభక్తికలిత
మైనకృతిపేరు విద్దళియండ్రు బుధులు.

### ర గ డ

కం॥ సరియెనిమిది రేకులచేఁ
బరువడి నుత్సాహవృత్త పదయుగళముచే
నిరవుగవడి ప్రాసంబుల
నరుదుగ రచియింప రగడయగు తగురీతిన్.

బిరుదావళి చక్రవాళలక్షణములు సంస్కృత భాగములోఁ జూడనగును.

గ్రంథసూచి—కావ్యాలంకార చూడామణి. (వేదమువారి ముద్రణము 1929).

కావ్యాలంకార చూడామణి—

తాళపత్రప్రతులు— తంజావూరు పుస్తకభాండాగారము. సంఖ్య 6-92, 693.
మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకశాల సంఖ్య 11-13-18.

## ఉదాహరణ భేదము.

(శ్రీనాథుని హరవిలాసము)

శ్రీనాథచరిత్రము :—తెలుఁగుకవులచరిత్ర - 5 వ భాగమున చూడనగును.

### వి ద్ధ ళి

"సంబుద్ధితోడ విమమవిభక్తులతోడఁ బలికినకృతియు విద్ధళియునంగ".

— అప్పకవీయము. (4-307)

హరవిలాసము. సప్తమాశ్వాసము. కిరాతార్జునీయకథ. 92-99 పద్యములు:—

ప్రథమావిభక్తి:—

క॥ నీవ పరబ్రహ్మంబవు
నీవఖిలాజాండపతివి - నీవు ప్రసన్న
శ్రీవిభవారోగ్యాయుః
ప్రావీణ్యప్రాభవైక - ఫలదుఁడవు శివా!

ద్వితీయావిభక్తి: —

క॥ నిన్నుఁ ద్రిజగన్నివాసునిఁ
బన్నగకంకణుని భక్తపర తంత్రుని న
భ్యున్నత కరుణాగుణ సం
పన్నునిఁ గనుగొంటి మంటి బాలేందుధరా!

తృతీయావిభక్తి: —

క॥ నీచేతఁ గృపానిధిచే
వాచాగోచర వివేకవై యూత్యునిచే
నోచంద్రకలాశేఖర!
యాచించి మనోరథార్థ - మర్థింగందున్

చతుర్థీవిభక్తి:—

శా॥ నీకై యేను దపంబుచేసితి మహా - నిష్ఠాగరిష్ఠస్థితిన్
నీకై సంస్తుతిసేయుదుం గడగినా - నేర్పొప్పఁగా నెంతయున్
నీకై పూజయొనర్తుఁ గ్రొత్తవిరుల - న్నిత్యంబుసద్భక్తితో
నీకై సేవయుహర్నిశంబొనరుతు - న్వేదండ చర్మాంబరా!

షష్ఠీవిభక్తి:—

తే. గీ॥ సాటియెవ్వరు నీకు నిశ్శాటజఘన
కైటభారాతిహాటక గర్భవంద్య
ఘన జటాజూట వాటి కాఘటిత వికట
గగనగంగాస్రవంతిక! కరటివైరి!

సప్తమీవిభక్తి:—

కం॥ నీయందు జగములుండన్
బాయక యాజగములందు బాయకనీవుం
దీయనువు దెలియ నజునకు
దోయజనేత్రునకునైనఁ దోపదు శర్వా!

సంబోధన :—

శా॥ జయ సర్వేశ్వర! సర్వలోకజనకా! చంద్రార్ధచూడామణీ!
జయకామాంతక! కామితార్థఫలదా! చక్షుశ్శ్రవఃకుండలా!
జయ సంపూర్ణకృపాగుణైకవసతీ! శైలేంద్రజావల్లభా!
జయ దక్షాధ్వరమర్దనా! జయగిరీశా! యీశ! రక్షింపవే!

పైవానిలో పంచమీవిభక్తి లేక, సంబుద్ధితోఁగూడ నేడు విభక్తులు గావున వివమవిభక్తులైనవి.

భీమఖండమున (1-118) భీమేశ్వరుని కొలువుకూటమున "వేరోలగంబుండి ... ... చంపూచాటునాటకోదాహరణజయఘోష చక్రవాళ చతుర్భద్ర చతురాతిప్రబంధంబులాకర్ణించుచు." అని ఉదాహరణములను శ్రీనాథుఁడు ప్రత్యేకముగ పేర్కొనినాఁడు.

గ్రంథసూచి. ముద్రితములు.

1. హారవిలాసము- 1901. సరస్వతీ పత్రికలో ముద్రితము.
2. ,, 1913. వావిళ్ల వారిచే ముద్రితము
3. ,, 1940. ఆనందముద్రణాలయమువారిచే ముద్రితము.
బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారిచే పరిష్కృతము.

అముద్రితము - తాళపత్రప్రతులు -
తంజావూరి పుస్తకాగారము - సంఖ్య 286.
మదరాసు ప్రాచ్యలిఖితపుస్తకశాల - సంఖ్య R. 104.

అనంతచ్ఛందస్సు :— ఛందోదర్పణము - ఉదాహరణలక్షణము
[అనంతుని జీవితము - తెలుఁగు కవులచరిత్ర 6వ భాగము చూడుఁడు.]

సీ॥ భాసిల్లునష్ట విభక్తులందును మఱి
సంబోధనంబును సరవిఁగాఁగ
ప్రభునామయుతముగాఁ బద్యమొక్కటియునుఁ
దగఁజెప్పు రగడ భేదంబులందు
కళికలు ప్రత్యేకదళము లెన్మిది చేసి
తత్పరార్థముల నుత్కళికలనఁగ
నేకసమాసమై యేడుదళంబులు
తుదవిభక్త్యర్థంబు దోఁపఁ బలుక
తే. గీ. దానికెనఁగాఁగఁ జిక్కనదళమమర్చి
ఫణితు లొడఁగూర్చి సార్వవిభక్తికముగఁ
గట్టకడపట పద్యమొక్కటి రచింప
నది యుదాహరణంబగు నజ్జనాథ ! (3-64)

సీ॥ ప్రథమ విభక్తికిఁ బరగు వీరావళి
మఱి ద్వితీయకు* గీర్తిమతి దలంప
సుభగాభిధానమచ్చుగఁ ద్వితీయకు చతు
ర్థికి భోగమాలిని దృఢముగాగ

---

*పైవానిలో గీర్తిమతి, కళావతి, భోగమాలిని, జయగతి మొదలగునవి ఆయా పాత్రల పేళ్లనియు, తొల్లి దేవదాసీలీయుదాహరణములను చదివి నాట్యము సేయుచుండెడివారనియు వారివారిపేళ్లుఆయా విభక్తులకుఁ బెట్టఁబడెననియు నిది ప్రాచీన సంప్రదాయమనియు బ్రహ్మశ్రీ వేటూరిప్రభాకరశాస్త్రిగారు తెలిపిరి.

ఢీతిఁ బంచమికి కళావతి కాంతిమతి షష్ఠి
కమరు నుదాత్త సప్తమికిఁ గమల
సంబోధనమునకు జయగతి యీగతి
దగు విభక్త్యధిదేవతాచయంబు

గీ॥ నెలమి నయ్యాయి విభక్తులనెనఁగఁ జెప్పఁ
గావ్యములను సంతోషించి కరుణతోడ
నాత్మనామాభిరూపఫలాభివృద్ధి
భర్తలకుఁ గర్తలకుఁ జేయుపద్మనాభ.

గ్రంథసూచి :—

అనంతచ్ఛందస్సు లేక ఛందోదర్పణము.

తాళపత్రప్రతి—

వ్రాఁతప్రతి - మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకశాల ఆర్. 530.

ముద్రితప్రతులు—

1. వావిళ్లముద్రణము - 1921 శ్రీగిడుగు సీతాపతి పీఠికతో ప్రకటితము.

2. ,, 1947 { డిటో. / నిడుదవోలు. వేంకటరావు పీఠిక.

---

—: ఉదాహరణ లక్షణసూచనము :—

చింతలపూఁడి యెల్లకవి, (రాధామాధవకవి)

[రాధామాధవకవి శ్రీకృష్ణదేవరాయల కాలమున విలసిల్లినవాఁడు. ఈతని గ్రంథము లిదిగాక విష్ణుమాయా నాటకము, తారక బ్రహ్మరాజీయమును గలవు. వీనిలో విష్ణుమాయా నాటకము - మద్రాసు విశ్వవిద్యాలయాంధ్రభాషాశాఖచేఁ బ్రకటితమైనది. శ్రీపీఠికాపురరాజేంద్రులు దీనిని పునర్ముద్రణము గావించిరి. తారకబ్రహ్మరాజీయ మముద్రితము.]

ఈతఁడు తన రాధామాధవమున శ్రీకృష్ణస్తుతియందు నుదాహరణ లక్షణములలో నొకటియగు సార్వవిభక్తిక పద్యమును రచియించినాఁడు. అది రగడలో నుండుటయు విశేషము.

మధురగతి రగడ :—

నీవేచిన్మయమూర్తివి తలపఁగ
నిన్నుం గొలువ శుభము సేకూరును
నీచేతఁ దమోవరణము విరియును
నీకై నుతివాఙ్మణు లొనగూర్చుట
నీ వలనఁ గృతార్థత్వము నొందుట
నీకును సరిగా రేవేలుపులును.
నీయందు దలంపులు నిలుపందగు
నీరేజాక్షా! రక్ష నమస్తే

రాధామాధవము - శ్రీకపిలేశ్వరపురాపధితులచేఁ బ్రకటితము. కాకినాడముద్రాక్షరశాల, కాకినాడ. 1936.

1. రాధామాధవము—

తాళపత్రప్రతి ఆర్. 348 మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకశాల.

2. విష్ణుమాయా నాటకము డి. 787 డిటో.

వ్రాఁతప్రతి

3. తారకబ్రహ్మరాజీయము ఆర్. 347 డిటో.

ఈ తాళపత్రప్రతి - కీర్తిశేషులగు మానావల్లినగారు. సుందరము పంతుల వారు తొలుత దీనిని సంపాదించిరి. వారి భాండాగారమునుండియే యది ప్రాచ్య లిఖిత పుస్తకశాలలో చేరినది.

# శ్రీ వేంకటేశ్వరోదాహరణము

## కవి:—తాళ్లపాక పెద తిరుమలయ్య (క్రీ.శ. 1463-1553)

[వేంకటేశ్వరోదాహరణమును రచించిన తాళ్లపాక పెద తిరుమలయ్య, తిరుపతిదేవస్థానమున మొదటి సంకీర్తనాచార్యులై మహాప్రసిద్ధిం జెందిన తాళ్లపాక యన్నమాచార్యుల పుత్త్రుఁడు. తాళ్లపాకవారు తొలుత నందవరీకులు, ఋక్శాఖీయులు, ఆశ్వలాయన సూత్రులు, భారద్వాజ గోత్రులు - కడపమండలములో, రాజంపేట తాలూకాలోని తాళ్లపాక గ్రామము వీరి తొలినివాసము - కావుననే తాళ్లపాక యూరిపేరు, వీరికింటిపేరైనది. వీరిలో తాళ్లపాక అన్నమాచార్యుఁడు, వైష్ణవముస్వీకరించి తిరుపతి వేంకటేశ్వరస్వామి సన్నిధిని సేవకై, తిరుపతినే నెలకొనెను. నాఁటినుండియు, సంకీర్తనా చార్యత్వము నెఱపుచు నేఁటికిని తిరుపతి వారినివాసస్థానమైనది.

పెద తిరుమలయ్య తండ్రి యన్నమార్యులు క్రీ. శ. 1408-1503 వఱకు 96 ఏండ్లు జీవించిరి. వారు క్రీ. శ. 1424 లో తమ 16 వ యేట శ్రీవేంకటేశ్వర సన్నిధానమున సంకీర్తనలు చేయుట ప్రారంభించి, 80 యేండ్లు సేవచేసి, 23-2-1503 తేదిని వైకుంఠవాసులైరి. ఆనాఁడే, సంకీర్తనాచార్యత్వము, తన కుమారుఁడగు పెద తిరుమలయ్యకిచ్చి, సేవచేయనాజ్ఞాపించిరి. పెద తిరుమలయ్యగారి కానాఁటికించుమించుగ 40 యేండ్లుండుటచే వీరిజన్మకాలము 1463 ప్రాంతము కాఁదగును. పెద తిరుమలయ్యయును క్రీ. శ. 1553 వఱకును నఖండముగ శ్రీ వేంకటేశ్వరుని సేవచేసి ఆయిదుగురు పుత్త్రులఁబడసి సంకీర్తన గ్రంథరచనకావించి, సాహిత్యపథకము జవిజూచి, కృతకృత్యుఁడయ్యెను. ఈతని నాల్గవ కొమారుఁడే యాతరువాత తాళ్లపాక కవులలో మహాప్రసిద్ధికెక్కిన చిన్నన్న. తన తండ్రివలె, పెద తిరుమలయ్యయును చిరకాలజీవియై యుండెను. ఈతఁడు జీవించియుండిన కాలముననే, నీతని పెద్ద కొమారుఁడు, తిరుమలయ్య పెద్దవాఁడగుటచే, కొమారుని చిన తిరుమలయ్యయనియు, తండ్రిని పెద తిరుమలయ్యయనియుఁ బిలిచెడివారు. అవియే గ్రంథములలో కూడ రూఢములైనవి.

ఈ క్రింది వంశవృక్షమువలన పైని వివరించిన విషయములు స్పష్టపడగలవు.

అన్నమాచార్యుడు (1408-1503)

భార్య తిమ్మాంబ — నరసింహుఁడు

భార్య అక్కాంబ

పెద తిరుమలయ్య (1473-1553) (భార్య తిరుమలాంబ) | తిరుమలాంబ కూఁతురు

చిన తిరుమలయ్య | అన్నయ్య | పెద తిరువేంగళనాథ | చిన తిరువేంగళనాథ లేక చిన్నన్న | కోనేటి తిరువేంగళనాథ.

(పెద మంగమ్మ భార్య)

తిరువేంగళప్ప.

పెద తిరుమలయ్య, తండ్రియగు నన్నమాచార్యులవలె చాలప్రసిద్ధులగుటచే వారెన్నియో విధముల వ్యవహృతులగుచుండెడివారు "పెద తిరుమలాచార్యులు, పెద తిరుమలయ్యంగారు, అన్నయ, తిరుమలయ్య, అన్నయ తిమ్మనార్యులు, పెరియ తిరుమలయ్యంగారు, తిమ్మయ, తిమ్మయార్య, తిరుమల, తిరుమలాచార్య, తిరుమల గురు, తిరుమలార్యదేశిక, తిరుమలయ్యంగారు, తాళ్లపాక తిరుమలయ్య." ...... ఈతని నాల్గవ కొమారుఁడు తాళ్లపాక చిన్నన్న, తనకృతులలో నీతని తండ్రినిఁ గూర్చి యిట్లు ప్రశంసించియున్నాఁడు.

"అష్టమహిషీ కల్యాణము (4, 5 పుటలు 80-108 ద్విపదపంక్తులు)
అక్కలాంబుధి కన్యయన నొప్పునట్టి
అక్కలాంబకు సుముఖాబ్జ బింబకును
గరిమ నంబుధిసుధాకరుఁడు జన్మించు
సరళిమై తిరుమలాచార్యుండు వొడమె
............ఉరుయోగ సామ్రాజ్యవిభవ
జనకుఁ డాతిరుమలాచార్యవర్యుండు
వేదాంత విద్యాప్రవీణుఁడై యాంధ్ర
వేదాంత మొనరించె, ద్విపదరూపమున
హరివంశ కావ్య మాయతరసస్ఫూర్తి
హరివంశ మిగురొత్త ననువొందఁజేసి

చక్రవాళములోన సరిలేదనంగ
చక్రవాళముగ మంజరి రచియించి
శ్రుతులచిక్కులు దీర్చు శుకతాతవోలె
సతతరేఫఱకారసరణు లేర్పఱచి
సంగీతసాహిత్య సార్వజ్ఞకత్వ
మంగళ సామ్రాజ్యమహితుఁడై యలరె
మండెముకోటలో మండలం బేలుఁగ
మండలాగ్రాహతి మండితపుష్ప
దామమై ధర్మాంగదస్థితిఁ బొలిచె
నేమహామహుని యహీనగాత్రమున
నాపావనాత్ముని యంగనామౌళి
రూపపాతి వ్రత్యరుచిర భావముల
సరసిజాలయఁబోలు సాధ్వీలలామ
తిరుమలాంబయనంగ తేజంబుమెఱసి
యరుదొంద నయ్యింతియాలపంచకల్ప-
తరువులు నానొప్పు తనయరత్నముల "

పెదతిరుమలయ్య కృతులలో, ఆంధ్రవేదాంతమును, హరివంశమును మనకు లభ్యముకాలేదు. తక్కిన కృతులఁ గూర్చి వివరించెదను.

## నీతిసీసపద్యశతకము

ఇది సీసపద్యశతకము "కలితలక్ష్మీశ సర్వ జగన్నివేశ ! విమలరవికోటి సంకాశ వేంకటేశ !" అను మకుటము - ఇందు నూఱుపద్యములు - ఇందు లోకనీతియేగాక రాజనీతియుం ప్రస్తుతమైయున్నది - తెలుఁగు భాషలో లోకనీతిని పెంపొందించి రాజనీతియందలి దోషముల గర్హించు శతకముల కిదియే మూలము - ఇది కృష్ణదేవరాయలసభలోఁ జదివి వినిపించినట్లు, తెనాలిరామలింగని జీవితములోఁగల 'పాతివ్రత్య ప్రదర్శినీ తిరస్కారము' అను విషయము తెల్పుచున్నది. "పతికి మాఱాడక, పలుమఱు నేడ్వక, యలయక మిగులఁగయ్యాళి గాక" అను పద్యపాద మీ శతకములోనిదే యగు 32 వ సీసపద్యములోని తొలిపాదము - దీనినే రామలింగఁడు హేళనఁగావించినాఁడు. దీనివలన నీ శతకము క్రీ.శ. 1526,30 ప్రాంతములకు ముందే రచితమైనట్లూహింపఁ దగియున్నది - ఇది ముద్రితము -

1. ఆంధ్రసాహిత్యపరిషత్ప్రతి -
2. తిరుపతి దేవస్థానము ప్రతి - (తాళ్లపాకవారి లఘుకృతులు - పుటలు- 20-54)

### 2. శృంగార వృత్త పద్యశతకము.

పేరును బట్టి యిది శృంగారపరమనియు, చంపకోత్పలాదివృత్తములతో కూడి కొన్నదనియు తెలియునగును. ఇందు 103 వృత్తములు గలవు. ఇది శ్రీవేంకటేశ్వరస్వామి, యలమేలుమంగ శృంగారలీలలు ప్రపంచించు శతకము - ఇందు, 3 శార్దూలములు, 14 మత్తేభములు, 27 చంపకములు, 59 ఉత్పలములు గలవు. చంపకోత్పలములలో 'వేంకటేశ్వరా' అను మకుటము - మత్తేభశార్దూలములో 'వేంకటాద్రీశ్వరా' అను మకుటము 50 వ పద్యమున 'వేంకటశైలనాయకా' అనియు, 63 వ పద్యమున 'శేషగిరీంద్రనాయకా' అనియు, 66, 84, 86, 100 పద్యములలో తిరు 'వెంకటేశ్వరా' అనియు మకుటములు గన్పట్టుచున్నవి. తండ్రి అన్నమాచార్యులు రచించిన 'వేంకటేశ్వర శతకము' ననుసరించి యీ శతకమును నీతఁడు చెప్పియుండఁదగును. ఇందు, ముక్తపద గ్రస్తములు, యమకములు - పాదమధ్యమున యమకములు గలవు. ఇది ముద్రితము.

1. దేవస్థానప్రతి - పుటలు 118-136 పుటలు.

### 3. చక్రవాళమంజరి.

ఇది దేశికృతులలో లెక్కింపఁదగినకృతి. ముక్తపద గ్రస్తముగా మంజరీ ద్విపదలో వేంకటేశ్వరునిపేర రచితమైనది. లక్షణగ్రంథములలోనిచ్చిన లక్షణమునకు నిదియొకలక్ష్యము - 113 పంక్తులుగలవు. దీని స్వరూపముఁ దెలియుటకు నిందు కొన్నిపంక్తు లుదాహరించుచున్నాను. ఇది ముద్రితము.

శ్రీలలనాధారుఁ జిన్మయాకారు
కారుణ్యవర్తి వేంకటగిరిమూర్తి
మూర్తిత్రయశరీరు మునిజనోద్ధారు
ధారుణీసంగు నుత్తమశోభితాంగు
..................చంద్రికలు
కలుగంగఁ జెలికినగ్గలమయ్యెజాలిఁ
జాలించి నీరుబ్బఁ చంద్రకాంతముల
తములాలనము నేయఁ దగుననిగునియ
..............................
పేరఁగు జవరాలిపెనిమిటి పేరఁ
బేరఁ గీర్తనకెక్కి కొరసినందవర
వరముఖ్యుఁడై భరద్వాజసంతాన
తానకుండన నెన్నఁదగు తాళ్లపాక
పాకశాసనుఁడు వైభవముల నొనరు
నరులలోఁ బూజ్యుఁడన్నయవర్యతనయ

నయుశాలి తిమ్మయ్య నవచతురతలఁ
దలచి మంజరిఁ జెప్పెఁ దజ్ఞాలింపార
సారవితారాబ్జమై యొప్పుజగతి
గతియైన విష్ణుమంగళమహాశ్రీలు.

ఇది దేవస్థానపుప్రతి - 14-20 పుటలు.

## 4. సుదర్శనరగడ.

ఇది శ్రీమహావిష్ణువు పంచాయుధములలో నొకటియగు సుదర్శనచక్రముపై చెప్పఁబడిన రగడ - ఇందు 108 చరణములు గలవు. ప్రతిచరణమున చక్రపదము గలదు. ప్రతిచరణద్వయమునకుఁ ప్రాసపాటింపఁబడినది. చరణమధ్యమున యతి గలదు. దీని స్వరూపమును వివరించెదను.

ఓంకారాక్షర - యుక్తము చక్రము
సాంకమధ్యవల - యాంతరచక్రము
సర్వఫలప్రద - సహజము చక్రము
పూర్వకోణసం - పూర్ణము చక్రము
...........................
విహ్వాలితనరక - వీరకచక్రము
సైంహికేయగళ - సంహారచక్రము
...........................
కల్హారమాలి - కాధర చక్రము
సిల్హాధూపసం - శ్లిష్టము చక్రము
........................
భావించుసుజన - పాలన చక్రము
శ్రీవేంకటపతి - చేతిది చక్రము.

తాళ్లపాకవారు సుదర్శనచక్రోపాసకులుగావున నీరగడరచనకు వెనుక, నీతని కొమారులు, చిన తిరుమలయ్యయును, చిన్నన్నయు నీచక్రముమూర్తిని ప్రతిష్ఠించి, పూజాదికములు జరుగుటకు నిత్యముగ నేర్పాటుచేయించిరి.

## 5. రేఫ 'ఱ' కార నిర్ణయము.

ఇది 'రేఫ' ఱకారములను రెండువిధములుగాఁ దెలుఁగుభాషలో వెలయు రెండురకారములఁ గూర్చి తెలియఁజేయు కందపద్యగ్రంథము. తెలుఁగులాక్షణికులలో నీనిర్ణయము చేసినవారిలో నీతఁడే మొదటివాఁడు. ఈ తని వెనుక లక్షణగ్రంథములోను, ప్రత్యేకముగను వీనినిఁగూర్చి వివరణగ్రంథములలోను నీవిషయము విస్తృతమైనది. కాని సంప్రదాయసిద్ధముగ నీవిషయమునుఁ గూర్చి తెలిసికొను భాషాతత్త్వవేత్తలకు, వైయాకరణులకు నిది తొలి గ్రంథమగుటచే చాలయుపకరించినది.

కావుననే మహాప్రసిద్ధుఁడైన యప్పకవి, (క్రీ.శ. 1656) తన గ్రంథమున రేఫఱకార సీస మాలికలో నీతనిఁ బ్రత్యేకముగఁ బేర్కొనినాఁడు. ఈ గ్రంథరచనా కాలమున కీతఁడు యత్యాశ్రమమును స్వీకరించినటుల గ్రంథాంతమందలి యీక్రింది పద్యము వలనఁ దెలియుచున్నది.

గీ॥ క్షీరనీరవిభేదంబు చేసినట్లు
ధరణి రేఫఱకారముల్ తాళ్లపాక
తిరుమలార్యుండు వేర్పఱ తేటపఱచె
నుచితమది గాదె పరమహంసోత్తమునకు.

అందులో 55 కందములు రేఫలనుగూర్చియు, 52. పద్యములు ఱకారములనుఁగూర్చియు కలవు. అన్నింటికిఁ గృష్ణాయని మకుటము. గ్రంథాదియందు, 5 పద్యములలో నీ గ్రంథవిషయతత్త్వము నెఱుకపడు చున్నదిగాన దాని నిట నుదహరించుచున్నాఁడను.

కం॥ శ్రీవేంకటేశ నీకుం
గావించెద నంకితంబుగా ఱారేఫల్
వావిరి నేర్పఱచిన కృతి
శ్రీవనితారామనాథ! చేకొనుకృష్ణా!

కం॥ అచ్చులు హల్లులు వరుసనె
వచ్చిన రేఫలును ఱాలు వర్ణించెద మున్
మెచ్చఁగ నాదికవీశ్వరు
లచ్చుపడం గృతులఁ జెప్పినటువలె కృష్ణా!

కం॥ ఇచ్చిరి తెచ్చిరి యనియెడి
యచ్చతెనుంగులఁ గ్రియాపదాంతంబులపై
వచ్చినవియెల్ల రేఫలు
రచ్చలజడ్డలవి ఱాల రచనలు కృష్ణా!

కం॥ ఇలఘోషాక్షరములపై
గలుగవు, తెలుఁగున నే, ఱాలు కడగును, రేఫల్
తలఁపగ సంస్కృతపదములఁ
గలిగినవియు రేఫలయ్యె గనుగొన కృష్ణా!

కం॥ ఎఱుక, యొరవనుట మొదలుగ
మొఱపెడియెత్వములు నిత్యములు తెలుఁగున నే
ర్పఱచినవి యెల్ల నచ్చులు
పెఱిగి ఱకారములు గావు పెంపున కృష్ణా!

గ్రంథప్రారంభమునకు ముందు "తిరుమలయ్యంగారు కవిత్రయము మొదలైన పూర్వపు కవీశ్వరుల ప్రబంధములలోని రేఫ'ఱ'కారము లేర్పఱచి లక్షణ

గ్రంథముగా నానతిచ్చిన రేఫఱకారముల పద్యాలు" అని యుండుటచే నిది బాగుగ పరిశీలన చేసినవెనుక వ్రాయఁబడినది. గ్రంథము నేఁడును ప్రామాణికముగాఁగొనఁదగినది. గ్రంథమున పదజాలము, వర్ణక్రమము ననుసరించి యీయఁబడినది. ఇందీయఁబడిన రేఫఱకారములు కొన్ని, నేఁటికి మనకు లభ్యములైన ప్రయోగముల ననుసరించి సంస్కారార్హములుగా నున్నను, తొలుదొలుత భాషాతత్త్వశాస్త్రమునకు సంబంధించిన యిట్టివిషయముఁ గూర్చి ప్రత్యేకముగ నీతఁడు చేసిన కృషి శ్లాఘనీయమని చెప్పనొప్పును - ఒకటి రెండుదాహరణములఁ జూపెదను.

'కౌరప్రాణములనఁగ రేఫగుణములు కృష్ణా' అని కౌరప్రాణములోని కౌర రేఫగాఁ జెప్పియున్నాఁడు కాని రంగనాథరామాయణమున నుత్తర కాండలో

"అఱిమి కొందఱు చచ్చిరాహవక్షోణి
కొఱప్రాణముల తోడఁగొందఱుపడిరి". (77 పుట 12 పంక్తి)

అనికలదు. దీనికి సాధురేఫగలనిర్ధారకప్రయోగములు కన్పట్టుటలేదు. తఱిత్రాడు - "తఱిత్రాడు - తరువ -"ఇది సాధురేఫగా నీయఁబడినది

త్రిపురాంతకోదాహరణములో—

మఱియుఁ గటాక్షజితమారునందు
తఱిత్రాడు సొమ్మగు నుదారునందు.

అని శకటరేఫగా ప్రయోగము కలదు - ఇట్లు కొంతవిమర్శనమునకెడమున్నను నిది, మార్గదర్శకగ్రంథమని *చెప్పనొప్పును - దీనిముద్రితప్రతులు

1. ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక - 3 సంపుటము (1915) 430-434 పుటలు
2. తిరుపతి దేవస్థానప్రతి. (68-56 పుటలు)

### 6. శృంగారదండకము.

ఇదియు శ్రీవేంకటేశ్వరస్వామిపైఁ జెప్పినదియే-ఉభయభాషావైదుష్యము చే శృంగారరసము నుద్దీపింపఁజేయు నీదండకము ముక్తపదగ్రస్త యమకాలంకార బంధురమై యున్నది. దండకము చివర-

ఉ॥ సన్నుతి తాళ్లపాకపురశాసనుఁ డన్నయ తిమ్మనార్యుఁడ
త్యున్నతిఁ జెప్పె దండకము దుగ్ధపయోనిధి కన్యకారతి
స్విన్నమృగీమదాంకునకు, వేంకటభర్తకు నిత్యభోగసం
పన్నన కారవీందుకుల పర్వతతారకమై చెలంగఁగాన్.

ఇందు ముద్రితమున 150 పంక్తులు కలవు. ఇది ముద్రితము - పైగ్రంథమే (86-నుండి 93 పుటలు)

---

*వైయాకరణ పారిజాతము, అంతస్థ ప్రకరణమున నీగ్రంథప్రాశస్త్యము గుర్తింపనగును. (పుటలు- 397-441-442)

—ఆంధ్రవిశ్వకళాపరిషత్ప్రకటితము 1937

## 7. మేలుకొలుపుద్విపద-

ఇది ప్రభాతసేవకై తిరుమలయ్యరచించిన లఘుకృతి - ఇది ప్రాతఃకాలమున పఠించుటకు బహు మనోహరముగనుండును.

శ్రీగురు దక్షితో శేషాద్రియందు
యోగనిద్రాకేళి యున్నయత్తఱిని
వనజాసనాదిదేవత లేగుదెంచి
వినిపించి రపుడు నవ్విధమెట్టిదనిన
.......... ....................
శ్రీకర వేంకట క్షితిధరవాస !
నాకేశనుత ! రమానాథ ! మేల్కొనుము
వసుదేవదేవకీ వరగర్భజాత !
కిసలయాధర ! రామకృష్ణ ! మేల్కొనుము
భోజకన్యాముఖాంభోజద్విరేఫ !
రాజీవనయనాభిరామ ! మేల్కొనుము
మంజుల సత్యభామా మనస్సంగ
రంజిత గోత్రసంరంభ ! మేల్కొనుము
తారుణ్యమిత్రవిందాకుచమధ్య
హారసంయోగ విహార ! మేల్కొనుము
లలిత కాళిందీవిలాసకల్లోల
కలితకేళీలోల ఘనుఁడ ! మేల్కొనుము
లక్షణాపరిరంభలక్షితోదార
వక్షోవిశాల కవాట ! మేల్కొనుము
వరరూపవతి జాంబవతితోడిరతుల
నిరతిమైనోలాడు నిపుణ ! మేల్కొనుము
కలితనక్రగ్రాహగంభీరజలధి
వలయితద్వారకావాస ! మేల్కొనుము
జలదనీరశ్యామ ! జగదభిరామ !
.................................
వెలయ మేల్కొనుమని విన్నవించుటయు
అనిచెప్పితాళ్లపాకాన్నయాచార్య
తనయతిమ్మార్యుడు తగ విన్నవించు
ఏచియీకృతి ధరణీశ్వరుసభల
నాచంద్రతారార్కమై వెల్గుగాత !

ఇదియముద్రితము - ఆంధ్రసాహిత్య పరిషత్పుస్తకాగారమున వ్రాఁతప్రతి నుండి పైపంక్తులు నేనుద్ధరించి, భారతియందు, తాళ్లపాకకవు లనువ్యాసమునఁ బ్రకటించితిని. (ధాత - కార్తికము). 700 పుట.

### 8. సంకీర్తనలక్షణము.

తాళ్లపాక అన్నయాచార్యుఁడు సంస్కృతమున రచించిన సంకీర్తనలక్షణమునకు పెదతిరుమలయ్య వ్యాఖ్యానము రచించినట్లా గ్రంథము పద్యరూపముగ రచించిన చినతిరుమలయ్య యిట్లు చెప్పియున్నాఁడు—

మ॥ ధరలో తాళులపాకయన్నయ గురూత్తంసుండు సంకీర్తనా
పరిశుద్ధిన్ మునుఁ జేయఁబూని తగనుత్పాదించె, తల్లక్షణం
బరుదై మించిన సంస్కృతంబునఁ గవీంద్రానందసంధాయియై
పరిపూర్ణాఖిలశాస్త్రసమ్మతముగా భావజ్ఞ లౌనాననన్.

ఆ. వె. అలరు తాళ్లపాక అన్నయార్యసుతుండు
తిరుమలార్యుఁ డఖిల దేశికుండు
తత్సుతాగ్రజుండ, ధరలోనఁ జినతిమ్మ
యాహ్వయుండ, తండ్రి యనుమతమున.

మ॥ వరమామ్నాయసమానమై వెలయు మత్పైతామహగ్రంథమున్
వరచాటూక్తిమదీయపుణ్యజనక వ్యాఖ్యాతమున్, వేడ్కఁదా
చరణాంభోరుహముల్ మదిందలఁచి, సచ్ఛాస్త్రజ్ఞులింపొందఁగా
వరుసన్ జెప్పెడిఁ బద్యరూపమునఁ దద్వ్యాఖ్యానుసారంబుగన్.

—సంకీర్తనలక్షణము, 15,16,17 పద్యములు

ఈవ్యాఖ్యానము, తెనుఁగువాక్యములతో రచితమైనట్లు తెలియుచున్నది. కాని యిది నేఁడులభ్యముకాలేదు. ఇట్టి తెనుఁగువ్యాఖ్యానములు కూడ తిరుమలయ్య వ్రాసినట్లతని భగవద్గీత తెలుపుచున్నది.

### 9. భగవద్గీతావ్యాఖ్యానము.

ఇదివచనరూపమగు గ్రంథము. టీకవ్యావహారిక భాషలోగలదు.

### 10. వేంకటేశ్వరవచనములు.

ఇవి 48 వైరాగ్యవచనమాలికాగీతలను పేర ముద్రితమైనవి.

ఇందులో మిగిలిన 42 వచనములు కలిపి, వేంకటేశ్వర వచనములుగా ముద్రితములైనవి. ఇవి వచనములైనను పాటలవలె పాడదగినవి. శ్రీతిరుపతి వేంకటేశ్వర ప్రాచ్యవిద్యాలయమువారు ముద్రించిరి:—

[గ్రంథవిషయము, శ్రీవేంకటేశ్వరుఁడు విష్ణుమూర్తియే కావున నిందు రామకృష్ణాద్యవతారముల లీలలు వర్ణితములైనవి.]

## ప్రథమావిభక్తి

[శ్రీతిరు వెంగళనాథదేవునికిఁ దాళ్లపాక అన్నమాచార్యుల కొమారుండు పెదతిరుమలాచార్యులు విన్నపము చేసినయుదాహరణ.]

ఉ॥ శ్రీకరుణాకరుండగుచు - జీవుల తీవులఁ బ్రోచి కాచుచుం
గైకొని లోకముల్ మనిపి - కర్తయు భర్తయునైన మునుల్ సురా
నీకము లోకముం బొగడ - నీరజజాతుని తాతయైన సు
శ్లోకుఁడు వేంకటేశ్వరుఁడు - చూడఁగనొప్పెడు బ్రహ్మమింతకున్.

### కళిక - వృషభగతిరగడ

మఱియు నెఱుకలకెల్ల నెల్లగు - మహితహితజనకల్పభూజము
మెఱపులొఱపులుఁ జెలఁగు వెలుఁగుల-మించుమించుల మొదలి తేజము
మడుఁగు వెడలని చిలువ చెలువము - మాయఁజేయు మహానుభావుఁడు
జడధినడుమను తెరువు నిరివిగ - జరపి పఱపిన దేవ దేవుఁడు
కరములురలఁగ బాణుప్రాణము - గాఁచి యేఁచిన నాఁటి నేర్పరి
సారిది బిరుదుల యసురవిసరము - స్రుక్కఁ ద్రొక్కిన వేల్పుఁదీర్పరి
పడగలడరెడు శయ్యనెయ్యపు - భామఁబ్రేమరమించు చెలువుఁడు
జడికి గొడుగుగఁ గేలశైలము - చాటు వీటికి జేయుబలువుఁడు

### ఉత్కళిక

దురితవిరహితగురుఁడు వేదపు
శరధి నురుతర శాస్త్రవాదపు
నగము సుగుణపు గుణముఁ జుట్టుచు
పొగడఁదగు సత్త్వమునఁ బట్టుచుఁ
గరలి తరువఁగ నరుడు మీఱఁగ
సురలదొరలకు నోరులూఱఁగ
నంది పొడమిన యమృతసారము
నందవనితానందపూరము

## ద్వితీయా విభక్తి

ఉ॥ ఏఁటికి వేల్పులార ! చద - లేటికిఁ బోయెదరిందురందు కో
నేటికి వచ్చుఁ దీర్ఘచయ - మేఁబదిలక్షలదోడఁగూడు ము
క్కోటియునంచుఁ బల్కుమున్ని-కోటుల మాటలు నేర్చి, కీరముల్
చాటు తటాటవిన్నటన - సల్పెడు వేంకటభర్తఁ గొల్చెదన్.

### కళిక

మఱియు నెఱఁగినబుధుల-మనసు లెనసినవాని
మెఱుఁగులకు గుఱియైన - మేనుపూనినవాని
గొల్లెతల నెల్లెడలఁ - గూడిమాడినవాని
మల్లులను విల్లునటు - మట్టికొట్టినవాని
జక్రమున నక్రమును - జడియనడచినవాని
శుక్రుడొకవక్రగతి ... ... ... ... ...
వీరుఁడగు కౌరవుని - పీడనాడినవాని
శూరుడఁగు సీరితో - జోడుగూడినవాని

### ఉత్కళిక

మేడెములుగూడుకొని
వాడలనుదాడిగొని
యుట్టులనుఁ జట్టులనుఁ
దెట్టెలుగఁ గొట్టిచని
యాటలనుఁ బాటలను
జోటులను మాటుకొని
కలసిమెలసినవానిఁ
దులసివలసినవాని

## తృతీయా విభక్తి

ఉ॥ తీఱునఘంబులెల్ల నిలుఁ - దీర్ఘమువచ్చినయంత సంపదల్
మీఱు సుఖంబుగూరు - మతి మిక్కుటమైశ్రుతివీథిఁదూఱు వే

నూఱులుఁ జెప్పనేల సుమ - నోవిభుచేఁ దిరువేంకటేశుచేఁ
జూఱలుగావరంబులిల - జొప్పడఁ గొందము రండు మానవుల్.

### కళిక - హయప్రచార రగడ

మఱియు వఱలు సుజనభజన - మాన లేనివానిచేత
వెఱపుమఱపు లేక జోక - విడువకడరువానిచేత
శ్రుతుల గతుల నడువ నుడువఁ - జొక్కిచిక్కువానిచేత
అతులమతులఁ జెలఁగిమెలఁగి - నట్టిగుట్టువానిచేత
సగము మొగముచాయదాయ - జదియనదుచువానిచేతఁ
బాగులు మగువ వలువలొలువఁ - బ్రోచి కాచువానిచేత
ఆతినాతిఁ జేసి వాసి - ఱట్టుపెట్టువానిచేత
వాతజాతుఁ బనులఁ గొనుచు - వసుధనెసఁగువానిచేత

### ఉత్కళిక

పురము లెఱియు శరమునంగ
బరగి దురము పురికొనంగఁ
బగతు లగల మిగులఁగొట్టి
నగజమగఁడు పొగడునట్టి
గెలుపునిలుపు తలఁపులెంచి
బలము చలము కలిమి మించి
జనుల మనుపు ఘనునిచేత
వనజతనుజు జనకుచేత

### చతుర్థీ విభక్తి

ఉ॥ భావజతండ్రియై కుసుమ - బాణుని మామమఱందియై చకో
రావళిమిత్రుఁగన్నతని - యల్లుఁడునై జలరాశినాత్మమా
యావటపత్రశయ్యనఖ - లాబ్జభవాండపుగుడ్లఁబెట్టునం
చై విలసిల్లు వేంకటవి - హారునకై నుతు లేనొనర్చెదన్.

## కళిక - వృషభగతిరగడ

…ఱతెయును గొఱగలపుడమికి నొడికపు
మగఁడై నెగడెడు నఖిలేశునకై
…ఱిక తెమెఱయ సృగాలునిఁ గాలుని
గనుగొనబనిచిన విజితాశునకై
…న్నుల వెన్నెలయెండయు మెండుగఁ
గాయఁగఁ జేయఁగఁ గల విష్ణునకై
…న్నము లెన్నడు చదువుల పదవుల
సరణుల దిరిగెడువర్ధిష్ణునకై
…గముల మగఁటిమిఁ గావఁగఁ బ్రోవఁగఁ
జాలిన యేలికయగు మూర్తికినై
…గులమి మిగులఁ బ్రపన్నులసన్నిధిఁ
దరలక మరఁగిన వరకీర్తికినై
…రులకు సురలకు ముంగిటఁ
జెంగట నమ్మినసొమ్మగు నగధీరునకై
…యురమున సిరి గడుఁ జెలఁగఁగ మెలఁగెడు
నున్నత సన్నుతమణిహారునకై

## ఉత్కళిక

ధారుణి భారనివారణకలనకై
శౌరవిహార విచారమనెడికై
తపమున జపమున బవిరితిరుగునకై
దువుఁ గొని వివిధనవిధదానవకై
కసరుధిర సలిలమొసఁగ విసరినకై
వసముగ సురవిసరము నేలిన కై
లాసనివాస సతీవంద్యునకై
హాసనమున్నత బుధవంద్యునకై

## పంచమీవిభక్తి

ఉ॥ కొండలవంటి సంపదలు - కొండనివేగమె చాగమిచ్చుచో
గండరగండఁడై పసిఁడి - కంబమునం బడఁగత్తియుల్లస
త్కుండలమండలాధిపతి - గోత్రవిచిత్రనివాస సౌఖ్యమున్
దండిగఁ గాంచు వేల్పువల - నన్ సుఖమందెద మెల్లకాలమున్.

### కళిక

మఱియు గుఱుతగు గుణసు - మణులు గలపతివలన
మఱుఁగు మొఱఁగులు లేని - మానవుల గతివలన
గురువరుని గతసుతులఁ - గూర్చుశూరునివలన
బురహరుని పగతుఁడెగఁ - బోరుధీరునివలనఁ
గమలమునఁ దనయుఁగను - గరుడవాహనువలన
నమితహితయువతితతి - నవ్యమోహనువలన
నలుపనెలవవల ధ్రువు - నకు నొసగు హరివలన
కలువచెలిచెలియలిని - గలయు బిత్తరివలన

### పంచమీవిభక్తి ఉత్కళిక

తెఱఁగు లెఱుఁగనిబండి
విఱిగి యొఱఁగఁగఁ జెండి
యుద్దిమద్దులవ్రాల్చి
గ్రుద్ది యెద్దులఁ గూల్చి
ఘాతఁబూతనఁదీర్చి
చేత నేతులు గూర్చి
యున్న వెన్నునివలన
నున్నతోన్నతువలన

## షష్ఠీవిభక్తి

ఉ॥ మానిసిదిండ్లమొత్తు నెఱ - మంటలపిల్లలకత్తివేల్పు పెన్
బోనపుముద్ద నిద్దముల - పొల్పుదొలంకెడు సంకుఁగల్గు నె.

వ్యానికి వానికి స్నతభ - వానికి వేంకటశైలశృంగస
న్మానికి భక్తసంపదభి - మానికి నే శరణంచు మ్రొక్కెదన్.

కళిక

మఱియు నెఱయు మంత్రతంత్ర - మర్మధర్మకీలకునకు
చిఱుతయుఱుత భక్తిశక్తిఁ - జెలఁగి మెలఁగు పాలకునకు
సోమధామసూత్నరత్న - సుకరసుకరకుండలునకు
సామభూమగానమాన - సక్తభక్తమండలునకు
బంతిఁగొంతి తనుజానుజు - బండినుండు మాధవునకు
జంతయింతి గంధమంది - చక్కనొక్క భూధవునకు
రాజితాజి కుంభికుంభ - రక్తసిక్త భీకరునకు
భోజరాజపుత్రిమైత్రిఁ - బొదలి మొదలు శ్రీకరునకు

ఉత్కళిక

భువనసువన ఫలములలమి
జవనపవన బలముకలిమి
మెదలుపొదల ముఱఁగి తిరిగి
చదలతుదలకరిగి పెరిగి
రేపుమాపు మించిపొంచి
రూపుచూపి సంచరించు
రోగరాగ కీరమునకు
యోగభాగసారమునకు

సప్తమీవిభక్తి

ఉ॥ కోరిపదారువేలయిన - కొమ్మల నెమ్మదిఁ బెండ్లియాడియున్
ధారుణిఁబ్రహ్మచారినని - తప్పకపల్కి పరీక్షితున్ మహా
దారతఁబ్రాణమెత్తుచుఁబ్ర-తాపముమీఱఁగఁబ్రోచు మోహనా
కారునియందు వేంకటశి - ఖామణియందు మనంబు నిల్పెదన్.

### సప్తమీవిభక్తి-కళిక

మఱియు శోభిగుణాభి - మానియందు
తఱినాభి జనితాభి - ధానియందు
శతపత్ర సమనేత్ర - శౌరియందు
తతచిత్రతర గోత్ర - ధారియందు
శతకోటి శతకోటి - సారియందు
క్రతువాటి రిపుధాటి - కారియందు
భుజగేంద్ర ఘనసాంద్ర - భుజునియందు
రజనీంద్రరుంద్ర గో - త్రజునియందు

### ఉత్కళిక

భువియుఁ బవనంబు
దివియు భువనంబు
రుచులు నచరంబు
ఖచర నిచయంబు
నలరు బలుసొంపు
గలుగు చెలువంపు
ధరణి ధరునందు
బరమ గురునందు

### సంబోధన

ఉ॥ వాలిన నీ ప్రభావములు - వర్ణనసేయఁగ రావు కీలికిన్
శూలికిఁ దమ్మిచూలికిని - సోలి కినున్నసురాలికిం బ్రభా
మాలికి నాకు నెన్న వస - మా యసమానగుణాఢ్య ధన్యగో
పాలక బాలకా నిగమభావన కీలక వేంకటేశ్వరా!

### కళిక

మఱియుఁ దఱచగు సిరుల - మరుల కొసఁగెడు దాత!
కఱకు విఱినెఱి విఱుచు - ఘన జనకజామాత!

వెక్కసపు రక్కసుల - వేఁచి కాచినవాఁడ !
యుక్కఱఁగనక్కడలి - యుబ్బుగిబ్బినఱేఁడ !
విదురుఁ డెదురుగఁజేయు - విందుపొందులజాణ !
ముదురు వెదురునఁ బాట - మూటగట్టిన గాణ !
లేటి శరకోటి నెడ - లించి త్రుంచిన రామ !
యేటి నాగేఁటిఁ గది - యించి చించినరామ !

ఉత్కళిక

ఘనవనధియను పాదు
నను మునుఁబలుకుఁ బ్రోదు
లలర మొలచిన కొదలు
కలిమి చలువలఁబొదలు
ప్రమదసుమములఁ దొల్లి
యమరిన రమావల్లి
చెలఁగునో యొలఁ దేఁటి !
కలికి తనములమేటి !

శా॥ నీ వీశుండవు నిన్నుఁగొల్తు వరముల్ నీచేతఁ గైకొందు నేఁ
గైవారంబొనరింతు నీ కొఱకు సంకల్పింప నీడేఱె మ
త్సేవల్ నీవలనన్ మహాయశము నిల్చెన్ నీకు నీయందు ల
క్ష్మీవాల్లభ్యము గంటి భక్తవరదా ! శ్రీవేంకటాద్రీశ్వరా !

ఉ॥ ఆరవితారకంబుగ ను - దాహరణంబు రచించె భక్తివి
స్తారతఁ దాళ్లపాకపుర - శాసనుఁ డన్నయ తిమ్మనార్యుఁడిం
పారఁగఁ జక్రనందక గ - దాంబుజధారికి శ్రీవధూమనో
హారికి, వేంకటాచల వి - హారికి, శౌరికి నంకితంబుగాన్.

మంగళమహా శ్రీశ్రీఁ జేయున్

శ్రీవేంకటేశోదాహరణము సమాప్తము.

గ్రంథసూచి :—

1. ప్రథమముద్రణము ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక. 5 సం. 406-410 పుటలు

2. ద్వితీయ ,, తిరుమల శ్రీవేంకటేశ్వర పత్రిక.
Tirumala Sri Venkateswara Journal.
(February 1933) Vol. 1. No. 7.

3. తృతీయ ,, Minor works of Tallapakam Poets.
T. T. Devastanam series Vol. 1. 54-63 పుట
Edited with notes. (1935)

# శ్రీ హనుమోదాహరణము

## కవి :- చిత్రకవి పెద్దన

[హనుమోదాహరణమును రచించిన చిత్రకవి పెద్దన యాంధ్రలాక్షణికులలోఁ బ్రసిద్ధుఁడు - ఈతఁడు శుక్లయజుశ్శాఖీయుఁడు అనగా యాజ్ఞవల్క్యబ్రాహ్మణుఁడు - [1] కాత్యాయనసూత్రుఁడు. భారద్వాజ గోత్రుఁడు-తొలుత వీరి యింటి పేరు పార్శ్వంచాల వారు. పెద్దననాఁటనుండియు చిత్రకవి వారైనారు. పార్శ్వంచాల గ్రామనామము - చిత్రకవి బిరుదునామము - పెద్దన చిత్రకవితానైపుణ్యమున నిట్లు వ్యవహరింపఁబడుచుండుట నది క్రమముగా నింటిపేరైనది - పెద్దన కొడుకు, అనంతకవి. మనుమడు వేంకటరమణకవి. కవిలోకమున ప్రసిద్ధులే - వీరి వంశవృక్షమిది—

మంచిరాజు (మాచిరాజు) పార్శ్వంచాలవారు
|
కాచన్న
|
చెన్నన్న
|
సర్వన్న - లక్కమ్మ (నల్లగట్ల అయిలన్న కూఁతురు).
|
పెద్దన - చిత్రకవివారు
|
అనంతకవి - ఓబలమ్మ
|
వేంకటరమణకవి.

పెద్దన నివాసస్థలము స్పష్టముగాఁ దెలియరాలేదు. హనుమోదాహరణము లక్ష్యముగా నిచ్చిన లక్షణసారసంగ్రహములో 'నుత వెలలూరి పురీహనుమంతునకున్ (1-17) వెల్లలూరిహనుమన్మూర్తీ (3-1) అని రెండు మాఱులు పేర్కొనఁబడియుంటచే నిది యే యాతని నివాసమని యూహించుట సమంజసము. వెలలూరు కడప

---

1. ఈతఁడార్వేలని యోగిబ్రాహ్మణుఁడని వీరేశలింగముగారి కవులచరిత్ర-ద్వితీయభాగమున (293 వ పుట) వ్రాయఁబడినది. కాని కవియే తన్నుఁగూర్చి చెప్పుకొనునపుడు 'శుభ కరశుక్ల యజుశ్శాఖికా ప్రభాసురుఁడ' అని (1-6) లో చెప్పుకొనుటచే నీవిషయమై సందేహమేలేదు.

జిల్లాలో గండికోట తాలూకాలో గలదు [1] తొలుత వీరియింటిపేరు పార్నంచాల వారుగదా! పార్నంచాల కర్నూలు జిల్లాలో నందికొట్కూరునకు నెనిమిది మైళ్ల దూరమునగలదు. కావున నీవంశీయులు తొలుత పార్నంచాలలోనుండి పెద్దన నాఁటికి వెలలూరి చేరుకొనియుందురు. తరువాతి వీరివంశీయులకిదియే నివాసమయ్యెను. ఈతనికొడుకు కనంకకవి కడపమండలమున గల గండికోట దుర్గాధ్యక్షునిచే గౌరవింపఁబడుట నీయూహను బలపఱచుచున్నది.

పెద్దన క్రీ. శ. 1530-40 ప్రాంతములనున్న లాక్షిణికుఁడని యాతఁడు, పేర్కొనిన కవులఁబట్టియు నాతనిఁబేర్కొనిన కవులఁబట్టియు నిరూపింపవచ్చును.

ఉ॥ త్ర్యక్షవర ప్రసాదకవితాఢ్యుని వేములవాడభీము, న
యక్షతభక్తి విస్ఫురదనంతు, ననంతు, కవిత్వలక్షణా
ధ్యక్షులఁ గాచిరాజు బసవార్యుని, భైరవు, సూత్నదండివా
గ్వీక్షణకర్ణ నేతయగు వెల్లఁకితాతబుధేంద్రు నెన్నెదన్ (1-3).

పైని పేర్కొనిన వారిలో సూత్నదండికేతన - ఆంధ్రభాషా భూషణమను వ్యాకరణమురచించినను, ఛందోలక్షణ గ్రంథకర్తలతోఁబాటు, తొలివ్యాకరణ కర్తకావున పెద్దన పేర్కొనినాఁడు. ఈతఁడు క్రీ. శ. 1250 ప్రాంతమువాఁడు. పైవారిలో కాలక్రమమునఁ గడపటివాఁడు వెల్లంకి తాతంభట్టు క్రీ. శ. 1500 ప్రాంతమువాఁడు. కావున నీతని పేర్కొనిన పెద్దన క్రీ. శ. 1500 లకు తరువాతి వాఁడనుట నిశ్చయమే.

పెద్దనను నప్పకవి (క్రీ. శ. 1656) పేర్కొనినను నంతకుముందు క్రీ. శ. 1560-70 ప్రాంతమువాఁడగు లింగమకుంట తిమ్మన సులక్షణసారములో నీతని నిట్లు పేర్కొనినాఁడు.

చ॥ అనుచునదే మొకో మునురయుంబున లక్షణసారసంగ్రహం
బెనయవచించె చిత్రకవిపెద్దన తెన్నవు, [2] వోఢువోఢృశ

---

1. Sewell—List of Antiquities-Page 260.
do. Vol. II Page 89.

2. పెద్దన తెలుఁగున సంస్కృతమున వోఢ, వోఢృ మొదలగు శబ్దము లుండవనియు, నవియచ్చులతోడనేగాని హల్లులతో నాదిని వ్రాయఁగూడదనియు నిట్లు చెప్పియున్నాఁడు.

గీ॥ ఆంధ్రసంస్కృత పదములయందు మొదలి
వైనఋౠలు ఓకారమనెడి లిపులు
స్వరములగు గాని హల్లులై చొరవు గనుక
వాకు నుత్వోత్వముల నవి వ్రాయరాదు (3-8).

కాని సంస్కృతమున వోఢ, వోఢృశబ్దములు కోశములందుడుటచే తిమ్మకవి పెద్దనను విమర్శించినాఁడు, కాని యవి ప్రచారమున లేక పోవుటచే, పెద్దన యభిప్రాయము సరియైనదియే.

ద్దనయంతఁగానరో వినరో తద్ఘను లెంతయు ధన్యులయ్యు మే
ల్గనభ్రమఁగాంతురాత్మల నొకానొకచోటఁ బరాకుఁగ్రమ్మఁగన్.

కావున పెద్దన 1530-40 (క్రీ. శ.) లో నున్నవాఁడని తేలుచున్నది. దీని బలపఱచుటకు వేఱొక సాధనముఁగలదు. పెద్దన తన్నుఁగూర్చి చెప్పుకొన్న పద్యములో—

ధారుణీశమాన్యుఁడను కందాళయన్న
గారిశిష్యుండ - పెద్దన కవివరుండ (1-6).

అని గురువుగారినిఁ గూర్చిచెప్పినాఁడు. ఈకందాళ అన్నగారు (అణ్ణంగారు) కందాళయప్పగారి తండ్రి. వీరు సుప్రసిద్ధవైష్ణవాచార్య పురుషులై బహుమహాప్రబంధకర్తలగు నాంధ్రకవులచేఁ బొగడ్తఁగాంచినవారు. అప్పగారు, 'ఆళవందారు' కందాళయప్పగారని పాండురంగమహాత్మ్యమున ప్రస్తుతులు. చిత్రభారతకృతిభర్త ఎనుములపల్లి పెద్దనామాత్యునకు, వైజయింతీవిలాసకృతికర్త సారంగు తమ్మయకు వీరుగురువులు, ప్రసిద్ధసంకీర్తనాచార్యుఁడు. తాళ్లపాక చిన్నన్నచేఁ బరమయోగివిలాసమునఁ బ్రస్తుతులు.

ఈ 'అప్ప'గారు క్రీ. శ. 1559 ప్రాంతమువారు. కందాళ అన్నగారిని పేర్కొను శాసనమే [1] క్రీ.శ. 1522 నాఁటిది, శ్రీతిరుపతి దేవస్థానమునఁ గలదు. కావున నీతని శిష్యుఁడగు పెద్దన 1530-40 ప్రాంతములనుండుట సమంజసమేయగుచున్నది.

పెద్దన హనుమద్భక్తుఁడు. ఈతఁడు రచించిన కృతులన్నియు నాతనికే యంకితము - ఈతఁడెన్ని కృతులు రచించెనో తెలియరాలేదు. చిన్నప్పు డీతఁడొక శతకము రచించినట్లీక్రింది పద్యమువలనఁ దెలియుచున్నది.

కం॥ మున్నొక శతకము మాకుం
జిన్నపుడె సమర్పణంబు జేసితివిఁ కనున్
సన్నుతలక్షణ కృతియు
న్నన్నామాంకితము సేయుమా యిపుడనినన్. (1-9)

కాని యాశతకము లభ్యముకాలేదు.

పైని పేర్కొఁబడిన లక్షణకృతియే లక్షణసారసంగ్రహము.

### లక్షణసార సంగ్రహము. [2]

తెనుఁగుభాషలో గల ఛందోగ్రంథములలో నిది యొక ప్రత్యేకవిశిష్టతఁ గలిగిన గ్రంథమని చెప్పనొప్పును. ఆంధ్రవాఙ్మయమున నింతకుమున్నే లాక్షణి

---

1. T. T. Devastanam Archaeological Report Page 217.

2. లక్షణసారసంగ్రహము. ఆంధ్రసాహిత్యపరిషత్తు. కాకినాడ - ప్రచురణము పీఠిక - నిడుదవోలు వేంకటరావు. ఎమ్. ఏ.

కులు గాని యాలంకారికులు గాని తమగ్రంథములలోఁ జెప్పని నాటకలక్షణముల నీకవి తెలిపియున్నాఁడు. ఇక ఛందస్సు విషయమున, నేఁటిదనుక నాంధ్రకవి పండితలోకమునఁ బ్రచురప్రచారముననున్న అప్పకవీయమున కిదిమూలమని చెప్పినచో నీగ్రంథప్రాశస్త్యము తేటపడును. ఈ గ్రంథమున మూఁడాశ్వాసములు గలవు. ప్రథమాశ్వాసమున - అక్షరలక్షణంబును, గురులఘుసంజ్ఞలును, గణనిర్ణయంబును కావ్యస్వరూపంబును, కవినేతృస్వరూపంబును, అష్టాదశప్రాసభేదంబులును, సప్తవింశతియతిస్థితులును, ఉక్తాదిషడ్వింశతిచ్ఛందంబుల గలవృత్తసంఖ్యలలోఁ బ్రసిద్ధవృత్తలక్షణములునుం గలవు. ఇందు 101 పద్యములుగలవు. ద్వితీయాశ్వాసమున, వృత్తపద్ధతియు, దండకంబులను, ఆర్యాగీతులును కందంబుల చందంబును వానిభేదములును, అక్కరజాత్యాదులు, వైతాళీయములు పదవిశేషము లుదాహరణరగడ సీసపద్యలక్షణములు గలవు. 190 పద్యములు తృతీయాశ్వాసమున, రేఫఱకారనిర్ణయము, నాటకలక్షణము, చిత్రకవన ప్రశంసగలవు.

లక్షణసార సంగ్రహమునకు నప్పకవీయమునకు గలసంబంధముగూర్చి వివరించినచో నీగ్రంథమప్పకవీయమున కెంతమూలగ్రంథమైనదో తెలిసికొనవచ్చును.

1. కాలక్రమమునను సరించి తనకంటె పూర్వుఁడుగావున నీగ్రంథమును తొలుత గ్రంథావతారికయందు పేర్కొనినాఁడు. అప్పకవీయము 12 పుట.

2. ద్వితీయాశ్వాసమున రేఫాక్షరసీసమాలికయందు. "తాళ్లపాకాన్వయోదధిపూర్ణధవళదీధితి పెదతిరుమలదేశికుండు, మొదలైనవారలు మునుపు రచించిన యవిరెల్లఁజాల వాయనఁగవలదు."

ఈ మొదలైనవారిలోఁ జిత్రకవి పెద్దన యొకఁడు. లక్షణసార సంగ్రహమున 3 వ ఆశ్వాసమున సీసగీతములపట్టికనే యప్పకవి సీసమాలికగాఁ గూర్చినాఁడు. (ల. సా. సం. పుట 83-93) అప్పకవీయము (69-83).

3. అప్పకవీయమున యతులనుఁగూర్చి చెప్పునపుడు.

కం॥ భీమనపది చెప్పెన నం
తామాత్యుఁడుచేసె వెనుక యతులిరువదినా
ల్గామీఁద కొందఱు కవి
గ్రామణు లిరువదియు నేడు గావించి రొగిన్.

ఇరువదియేడు యతులు చెప్పినవాఁడు పెద్దన-"యతులు తారావళిగఁ జేతుకృతుల లాక్షణికులుమెచ్చ" అనిచెప్పుటచే, అప్పకవి సూచించిన లాక్షణికుఁడితఁడే - మఱియు నీగ్రంథమునుండి యప్పకవి, దేశియవిరతి, ఎక్కటివడికి నుదాహరణములుగా లక్షణసారసంగ్రహ పద్యములనే చేకొనినాఁడు.

4. ఈ క్రింది సంవాదములవలన, నప్పకవి యీ గ్రంథమునెట్లు ప్రయోగించినో తెలియనగును.

నును రోగముల్వెతలు మానును లేములు మానుమీకునో
వులార ! యారక్రభమంగొన నేటికి నన్యదేవతా
లు గాక యెప్పుడు నతిస్థిరభక్తి దలిర్పఁగొల్వుఁడీ
వినుతప్రసిద్ధమతిమంతుని మాహనుమంతునిన్మదిన్.
లార ! రోగములు మానును, లేములులేవు సంపదల్
దుఃఖములల్ దొలఁగు జాలు నఘంబులు మందబుద్ధులై
గొంద నేఁటికి నతిస్థిరభక్తినిఁ గొల్వుడీపరా
గాక మీరువసుదేవ కుమారకు ముక్తికోసమై.
మాను, పుట్టువును పావనమాను, దరిద్రతావ్యధా
లన్నియుం దొలఁగు నెమ్మది నెవ్వనిపుణ్యసత్కథల్
విన్నవారలకు శీఘ్రమె చేకులు నట్టియాజిసం
దాను చేత హానుమత్ప్రభు చేత నభీప్సితార్థముల్.
లనేల మానవులపుట్టును పావనమాను, నెప్పుడున్
మేల రోగములకాలగతింగడకట్టు నీతిబా
దరిద్రతావ్యథలు దవ్వులకేచను వాంఛితార్థముల్
నమేయు చేత కమలాధవుచే, వటపత్రశాయిచేన్.]

## ప్రథమావిభక్తి

మన్నహాకపి వ - రేణ్యుఁడు పుణ్యుఁ డగణ్యసద్గుణ
మనోజ్ఞభూషుఁడు స - మున్నత వాలధి జాతవాతసం
వారితాసుర ఘ - నుండు యశోధనుండు తే
దీప్తి రాఘవభటాగ్రణి ప్రోచును మమ్మునత్కృపన్.

క ళి క - వృషభగతిరగడ

మఱియు దశరథరాజనందన
మంజుపాదసరోజభృంగము
కఱకుటసురలనియెడు మదగజ
ఘటలఁ బొరిఁగొను కొదమసింగము
బలిమిగరుడనితోడ నీరెడుఁ
బంటికైక వెసఁగిన యుదారుఁడు
చెలఁగి యక్షునిఁ బట్టి చట్టలు
చీరివైచిన సమరశూరుఁడు

దాసులకు ముంగొంగుపసిఁడి వి
ధమున వెలసినయార్తబంధుఁడు
వాసవాదిసమస్తనిర్జర
వర్ణితామితసుగుణసింధుఁడు
ఎగిరి జలనిధిదాఁటి లంకిణి
నేపుమాపిన విక్రమోగ్రుఁడు
పగడములఁ జిగిఁ దెగడు మొగమునఁ
బరగుచుండెడు శుభసమగ్రుఁడు.

ఉత్కళిక

ఎదురు నసురుల కడుఁ జలంబునఁ
చదియఁ గొట్టి భుజాబలంబునఁ
బెరికి మందుల గట్టు గొబ్బున
మెఱసి తఱితోఁ దెచ్చియుబ్బున
కడిమి నని దశకంఠుఁ డేసినఁ
బడినలక్ష్మణు బ్రదుకఁ జేసిన
వీరవానర సార్వభౌముఁడు
ధీరకైరవపూర్ణసోముఁడు.

ద్వితీయావిభక్తి

ఉ॥ మానును రోగముల్ వెతలు - మానును లేములుమాను మీకు నో
మానవులార! ఊరక భ్ర - మంగొననేఁటికి నన్యదేవతా
ధీనులు గాక యెప్పుడు న - తిస్థిరభక్తిఁ దలిర్పఁగొల్వుఁడీ
మానినుతప్రసిద్ధమతిమంతుని నాహనుమంతుని న్మదిన్.

కళిక - ద్విరదగతిరగడ

మఱియు భీమాకార - మకరిఁ గొట్టినవాని
మెఱసి రణమునఁ బెరిగి - మిన్నుముట్టినవానిఁ
బేరుగలరక్కసుల - పీఁచమడఁచినవాని
వారాశి మున్మూఁడు - వడిని గడచినవాని

బ్రహ్మాస్త్ర బంధంబుఁ - బాయఁ ద్రెంచినవాని
బ్రహ్మపట్టంబునకు - భావముంచినవాని
నిలభాగవతులందు - నెన్నఁ జాలినవానిఁ
గలితధృతి వేలుపుల గట్టుఁ - బోలినవాని.

ఉత్కళిక

భీమగతిఁ బాతాళ
హోమము మొనరుచు వేళ
నబ్బుదిరుగుడుజేని
యుబ్బుచెదరఁగ బూని
పంచలించుచు బొబ్బ
రించఁగా నొకదెబ్బ
వేసి యూర్చినవాని
వాసిఁ జేర్చినవాని

తృతీయావిభక్తి

ఉ॥ భవహరమాను, పుట్టువును పావనమాను దరిద్రతావ్యథా
నివహములన్నియుం దొలఁగు నెమ్మదినెవ్వని పుణ్యసత్కథల్
చెవులను విన్నవారలకు శీఘ్రమె చేకుఱు నట్టియూర్జితం
భవహితదాసుచేత హనుమత్ప్రభుచేత నభీప్సితార్థముల్.

కళిక - తురగవల్గనరగడ

మఱియు సురసమాయఁ గెలిచి
మహిమబొఱయు యోగిచేతఁ
చెఱికి రావణునిమనంబు
వెంపుపఱచు వేగిచేత
గట్టిగాఁగఁ బసిఁడిముంజి
గట్టుకొన్న వటునిచేతఁ
జట్టురాశినాఁటిఁ జేయఁ
జాలినతని భటునిచేత
రవిజుఁ దెచ్చి పంపయొద్ద

రాముఁగూర్చు ఘనుని చేతఁ
జవుటికడలి దాఁటినట్టి
జవవిశాలధనుని చేత
మఱవ కెపుడు దాసజనుల
మనుచు మునివిధేయు చేత
నెఱుక మెఱసి వరములిచ్చి
యెసఁగునాంజనేయు చేత.

ఉత్కళిక

మొదలి చదువుజాగిలములు
పొదలిపోఁకుబంటుగములు
కొలిచి రాఁగ సలుగు నేసి
నిలిచి మింట చెంచుడాసి
పోరిలోన గెలువఁ జాలు
వీరుఁ డైనవాని డాలు
నందునున్న వేల్పు చేత
మందరాగ కల్పు చేత

చతుర్థీ విభక్తి

ఉ॥ చాటుమహాప్రబంధముల జాడలు లక్షణవేత్తలౌనన్
సూటిగ విన్నవీనులకు సొంపుగ నేనిటు కావ్యముల్ మహా
నాటకముఖ్యకావ్యము లో నర్చినయట్టి మనీషికై మహా
జాటకులాబ్జ భాస్కరుని కై హనుమత్ప్రభుకై యొనర్చెదన్.

చతుర్థీ విభక్తి - కళిక - హరిణగతిరగడ

మఱియును బంగరుజందెము ముంజి క
మండలు దండము గల పుణ్యునకై
మెఱయఁగ సుగ్రీవాంగదు లౌనన
మెలఁగెడు కపిలోకవరేణ్యునకై

తోలువేలుపుఁ దపసిని నొకపిడికిట
దునియఁగఁ బొడిచిన బలుమల్లునకై
వెలసిన పెను రాకాసి మెకమ్ముల
వేఁటాడెడు భీకర భిల్లునకై
రహిఁగల సద్గుణమహిమనుఁ బొలుపగు
రామాయణహారోజ్జ్వలమణికై
మహిదుహితృమనోవల్లభ దాన స
మంచితధీవరకై రవ ఘృణికై
బళిరా యనబలు ఱాయి కరంగఁగఁ
బాడిన గాన కళాలోలునకై
సలలిత సుకృత ఫలంబున కేసరి సతి
గాంచిన ముద్దులబాలునకై

ఉత్కళిక

వేసర కిర్వాది చేతుల నలకై
లాసము నెత్తిన బలు దొరపురికై
పనిలసఖుం డావహుతిఁగాఁ గొనికై
కొనఁగాఁ జేసి ప్రతాపమహాకై
రవ రిపునెసగించుచు మాయాకై
తవబలులగు దనుజుల మదయుతకై
ఇభనిభులను దునిమిన శూరునకై
శుభములు నతులకునిడు ధీరునకై

పంచమీవిభక్తి

ఉ॥ ఏ యెడనైన వైష్ణవజ - నే తరులన్ భజియింపఁబోక మీ
రాయత బుద్ధులౌ మనుజు - లార భజించిన మాత్రఁగొబ్బున
న్వాయని లాత్మసూనువల - నన్ రఘువంశజ రామధారుణీ
నాయక కార్యకర్తవల నన్ విడఁ జాలును కర్మబంధముల్.

కలిక - ద్విరదగతిరగడ

మఱియు సూర్యకుమార - మంత్రి కుంజరువలన
మఱియు నతజన వార - వజ్రపంజరువలన
సవినయస్థితిఁ బొల్చు - సత్యసంధునివలన
భవదోషపటు తిమిర - పద్మ బంధునివలన
విజితేంద్రియత్వమున - వెలయు జయధనివలన
నజముఖ్య సురవినుత - హరిగుణ ఖనివలన
భీమాజి నిశ్శంక బిరు - దోద్ధురుని వలనఁ
దామ సాకృతి దైత్య - తతి భీకరునివలన

ఉత్కలిక

రాముతలఘుప్రసాద
మోమిటీసుకమోద
గతిఁజెందఁగానిండు
మతిడెబ్బదియు రెండు
వెల్వాలకు నేమించి
తెల్విమీఱఁగఁబంచి
(యొసగుమాన్యునివలన ఎసగుధన్యునివలన)

షష్ఠీవిభక్తి

ఉ॥ దొంతులుగా మహాగిరులు - తోరముఁగల్గినతోఁకచుట్టువై
వింతవహింపఁజేర్చి విను - వీధిని మబ్బున గొబ్బు గొబ్బునన్
బంతముమీఱఁ గట్టకును బల్మెయిఁ దెచ్చినయట్టి యానఘ
స్వాంతునిఁ బట్టికిన్ ప్లవగ - చంద్రునకెవ్వరుసాటి లావునన్.

కలిక - తురగవల్గన రగడ

మఱియు బెఱయు రామునామ - మానవేన సేవకునకుఁ
దఱచు మెఱచు సత్ప్రవృత్త - దారుణోరుపావకునకుఁ
జెలువు నలువుగలిగి మెలఁగు - క్షిప్రతాప్రభంజనునకుఁ
జలము బలము నెన్నఁగన్న - సాధుయూథరంజనునకు

ధీరశూరపాళి పాలి - దేవతావనజమునకు
భూరివారిజాప్త దీప్తిఁ - బొల్చునిల్చు తేజమునకుఁ
గేలమేలిఫలములలము - కీశభేశభూమణునకుఁ
జాలవాలమూఁచి చాచు - శత్రు గోత్రభీమణునకు.

ఉత్కళిక

రాముచే మెఱుంగెసంగ
భూమమై వెలుంగునుంగ
రమిడి చిముడుసీత చేత
మమరసమరరీతి చేతఁ
గినుకఁజెనకి చుట్టిపట్టి
దనుజతనుజఁగొట్టినట్టి
దళితలలితవనకులునకు
గిళితకలితదినకరునకు.

సప్తమీవిభక్తి

శా॥ నందిగ్రామపురంబునన్ భరతుఁడుండన్ ముందుగావచ్చి యా
మం దేహారి కులాబ్ధిచంద్రునకు రా మక్షేమవృత్తాంతముల్
విందుల్ సేసిన పుణ్యునందు దితిభూ విధ్వంసి యందున్ సుధీ
బృందారాధితపాదునందు నిలిచెన్ శ్రీమత్ప్రతాపోన్నతుల్.

కళిక - హంసగతి

మఱియు నుతికెక్కు శ్రీ - మంతునందు
జరపక వరంబు లిడు - శాంతునందు
భావసేవితరామ - భద్రునందు
రావణముఖాసహ్య - రౌద్రునందు
ప్రకటితాచారసంపన్ను నందు
సకలహిత సాధుప్ర - సన్ను నందు
స్వామిహితకార్య ని - ర్వాహునందు
సామాదినయ నము - త్సాహునందు.

సప్తమీవిభక్తి - ఉత్కళిక

పవనవేగంబు
వివిధయోగంబు
ప్రచురశౌర్యంబు
నచలధైర్యంబు
చారువిస్ఫూర్తి
భూరిసత్కీర్తి
గలసుకృతియందు
వెలయువ్రతియందు

సంబోధన

ఉ॥ భీమమహాసురులం గెలిచి పెద్దఱికంబొనరింపు మంచు శ్రీ
రాముఁడు మెచ్చియిచ్చిన విరాజితబంధురతారహారమా
భూమిజఁ దెచ్చి కంఠమునఁబూన్చిన చెల్వువహించు నాఁటినీ
శ్రీ మహితాకృతిం దలఁతు చిత్తమునం బవమాననందనా!

కళిక - ద్విరదగతిరగడ

మఱియు ఛాయాగ్రాహి - మదమడంచిన వీర!
నెఱయు పరమధ్యాన - నిష్ఠాసమాచార!
భావివేళాబ్రహ్మ - పట్టోచితాకార!
గ్రావసమధృతిఁగల్గు - గంధవాహకుమార!
గళితశాత్రవదైత్య - కామినీతాటంక!
కలితలంకాపురీ - గ్రావ భేదనటంక!
ధూమ్రాక్షహరణైక - దోశ్శక్తి బిరుదాంక!
క్రమప్రతాపఘన - కాంతిజితధూమాంక!

ఉత్కళిక

అనిరామలక్ష్మణులఁ
గొనిడాచుదుర్గుణుల

నలర సాతలలంకఁ
గలచి త్రుంచి కడంకఁ
బుడమి కారాఘువుల
వడిఁ దెచ్చి కడు మివుల
వెలయు దీనశరణ్యా!
యలఘుపుణ్యశరణ్యా!

సార్వవిభక్తికము

శా॥ నీవాద్యుండవు, నిన్ను గొల్తు నెపుడున్ నీ చేత శ్రీమించు నీ
కై వే మ్రొక్కులొనర్తు నీవలన నిష్టార్థంబు సంధిల్లె నీ
కే వైరుల్ భయమందకుండ్రు మదినూహింపంగ నీయందు శౌ
ర్యావిర్భావ జయంబులెచ్చెదు జగత్ప్రాణోద్భవా! ధీనిధీ!

అంకితాంక పద్యము

ఉ॥ లక్షణసారసంగ్రహమి - శక్కలనామతి సన్నుతోపమో
త్ప్రేక్షలు మీఱఁ జిత్రకవి - పెద్దన యర్పణ చేసె మీకు నో
యక్షయ శౌర్య యీ భవదుదాహరణంబు జగత్ప్రసిద్ధియై
యీ క్షితి మించఁ జేయుము మహీతనయాధిపపాద సేవకా!

గ్రంథసూచిక:—

లక్షణసార సంగ్రహము - ముద్రణము 1937. ఆంధ్ర సాహిత్య పరిషత్తు. కాకినాడ. పీఠికా కర్త సంస్కర్త. ని. వేంకటరావు ఎమ్. ఏ

## ఉదాహరణ సూచనము

నిస్సహాయకవితాధురంధరుఁడగు బైచరాజు వేంకటనాథకవి (రాజకవి) తన పంచతంత్రములో (4-121).

చ॥ సరసగభీర శబ్దఘనసారసమృద్ధిఁ బ్రసిద్ధిగన్న యా
సరసులగూడి చారుగతి సద్వ్రతతుల్ భజియింప పాదవి
స్ఫురణఘటింపుచున్ దొడుసుపుట్టక యుజ్జ్వలధారచే నుదా
హరణము చేయుచున్నకవి నారసిచూడు మరాళగామినీ!

ఇందుశ్లేషగా నుదాహరణ లక్షణముగలదు. కవి - కావ్యము చేయువాఁడు ; నీటిపక్షి—

గభీరశబ్దములు; చారుగతి; పాదవిస్ఫురణ - ఉజ్జ్వలధార యిరువురికి సమానములు.

మఱియు తృతీయాశ్వాసమున వసంతవర్ణన చేయునపుడును నుదాహరణము స్మరించినాఁడు.

"మఱియు నవ్వసంతంబు కళికాభిరామంబై యుదాహరణంబును శుకసూక్తి సందర్భగర్భితంబై భాగవతంబును (3-144).

గ్రంథసూచిక:—

పంచతంత్రము—తొలిముద్రణము 1874 బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నము పంతులుగారిచే పరిష్కృతము.

పంచతంత్రము—వావిళ్లముద్రణము 1924.

పంచతంత్రము—తాళపత్రప్రతి 10-1-10 మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకాల.

# ఉదాహరణలక్షణము - మూర్తికవి

నరసభూపాలీయమున మూర్తికవి కావ్యస్వరూపములను చెప్పు సందర్భమున మహాకావ్యలక్షణము చెప్పి—

"ఇందునొకకొన్ని కడమైన నెంచిచూడ
నదియు నవని మహాకావ్యమనఁగ బరగు
మఱియు క్షుద్రప్రబంధ నిర్మాణమర్మ
లక్షణము లేర్పఱించెద లలితఫణితి."

—2 ఆ. 168 పద్యము.

అని యుదాహరణ లక్షణము చెప్పినాఁడు.

క్షుద్రప్రబంధము :—

కం॥ కలికోత్కలికలు పద్యము
లలరారు విభక్తులుం దదాభాసయుతో
త్కలికలు సజయతిపదమా
నలమానిని మొదలఁదగ నుదాహరణమగున్.

—2 ఆ. 169 పద్యము.

కం॥ అందు విభక్త్యాభాసము
లందుఁ జతుర్థికిని తెనుఁగుదాహరణము పెం
పొందం గలికోత్కలికల
నందీప్త విభక్తితాల సప్రాసంబై.

(నరసభూపాలీయము లేక కావ్యాలంకార సంగ్రహము ముద్రణము 1888 బహుజనపల్లి సీతారామాచార్యులవారి సంస్కరణము 48 పుట.)

# ఉదాహరణ సూచనము

అయ్యలరాజు రామభద్రకవి, తనరామాభ్యుదయ కావ్యములో శ్లేషగా నుదాహరణ లక్షణమును చెప్పినాఁడు. ఇది వసంత వర్ణనమున పొందుపడినది.

కం॥ తలప నుదాహరణాకృతిఁ
కళికల రంజిల్లి సరసకవి కావ్యమునుం
బలె నెడల మత్తకోకిల
కలనన్మధువేళ మధునికాయంబలరెన్.

—1 వ ఆశ్వాసము.

ఇట - కలికలు - మొగ్గలు - శ్లేషలో కావ్యభేదము పేర్కొన్నాఁడు.

రామాభ్యుదయము వివేకవర్ధనీ ముద్రాక్షరశాల రాజమహేంద్రవరము 1895.

తాళపత్రప్రతి సంఖ్య 236 తంజావూరి పుస్తకభాండాగారము.

,, 716 717. మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకశాల.

# హరిహర శ్లేషోదాహరణము

## చిత్రకవి అనంతకవి క్రీ.శ. 1580

ణసార సంగ్రహకర్తయగు చిత్రకవి పెద్దనపుత్త్రుఁడగు
హరిహర శ్లేషోదాహరణమను నుదాహరణము రచియించి
త్త్రుఁడగు చిత్రకవి వేంకటరమణకవి తన 'సాంబవిలాస'
వ్రాసియున్నాఁడు.

శ్రీహనుమత్ప్రసాద లబ్ధసార సారస్వతపాత్ర, భారద్వా
త. ప్రథమశాఖావంశ సంభవసముజ్జ్వ లకాత్యాయన
ణసారసంగ్రహ రచనా విశారద చిత్రకవి పెద్దనార్య
శ్చంద్ర నలోపాఖ్యాన, వ్యాఖ్యాన, హరిహర శ్లేషోదా
జీవ సంజీవనప్రబంధ బంధుర వంశావళి సృజనాధురం
సత్కవీంద్రపుత్ర, దయాదాక్షిణ్యాదిక సమస్త సద్గుణ
సమానాబళాంబా గర్భక్షీరవారాశి కుముదబాంధవ
సుబ్రహ్మణ్యేశ్వరాంజనేయాంకన మంజుల త్రిలోకసంజీవ
లాస, సకలవర్ణనాపూర్ణ రామాయణ కుమారగురువి
దివ్యకావ్యకరణాతిధురీణ శేముషీవిశేషణ రాఘవ
విష్ణుచిత్తీయ, వసుచరిత్ర ప్రముఖదివ్య కావ్యార్థ
మర్థహృదయకమల విద్వత్కవీంద్రవిధేయ వేంకటేశ్వర
టరమణ కవీశ్వరవిరచితంబైన సాంబవిలాసంబను మహా
నం ప్రథమాశ్వాసము."

ముద్రితము సాంబవిలాసము సంఖ్య 123 బి మదరాసు
చ్యలిఖిత పుస్తక భాండాగారము).

త్రకవి యనంతరచితమైన యుదాహరణము లభింపలేదు.
ని సకలజీవసంజీవని, వంశావళి గ్రంథములు లభింపలేదు.
శ్చంద్ర నలోపాఖ్యాన వ్యాఖ్యానము చాలప్రసిద్ధమైనది.

ఈ వ్యాఖ్యతోడనే హరిశ్చంద్ర నలోపాఖ్యానము మొదట క్రీ.శ. 1896 లో అముద్రితగ్రంథ చింతామణి పత్రికయందు ముద్రితమైనది. ఆ వెనుక క్రీ.శ. 1918 లో బ్రహ్మశ్రీ వఝల చిన సీతారామస్వామి శాస్త్రులవారి దివ్యటీకతోగూడ 'వావిళ్ల' వారిచే బ్రకటితమైనది.

చిత్రకవియనంతకవి గండికోటను పాలించిన పెమ్మసాని చిన తిమ్మానాయునికాలమున నున్నకవి. ఈ విషయమీతని హరిశ్చంద్ర నలోపాఖ్యానవ్యాఖ్యనుండి యిట్లు తెలియుచున్నది.

సీ॥ శ్రీహనూమద్వర శ్రీలబ్ధసుకవిత్వ
చతురుండ లక్షణసారసంగ్ర
హంబొనర్చి యుద్యత్కీర్తిఁ బ్రఖ్యాతుఁ
డగుచిత్రకవి పెద్దనార్యసుతుఁడ
విష్ణుచిత్తీయాది వివిధకావ్యార్థముల్
దెలిసివక్కాణించు ధీరతముఁడ
గండికోటాఖ్యదుర్గస్థలాధ్యక్షుఁడై
పృథివినుతికినెక్కు పెమ్మసాని

చిన్న తిమ్మక్ష్మాపాల శేఖరుండు
గారవింపఁగ బహుమాన గౌరవమున
మనిన ధన్యుండ సర్వసమ్మతగుణైక
గరిమ వెలయు ననంతాఖ్యకవివరుండ.

తాడిపత్రి కైఫీయతునందు గండికోట చిన తిమ్మానాయడు. క్రీ.శ. 1578, 85, 1593 ప్రాంతముల నీతడు విలసిల్లినట్లు, దానశాసనములు గలవు. కావున చిత్రకవి అనంతకవి క్రీ.శ. 1580 ప్రాంతమువాఁడు.

# శ్రీ కృష్ణోదాహరణము

## కవి:- కాకునూరి అప్పకవి

["ఈతని కాలము యీ గ్రంథములోని పీఠిక 33 వ పద్యమునుబట్టి శాలి-శ. 1578 మన్మథనామసం॥ శ్రావణ బ॥ 8 నాడు (అనగా క్రీ.శ. 1656. సం॥ఆగస్టు 3 తేదిని తనకు కలవచ్చినట్లు కవి చెప్పుకొనుటచేత, 17 వ శతాబ్దమధ్యమం దుండినవాడని స్పష్టముగా కనబడుచున్నది. కలగన్న మరునాడే ఈ లక్షణగ్రంథమును వ్రాయుటకు మొదలుపెట్టుటచేతను, తానిదివరకు సంస్కృతాంధ్రగ్రంథములు రచించినట్లున్ను శ్రీగిరిలో భోగవిభూషణుని పట్టపు కవీంద్రుండుగా ఉన్నట్లున్ను పీఠిక (84,85)లో చెప్పుకొనుటచేతను, అప్పకవి 17-వ శతాబ్దారంభమున పుట్టి యుండుననిఊహింపవచ్చును. అప్పకవీయము "క్రీస్తుశకము 1656-వ సంవత్సరమునం దారంభింపబడి 1660-వ సంవత్సరప్రారంభమున కింతవరకుఁ జేయఁబడియుండును." అనివీరేశలింగముపంతులుగారు ఆంధ్రకవులచరిత్రలో వ్రాసినారు. గాని క్రిందగీటు గల వాక్యములోని విషయమునకు ప్రమాణము ఎక్కడనున్నదో మాకు తెలియదు.

### వంశావళి

కర్తృవంశావతార పద్యములబట్టి (పీఠిక 70-83) అప్పకవి భరద్వాజ గోత్రుడనిన్ని పండితవంశమునందు పుట్టినవాడనిన్ని స్పష్టమగుచున్నది. ఈ దిగువ కనబఱచిన వంశవృక్షమునకు ఆ పద్యములే ఆధారము.

- కాకునూరి తమ్మన
  - సోమయ-(భార్య గంగమాంబ)
    - అమరేశ్వరుడు
    - కొండలయ్య
    - రంగప్ప(భార్య కన్నమ్మ)
      - తిరుమలభట్టు
      - గంగన్న
      - పెదసోమయ (భార్య కృష్ణమ్మ)
        - వెంగన (భార్య నేసమ)
          - అప్పకవి
          - సోమనార్యుడు
          - వెంకటపతి
          - కృష్ణభట్టు
          - లక్ష్మణుడు
          - బుచ్చి*
        - కన్నభట్టు
        - గంగయ
        - తిమ్మమ్మ
        - రంగమ్మ
        - లింగమ్మ
        - గోనమ్మ
      - చినసోమయ
    - లక్ష్మణుడు

* (హ) లో "లక్ష్మణాఖ్యబాలబుచ్చి" (పీ. 83) అని యుండుటచేత ఈ పేరున్నూ చేర్చినాము ప. లోని "బాలుగాంచె" అనేపాఠము మూలమందుంచినాము.

'కాకునూరు' అని తనఇంటిపేరు వచ్చుటకు కారణము పే. 72 లో చెప్పుకొన్నాడు. అతని తాతకు తాతయైన సోమయ మధురాపురమునకుపోయి "వేదశాస్త్రపురాణాదివాదములను కాకునూరింటఁ జేసిన కారణమున కాకునూరింటివాడను ఘనత గాంచె" నని ఉన్నది. అయితే, దాని తర్వాతిపద్యమందే అతడు చరిగొండసీమలో కాకునూరు అనే సర్వాగ్రహారము సంపాదించినాడని చెప్పుట చేత, ఈఇంటిపేరు గ్రామనామమా లేక పౌరుషనామమా అన్న సందేహము పుట్టుచున్నది. ఆ సోమయ కాకునూరి తిమ్మన సుతుండు (పీ. 73) అని చెప్పుట చేత అతని తండ్రినాటికే ఈ ఇంటిపేరు ఉన్నట్లు ఊహించుటకు అవకాశమున్నది. లేదా కొడుకు సంపాదించిన పేరు తండ్రికి పెట్టినాడని చెప్పవలెను.

సోమయ "అభినవచూతసద్గ్రామము" లో ఉండినట్లు పీ. 73-వ పద్యముబట్టి తెలియుచున్నది. ఈ గ్రామముపేరు 'కొత్తమామిడిపల్లె' అయిఉండును. "మామిళ్ళపల్లె యొకటి బాపట్లతాలూకాలో నున్నది. మామిళ్ళపల్లి (అగ్రహారము) యొకటి నూజివీడు తాలూకాలో నున్నది" అని లక్ష్మణరావుగారు ఆంధ్రవిజ్ఞాన సర్వస్వములో వ్రాసినారు.

అప్పకవితాత పెద్దసోమయ్య రొంపిచెర్లలో పెద్దనూయి త్రవ్వించినాడనిన్ని, గుడిపాటిలో వినుకొండ మార్గమందు పెద్దతోట వేయించినాడనిన్ని పీ. 79-వ పద్యమందున్నది. రొంపిచెర్ల నరసారావుపేటలో యున్నది. "సత్తెనపల్లి తాలూకాలో గుడిపూడి యను పల్లెయున్నది" అని లక్ష్మణరావుగారు వ్రాసినారు.

అప్పకవితండ్రి వెంగన పల్నాటిలో తనపాండిత్యవిశేషముచేత "మాఊట బ్రహ్మ" అనేపేరు పొందినాడని పీ. 82 లో యున్నది.

పెద్దసోమయభార్య కృష్ణమ్మ. ఈమెతండ్రి వట్టెముపోతన (పీ. 80) వెంగనభార్య నేసమ (శేషమ్మ); ఈమెతండ్రి కృష్ణమ్మసోదరుడైన పెద్దిభట్టుఅవునో కాదో స్పష్టముగా తెలియదుగాని, అయివుండునని ఊహించుట కవకాశమున్నది. అప్పకవి కామెపల్లిలో ఉండగా స్వప్నము వచ్చినట్లును అది అక్కడి మాతృసంబంధులు విన్నట్లును కవిచెప్పుకొనిఉన్నాడు (పీ. 66) వట్టెమువారిది కామెపల్లిగనుక, ఆ మాతృసంబంధులు వట్టెమువారే అయిఉండవచ్చును.

లక్ష్మణరావుగారు ఊహించినట్లు "అప్పకవి మేనమామల యింటిలోనే పెరిగి విద్యావంతుడయ్యెననికూడ లోకవార్తవచ్చుచున్నది. కావున నతనికుటుంబము మేనమామలబట్టియే కామెపల్లికి వచ్చెనని మనము నిశ్చయింపవచ్చును."

ఈ కామెపల్లి కొండవీటికి పడమటను శ్రీశైలమునకు ఈశాన్యమునందును గల తంగెడుసీమలో ఉండెను. "కామెపల్లి యిప్పుడు గుంటూరుజిల్లాయందలి పల్నాడుతాలూకాలో యున్నది. అప్పకవికాలమున నది తంగెడుసీమలోనిది.

ఇప్పుడు తంగెడు అను గ్రామము కామెపల్లికి పశ్చిమమున పల్నాడుతాలూకాలో యున్నది" అని లక్ష్మణరావుగారు వ్రాసినారు.

ఈ కామెపల్లి (vi. 1) ఏలేశ్వరమునకు తూర్పున ఏడు యోజనములు దూరముగాను, కేతవరమునకు (v. 1) నైరృతిదిక్కున మూడుయోజనములు దూరముగాను, "సహ్యజాదక్షిణైకయోజననివేశే" (v 172) అనుటచేత కృష్ణకుదక్షిణమున ఒకయోజనముదూరముగాను ఉన్నట్లు తెలియుచున్నది.

అప్పకవికి నివాస్థానమయిన కామెపల్లి యిప్పుడు లేదని శ్రీ అక్కిరాజు ఉమాకాంతముగారు చెప్పినారు.

## వంశోత్కర్ష

అప్పకవి పండితవంశమునందు జన్మించినాడు. అతని తాతకుతాతయైన సోమయ కాశిలో బ్రహ్మేంద్రులవద్ద శాస్త్రములు చదివి గొప్పపండితుడై ఉండెను. మధురాపురమందు పండితులతో శాస్త్రవాదములు చేసిగెలిచినాడు. (పీ. 72, 73) అప్పకవితాతయైన పెదసోమయ క్రతువులుచేసినవాడు. (పీ. 78) ఈ పెదసోమయకు అగ్రజుడైన తిరుమలభట్టు కాలామృతము అనే జ్యోతిషగ్రంథము రచించినవాడు. (iv. 67) అప్పకవితండ్రి వెంగన తన పాండిత్యవిశేషముచేత "మాఅట బ్రహ్మ" అని ప్రఖ్యాతిపొందినవాడు (పీ. 82). ఈ లక్షణగ్రంథము (అప్పకవీయము) రచించకమునుపే, అప్పకవి శ్రీశైలములో 'భోగవిభూషణుని పట్టపుకవీంద్రు" డయి ఉండెను. (పీ. 84) సంస్కృతాంధ్రగ్రంథములు కొన్నిరచించెను. (పీఠిక 85) వీటిలో మనకొక్కటైనా లభించకుండుట కడుశోచనీయము. "అంబికావాదమును యక్షయగానముసైతము పేర్కొనుటచేతను, యక్షగానముల గురించి ఈగ్రంథములో నాలుగవ ఆశ్వాసమందు వ్రాసిఉండుట చేతను యక్షగాన ప్రబంధమునకు ఆకాలమున తగిన గౌరవముండెనని ఊహింపవచ్చు. ||]

(అప్పకవీయపీఠిక. రావుసాహెబు కీ. శే. గిడుగు రామమూర్తి పంతులుగారు. వారి తనయులు సీతాపతిగారు పుటలు. 3-7). వావిళ్ళముద్రణము. 1924.

## ప్రథమావిభక్తి

ఉ॥ శ్రీవనితాసనాథుఁడు వశీకృతభక్తమనోంబుజుండు, వి
శ్వావసుఁడుగ్రసేనుఁ డురువైద్యుఁడజేయుఁ డగణ్యసద్గుణ
ప్రావృతభూషణోజ్జ్వలుఁ డహఃపతికోటిమరీచిభద్రదం
తావళనాయకావనుఁ డుదారుఁడు కృష్ణుఁడు మమ్ముఁ బ్రోవుతన్.

### క ళి క

మఱియు దేవకిశౌరసేని కు - మారనిర్మల రత్నరాజము
క్రూరు టసురుల నెల్లఁ దారుణ - కదనధారుణి దునుము తేజము
బలిమి నందనవనములోపలి - పారిజాతము ధరకుఁదెచ్చెను
కొలఁదిమీఱిన సమ్మదంబునఁ - గుండలంబులు తల్లికిచ్చెను
చెలఁగి నరునకు సూతకృత్యము - జేసి కౌరవులఁ బరిమార్చెను
తలపు మఱువని దాసచయములఁ - దవిలి తిరుగని ముక్తిఁజేర్చెను
వెలఁదికోఱకును బాణుచేతులు - వేయునఱికిన విక్రమోగ్రుఁడు
జలదముల జిగిఁదెగడునొడలున - బానుమీఱెడు శుభసమగ్రుఁడు

### ఉత్కళిక

కమలనేత్రుని రాక రోయుచు
యమునరొడ్డున తపముసేయుచు
నున్న కాంతనుఁ జూచి రయమున
నున్నసుద్దివచించి ప్రియమున
నరుఁడుగూర్చిన మిత్రునానతి
కరముబట్టెడు దానిఁదానతి
విదళితాసురసార్వభౌముఁడు
యదుకులాంబుధి పూర్ణసోముఁడు

### ద్వితీయావిభక్తి

ఉ॥ మానవులార ! రోగములు - మానును, లేములులేవు, సంపదల్
బానగు దుఃఖముల్దొలఁగు - బాఱునఘంబులు మందబుద్ధులై
దీనతనొందనేఁటికి న - తిస్థిరభక్తినిఁ గొల్వుఁడీ పరా
ధీనులుగాక మీరు వసు - దేవకుమారకు ముక్తికోసమై.

### క ళి క

మఱియు ప్రేఁతలనెల్ల - మరులు కొల్పినవాని
మెఱసి కానను బసుల - మేపి తిరిగెడు వాని
భామతో దూర్వాసు - బండియీడ్చినవాని

వేమరెదిరిన మగధు - విఱుగఁ ద్రోచినవాని
బాలుఁడై యోలెక్క - పాలు ద్రావిన వాని
హేలతోఁ బదిరూపు - లెలమిఁదాల్చినవాని
తాళవృక్షములెల్ల - ధరణిఁ గూల్చినవాని
గాలిరక్కసుఁ జావఁ - గాలఁ దన్నినవాని
లీలఁగొల్తును గడిఁది - లేమిఁ బాపెడువాని

ఉత్కళిక

మందు పావకుఁగొల్చి
ఖాండవాహుతివ్రేల్చి
పార్థివేశ్వరుఁ గాంచి
పార్థునక్కడ నుంచి
దారకుండమరించి
చేరఁదెచ్చిన కుంచి
యరదమెక్కక పూని
పురికి వచ్చినవాని

తృతీయావిభక్తి

చ॥ పులసిలనేల మానవుల - పుట్టును పావనమయ్యె నెప్పుడున్
గళవళమేల రోగము ల - కాలగతిం గడవట్టు నీతి బా
ధలును దరిద్రతావ్యథలు - దప్పులకేఁగును వాంఛితార్థముల్
గలుగు నమేయుచేత కమ - లాధవుచే వటపత్రశాయిచేన్.

కళిక

మఱియు బ్రహ్మమాయఁ గెల్చి - మసలు మంత్రవాదిచేత
నెఱిఁగి సాంభకునకు వరముఁ - లిచ్చి మెఱయు మోదిచేత
మృతతనయుని మరల గురున - కిచ్చినట్టి యమృతుచేత
నతుల రాసకేళిసలిపి - నట్టి యాదినటుని చేతఁ
బిండిరుబ్బునాతిమోము - పెరుగు దుడుచు కొంటెచేత
మండుచున్న కారుచిచ్చు - మరగి త్రావు నమరుచేత

నెలఁగుతోడఁ బోరిమణియు - నింతిఁగొనిన యజరుచేత
వెలయఁ దులసిపూసపేరు - వేసికొనిన జోగిచేత.

### ఉత్కళిక

గట్టిగళరపంజరంబు
గట్టఁదలఁచి వేగిరంబు
చవుటికడలి చెంతఁజేరి
పవనతనయుతోడఁబోరి
తన్నుఁ జీరినంత వచ్చి
చెన్నుగెలుపు నరునకిచ్చి
మహిమమెఱయు కృష్ణుచేత
మిహిరకోటి దీప్తుచేత.

### చతుర్థీ విభక్తి

శా॥ ఓలంబాసకుఁ దేకమత్సరముతో - నుప్పొంగి పెక్కేడులా
భీలాకారమునన్ కొలంకునడుమన్ - బేటాడునక్రంబుతోఁ
జాలంగయ్యముచేసి చిక్కిన మద - స్తంబేరస్వామినై
కేలంబట్టి నిమిఁర్చినట్టి హరికై - కృష్ణాంబు భృన్మూర్తికై

### చతుర్థీవిభక్తి - కళిక

మఱియునుఁ గౌమోదకియును ఖడ్గము
మణియును శంఖముఁబట్టిన హరికై
మెఱయఁగ విద్యుచ్చేలముఁ దాల్చక
మెలఁగెడుదధికణపరిదిగ్ధునకై
వెలుచంగదిసిన మల్లులనిరువురఁ
బిడికిటఁబొడిచిన బలుమల్లునకై
వెలయఁగ యమునానదిలోఁగాళియ
విషధరుఁదోలిన యదుసింహునకై
విజయుని రథసారథియై గురునృప
భీష్మాదులగెలిచిన భూపతికై

గజిగా యవనాభిదు ముచుకుందుని
గనుదృష్టినిఁ జంపిన శ్రీపతికై
బలువిడి దేవకి తండ్రిని మధురకుఁ
బట్టము గట్టిన గోవిందునకై
గెలఁ దాల్చిన వైఖరి గోవర్ధన
గిరిమోచిన మహదానందునకై

ఉత్కళిక

తొలిపుట్టువు నోము ఫలంబున వే
బలువిడినగు పేదఱికంబున వే
సరికొందలమందుచు పయనంబై
పురికింబర మానందమునంబై
కొనియుబ్బుచువచ్చి కలిమిపనికిం
గనియడుకులొసంగిన బాపనికి
గలిమిచ్చిన బాలస్నేహునకై
కలుములచే నేలిన కృష్ణునకై.

పంచమివిభక్తి

మ॥ పురుటింటం బసిబిడ్డ చందమున - వాపోవంగ నాఁడాత్మలో
మురువొప్పన్విష దుగ్ధయుగ్మకుచయై - ముద్దాడు రాకాసిచ
న్నిరుగేలంగొని బాలుఁ ద్రావుమిష చే - నిమ్మైనకాలంబునన్
ధరణింగూల్చిన నంద పుత్రువలనం - దార్కాణధర్మస్థితుల్.

కళిక

మఱియు గీతామృత న - మగ్రసింధునివలన
వఱలు భవపటుతిమిర - వనజబంధునివలన
బొంకు ఱెయ్యెడ లేని - భూరిసత్త్వునివలన
జంకు ఱెన్నడు లేని సమరనిత్యునివలన

ఖేదముల్ బెడబాపు - కేశిమర్దనువలన
నాదికారణమూర్తి - యగు జనార్దనువలన
గానరాని పదముల గాము పానుపువలన
పూనిగొడ్రాలికిం - బుట్టుకానుపువలన

ఉత్కళిక

తనువుబిల్వమిగురూర
దినిపాకమింపారఁ
జేసిద్రౌపదిచేత
నానఁదీరఁగ మేఁత
యడిగిన మునీశులకు
నిడఁగల్గు దాసులకు
గల్పించువారివలనఁ
గల్పస్థాయివలన

## షష్ఠీవిభక్తి

శా॥ కారాగారమునందు వెల్వడి భుజం - గస్వామిసుచ్ఛత్రమై
వైరాఁ దార్క్ష్యుఁడు వాకిళుల్ దెఱువన-భ్రస్తోమముల్ మీఱ శ్రీ
సూరోద్యోతిపథంబొసంగఁ దనుగొం-చుం దండ్రియే తెంచి జా
ల్వారేపల్లెను నిల్పఁ బొల్చు వారికి-న్వాలారనే మ్రొక్కెదన్.

కళిక

మఱియుఁ బెఱయ నెఱయ నుఱియు-మధునిఁగూల్చినట్టి వారికి
నఱిమి తఱిమి చఱిమి నుఱుము-నక్రుఁ గెల్చిన వితకరికిఁ
గఱచి చఱచి యఱచి పఱచుఁ-గపిని జంపి నచ్యుతునకు
మఱిగి తిరిగి విఱిగి సొరగు-మద్దులీడ్చినయమితునకు
వరలి కెరలి పరలి మరలి-సాళ్వుఁ జంపి నసురునకు
రిమ మెరిమెయెరిమినెరిమి-కామెపల్లిమందిరునకు
యముఁ బ్రియము రయము జయము-నరున కిడిన కేశవునకు
వ్యయము భయము లయము క్షయము-వైరికొసఁగుమాధవునకు

ఉత్కళిక

గొల్లలెల్లఁ దల్లడిల్లఁ - బెల్లు జల్లులల్లిరాళ్ల
సోనవానమానవూని - కానరాని కోనలోన
చుట్టిపట్టి గట్టిదిట్ట - రొట్టు గట్టు మట్టు గుట్టు
నూఁచి లోఁచినోఁచి మోఁచి - బ్రోచినట్టి వామనునకు

సప్తమీవిభక్తి

మ॥ పృథులావంతి వరస్వయంవరమునన్వింవాను విందాదులన్
ప్రథనక్షోణిని గెల్చి సద్గుణ సుభద్రన్ భద్రదోర్గొంచు వ
చ్చిధరాధీశు ననుజ్ఞచే ననలసాక్షీకంబుగృహోక్తన
ద్విధిఁ బెండ్లాడిన కృష్ణునందు నిలిచెన్ ధీరప్రతాపోన్నతుల్

కళిక

మఱియు నుగ్రసేనా - మాత్యునందు
నెఱిమీఱు లఘుకాల - నిత్యునందు
విదురార్చిత పదార - విందునందు
విదళిత ఘోరారి - బృందునందు
నాభీరు వస్త్రాప - హారునందు
బలిపట్టణద్వార - పాలునందు
జలగాది దళితనూ - చ్ఛాదునందు

ఉత్కళిక

సజ్జరాగంబు
రజ్జునాగంబు
కంధిరోగంబు
మంధరాగంబు
రాపుతోనూఁచి
వీపుతో మోఁచి
వెలయుహరియందు
జలజాక్షునందు

సంబోధన

ఉ॥ ధర్మజుఁడంపినం జరిగి-దంతిపురంబున నాంబికేయుతో
ధర్మముఁజెప్పి దుష్కృతుల-దగ్గఱ శాంతనవాదిసజ్జనుల్
నిర్మలచిత్తులెల్లఁగను-నేరుపునన్సభఁదాల్చినట్టి ని
స్సర్మవహాకృతిం దలఁతు-నాదు మనంబున నందనందనా!

కళిక

మఱియు జగన్మోహన - మాయఁదాల్చిన బాల
జిఱుమ తఱిద్రౌపదికిఁ - జీరలిచ్చిన కాల!
సఖులతో నదిలోనఁ - జల్దిగుడిచిన బాల!
విఖనసుండెదలోన - వేఁదలిర్చినలోల!
నరు తేరినాగలపై - నాట్యమాడినవీర!
నరకుఁగొని భీష్మపై - చక్రమెత్తినశూర!
తరిని సద్గురు సుతుల - దాపరించిన సదయ!
పెరిమ నాగపురంబు - వెక్కలించిన విజయ!

ఉత్కళిక

గురుభీష్మరాధేయు
లరుజన్యమున నేయు
శరవహ్ని బయలెల్కి
యరద మెల్లను నెక్కి
తరిగొల్పు నెడ పాండు
వరులనేగురి మెందు
బ్రతుకఁజేసిన పుణ్య!
వితత దీనశరణ్య!

సార్వవిభక్తికము

శా॥ నీ వొక్కండవు, నిన్నునమ్మి కొలుతు - న్నీచే సుఖంబబ్బె నీ
కై వేడండ మొనర్తు నీ వలన నిష్టావాప్తి చేకూరె నీ
కే విశ్వాసముఁ జేర్చితింక మదిలో హెచ్చయ్యె నీయందు నా
కై వారంబులు శౌరసేనతనయా - కామేపలీ వల్లభా!

కవినామము - అంకితము

విచ్ఛగింపు మిట - నన్నయభట్ట కృతాంధ్రశబ్ద చిం
కల్పనోక్త కల - నాచతురోపమ ఉల్లసిల్ల ని
తి నర్పణంబుగ నో - సంగితిఁ గామెపలీశ! నీకునై
ంమై తగన్ భవ దుదాహరణంబు జగత్ప్రసిద్ధిగన్

## వరపు - వేంకటకవి - ఉదాహరణము

ంధరాజవిజయ వేంకటేశ్వరవిలాసము, సర్వలక్షణ శిరో
గు బహుమహాగ్రంథములు రచియించి ప్రఖ్యాతిగన్న
తానొక యుదాహరణమును రచియించినట్లు, తన ప్రబంధ
నిట్లు చెప్పికొనియున్నాఁడు:—

సీ॥ శ్రీకరంబుగఁ బదిరెండవయేట తా
రావళుల్ రచియించి ప్రౌఢిఁ గన్న
ముని ముని మీాసంబు మొనయునేటనె యమ
శతక మొనర్చి కౌశలము గన్న
ఇరువది యేటను శృంగారమంజరి యు
నుదాహరణఁ జేసి ఘనతఁగన్న
ఇరువదేనవ యేట కృష్ణమల్ల కథ
చతుర్భద్రఁ జెప్పి సంతుష్టి గన్న
మఱియు బాలరామాయణ ద్విపద
పొసంగించి బహువిధ చాటుకవిత

గీ॥ అతిశయముగన్న నాదు జిహ్వాంచలంబు
తనివినొందదు కులదేవతావతంస
వేంకటేశ్వర చరణారవిందమహిమ
నవనవోన్మేష పేశవర్ణనలఁగాక.

6. ప్రబంధరాజము - అముద్రితగ్రంథచింతామణి ప్రక
ారు.) 1892.

ఈ యుదాహరణము లభింపలేదు. ఈతని కాలనిర్ణయమును గుఱించి యొక్కొక్కరొక్కొక విధముగ వ్రాసియున్నారు. * కాని యీతని కాలనిర్ణయము సులభముగాఁ జేయువిషయము నాతఁడే తాను రచించిన విద్యావతీదండకములో నిట్లు చెప్పియున్నాఁడు—

"దండకము"—శ్రీ విశ్వనాథా న్వయాంబోధిచంద్రుండు ... సత్కా శ్యపాభిఖ్య గోత్రుండు, భాస్వచ్చరిత్రుండు, శ్రీతిరున్నెల్వేలితలాధీశ పౌత్రుండు వీరావనీపాలపుత్రుండు, వీరాధివీర స్తుతోదారవచ్చొక్క నాథక్షితీశాగ్రణీసోదరుం డాశ్రిత త్రాణబద్ధాదరుం డద్రికన్యాసమా నోల్లసల్లింగమాంబావధూగర్భ శుక్తిస్ఫురన్ మౌక్తికాకారుఁడై యొప్పు ముద్దళ్ఘురి క్షోణిపాలుండు ... ... చొక్కాటంబుగా రాజసం బెచ్చ నిండుపేరోలగంబుండి .. ... విద్యావతీ కన్యకారత్న మాత్మీ యమౌ నాట్యశాలాస్థలీపాత్రలందెల్ల సన్మానపాత్రంబుగా శ్రీమించి వర్ధిల్లు ... ... గుణామేయ లక్ష్మీనివాసస్ఫురత్ పాండ్యసింహాసనా ధ్యక్షుపేరన్ జయోదాత్తముద్దళ్గిరి క్ష్మాతలాధీశుపేరన్, వృషాద్రీశ భృత్యుపేరన్ జయోదాత్తముద్దళ్గిరి క్ష్మాతలాధీశుపేరన్, వృషాద్రీశ సంకాశుపేరన్, మహాలక్షణ గ్రంథభాషాభిదాన ప్రథామాధురీ సాధురీత్యర్థవచ్ఛుద్ధ బంధానుబంధ ప్రబంధాది నాథాప్పయామాత్య రాడ్వేంకటార్య ప్రణీతంబుగాఁ బొల్చు నాపువ్వ కోదండకంబైన విద్యావతీదండకంబుర్వినా చంద్రతారార్కమై యొప్పు నెల్లప్పుడున్."

(A Descriptive Catalogue of Telugu Manuscripts vol viii Yakshaganas and Dandakas (No. 1834-2040) No 2014. Page 2262&2263.)

మధురను పరిపాలించిన సుప్రసిద్ధాంధ్రనాయక రాజవంశము నకుఁ జెందినవాఁడీ ముద్దళగిరి. ఈతఁడు ముద్దువీరప్ప నాయకుని కొమా

*

1. ప్రబంధరాజము పీఠిక - పూండ్ల రామకృష్ణయ్యగారు. 1892
2. వీరేశలింగము పంతులుగారు - ఆంధ్రకవులచరిత్ర తృతీయభాగము 163-168 పుటలు
3. ఆంధ్రసాహిత్య పరిషత్పత్త్రిక-3 సం
4. శతకకవులచరిత్ర. 2 వ భాగము-195-196 పుటలు.
5. ఆంధ్రకౌముది పీఠిక - ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికటితము,

రుఁడు. చొక్కనాథనాయునికిఁ దమ్ముఁడు. చొక్కనాథనాయకుఁడు, రాజ్యభారమువహింపలేని వయస్సున రాజ్యమునకువచ్చుటచే, ముద్దళగిరియే రాజ్యభారము వహించెను. ఈతఁడే తంజావూరిపై దండెత్తి, విజయరాఘవనాయకుని నోడించి దానిని వశపఱచుకొనెను. ఈవృత్తాంతము క్రీ. శ. 1679 లో జరిగినది. కావున నీతనికిఁ గృతి నిచ్చిన వేంకటకవియు నాకాలమువాఁడనుట నిర్వివాదాంశము. ఈతఁడు వీరేశలింగము పంతులుగారు చెప్పినట్లు, కూచిమంచి తిమ్మకవి తరువాతి వాఁడు గాఁడు. పరిషత్పత్రికాసంపాదకులు చెప్పినట్లు, విజయరంగచొక్కనాథుని కాలములో వాఁడు గాఁడు. ఈతఁ డప్పకవి సమకాలికుఁడు. విద్యావతీదండకము * ముద్రితము. ఈతని ప్రబంధ రాజముపునర్ముద్రణము చేయవలసిన యుద్గ్రంథములలో నొకటి. ఈతనిఁ యాంధ్రకౌముది' వేయి చరణములు గలవ్యాకరణము పరిష త్ప్రకటితము. ఈతని నిఘంటువు వేంకటేశాంధ్రము 1898 లో కాకినాడ సుజనరంజనీముద్రాక్షరశాలలో ముద్రితము. ఈతని కృతులలో ద్విరూపకోశమును, ఆంధ్రప్రయోగరత్నాకరమును ముద్రింపఁదగిన శాస్త్రీయగ్రంథములు. ఈ రెండుగ్రంథముల ప్రతులును తంజావూరిలో సరస్వతీభాండారమునను న్నవి.

---

* విద్యావతీదండకము. మదరాసు ప్రాచ్యలిఖితపుస్తక శాలవారిచే, నాచే సంస్కరింపబడి ముద్రితము. (1947 సం॥)

# ఉదాహరణ సూచనము

పోచనకవి 'చంద్రాభ్యుదయము' అను ప్రబంధములో

"గీ॥ రసికసభయెల్ల బళిబళిరవముతోడ
వేడుకలు దేరఁగా దదుర్వీశు పర్వ
శంబరారి యుదాహరణంబు చదివి చదివి
వీణగైకొనెగీత ప్రవీణమతిని." అని పేర్కొన్నాఁడు

చంద్రాభ్యుదయము 2. వ ఆశ్వాసము.

ముద్రితము కాలేదు. మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారము నందలి D. 505, R. 125 అను ప్రతులననుసరించి వ్రాయఁబడినది.

---

# విశ్వేశ్వరోదాహరణము.

ఏనుఁగు లక్ష్మణకవి.

భర్తృహరి త్రిశతిని ప్రసన్నమనోహరముగ తెలుఁగుచేసిన ప్రసిద్ధకవియగు నేనుఁగులక్ష్మణకవి తాను విశ్వేశ్వరోదాహరణమును వ్రాసినట్లు, రామవిలాసమను తనకృతిలో, కృతిపతియగు. శ్రీవత్సవాయి గోపరాజుచేత నిట్లు చెప్పించినాఁడు-

సీ॥ సృజియించినాఁడవు సేతురామేశ్వర
మహిమంబు పాండిత్యమహిమ మెఱయ
కల్పించినాఁడవు ఘనులెన్న జాహ్నవీ
మాహాత్మ్యకృతి సుధామధురఫణితి
నిర్మించినాఁడవు నిర్జరభాషచే
శతకంబు భాస్కరస్వామి కెలమి
రచియించినాఁడవు రుచిరంబుగా సుభా
షితరత్నమాలిక శివుని పేర

తే. గీ॥ రమ్యవిశ్వేశ్వరోదాహరణ నృసింహ
దండకాదిస్తుతి ప్రబంధములుగూర్చి
సముఁలలోను త్తమఖ్యాతినమరినావు,
లతిగుణధుర్య ! యేనుఁగులక్ష్మణార్య !

లక్ష్మణకవి, విశ్వేశ్వరోదాహరణము నేఁడు లభ్యమగుట లేదు. లక్ష్మణకవి యధునాతన ప్రసిద్ధ కవులలో నొకఁడు. ఈతఁడు క్రీ. శ. 1700 - 1790 ప్రాంతముల జీవించియుండెను. ఈతని తల్లి దండ్రుల వంశము వారందఱును ప్రసిద్ధకవులు. లక్ష్మణకవి యింటిపేరు తొలుత పైఁడిపాటి వారైనను నీవంశములో జలపాలామాత్యుఁడను నాతఁడు గజపతిని మెప్పించి గజమును (ఏనుఁగును) బహుమానము పొందుటచే, నాఁటినుండియు, వీరింటిపేరు ఏనుఁగువారైరి. వీరికుటుంబము నేఁటివఱకు నవిచ్ఛిన్నముగనున్నది. ఈతని నివాసస్థానము తూర్పు గోదావరీమండలమున రామచంద్రపురము తాలూకాలోని పెద్దాడ. ఈతనిపూర్వులందఱును పెద్దాపురసంస్థానము నాశ్రయించిన ప్రసిద్ధ కవులు. ఏనుఁగు లక్ష్మణకవి తాత యేనుఁగు పెదలక్ష్మణకవి. ఈతఁడు 1. రాజశేఖరచరిత్ర 2. భీమసేనవిజయము 3. భల్లాణరాయచరిత్రము 4. ద్రౌపదీపరిణయము 5. ధ్రువచరిత్రము 6. తుల్యామహాత్మ్యము మొదలగు గ్రంథములువ్రాసి, సంగీత సాహిత్యముల యందసమాన ప్రజ్ఞగడించి పెద్దాపురమును క్రీ.శ. 1649 - 1688 వఱకుఁ బరిపాలించిన సార్వభౌమతిమ్మజగపతి మహారాజు కాలముననున్నవాఁడు. లక్ష్మణకవి తండ్రికూడ కవియేగాని యాతని గ్రంథములు కానరాలేదు. లక్ష్మణకవి కృతము లీక్రింది గ్రంథములు లభ్యములగు చున్నవి.

1. విశ్వేశ్వరోదాహరణము. ఉదాహరణగ్రంథము లభ్యము కాలేదు. 2. నృసింహదండకము. లభ్యము కాలేదు. 3. సూర్యశతకము (ఇదిసంస్కృతము) 'నిర్మించినాడవు నిర్జర భాషచే' అనువాక్యమిందులకుఁ బ్రమాణము. 4. విశ్వామిత్ర చరిత్ర. ఈ తెలుఁగు ప్రబంధము లభ్యము కాలేదు. 'రామేశ్వర మహిమము విశ్వామిత్రచరిత్ర, అనువాక్యమిందులకుఁ బ్రమాణము.

5. భర్తృహరి త్రిశతి - లక్ష్మణకవి కృతులలో సర్వాంధ్ర దేశవ్యాప్తిగన్నది. ఈసుభాషితము నీతఁడు తనయిష్టదైవమగు పెద్దాడసోమశంకరునికిఁ గృతినిచ్చినాఁడు. ఈతని గ్రంథమునకు ముందు దీనిని [1] యెలకూచిబాలసరస్వతి క్రీ.శ. 1640 ప్రాంతములఁ దెలిగించి నాఁడు. లక్ష్మణకవి సమకాలికుఁడగు పుష్పగిరి తిమ్మనయు, [2] నాతని వెనుక [3] పోచిరాజువీరన [4] గురురాజకవి, కందపద్యములలో వెల్లాల నరసింగయ్య [5] దీనిని భాషాంతరీకరించినారు. దీనిలో నీతి శతకమునకు క్రీ. శ. 1878 లో మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకటరత్నము పంతులవారు ప్రశస్తమైన టీకాతాత్పర్యవివేచనమును రచియించి యిందులోఁ గొన్నిపద్యములఁ దెలిగించిరి. ఇటీవల న్యాయవాదు లును, నెల్లూరి వాస్తవ్యులునగు శ్రీ గుఱ్ఱం వెంకటసుబ్రహ్మణ్యం యం. యె. బి. యల్. గారు దీనిని పూర్తిగ తెనిఁగించిరి.

6. జాహ్నవీమహాత్మ్యము - ఇదిపద్యకావ్యము. క్రీ. శ. 1927 లో చిత్రాడ రామవిలాసగ్రంథమాలికలో ముద్రితము.

7. రామేశ్వరమహాత్మ్యము - ఇదియుఁబద్యకావ్యమే. దీనికి నండూరి కామమంత్రి ప్రేరేపకుఁడు. ఇందు కాకినాడ శలపాక మహా నాఁటికి ప్రధానులగు నండూరివారివృత్తాంతముగలదు. వెంటూరిసోమ నాథునికిఁ గృతి. ఇది క్రీ. శ. 1904 లో మంజువాణిపత్రికలోఁ బ్రక టితము.

8. రామవిలాసము - శ్రీవత్సవాయిగోపరాజునకుఁ గృతి. ఇది లక్ష్మణకవికృతులలోఁ గడపటిది. క్రీ. శ. 1904 లో ముద్రితము.

---

1. ఎలకూచి బాలసరస్వతి. కావ్యము. జటప్రోలు సంస్థానాధీశుఁడగు సురభి మల్లభూపాలుని కంకితము. క్రీ.శ. 1904 లో శ్రీవీరేశలింగము పంతుల వారిచేఁ బ్రకటితము.

2. పుష్పగిరి తిమ్మన నీతిశతకము. క్రీ.శ. 1900 లో అముద్రితగ్రంథ చింతా మణి నెల్లూరులోఁ బ్రకటితము.

3-4. లభ్యముకాలేదు.

5. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికలోఁ బ్రకటితము.

:—

[illegible]గు లక్ష్మణకవి-కవిజీవితములు-గురుజాడ శ్రీరామమూర్తి గారు. 1893

„ కందుకూరి వీరేశలింగముగారు
(కవులచరిత్ర-3 వ భాగము. 44-52 పుటలు. 1900)

[illegible] కవుల చరిత్ర - వంగూరి సుబ్బారావు. 1924
శతకకవులచరిత్ర - పుటలు - 238-245
మూఁడవభాగము.

---

# శేషార్యోదాహరణము

బాలకవి :- అనంతయ


శేషార్యోదాహరణమునఁ బ్రశంసితుఁడైన శేషార్యుఁడు నల్లందిగళ్ కెందినవాఁడు. ఈ నల్లందిగళ్ వారి వంశావళిని 'సీసమాలికగా' పైఁ గూర్చినాఁడు - దానినుండి మనకు ప్రస్తుతమగు భాగమును చూఁడను-

"శ్రీ..... మన్మథ మన్మ
ధాకృతివైన నిన్నందు వెనుక
శ్రితజన సంస్తుత్య శేషయామాత్య ప
ర్యాప్తధైర్య వేంకట రాఘవార్య
ఘనకీర్తి నిస్తంద్రు కస్తూరిమండ
...... తేజోరూప వైభవముల
తోలుతన సకలవిద్యలు నేర్చి నానాఁట
నభివృద్ధిఁ బొందుచు నహరహంబు
నీ మాట జవదాట కామోదమును గూర్చు
చలరామచంద్రున కనుజులైన
శత్రుఘ్న భరతలక్ష్మణుల చందమునను
తమ్ములై నీకు చిత్తమ్ములలర
సేవసేయుచు పాండ్యసింహాసనస్థుఁడై
దక్షిణరాయలై తనరు విజయ
రంగ చొక్కనృపాలు రత్నసమ్ముఖమున
ఆప్తులై మిత్రులై యధిపులగుచు

కొలువఁగా వారిలో గుణ ఖనియైన వేం
కటరాఘవాచార్యు కదన శౌర్యు
మెల్లనె పాండ్యభూమిపతి చేపట్టె...
.........నతఁడు విలసిల్లు
అతని కూరిమి తమ్ముఁడైన కస్తూరయ్య
పరిఢవిల్లె ... కడు కీర్తి
గాంచెనా ఘనుని కగ్రజుఁడైన
శేషార్యు డంచిత శ్రీ వహించి
బాంధవతతికి కల్పక భూరుహంబయి
కవులకు నిక్షేపకలనఁదనరి
ఆశ్రిత తతులకు నమరనగంబయి
యంగనలకుఁ గుసుమాయుధుఁడయి
తన చెలి కాండ్రకుఁ దంగేటి జున్నయి
తమ్ములకెల్ల మోదప్రదుఁడయి
పేదయా జనముల పెన్నిధానంబయి
యకలంక కీర్తిచే నతిశయిల్లె-

(నల్లందిగళ్ వారి వంశావళి - అముద్రితము - Government Oriental Manuscripts Library, Madras. R. No. 759 Pages 7 & 8.)

పై యుద్ధృతాంశమును బట్టి, శేషార్యుఁడు క్రీ. శ. 1704 - 1732 వఱకును మధురను పరిపాలించిన సుప్రసిద్ధాంధ్రనాయకుఁడు విజయరంగ చొక్కనాథుని కాలములో నున్నవాఁడని స్పష్టమగుచున్నది. కృతికర్తయగు అనంతయ, బాలకవి బిరుదాంకితుఁడు - ఈతఁడు తన గాధేయోపాఖ్యానమును బదిరకృష్ణ భూపాలున కంకితమిచ్చుచు, నందులో తన వంశ వృక్షము నిట్లిచ్చియున్నాఁడు-



సీ॥ ఘనమాని కులమాన్యకౌండిన్య గోత్ర ప
విత్రుఁ డాపస్తంబసూత్రమహిత
గతి హరి రేవూరి కాళహస్తి కవీంద్ర
పౌత్రు లింగకవీంద్రపుత్రుఁ గాళ
హస్తి మహాకవి యగ్రజన్ము నేకామ్ర
కవిశాఖామణి గుర్వ కవితిలక శి
వానందసుకవుల యగ్రజన్ముని ఘటి
కాశత గ్రంథ సంఘటకు శేఖ
నీశవరేణ్య కవితా ప్రకాశకుని ది
వ్యప్రబంధ నిబంధను నను ననంతు
తన రుచిరబోధయుత మనోవనరుహమున
తనరు నెనరునగనఁగొని యనియె నిట్లు.

ఈతఁడు వృద్ధాచలమహాత్మ్యమును రచించి పంట లింగారెడ్డి కంకితముగావించెను- ఈతని పౌత్రుఁడు 'అనంతకవి' తన శ్రీముష్ణమహాత్మ్యమను గ్రంథములో నీ యనంతుని నిట్లు ప్రశంసించియున్నాఁడు—

సీ॥ ఐదేండ్లనాఁడె వేదాది విద్యలు నేర్చి
విభుల మెప్పించె గర్వితుల నణఁచి
అట్టి ప్రాయమునాఁడె యష్టభాషల జతు
ర్విధకృతుల్ ధరవి నిర్మించి నిలిపె
ఘటికాశతది నైకప్రబంధముల మై
సూరి చెంజిండ్ల మెచ్చులు ఘటించె
నూఱుఘంటములకె నోరూరఁగ ఘనాఘ
నంబున కవిత మిన్నంది పలికె
నేక సంధావధృతధృతా నేకవిబుధ
దుర్గ్రహగ్రంథసాహస్ర పూర్ణ తుష్ట
మండలాధీశదత్త సమ్మానశాల
కవియనంతేంద్రు నెన త్రిలోకములఁగలరె?

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక - 3 సం. పరిషత్పుస్తక భాండాగారము.]

ప్రథమావిభక్తి

శా॥ శ్రీనల్లందిగళన్వనాయమువనిన్ - జెన్నొందు నేవంశమం
దానారాయణ జియ్యరంచనఁగఁ దా - నారాయణుం డుద్భవం
బై నాఁడందు జెలంగు తిర్మలసుధీ - యాదోధి చంద్రుండు దా
నానూనస్థిరకీర్తి శేషఘనుఁ డు - ద్యద్ధర్మ శర్మాఢ్యుఁడై.

కళిక

మఱియు సారసగర్భసార స-మగ్రసారసమాన్యచరితుఁడు
వర సభారస భావ భారస-వర్ణ్యభారసమానరీతుఁడు
చందనాచలచారు తాచయ ... ... ... సతిహృదయుఁడు
నందివాహనమతి విమోహన-నయనమోహన మహితసద
దిక్ప్రతిప్రతిమాన ధీప్రతి-తిక్షుతాప్రతి పక్షశౌర్యుఁడు
దృక్పరిక్షిత సుజనరక్షిత-ధీరదీక్షిత భావవర్యుఁడు
కులవధూజనభావ భాజన-కుశలతాజన వంద్యశీలుఁడు
ఖలనిరోధన ఘన విబోధన-ఖడ్గసాధన ... ఖేలుఁడు

ఉత్కళిక

అరిభుజంగమ గరుడ మంత్రము
సరసజనవరసస్యయంత్రము
సాఁగఁదనరెడు నీతి తంత్రము
నాగమోక్తముఁగాఁగ మంత్రము
నెడలఁగైకొనఁ గవి నియోగము
నెడఁదఁగైకొన కది నియోగము
యోగమున మను విషయసాంద్రుఁడు
భోగమున మను భూమహేంద్రుఁడు.

ద్వితీయా విభక్తి

శా॥ రాకేందుద్యుతి తిర్మలార్యసుతు భా-రద్వాజగోత్రుున్,
లోక శ్రీకరుఁడయ్య వారయకు మే-లుంగూర్చు వేతము
జోకం వేంకటరాఘవార్యునకు క-స్తూరయ్యకున్ పెద్దనా
లోకైక స్తుత కీర్తి శేష ఘను సు-శ్లోకున్ బ్రశంసించెదన్

కళిక

మఱియు మదమెద లేని - మహిమఁగాంచిన
మెఱయు వన్నెకడాని - మించు మించిన వా
తొలఁకు పలుకు హిమాని - తులకింప నగు
సొలపుపూవిలుకాని - సొబగు ననుదగు వాని

కలితనముఁగైకోని - ఘనత మెఱసిన వాని
నెలమి వేలుపుమ్రాని - యీవి నెలసిన వాని
పరమధృతిఁగొఱగాని - పనులఁ గొల్పని వాని
అరులెదిర్చిన యేని - యాపు నిల్పని వాని.

ఉత్కళిక

శూరతయు, దాక్షిణ్య
సారమును, నైపుణ్య
మును(వి)నయసంసక్తి
యును విచక్షణశక్తిఁ
గాంచి మధురాధీశుఁ
డంచి తామాత్యేశుఁ
డనఁగఁదగు ధృతివాని
ననఘ మగుమతి వాని

తృతీయావిభక్తి

శా॥ ఆనందంబున చంద్రశేఖర జటా-నంతాపగాంభోజ మా
ధ్వీనవ్యార్యరు రసప్రధానకృతు లెం-తేపల్కి కైకొంద్రు నా
నానల్పాంబర హేమరత్న బహుమా-నంబుల్ కవీంద్రుల్ ఘనుం
డానల్లంది గళీశ తిర్మలయ శే-షామాత్యుచేతన్ ధరన్.

కళిక

మఱియు వారి వాహంభూరి - మహిమహారిదాను చేతఁ
గఱకు వైరిఁ గలనఁజేఱి - గదుము శౌర్యభాను చేత
జగముఁ బొగడ యశము నెగడ - సవతు దెగడు ధీరుచేత
పొగరు మగుడ నొరసి బెగడ - బుధులు నిగుడ భీరుచేత
కవి చకోరకములు జేరఁ - గల యుదార చంద్రుచేత
జవవిహారతురగవార -చతురచార సాంద్రుచేత
విజయడిండిమముల నిండి - వెలయుదండి యోధుచేత
ప్రజలు ... పసిఁడి ... ప్రబలుదండిసాధుచేత

ఉత్కళిక

మదవదరులఁ గన్న లేటి
కోదమలనుచు నెంచి సూటి
గదిమి చిదిమి యదిమి మట్టి
కదన గరిమ గదుర గట్టి
బిరుదు(లు)గై కొనఁగ నేర్చి
కిరుదు డొనని పటిమఁ జేర్చి
మెల గినట్టి శూరుచేత
కలిత కీర్తి హారుచేత

చతుర్థీ విభక్తి

శా॥ అలయించున్ వితతానురక్త గతి శూ-రానంగతాపాదియై
బలిమిం గుత్తుకలాను చెల్మిబలె నే-భవ్యాత్ముకౌక్షేయకం
బలధీరాకృతినట్టె తిర్మలబుధేం-ద్రాంభోధిచంద్రుండనన్
గల శేషార్యునికై యొసంగుదురు స-త్కావ్యంబులార్యోత్తముల్

కళిక

మఱియు ననుక్షణ శిక్షణ వీక్షణ-మర్దిత మదనతరిపువారునకై
కఱకువజీరుల భీరుల భేరుల-గర్భవినిస్రుతు లిడుశూరునకై
గడిదొరలందఱఁ జిందఱవందఱఁ-గాఁ దఱిమిన తేజోవంతునకై
కడిద్విపదంబుల కొమ్ములచిమ్ముల-కరినయనను రొనబలవంతునకై
మొకురుదు నేలని తేలని వాలని-మొనలిడ లోఁగొను వీరాంకునకై
నికటపుసోదన సాధన వాదన-నెలకొను నిర్భయనిశ్శంకునకై

ఉత్కళిక

జగడపుటంగులు విని విని బలుకై
పలువగలెత్తుచు తులువల వగకై
కావరమునలుఁగులుకొనిశిఖికై
కావిరిదనురారవ పరులైకై

లాటపుచివ్వలరు వ్వెడు శిఖకై
లాటన పటులగు ద్రోహులు దెగకై
కొనియసివిస రెడు నుద్దామునకై
ఘనరణ పుంగవ తాభీమునకై

పంచమివిభక్తి

శా॥ శ్రీరంగేశ పదాబ్జ భక్తినిధియై, చింతామణీ కల్పకో
దారోదారత యాచకుల్ ధరణిదాతల్‌గా భుజాభోగరే
ఖారూఢిన్ దిగిభేంద్రహ స్తపటిమల్ గైకొంచు పెంపొందుల
క్ష్మీరాజన్మతి శేషయార్యువలనన్ - చెల్వొందుసత్కావ్యముల్

కళిక

మఱియు నాశ్రితభరణ - మహనీయుగుణువలన
వఱలు మతివిస్ఫురణ - వాస్త వార్త్మణువలన
అన్వీక్షకీవరణహార్ద - గుణచణువలన
అన్వయ జనాభరణ - హర్ష మర్షణువలన
హరి దయోదయ కరణ - హతవైరిగణువలన
వరకవిజనాదరణ - వచన భూషణువలన
శరణాగతోద్ధరణ - చాతుర్యధనువలన
సరసతావిస్తార - సర్వజ్ఞఘనువలన

ఉత్కళిక

ప్రబలకృత దిగ్విజయ
సబలహతరిపునిచయ
సమున్నద్ధరణభరిత
సమున్న ... పచరిత
సురపురీవిస్ఫార,
వరగోపుర ద్వార
మణిసౌధతటువలన
ఫణిపభుజవటువలన

## షష్ఠీవిభక్తి

మ॥ అలరారున్ వలరాజుచక్కదన మార్యాధీశదూష్యంబు, రి
క్కలహేఁడక్కొఁగు నీవి ఠీవియు కళంకు స్ఫారగుర్వర్థ ధి
క్కలనం ... ... ... ఘటికని పల్కన్ తిర్మలాచార్య వం
శలలామోజ్జ్వల శేషసూర్యునకు నెంచన్ సాటిగా సత్కవుల్.

### కళిక

మఱియు శౌరి శౌరి సును పరీక్షుకునకు
కఱకు చెఱకువాల దేల కడవనుడువరక్షుకునకు
రాజరాజ దాఃధార రంజ మంజిమావకునకు
భోజరాజ సాహితోప ... మోపరోపధీవహునకు
బాహురాహులీఢ గాఢవైరి భూరిహిమకరునకు
సాహసాహవాగ్ర నిగ్రహాభి శోభి శరధరునకు
శూరవార పోషణైక చూడ జూడ మోహనునకు
గౌర గౌర సౌధ యూధ ... ... కవితవాహనునకు,

### ఉత్కళిక

చటుల నిటలనయన నయన
పటలకుటిల జయన పయన
మమర సమర విజయ విజయ
గమగతమక విచయ విచయ
నీయ గేయ శోభనాభి
ధేయ రాయ బిరుదశోభి
తాగ్ర విగ్రహోదయునకు
నుగ్ర విగ్రహాభయునకు

## సప్తమీవిభక్తి

మ॥ స్థిరలక్ష్మీకర వేంకటాంబికయెడన్ శ్రీతిర్మలార్యుండు, భా
స్వరశశ్వద్రఘువంశభర్తలవలెన్ - పాటిల్లఁగాఁ గన్నసు

స్థిరులౌ పుత్రులు నల్వు రందును జగత్ - శ్రేయాంకసాంద్రాదరా
ధ్యైరసజ్ఞత్వములొందు శేషఘనునందశ్రాంత దానోన్నతిన్.

### కళిక

మఱియు నిజజయభుజ - మాన్యునందు
మఱవక తనుధృతిశత - మన్యునందు
జగదేక హేవాక - చరితునందు
ప్రగమితాజ్ఞాచక్ర - భరితునందు
పటుభీమ సంగ్రామ - పార్థునందు
చటుసామవాగ్భ్యాను - సార్థునందు
దీనవరదానసుర - ధేనునందు
భానుపమ కీర్తిహిమ - భానునందు

### ఉత్కళిక

వదనముననిందు
కదనముననిందు
ధరగెల్చిక్రిందు
పఱచుసుధతాబిందు
విడుపలుకులెందు
తొడిబిను  నెందు
లోనగుఘనునందు
ప్రశమదనునందు.

### సంబోధన

మ॥ అవనీపాల సభావహాబహుమహా వ్యాహారహారిప్రభా
భవనీభూతముఖాముఖాబ్జభవ ! సం-పద్ధీర్గుణోదార, దా
రవధూవ్యద్రిపుజాల ! జాలపదగారస్ఫారసత్కీర్తి భాం
ధవ ! శ్రీతిర్మలమంత్రి శేషసచివేంద్రా ! దానసాంద్రాదరా !

కళిక

మఱియు మధురాధీశ - మహితకరుణావేశ !
తరమెఱిగి విబుధేశతతులమను పరమేశ !
సంగీతసాహిత్య సంగ్రహైకస్తుత్య !
సంగరజయౌన్నత్య - సాంద్రద్యుతిసాహిత్య !
కవినిరీక్షణమాత్ర - కలితదానవిచిత్ర !
నవనవప్రియమిత్ర - నవ్యవనికాచైత్ర !
సముదారసద్ధర్మ - సముచితాంచితశర్మ !
విమతసేనామర్మ - వేదిపటుశరధర్మ !

ఉత్కళిక

శ్రీరామపదభజన
సారస్వతాద్యజన
సారళ్యసంప్రాప్త
వైరళ్యరహితాప్త
రక్షణవినిస్తంద్ర
వీక్షలక్ష్మీసాంద్ర
నవ్యనిజమణిసౌధ
భవ్యగుణగణబోధ !

సార్వవిభక్తికము

మ॥ కులరత్నంబవు నీవు. నిన్నెనయుశ్రీ, కొల్వొప్పునీచేత, కీ
ర్తులు నీకై హరియిచ్చు, నీవలన మీఱున్వన్నెయున్వాసి, నీ
కలరున్ సొమ్ములు, విద్యహృద్యమగు నీయందార్జవంబార! చం
చలదృక్పంచశరాంక! తిర్మలయశేషా! పోషితార్యోత్తమా!

అంకితాంకము

క॥ చెలఁగు నుదాహరణంబిది
నలసన్నిభ బాలకవియనంతయ నీకై

వెలయించె దీనిఁ గైకొను
మలఘుసమున్మేష ! తిరుమలార్యుని శేషా !

...లిఖిత పుస్తకభాండారము - ప్రతి - సంఖ్య. R. 126 (M. S. ...తపుఁబ్రతి).

## ఉదాహరణ రచనము

### పోడూరి పెదరామామాత్యుఁడు

...రామాభ్యుదయమును ద్వ్యర్థికావ్యమును రచియించిన ...మాత్యుఁడు 'ఉదాహరణము' కూడ రచియించినట్లు పై ... వ్రాసికొనినాఁడు.

కృతిపతి తన్నుఁ గూర్చి చెప్పు సందర్భమున—

సీ॥ ... ... ... ... ... ... ... ... ... ...
నీవు ప్రౌఢోక్తిని నిర్మించినావు కా
సల్యాపరిణయాది సరసకృతుల

గీ॥ మఱియుదాహరణాది చమత్కృతులను
సంస్కృతాంధ్ర కవితఁ జెప్పఁజాలినట్టి
ప్రౌఢసత్కవి వీవె ధరాతలమున
కలితగుణగణ్య ! పెదరామ కవివరేణ్య !

...తని యుదాహరణము దొరకలేదు. ఈతఁడు తన శివ...దయ కావ్యమును బమ్మెరపోతన మహాకవి వంశజుఁడైన ...మల్లనసోమయాజి కంకిత మొనర్చెను. కృతికర్తయు కృతి... శా. శ. 1678 (క్రీ. శ. 1756) సంవత్సరమునను డిరి. దీనికి ...ం:—

...తాశ్వయుజ కృష్ణదశమీందు వారంబు
వరకు దాక్షాయణీపరిణయంబు
...కృతినాథుఁడై తనరిన గురిజాల
చినమల్ల సోమయాజికి తనూజుఁ

డగు లింగఘనసుతుఁడై నట్టి యజ్ఞన
త్ర్యిభునకుఁ దనయుఁడౌ పార్వతీశ్వ
రునకుఁ దిమ్మమకుఁ బుత్రుఁడయి షోడశమహా
దానముల్సత్త సంతానములును

జేసి వంశవర్ధనుఁడయి సిరుల వెలయు
పేరమంత్రీశ్వరునకుఁ జోడూరిపెద్ద
రాము డెనుబది సంవత్సరములనాటి
ప్రతి విమర్శించి వ్రాసిచ్చె పత్రమునకు.

పైని పేర్కొనబడిన కాలము శా. శ. 1678 ధాత సంవత్సరమునకు సరిపోవును.

---

## ఉదాహరణము - రఘునాథీయము

[పుదుక్కోట రాజగు రఘునాథ తొండమాన్ మహీపాలునకుఁ గృతిగా మహోద్దండకవి బిరుదాంచితుఁడు నుదురుమాటి వేంకనార్యుని పౌత్రుఁడు సాంబశివ కవిరచించినది. ఇది పూర్తిగలభింపలేదు. లభించిన భాగము శ్రీదీపాల పిచ్చయశాస్త్రిగారిచే సంపాదితమైన చాటుపద్య రత్నాకరము తృతీయతరంగము పుటలు (110-111) నుండి గ్రహింపఁబడినది.]

చతుర్థీ విభక్తి

కళిక

మఱియును దుర్జన భర్జన తర్జన పరిచయ కరజయ శరజాలునకై
నరపతి రక్షణ లక్షణ . ... ... నిజశీలునకై
హరిదతి హాటక శాటక ఝూటకకరరుచిర సురుచిరగత్రేజునకై
పరిసర భాసుర భూసుర వాసర ... ...
అధికృత గర్విత గుర్విత రోర్వితలాధిపసాది పదాతివితతికై
మధురిమపూరిత సారిత గీరిత మంగళ ... ...
కవిజనదాన నిదాన నిదానన కరకృత కరకృత వరతేజునకై
అవితతభాషణ పోషణ భూషణ సువదన భువదన ...

నవలాల్కను గలనాట్యపు తళుకై
హావణిలువరుజుల నలరెడు పలుకై
దువలును బూనుక దుముకుచు వడికై ... ...

పంచమీవిభక్తి

శా॥ స్ఫాయద్దంతి ఘటాఘటోద్భవ మదాసారస్ఫురద్వాహినీ
... ... ధరారుహ వరస్తోమా వసంతభ్రమ
ద్గాయత్ భృంగ సమూహానిష్కుటములా దారిన్ సుధీ గేహముల్
... ... ధీరువలనన్ రంజిల్లు నెల్లప్పుడున్.

కళిక

మఱియు విభుల కలన గరిమను ప్రభువలన
... ... ... ... ననివిభువలన
రణధరాదిక చలన, రహిత శౌర్యుని వలన
గుణధరాధిక మిళన కుతుక ధుర్యునివలన

తృతీయావిభక్తి

మ॥ ... ... ... నీ
కరణం బల్కిరి తద్ఘనైక్యమని తర్కజ్ఞాళి నవ్వంబడున్
హారతుల్యప్రతి పాద్యుచేత ... ...

కళిక

మరియును గవులను మనుచును విభుచే
నరులను కవులను నను చును ప్రభుచే
కలనైనను బొంకని ధీరు ... ...
గంట్లెడ గాచిన కైగల దొరచే
గంట్లెడగాచిన కైనగవరుచే
కోటి కులావన గుణవాక్పతిచే
కోటి ... ... ... నిజముగగొలిచే

ప్రజతగఁ బొలిచెన్
దినుసున మనిచెన్
మని మది నునిచెన్
నెనరున దనుచెన్

---

# ఆశ్వాసాంత విభక్తులు

## శబ్దలక్షణ సంగ్రహము

### (పరవస్తు చిన్నయసూరి)

బాలవ్యాకరణమును క్రీ. శ. 1858 లో ప్రకటించుటకు పూర్వము చిన్నయసూరి క్రీ. శ. 1853 లో నీగ్రంథమును ప్రకటించెను. ఇందైదు పరిచ్ఛేదములు కలవు. వాని వివరణమిది—

| | | | |
|---|---|---|---|
| 1. సంజ్ఞాపరిచ్ఛేదము | — | 42 | సూత్రములు |
| 2. సంధిపరిచ్ఛేదము | — | 46 | సూత్రములు |
| 3. శబ్దపరిచ్ఛేదము | — | 214 | ,, |
| 4. క్రియాపరిచ్ఛేదము | — | 118 | ,, |
| 5. ప్రకీర్ణపరిచ్ఛేదము | — | 150 | ,, |
| | వెరశి - | 570 | |

దీనికి మంగళాచరణముగా నీక్రింది శ్లోకములుగలవు.

కరోదర ధృతోద్భూత వనజాతో సనాతనః।
శేషాద్రి శేఖరత్పాద చ్ఛాయాజాయాపతీ స్తుమః॥
పూర్వేషాం లక్ష్యలక్ష్మాణి వికృతేర్వీక్ష్య భూరిశః।
క్రియతే బాలబోధాయ శబ్దలక్షణ సంగ్రహః॥

ప్రతి పరిచ్ఛేదాంతమునను—

"ఇది పరవస్తు చిన్నసూరి కృతంబగు శబ్దలక్షణనామకాంధ్ర వ్యాకరణంబునందు ... పరిచ్ఛేదము-

ఇందున్న మఱియొక విశేషమేమనఁగా, ప్రాచీనాంధ్రవాఙ్మయమున పొడగట్టు సంబోధనేతర విభక్తిరూపములతో పరిచ్ఛేదాద్యములు కనుపట్టుచున్నవి-

ద్వితీయ పరిచ్ఛేదము- కం॥ శ్రీచరణ సరోరుహాలా
మొదలు-సంబోధన
యా చారు విలాసవక్షసంశ్రితజనర
క్షా చరణ దక్షదుష్టని
శాచర కులశిక్ష శేషశైలాధ్యక్షా.

తృతీయ పరిచ్ఛేదము- కం॥ శ్రీగృహమేధికి నతనిధి
షష్ఠీవిభక్తి
కాగమవేద్యునకుఁ ద్రిభువనారాధ్యునకున్
భోగాప వర్గదాయికి
నాగాధిపశాయికంజనాథరపతికిన్.

చతుర్థ పరిచ్ఛేదము- కం॥ శ్రీనయనోత్పల శీతల
ప్రథమావిభక్తి
భానుఁడు కలుషాంధకార భానుఁడు కరుణా
ధీనుండాశ్రిత శుభ సం
ధానుండధ్యుషిత శేషధర సానుఁడాగిన్.

పంచమ పరిచ్ఛేదము- కం॥ శ్రీలోచనాంజనాంక
తృతీయావిభక్తి
శ్రీలలితాధరుని చేతఁ జిరభద్రగుణ
శ్రీలుని చేతన్ దీన కృ
పాళుని చేతన్ వృషాద్రి పాలుని చేతన్.

ఈ ప్రాచీన సంప్రదాయము నెఱిఁగిన వాఁడగుటచే సూరి యీ గ్రంథము చివర నీ క్రింది సూత్రము గావించియున్నాఁడు

"సరూపవిభక్తి నాయక విశేషణంబులతోడ నాశ్వాసాంతంబునందును మీఁదం దదాదిని విశేష్యాంతంబులతోడను మంగళంబార్య లభివర్ణింతురు"

# ముఖలింగేశ్వరోదాహరణము

ఈ యుదాహరణము, కళింగదేశమున ననఁగా నేటి యుత్తర విశాఖమండలమునఁ బ్రాచీన కాలమునుండి ప్రసిద్ధికెక్కిన ముఖలింగ క్షేత్రమున వెలసిన ముఖలింగేశ్వరుని (మధూకలింగ)పై మచ్చ వేంకటకవిచే రచియింపఁబడినది.

అధునాతన కళింగ కవులలో మచ్చ వేంకటకవి చాలప్రసిద్ధుఁడు. ఈతఁడు జలుమూరు వాస్తవ్యుఁడు. క్రీ. శ. 1863 సంవత్సరమున జన్మించి 1904 లో కీర్తి శేషుఁడయ్యెను. ఈతడు 1 వైదర్భీపరిణయము. 2 ఛాయాపుత్రశతకము 3 కుశచరిత్రము మున్నగు గ్రంథములనురచియించెను. వీనిలోఁగడపటిది కుశచరిత్రము. ఇది శుద్ధాంధ్రములో, నిరోష్ఠ్యముగను, నిర్వచనముగను రచియింపఁబడినది. వానిలో మొదటిది. ఇది 1893 సంవత్సరమున నాకాలము నాంధ్ర దేశమున వెలువడిన 'అముద్రితగ్రంథచింతామణి' పత్రికలోఁ బ్రకటితమై, తత్పత్రికాధిపతి యగు శ్రీపూండ్ల రామకృష్ణయ్యగారిచే రచితమైన ప్రశస్తమైన పీఠికతో నలంకృత మైనది. క్రీ. శ. 1904 లో మదరాసు విశ్వవిద్యాలయమున తెలుఁగుభాషకు శాస్త్రోపాధ్యాయ(ఎమ్. ఏ.)పరీక్షకుఁ బఠనీయమైనది. వేంకటకవికి తెలుఁగు దేశమున పేరువచ్చుట కీ కృతియే కారణము.

ముఖలింగేశ్వరోదాహరణమున, కళికోత్కలికు సమానముగ గేయములు గలవు. ఇది క్రీ. శ. 1896 లో పర్లాకిమిడి యందు గజపతి ముద్రాక్షరశాలలో ముద్రితమైనది.

---

# నాగేశ్వరోదాహరణము

ఆంధ్రపత్రిక, భారతీపత్రికాధిపతులు, విశ్వదాత, దేశోద్ధారక కళాప్రపూర్ణ కాశీనాథుని నాగేశ్వరావుగారు కీర్తి శేషులైనపుడు, వారిగుణ గణములఁ గీర్తించుచు కీర్తి శేషులు మండపాక పార్వతీశ్వరశాస్త్రి (1883 - 1941) గారీయుదాహరణము రచించిరి. ఇది భారతి 15 సం-7 సంచిక (జూలై 1938) పుటలు 60-64 లోఁ, బ్రకటితమైనది. సరళశైలితో హృద్యముగనున్నది.

---

# గోపాలోదాహరణము

ఆంధ్రజాతీయ నాయకులును, గీతిసాహితీరసజ్ఞులును, ప్రస్తుతము ఆర్థికశాఖా మంత్రివర్యులునగు శ్రీయుత బెజవాడ గోపాలరెడ్డి గారి వివాహమహోత్సవసందర్భమున కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు రచించిన యుదాహరణము. ఇది ముద్రితము- ప్రాచీన నవీన సంప్రదాయ రచనలయందు సిద్ధహస్తులైన విశ్వనాథ గారి గ్రంథమును గూర్చి ప్రశంసించుట సూర్యుని కాగడాతో చూపుటవంటిది.

ఈ తరువాతను వీరేశలింగోదాహరణము, శ్రీమధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు 'భారతి' యందును, అన్నమాచార్యోదాహరణమును శ్రీ తిమ్మావఝుల కోదండరామయ్యగారు 'త్రిలిఙ్గ' యందును; ప్రకటించిరి. ముద్రణము పూర్తియగుచుండగా నముద్రితమగు మట్లకుమారనంతరాజ ప్రణీత 'కుముద్వతీకల్యాణము' నుండి యీ క్రింది యుదాహరణసూచన కన్పట్టినది.

చ॥ కులగిరి పంక్తిసీసములుగూర్చు, నుదాహరణంబొనర్చు ది
క్కులగజరాజి కందములకున్ గడునూహనొనర్చు గోణిచి
ల్వల దొర చక్రబంధములనై ఖరిమించి, ధరాస్థలంబుధీ
విలసనలీల మట్ల తిరువెంగళ నాయకుఁ డాక్రమించినన్.
ఇట్టిదే మట్లవారి చాటువులయందును కన్పట్టును-

గ్రంథసూచిక:—

కుముద్వతీకల్యాణము. అడయారుపుస్తకభాండాగారమునగలదు.

## బసవోదాహరణము - (సంస్కృతము)

కవి- పాల్కురికి సోమనాథుడు

### ప్రథమా విభక్తిః

మాలిని. జయతు బసవరాజః ప్రాణలింగాత్మపూజః
శరణ దివిజభూజః స్మేరసంవిత్సరోజః
గణపరిషదధీనః ఖ్యాతదానావధానః
సరసమహిమగానః స్వానుభూత్యైకమానః॥

కళికా - హరిగతిరగడ

అపి చ పురాతన నూతన శివగణ పాదోదక పరిల సదభిషేకః
తుపిత విపల్లవపల్లవ జంగమ లింగ సమర్చన నిచిత వివేకః
సతత వికస్వర భాస్వర నిజముఖ మండల ఖండిత రజనీనాథః
కృతయుగ వర్తన కీర్తన నిరసన నిపుణ పవిత్రచరిత్ర సనాథః
ప్రకటిత దర్పక దర్పకరేణు ప్రమథన నిశిత కరాంకుశ హేళః
శుకముఖ మానస మానసకమలాకర విహరణ చణ రాజమరాళః
స్వానుభవాంచిత కూడలి సంగమ సంతత దేవధ్యానాభిజ్ఞః
సూనృత భాషణ భూషణ వాణీ సింహాసన గంభీర రసజ్ఞః

ఉత్కళికా

కాపుళ నారాట ధ్వని నారీరః
శ్రీవిశ్రుత పేశల శారీరః
వ్యతికర నానాగతి నిస్సీమః
శ్రుతి సంధాయి చమత్కృతి భూమః
శ్రుతి ముఖరస్వర సరస సమేతః
స్మృతి నికురుంబ రసాయనగీతః
ప్రముదిత హృద్వర్తన శితికంఠః
శమదమ లాలన గుణితోత్కంఠః

## ద్వితీయా విభక్తిః

శా॥ వేదాంతార రహస్య భేద పిశున వ్యాపార పారంగత
ప్రౌఢ ప్రక్రియ వాక్ప్రపంచ రచనాచాతుర్య ధుర్యాశయమ్
దైవాస్తిక్య నిదర్శన ప్రతిభువమ్ తాపచ్ఛిదా పండితమ్
భాండాగార ధురీణ మత్ర బసవామాత్యం కి మాచక్ష్మహే.

## ద్వితీయా విభక్తిః - కళికా

### ద్విరదగతిరగడ

అపి చ కర తలయుగళ విహిత పుర హారయజన
మవహిత కరణసతత పరిముదిత శరణజన
మహిమకర శశి సరణి విముఖ నిజపవనగతి
మహి పరిషదధిపనిభ వివిధ మధురిమ సుమతి
మతుల కరి హరి కనక మణి గణ గుణిత విభవ
మతివిమమ బహుళతరభవ జలధికలశభవ
మమల నిజహృదయ కృత పరిచయ విదను భవమ్
శమిత నిరవధిక కలివృజిన సహచర భవమ్.

### ఉత్కళికా

నిరతిశయ జనదురిత
నిరసన నిపుణ చరిత
ఘన విషయ రస విముఖ
సనకశుకజనకముఖ
సకల యమి జన విమల
వికసిత హృదయకమల
పరికలన మధుకరం
శరణ జన శివకరం

## తృతీయా విభక్తిః

శా॥ ఆస్థానే శివనాగ సంయమి కరద్వంద్వాంగుళి శ్రేణికా
లీలా లాలన మంథనా ద జనయత్ యః క్షీరధారావళిమ్

తేనా త్యద్భుత కర్మ కర్మఠ మహామాహాత్మ్య వర్ధిష్ణు నా
భాండాగార ధురంధ రేణ బసవామా త్యేన కః స్పర్ధతే.

కళికా - తురగవల్గనరగడ

అపి చ నిగమ సారభూత వీరశైవ దీక్షి తేన
తపన శత సహస్ర సదృశ దేహదీప్తిలక్షి తేన
ఖండితప్రసూనవిశిఖ చాప దండల స్తకేన
మండి తాను భావ శరణ చరణ కలిత మస్తకేన
విదళిత ప్రచండ వివిధ విషమ విషయ గర్జి తేన
హృదయ వివర నివసన ప్రగాఢ లౌల్యవర్జి తేన
నీలగళ విశిష్ట భక్త భవనపుష్య దింది రేణ
భాల నయన విమల హృదయ కమలమధ్య మంది రేణ

తృతీయావిభక్తిః - ఉత్కళికా

యౌవనాళ రాశినిహిత
భూవినుత కటాక్షమహిత
శక్తివైభవాభిజాత
మౌక్తికప్రదానసీత
సాంగభక్తవృషభనిత్య
రంగవల్లినియమకృత్య
దృష్టసాద్భుతక్రమేణ
దుష్టదళన విక్రమేణ

చతుర్థీవిభక్తిః

శా॥ వేదాంతోదిత వీరశైవసమయాచారవ్రతప్రక్రియా
చర్యాదేశికసార్వభౌమ మహిమప్రభ్రాజిష్ణవే జిష్ణవే
భాండాగారధురంధరాయ బసవామాత్యాయ చేతస్సదా
జాగ్రత్కూడలి సంగమేశ్వర మహాదేవాయ తస్మై నమః.

కళికా - హరిగతిరగడ

అపి చ గౌతమకణాదకుంభజచ్యవనముఖ్యముని ... సద్మనే
తపనవహ్నిహిమభానులోచన త్రిపురవైరిగణభావితాత్మనే
కరతలస్థనిఖిలాండమండలి ప్రకటకందుకసదావిహారిణే
కరటిదైత్యఘనతుంగమస్తక స్ఫురిత మౌక్తికనికాయహారిణే
కుసుమబాణశితబాణసంహతి గ్రసనధీరగుణసారశోచిషే
వసుమతీప్రముఖభూతచేతన ప్రదదయామయకటాక్షరోచిషే
వితతపాతక సమూహసానుమద్వితతినిర్దళన వజ్రబాహవే
శ్రుతిసముత్కర సదావిరోధకృత్స్నమయబౌద్ధముఖచంద్రరాహవే.

ఉత్కళికా

రుచిరరత్నమహనీయహాటక
ప్రచురరూపజవసత్త్వఘోటక
త్వరిత ధూతసృణిపాతధారణ
స్ఫురిత దానజలగంధవారణ
ప్రథిత వస్తుపరిపన్నిరంతర
ప్రథమమహామహిమకారణాంతర
స్మితపరిస్ఫురిత భక్తచేతసే
స్తుతివచోముదితవహ్నిరేతసే.

పంచమీవిభక్తిః

శా॥ చేతః కీలిత సంగమేశ్వరమహాదేవాలికప్రస్ఫుర
జ్జ్వాలాజాలజటాలవహ్నిశలభాకారప్రసూనాంబకాత్
భాండాగారధురంధరాద్బసవనామాత్యాత్సుపర్వావలీ
చూడాఘృష్టపదారవిందయుగళాన్నైవాపరం దైవతమ్.

కళికా - హరిగతిరగడ

అపిచ జగత్త్రయకర్ణసుధారస కుల్యాంచితసూనృతజల్పాకాత్
కుపితాంతర్గతరిపుషడ్వర్గమహోత్కటమస్తకతట కుట్టాకాత్
పరవనితాజనభాసురముఖమండలవీక్షణవిధిజాత్యంధాత్

నిరతిశయానుగ్రహాశితఖడ్గలతా పరిలూనపునర్భవబంధాత్
కన్నడబ్రహ్మణ్యకరుణాదుగ్ధార్ణవ సంవర్ధనరాకాచంద్రాత్
కిన్నెరబ్రహ్మయ్యపురహారగోష్ఠీ సల్లపనాకర్ణనని స్తంద్రాత్
లాలితసకలపురాతనగణవా జ్మణిముకురప్రతిబింబితరూపాత్
లీలాలాలసరసమణిచంచల నయనాంచల శితవిశిఖదురాపాత్.

ఉత్కళికా

ఆశాజలసుతశిఖరిసమూహా
క్లేశతిమింగిల మిత్రగ్రాహా
స్వకళత్రసముత్కరనవఫేన
ప్రకటితబాంధవ మండలమీన
వ్యాధిపరిషదుత్తుంగతరంగ
క్రోధవిజృంభణఘోరభుజంగ
స్ఫురదురుతరభవ జలధివహిత్రాత్
దురితలతాచయలవనలవిత్రాత్.

షష్ఠీవిభక్తిః

శా॥ చిద్వ్యోమస్మయమానశీతకిరణోద్యోతత్సుధామాధురీ
నిర్వృత్తిస్నపనప్రమోదభరిత శ్రీనీలకంఠాత్మనః
ఉన్మీలద్గుణ రత్నరోహణమహా శైలస్యతస్యప్రభోః
భాండాగారధురంధరస్య బసవామాత్యస్య దాస్యంభజే.

కళికా - హరిగతిరగడ

అపి చ శరనీహార హారమలయజ భసిత సితదివ్యదేహాస్య
కుపథచరదుర్భావ భావ భవమదవిహృతి వ్యాదిసుసన్నాహాస్య
సంగమేశ్వర నిహిత హితమధుర సంగీత గీతానుభావస్య
జంగమ మనస్సంగ సంగతేహాదావ దావ ప్రభావాస్య
భక్తిమహిళాశ్లేష జనిత మేదురవిపుల పులకసంయోగస్య
ముక్తిసౌఖ్యాధాన దాన విద్యా నిరత రతమహోద్యోగస్య
పరిచితసుధాసార-సార మాధురిమనికృతి కృతిచణ వచస్కస్య
ధరణి దిగ్వియదతల తలనిబిడ శశికరనికర నిభయశస్కస్య

ఉ త్క ళి కా - ద్విరదగతి

నిటల లోచన భ క్తవాత్సల్య కల్యాణ
కటక సీతావాస నిస్సీమ కల్యాణ
గోచరాంచిత వపుర్విస్ఫూర్తి మడివాలు
మాచయప్రభు దీర్ఘనయనాంచితోత్కళ
కోపప్రసాద (భాజన) తావిధాక్రాంత
దీపిత ప్రథమానభక్తి వినయాత్యంత
భారవైదిక సువిశ్రుత శివాచారస్య
సారజంగమ సూక్తి మణికర్ణపూరస్య.

స ప్తమివిభ క్తిః

శా॥ ఓంకారాంకుర వేద పల్లవ లసత్పంచాతురీ మంజరీ
తత్త్వామోద నితాంతలుబ్ధ శరణానీకేద్ధపుష్పంధయా
యాసా నాదలతా తదీయ సుమమారామాభి రామస్థలే
తస్మిన్ శ్రీబసవాహ్వయే గుణనిధౌ కింవా న లోకోత్తరం.

క ళి కా - మధురగతి రగడ

అపిచాధారనురంగ జ్ఞాతరి
సుపథ పథిక చిత్సుఖ సంధాతరి
వర్గచతుష్టయదాపన శీలిని
దుర్గతి నిరసన కరుణాశాలిని
శరణ పదాబ్జ పరాగలలామని
దురిత నిరాస ధురంధర భూమని
వేదవిరుద్ధాచార పరిద్విషి
నాద సుధాప్రీణిత పురవిద్విషి.

ఉ త్క ళి కా

సురగిరి మందర
నిరుపమకందర
ఘనతర చందన
వనచయనందన

మహిళా సహచర
విహారరత ఖేచర
లాలిత నామని
కీలిత సామని

సంబోధనవిభక్తిః

శా॥ మూలాధార వికస్వరాంబుజ వనీమధ్యస్ఫుర ద్దీచికా
యాతా యాతవినోద పేశలమతే ! చిద్వ్యోమ శీతద్యుతే
సంసారార్ణవ కర్ణధార ! కృపయామాంపాలయ ప్రత్యహం
భాండాగార ధురంధరేశ ! బసవామాత్యేశ చూడామణే !

కళికా - ద్విరదగతి

అపి చ పాలిత వీరశైవవ్రతాచార
కృపణ జనరక్షణ కృతచరణవ్యాపార
సితయశః కర్పూర వాసిత బ్రహ్మాండ
మితిరహిత కిల్బిషాంబుజ షండ వేదండ
భుజగవర సుర గరుడ ఖచరకిన్నరసాధ్య
నిజగుణశ్రవణతోషిత పండితారాధ్య
శతమఖతరుస్ఫీత గణపరిషదుత్కంఠ
తత వితత ఘన సుషిర కీర్తిత శ్రీకంఠ

ఉత్కళికా

శుకముఖ మనోగమ్య
వికచగుణ గణ తామ్య
దల్లమప్రభుసత్య
సల్లిపనసాంగత్య
సాధితస్వాత్మాన్వ
బోధ నిజసద్భావ
శివతత్త్వ విస్తార
భక్తి పథనిస్తార

సార్వభక్తికమ్

శా॥ యస్సంగీతనిధిర్యమామహర భవం యేనార్చితమ్ సూనృతమ్
యస్మైస్వస్తి యత స్తదీయముదభూత్ యద్వీరశైవవ్రతమ్
యస్యాపాంగ సహోదరీ చ కరుణా యస్మిన్మహాత్మ్యాధికం
సత్వం త్రీణిజగంతి పాహి బసవామాత్యేశ చూడామణే!

ఆర్యా॥ శ్రీబసవరాజగుణమణి
ఖచితం జయతాత్ సువర్ణమేతత్
సోమ సుకవినారచితం
హృదయాభరణం సదాముదాహరణం

గ్రంథసూచిక:—

1. ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారము - చెన్నపురి - సంఖ్య డి. 9564 (Descriptive Catalogue of Sanskrit Manuscripts Vol xviii Stotras. 2. Prsamsa Stotras Page 6801)

2. ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక-సం. 32. సంచిక-3-4 స్వభాను-శ్రావణ కార్తికములు. (81-88) పుటలు. శ్రీ బండారు తమ్మయ్య నిడుదవోలు వేంకటరావు, ఎమ్. ఏ, గార్లచేసంపాదితము.

3. కన్నడ భావలో ప్రకటితము. శరణ సాహిత్య గ్రంథమాల. 2

పైని వివరించిన పరిషత్పత్రికాప్రతి ననుసరించి, కీర్తనకేసరి బి. శివమూర్తి శాస్త్రిగారిచే ప్రకటితము. ఈగ్రంథము బెంగుళూరు, వీరశైవసాహిత్య భాండార మున లభించును.

---

## ఉదాహరణలక్షణము

గౌరన - లక్షణదీపిక - లేక ప్రబంధదీపిక

ఓజః కాంతిగుణోపేతైః గాడరీతి సమన్వితైః
అష్టభిః కథితైః పద్యైః కలికోత్కలికాక్రమైః
పద్యేనసవమేనాంతే హృద్యం సర్వవిభక్తితః
జయేత్యుపక్రమంపూర్వైరుదాహరణముచ్యతే
అత్ర సర్వాణి పద్యాని నేతృనామాంకితాని చ
శక్వర్యాదీని బద్ధాని మాలినీవృత్తమాదిమమ్

—ఇతి ప్రబంధదీపికాయామ్ - తృతీయప్రకాశః

ఆద్యోదాహరణా దీనా ముద్దిష్టానాం యథాక్రమం
లక్షణం క్రియతే సమ్యక్పూర్వాచార్యాను సారతః
యత్రాదౌ క్రియతే పద్యం కలికోత్కలికాదితః
విభక్తిః ప్రథమం పశ్చాత్ ఏవం సంబోధనాంతిమా
ద్వితీయాప్రముఖాస్సప్తక్రమేణస్యు ర్విభక్తితః
శక్వర్యాది మహాచ్ఛందో నిబంధో యత్ర దృశ్యతే
పద్యే పద్యే క్రమోపేత నేతృనామవిభక్తియుక్
జయేత్యాది పదోపేతం మాలినీవృత్త మాదిమమ్
కించాద్యా వా విచార్యా వా కలికాష్ట దళాన్వితా
కలికాత్తోద్యమాత్రావా కించి దూనాపి సోజ్జ్వలా
విభక్త్యాభాస సంయుక్తా చతుర్థావా సుశోభనా
భవేదుత్కలికోపేతో పూర్వోక్తాంకాస్యతే ఉభే

—పంచమప్రకాశమ్

ఉదాహరణమాత్రస్య స్యాద్విభక్త్యష్టకా యథా
సంస్కృతాద్యష్ట భాషాఢ్యా ఉదాహరణ మాతృకా
ఉదాహరణ మాత్రాస్యాత్ యథా సంబుద్ధివర్జితా
తదాస్యాత్ శ్లథరీనామ్నా సర్వత్ర పరితోషితా
ఉదాహరణ మేవంస్యాత్ యదుత్కలికయా వినా
కల్యాణీతి తదానామ్నా విఖ్యాతా భువనాంతరే
యదుదాహరణం ఖ్యాతం భవేత్కలికయా వినా
ఉత్ఫుల్లకమితి ఖ్యాతం నామ్నాచాటు విశారదైః

(మదరాసు ప్రాచ్య లిఖిత పుస్తకశాల. సంఖ్య 12951. (సంస్కృతశాఖ)

# చిక్కదేవరాయోదాహరణము [1] (సంస్కృతము)

తిరుమలాచార్యుఁడు

[ఈ చిక్కదేవరాయోదాహరణము మైసూరి రాజులలో నగ్రగణ్యుఁడును, స్వయముగ కవియు, పండితుఁడునగు చిక్కదేవరాయుని పై రచితమైనది - చిక్కదేవరాయుని కాలము 1704 - 1732. ఈతని కాలమున చిక్కుపాధ్యాయుఁడనియు, తిరుమలాచార్యులనియు నిరువురు ప్రసిద్ధ పండితులు కవులు కలరు - వారిలో చిక్కదేవరాయయశోభూషణము వ్రాసిన తిరుమలాచార్యుఁడు దీనిని వ్రాసినట్లూహింపఁదగియున్నది.]

ప్రథమావిభక్తి:

జయతి మదనరూప - శ్చారుకీర్తిప్రతాపః
సతతరచితరంగ - స్స్వామి సేవానుషంగః
సమదరిపువిభేదీ - సర్వవిద్యానుమోదీ
మహిసురి చిక దేవ - క్ష్మాపతిర్భవ్య భావః

కళికా [2]

అపిచ నృసింహ స - మర్చనశీలి
శ్చపలేతర వర - సదవనలోలః
పాపవిదూరి త - పావనకీర్తి
శ్చాపవిదారి త - శాత్రవమూర్తి
శ్శమితోద్ధత ఖల - జన సంభూతి
శ్శమసుర భూసుర - సాత్కృతిభూతి
స్సమిదుద్భట భట - సదయస్వాంత
స్సమ సంశిక్షిత - సకలాశాంతః

ఉత్కళిక [3]

గురుతరధైర్య
స్థిరమతి ధుర్య

---

1. ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారము - మద్రాసు. సంఖ్య డి 1611 (తెలుఁగు) ప్రతిననుసరించి లిఖింపఁబడినది. ఇది తాళపత్రప్రతి. అచ్చటచ్చట గ్రంథపాతములు గలవు. గ్రంథాంతమున గ్రంథము లిఖింపఁబడిన కాలముగాని వ్రాయసగాని పేరుగాని లేదు. శీర్షిక 'చిక్కరాయోదాహరణము' అని వ్రాఁతప్రతిలోఁగలదు.

2. కలిక. వ్రాత ప్రతి. 3. ఉత్కలిక. వ్రాత ప్రతి.

స్ఫురదురు తేజః
పరమమహీజః
కవనీయగుణ
స్తవవాక్యచణః
స్తుత ధర్మగుణః
కృతభూరిరణః

## ద్వితీయావిభక్తిః

శా॥ ప్రత్యర్థిక్షితజాపగా వశపతిత్యక్త్వాయశః కైతవా
గంగా శ్రీచిక దేవరాయమగమజ్జన్యే నివాసం పితుః
శ్రీశ్చాలింగతి తేన బాడబమివక్రోధాగ్నినా శార్జినా
పీతం ద్విన్మహిళాశ్రుభిస్స్వపితరం సంపూరయంతం ముదా.

## ద్వితీయావిభక్తిః - కలికా [1]

అపి చ బంధుర భర్మ - హార్మ్య సంచారిణమ్
స్వవద నమ్రనృపాల - జాల శుభ కారిణమ్
ధాత్రి ప్రజానంద - దాయి సంపద్భరమ్
పాత్రదానప్రాప్త - పరమ పుణ్యాకరమ్
చంచలద్విప కర్ణ - చాలితాంభోధరమ్
పంచబాణవిధూత - భామా (మనోహరమ్) సమాదరమ్
పంచాననావార్య - పటుశౌర్య మండనమ్
చంచన్మదాటోప - శత్రురాట్ ఖండనమ్

## ఉత్కళికా

మదవారియుక్తస
మ్మదకారి దంతి సం
వలదశ్వహోధ సం
కులఘోరయుద్ధ సం

1. కలిక. ప్రా-ప్రతి.

గత శత్రు రక్త రం
జితభూమి భాతరం
గయుతచాపోజ్జ్వలమ్
నయన ధూతోత్పలమ్.

### తృతీయావిభక్తిః

శ్లో॥ యే భూపాశ్చరణం భజంతి కృతినో దత్తాఖిలోపాయనా
యే భూపాశ్చరణం భజంతి సహసా నిర్వక్రదోర్విక్రమాః
తే సర్వేఽపి యథోచితక్రమమిదా శ్రీ చిక్కదేవావనీ
[1] భర్త్రా భోగభుజో భృశం విరచితాః స్వస్థాన ఏవాద్భుతమ్.

### కళికా

అపి చ రిపుచరిత్రగాత్ర - హారిభూరి సింధురేణ
నిపుణ కృపణ లోక శోక - నిరసనరసబంధురేణ
విమల కమల పత్రమిత్ర - విపుల చపలలోచనేన
కుమత విమత పత్ర చిత్ర - ఘోరనీర నేచనేన
చరణ శరణ వీరవార - జాత శీత వీక్షితేన
భరిత చరిత పుణ్య గణ్య - భాతి భూతిలక్షితేన
విహిత మహిత యుద్ధ శుద్ధ - విదిత గదిత ధీగ్రహేణ
సహిమ మహిమ సాంద్ర చంద్ర - సౌమ్య రమ్య విగ్రహేణ.

### ఉత్కళికా

రూపవిజిత వీరసేన
భూపతనయ భీమసేన
తులితమహిత భూరిసేన
చలితసమద శత్రుసేన
జవహృత తస్మయోద్గమేన
జవనహయ తురంగమేన

1. భర్త్రా. త్రా-పా.

నియుతనియత బంధురేణ
నయకళా ధురంధరేణ

### చతుర్థీ విభక్తిః

స్వస్తి ... ... ... ... శ్రీ చిక్కదేవకుమా
1 భర్త్రే మన్నెరగండ మన్నెరవిభాళాంకాయ బోభూయతాం
ద్దానే జాంకుశ మర్తుబాంక మకరతోరణీ వరాహధ్వనత్ (?)
భేరీ సింహలలాట ముఖ్యబిరుద భ్రాజిష్ణవే జిష్ణవే

### క లి కా 2

అపి చ నూత్నరత్నఖచిత - హారన్యరచిత తోషణాయ
విపులతర సమస్తదాన - విహితవిబుధ పోషణాయ
భూమిపాల మౌళిమణివి - భూషితాంఘ్రినాయకాయ
సామభేద దండనీతి - సాధితారినాయకాయ
కులధరాధరాభిరామ - కుంజరేంద్ర జాలకాయ
విలసితాననాబ్జ భృంగ - విభ్రమప్రదాలకాయ
పర్వచంద్ర చంద్రికావి - భాసికీర్తి మండనాయ
సర్వదేవతా వితాన - సన్నుతారి ఖండనాయ.

### ఉ త్క లి కా 3

సమర సమయ విహితమాయ
విమత కుమత రాడపాయ
కరణపటు తరోగ్రసాయ
కరణకరణ చణదుపాయ
ఫలిత మహిత జయనికాయ
విలస దతిమనోజ్ఞ కాయ
కలిత వివిధ భూషణాయ
లలిత సరస భాషణాయ-

---

1. భర్త్రే, ప్రా-పా. 2. కలిక, ప్రా-పా. 3. ఉత్కలిక, ప్రా-ప.

### పంచమీవిభక్తిః

రాజశ్రీ చిక దేవపార్థివ మణే ర్వీరప్రతాపాప్త ది
గ్రాజ వ్రాత మనోభయంకర మహారాజాంక రారాజతః
రాజాద్యుత్పరమేశ్వరాంగ ఘననాద్రాజాధిరాజాంక నా
దస్త్యం తెంబరగండ చండ బిరుదాన్నాన్యో వదాన్యో నృపః.

కలికా [1]

అపి చ యోషామనోహారి సౌందర్యత
స్తపనీయ మయ ధరాధర భూరిధైర్యత
స్తరణినందన వినిందన మహౌదార్యత
స్సర సల్లోకైక రక్షణ కార్యధుర్యత
స్సకల సంసదుపాస్య సారసౌజన్యతః
ప్రకుపిత ప్రతివీర భయ దహయజన్యతః
పునరుల్లసిత దేవ - భూదేవమాన్యతః
కనదురు క్రమ పరాక్రమ చక్రమాన్యతః

ఉత్కలికా [2]

శతధృతి మత్యా
దృత ఘనసత్యా
దరరణ కృత్యా
దరభట నుత్యా
ద్భుతపర మాయా
దితసదుపాయా
దిమగణనీయాత్
దమమహనీయాత్

### షష్ఠీవిభక్తిః

రాజశ్రీ చిక దేవరాయనృప తేః సర్వోర్వీపతుస్తుమా
భృద్వర్గః కిమభంగసంగర హితోద్యోగస్సపక్షోఽజని

9. కలిక, వ్రా-ప. 10. ఉత్కలిక, వ్రా-పా.

అహన్యయాదపతత్కథంను నదివం నోచేదుదగ్రాగ్రవా
దభ్యేత్యోత్కట పాదఘట్టన చలత్ సర్వాంసహా మండలః

కలికా [1]

అపి చ విక్రమార్క శక్రహరి భూరివిక్రమస్య
కపి వరధ్వజాతి చిత్రకరశరాసన శ్రమస్య
కుండలీంద్ర దర్పజలధి కుంభజద్భుజాయుగస్య
చండభాను మండల ప్రచండ భయదసంయుగస్య
చంద్రభానిభాసమాన-చామరాళి వీజితస్య
సాంద్ర చంద్రమిళిత గంధసారహృదయ రంజితస్య
గండ మండలాభిరామ - గండ గంధ సింధురస్య
కుండలప్రభావిభాసి - కుంతలాళి బంధురస్య

ఉత్కళికా [2]

విదితశాస్త్ర సద్రహస్య
గదిత నాటకప్రశస్య
మానజయ రమానమస్య
మాననిజభుజాయుగస్య
నంతవైభవార్జితస్య
మంతకమణి కృతవయస్య
భావరత్న కుండలస్య
ధావితారి మండలస్య

సప్తమీవిభక్తిః

జంఘాల ... మికావిశృంఖల మిళత్పుంఖాను పుంఖాపత
త్కంఖా(ఖ్లే)ణోగ్రఖురాగ్రరేణు పటాలాక్రాంతా ఖిలాశాంతరే
శ్రీర్దే .. ...... త్సలా విరహితా మాపుష్పవత్తారకం(?)

1. కలిక, వ్రా-ప్ర. 2. ఉత్కలిక, వ్రా-ప్ర.

### కలికా[1]

అపి చ సామంత రాడ భయప్రదాయకే
విపుల దోస్సార గర్విత దండనాయకే
శ్రిత జనస్వాంత వారిజలోక బాంధవే
తత విజాపుర పురందర దత్తసైంధవే
బరి గోలుకొండరాట్ ప్రార్థితానుగ్రహే
గళితోగ్ర చొక్కలింగమ నాయకాగ్రహే
శిథిలీకృతే కెరియ సింహాసనోచ్చ్రయే
శ్లథవిరోధినృపాలశౌర్య ధైర్యోదయే.

### ఉత్కలికా[2]

హితచర్య భూసురే
రిత వాక్యసాదరే
హితకారి శైలజే
శతతభూతివ్రజే -
దిత సాంపరాయకే
ళిత తిమ్మనాయకే
ష్ట జనతానందితే
త్రిజగతీ వందితే

### సంబోధన

పిత్రోః ప్రాప్తయశాః ఫలం మృగదృశా మత్యర్థమత్నః ఫలం
భ్రాతృః పుణ్యఫలం విశాం జనిఫలం యుక్తేః ఫలం మంత్రిణాం?
అస్మాకం వచసాం ఫలం ప్రవచసాం త్వాం తర్కయామోదయం
వీరశ్రీచికదేవరాయనృపతే తేజోభిరహ్నాంపతే.

### కలికా[3]

అపి చ దివ్యాహారహారి సువ్యాహార
కుపితవైరివిదార ఘోరశౌర్యోదార

---

1. కలిక, వ్రా-పా. 2. క్కలిక, ఉవ్రా-పా. 3. కలిక. వ్రా-పా.

బహుసుతద్విజమాన్య పాలనక్రమమాన్య
మహనీయరాజన్య మాళినుతసౌజన్య
చతురమంత్రినికాయ శంబరాహితనాయ
తత సజ్జనవిధేయ దానజితరాధేయ
నిజబాంధవ నిధాన నీతికార్యవిధాన
రజనిరా డసమాన రాజితతద్యుతిమాన

ఉత్కలిక

సమదసామజరాజ
వితులశుండా రాజ
దతుల బాహాటోప
దితనిజప్రతిభూప
దళితభాస్కర ... ..
గళిత ... ... డంబ
రా ... ... ద్యచ్చార్య
పావనస్తుతచర్య.

యోభూద్రతతి యం చ యేనయోయస్మైన్దధానఃశ్రియో
యస్మాన్నాధిక మేతిభ ర్తుమఖిలంయ ... ... ... ... ...
ఆచంద్రార్క మవక్ర విక్రమ భరైర్య శ్చక్రవాళం ముదా ...
... ... ... ... పాలయ చక్రమేవసుమతీం శ్రీచిక్కరాయప్రభో!

# శివోదాహరణమ్

రామయామాత్యుని కవితాలక్షణసార ఛందస్సునుండి గ్రహింపఁ బడినది-

[ఓరుగంటి రామయామాత్యుఁడు - రాయలసీమకవి. అనంతపుర ప్రాంతము వాఁడు. ఇప్పటికి 200 యేండ్ల క్రిందటి వాఁడు.- ఈకవి కవితాలక్షణసార ఛందస్సును, సుభద్రానరిణయము, శకుంతలాభ్యుదయము అను ద్విపద కావ్యములను వ్రాసి యున్నాఁడు - అవి నేఁడు లభ్యములగుచున్నవి. ఈతఁడు కవిస్తుతిలో కవి చౌడప్పను స్తుతించినాఁడు. ఈతని చరిత్రము కవులచరిత్రకీవర కెక్కలేదు.]

ప్రథమావిభక్తిః

శ్లో॥ జయతి భువనదీపో - చంద్రరేఖా కలాపో
భయదరిపు విభేదః - పార్వతీ సంప్రమోదః
నియమ యమవిశేషో - నిత్యకల్యాణ వేషః
ప్రియధృత ఫణిహారః - శ్రీనగాగ్రే విహారః

కలికా

అపి చ తురంగ తరంగవతీశః
త్రిపుర భుజంగ విహంగ గణేశః
కిన్నర నూతన గీత వినోదః
భిన్నచ నాతప నాతప ఖేదః
పరమ దయాహృదయాంబుజ మిత్రః
... ...పురుష యోగమనిత్రః
ద్విషదురు ధిషణ సుధీషణకేళిః
సుషమా లసదహి విషధరమాళిః

ఉత్కలికా

స్ఫురిత కపర్ది
దురిత విమర్ది
సహజ యశస్వీ
మహిత తపస్వీ

భువన కుటుంబీ
దివన విడంబీ
బ్రహ్మ కాపాలీ
జిహ్మ గమాలీ

ద్వితీయావిభక్తిః

మహాస్రగ్ధర :—

ఈశం బాలేందుమౌళిం - హిమకరధవళం - హేమభూభృ ద్ధనుష్కం
వ్యాలం శూలం చ వీణాం - హరిణమపికరే - ష్వాం కితం శ్రీ గిరీశం
మౌళౌ గంగామపర్ణాం - మహిత వపుషిచ - ర్మ... ద్విపేంద్ర కట్యాం
జ్వాలాశ్రీ భాలనేత్రం - సకల మమృతవి స్ఫార వత్సత్క టాక్షమ్.

కళికా

అపి చ శ్రీనగమార్గ్య విహారం
విపులభుజం విశ్రుతవీహారం
తరుణారుణ శుభతర ఘనజూటం
గిరి తనయాలంకృత తనుకూటం
వరమునిహృదయ నివాతక దీపం
పురుషోత్తమ తను భూషిత రూపం
శరణాగత రక్షణ పరిదక్షం
పరమ దయారస భరితకటాక్షం

ఉత్కళికా

వరద శుభంకర
దురిత భయంకర
కరివర భంజన
తరుణీ రంజన

నమిత పురందర
రమణీ సుందర
మనసిజ దళనం
మునిహృది కలనం

## తృతీయావిభక్తిః

స్రగ్ధర :—

జగత్ సృష్టా బ్రహ్మా - జనితమహిమస్త్వావన విధౌ
ప్రగల్భో దైత్యారిః - ప్రళయ సమయే భర్గ ఇతి చ
సుగీతాయస్మిన్ సం - స్తుతి మహిత వస్తుప్రతికృతా
నగాధీశేన శ్రీ - నగ విహారణా - నందరుచినా

### కళికా

అపి చ మృగపతినేవ పంచాననత్వేన
విపుల భుజగేన ధృతవిషధర భరత్వేన
కనకాచలేనేవ దివిజాశ్రయిత్వేన
... (పాదములోపము)
పురుషోత్తమేనేవ భువన భరణత్వేన
కరివరద కరేణేవ వరదదానత్వేన
విమల చిత్తేనేవ ధృతహంస వర్ణేన
సమరస్థలేనేవ భూతసంకీర్ణేన-

### ఉత్కలికా

హతదక్ష యాగేన
జితకోపరాగేన
పరతత్వ రూపేణ
పరిహృత్యపాపేన
కరుణా కటాక్షేణ
శరణాగత రక్షేణ

దమితపద్మ భవేన
శమిత చిత్తభవేన

చతుర్థీవిభక్తిః

శ్లో॥ గ్రైవేయద్యుమణిద్యుతిస్ఫురితహా - రేణేవ రత్నప్రభా
సౌవర్ణోజ్జ్వలభోగి భోగపటల - జ్వాలాజ్వలన్మూర్తయే
శ్రీవాణీవిలసద్వచః స్తుతిమతే - శ్రీశైలసింహాసనే
దేవేంద్రాదామరపూజితాయ భువనా - ధీశాయ తుభ్యం నమః.

కళికా

అపి చ మునిజనమనోఽహంకారరూపాయ
విపులమణికటక పరివృతహేమచాపాయ
త్రిపుర (పుర) దహనసంశ్రిత కాలనేత్రాయ
చపలనయనార్ధ సంశ్రయ దివ్యగాత్రాయ
దివసకరహిమకర ప్రవిమలాపాంగాయ
నవసుధారసరసార్ణవ విప్రసంగాయ
కరకలితశూల సంతుపిత ప్రతివీరాయ
ఉరగపతికటక విస్ఫురితకేయూరాయ.

ఉత్కళికా

భవభీతమునినాయ
క విభూతికరసాయ
క మనోహరవిధాయ
క మహేంద్రవరదాయ
క లసద్గుణవిధేయ
బలదానవాజేయ
నుతదివ్యరూపాయ
హృతపుష్పచాపాయ

### పంచమీవిభక్తిః

శ్లో॥ కపాలే భిక్షాన్నం కలయతి జగత్కంటకరిపుమ్
సుపావంసంగ్రామం క్షపయతి సమస్తశ్రుతివరః
కృపాదృష్ట్యా ధన్యం కృపణమకరోచ్ఛ్రీనగపతిః
ప్రపద్యే తస్మాద్యప్రతిమసుఖసంపత్తిమనిశమ్.

కళికా

అపి చాంధకదనుజాధిపహరణా
దపగత కర్మమహామునిచరణా
దపి హిమకరసంయుత ఘనజూటాత్
వరహేమద్యుతి హర్మ్యసుకూటాత్
వరపుణ్యామనోహర నిజరూపాత్
స్మరఫల ... ... ...ధరుపమపాతాత్ (?)

ఉత్కళికా

హతమదసింధుర
ప్రతిబలబంధుర
మహితజటాంతర
సహితదిగంతర
సురరిపుభంజన
తరుణీరంజన
పరమదహేళాత్
నిరుపమహేళాత్.

### షష్ఠీవిభక్తిః

శ్లో॥ పటహేపంకజలోచనశ్రుతిధరా బర్హిర్ముఖాః పద్మభూ
ర్ఘటితస్తాళధరత్వమజ్జదివౌకస్త్వాతదావాశినా (?)
పటువీణామృదువాదినీ సహితర బ్రాహ్మీవృషోమర్ధళే
నటనం శ్రీగిరినాయకస్య కరుణానందాస్పదం సర్వథా.

కళికా

అఖిలభక్తజనవతంస - రిపుజనోష్ణకరకరస్య
విపులజలధిలోకనస్య - విస్మృతైకజలధరస్య
సరసహృదయసరసవిచర - చారుహంసనాయకస్య
భరిత హిమసమగ్రహేమ - భవ్యదివ్యగాయకస్య
తపిత హృదయశిశిరసమయ - తరుణిఘృణిసమాగమస్య
జపిత మునిమనః ప్రసన్న - సన్నతక్రియాగమస్య
శ్రీగిరిప్రసన్న హార్న్మ్య సేవనైక భావనస్య
భోగిభోగరత్నదీప - భువనభవనపావనస్య.

ఉత్కళికా *

దివసకరరుచిరనిజకర
పవనసఖదివిజగణనం
కరకలితకుసుమపరిధృత
చరణసరసిరుహపరిణిత
సురదనుజమనుజమునిగణ
దురితపరిహరణచరణగుణ
కమలజముఖవినమితస్య
కమలనయనసన్నుతస్య

సప్తమీవిభక్తిః

స్రగ్ధర ॥ దేవే దేవేంద్రచిత్తస్థిరనుత విలసచ్ఛ్రీగిరౌ సత్ప్రభావే
భావే కైవల్యసత్త్వే ప్రకట గుణ గణస్ఫారసంసారపారే
భావాతీతద్విజేంద్రప్రకట-శయసౌభాగ్య కృష్టార్ధవామే
భావజ్ఞే చంద్రమౌళౌ పరిణమతి మనః ప్రస్ఫురత్యోర్యరులింగః

---

వ్రాతప్రతి యందధికభాగము :—

ఉత్కళికా

* [శ్రీపర్వతాధీశ
పాపరూపవినాశ
కిన్నరేశ్వరమిత్ర
సన్నుతోజ్జ్వలగాత్ర]

కలికా

అపి చ గజాసుర హరణవినోదే
కపట వటుక్రమకారితవాదే
దురితభయంకర తుహినకరాంకే
పరమదయాకర పరిహృతశంకే
సరసిజ భవమస్తక కరధారే
నిగమసరసిసన్నిహిత సురూపే
సగుణ నిర్గుణ సంశ్రయ బహురూపే.

(పాదము లోపించినది).

ఉత్కలికా

మౌళిసుందర
హేలామందిర
గంగాలంకృత
భృంగీఝుంకృత
కలహంసీరథ
పులినమనోరథ
కలన విహారే
లలితోదారే

సంబోధన

శ్లో॥ శ్రీమచ్చంద్రకళాకలాప! మహిత-శ్రీశైల చూడాంక! నానామాధుర్యగుణైకధామ! పరమా-నందస్ఫురద్రూప! సుత్రామాలంకృత పాదపంకజ! పవిత్ర స్తోత్ర సత్పాత్ర! గంగామౌళీ! విజయోఽస్తు తే త్రిభువన-త్రాంతైకకీర్తే శివా!

కలికా

అపి చ విద్యుత్ప్రభాయిత బోధహృద్దీప
విపులాధిభూతసంవృత విరాణ్మయరూప
లింగ సంగత పీఠలీనసూక్ష్మ శరీర
మంగళాయతమహామాయాత్మ సంసార

యజనాదిషట్కర్మ యమికృతానుష్ఠాన
రజతాద్రి ముఖ మనోరమ్య కేళీస్థాన
దూరీకృతవ్రాత దురిత దుఃఖవ్రాత
గౌరీమనోహరాకార భావాతీత

ఉత్కళికా

శ్రీపర్వతాధీశ
పాప రూప వినాశ
కిన్నరేశ్వరమిత్ర
సన్నుతోజ్జ్వలగాత్ర
నందీశవరయాన
బృందారకానూన
శైవాభిరతయోగ
భావమయుగత రాగ.

సార్వవిభక్తికము

శ్లో॥ నిత్యస్త్వాం కలయే భవంత మభవమ్ నేతా విధాతా త్వయా
స్తుత్యా యచ్ఛ్రుతిమౌళిభిః కృతరయం తుభ్యం ప్రసన్నాత్మనః
ప్రత్యారంజగతోఽజనిస్త్రి భువనః బ్రహ్మాదయో దేవతా
భృత్యాస్తే త్వయి మన్మనః కలయతే శ్రీశైలసింహాసనః

ఆంధ్రసాహిత్య పరిషత్పుస్తకభాండాగారము. తాళపత్ర సంఖ్య 4478 నుండి గ్రహింపఁబడినది.

---

# పరిశిష్టము

## భోగావళి

'మొదల నొక్క పద్యంబు చేయ, వెనుక నెనిమిది ఱేకులైనఁ బదాఱుఱేకులైన గలుగఁ జెప్పిన గద్యయు, పాదద్వయంబునకు నొక్క స్వరంబు ప్రాసంబుగా నాఱుపాదంబులనొండె నాలుగు పాదంబులనొండె నెసరించిన కళికయుం గలుగ నెనిమిది కళికలు, నెనిమిది గద్యలు చెప్పవలయు నదియుంగాక, పదాఱు కళికలు, పదాఱు గద్యలుం గలుగనైన రచియింపవలయు; నవి చెప్పుచోట నాయకాశీర్వాదంబును, అతని వితరణ విభవభోగాది గుణంబులు గల్గునట్లుగా దేవతలకైనను, మనుష్యులకైనను జెప్పవలయు - పద్యంబు మొదలను, అవధారు రాయో దేవ, విజయీభవాది శబ్దంబులుఁ బ్రయోగించునది - దీనిం బద్యంబునడుమం జెప్పవలదు.

సీ॥ నవ రసరుచిరపల్లవములు పదియాఱు
గలిగిన నెనిమిది గలిగియైన
తనరిన గద్యము లెనిమిది యొండేని
నెనిమిది యొండె పద్యము విచిత్ర
తన చతుష్కంబున, దళషట్కముననైన
జెలువాఱు కళికలు చెన్నుమీఱ
శృంగార ముఖ్యమై జీవరాశికి శ్రవ
ణానందకరములై యతిశయిల్లి

గీ॥ త్యాగభోగాది గుణగణ యోగమతికి
నాయకాశేష విదితవర్ణముల రాజ
వరుల కొండెను దేవతావరుల కొండెఁ
జెప్ప భోగావళీ నామ మొప్పు మిగుల.

అందులకు లక్షణం బెట్టిదనిన—

శా॥ శ్రీమచ్చంద్రమరీచి చామరకళత్రీభూత వామాంగ గం
గా మాళీమణి మానసస్మిత లసత్కంజాత, సందీప్త ని
ర్ధూమజ్వాల విశాలబోధమయ సంతుష్టాంతరంగ ప్రియో
ద్దామ శ్రీగిరి కంధరజ్వలిత రత్నశ్రేణి దీపాంకురా!

గద్య :- విజయీభవ! భవభయంకరా! త్రిభువనాలంకార నిజకటకమణి కిరణ స్ఫురిత కల్లోల మాలికాందోళనా ఖేల కల హంస బకకారండవ సారస చక్రవాక భ్రమణ మధుకరకలిత శ్రీశైల కేళీలోల గంగాతరంగిణీ తటఘటిత నవ సహకార పూగపున్నాగ నాగకేసరవకుళ జంబీర మందార సురభి కుసుమ విసర మకరందానంద భృంగి సంగీత కిరణ కేళీసల్లాప మలయపవనప్రేరితా సౌరభ్య సముదితప్రమోద సదమల చంద్ర చందనానులిప్త కుచతట ప్రకట ముక్తాహార సౌగంధి కమలా లాలిత గిరితనయాలింగన సంభోగ పరిశ్రాన్త అనంత వజ్ర వైడూర్య మరకత సుకుమార రమ్యాచల వివిధ శిఖరముఖరిత మణిమయూఖమాలికాప్రభాభాసుర వివిధ రత్నమయ త్రిభువనైక సామ్రాజ్యపూజ్య సింహాసనాసీన కంబళాశ్వతరుతుంబురు నారదాది వివిధగాయకభృంగిరిట వివిధ గాంధర్వాప్సరో నృత్య వాద్య వినుత వీరత్రిపుర భయంకర విపులయశంకర పరమ దయాకర సరసి నిశాకర గరుడధ్వజ ప్రియ వృషభధ్వజ'—

యీక్రమాన పదాలు గద్యలు పదాలు కళికలు చెప్పనగు.

### బిరుదావళి

(కావ్యాలంకార చూడామణిలోలక్షణము. చతుర్థోల్లాసము)

### బిరుదములు

కం॥ బిరుశబ్దంబు విరోధో
త్కరము మహారాష్ట్ర భాషతత్పద విధులన్
బిరుదములనఁ జనువానిన
ధరబిరుదావళి (యనంగ)యొనర్పఁ దగునండ్రు బుధుల్. 25

చ॥ అతుల కులక్రమాగతములై భుజవిక్రమసంభవంబులై
ప్రతిపదసార్థకంబులయి పార్థివ కర్ణకఠోరకంబులై
వితరణ శబ్దపూర్వపృథివీవర చిహ్నములై తనర్చు న
ద్యుతబిరుదాళిచేత బిరుదార్థము చెప్పుట యొప్పు నెప్పుడున్ 26

క॥ వినయ భుజవిక్రమక్రమ
ఘనవితరణ రణ విహార కరుణాదికళా
జననస్థలులగు గుణములఁ
జెనుపొందఁగఁ జెప్పవలయు బిరుదావళికిన్ 27

క॥ సముచిత తాళదళంబులు
సమధికపటుగౌడరీతి సందర్భములున్
సుమనోభావంబొలుపుగ
సమరింపుఁడు కవులు ప్రాకృతాదులనైనన్ 28

తే. గీ. పద్యదళవాక్య తద్దళ పరిసమాప్తి
గదురుపట్లను నెడ నెడ గలుగవలయు
'ధీరగంభీర జయ దేవ దేవ' యనెడు
లలితసంబుద్ధి వచనము లొలయవలయు. 29

క॥ ఉచితవిభక్తికమును గుణ
రుచిరాలంకార రసనిరూఢము నాళీ
ర్వచనమ్మును నగుపద్యము
రచియింపఁగవలయు మొదల రంజనమొప్పన్. 30

ఈ బిరుదావళిలక్షణ ముదాహరణముతోఁగూడ రామయా
మాత్యుని కవితాలక్షణ సారచ్ఛందస్సునందిట్లున్నది—

బి రు దా వ ళి

కం॥ బహుభావల బహుబిరుదా
వహమగు భోగాత్తశస్త్ర వాహనవిద్యా
మహనీయత బిరుదావళి
సహసంబుగ భోగమాలి సరిగాఁ జెప్పన్.

క౦॥ శ్రీగౌరీశ్వరలక్ష్మీ
వాగీశ్వరనమిత చరణవన జాతీశా
భాగీరథీశిరశ్శ్రీ
భోగీశ్వరపదకనిఖిల భువనాధీశా!

గద్య— ఈశ త్రిపురాసురభంజనభక్తజనరంజన పుండరీకచర్మఖండ వసన సర్వదిగ్వసన సనకాదిమునిమనోలంకృత తరణిసుధవళ విదారణ అంధకాసురమర్దన ధనదమిత్రత్రయీమూలశిరః ప్రవర్తన క్రీడాలోల హాలాహాలభంజన భక్తజనరంజన పురందర బృందారకాదివంద్య దేవ.

కళిక— చండముండమస్తక ప్రచండఖండనైకవీర
దండితారిరక్త బీజదహనకరణ బాహుసార
త్రిభువనైక విజయమదన తృణగణీకృతప్రతాప
సదయదివిజ చింతామణి... ... ... ... ...

### భోగావళి

క౦॥ చెలువంబుగ భోగావళి
గలలక్షణములు త్రిఖండ గద్యంబులు షట్
దళకళికలు నందష్టము
గలిగి గుణావళి జగత్ప్రకటమై యొప్పున్.

మఱియును.

ఆ. వె. మొదలగద్య పద్యములఁ దదష్టకచతు
ర్దళములందు నొకటి గలుగఁగళిక
యును బరోపకార వినుతంబుగాగుణా
వళి రచింపవలయుఁ జెలువముగను.

ఇట్లనిన గుణావళికి త్రిఖండగద్యలు, షడ్దళకళికలు గలిగి భోగావళికైన సంఖ్యామితముగా గద్యకళిక లెనిమిది చెప్పునది. ఏది రచియించు కళికాంతమున నాద్యంతశ్లోకంబులు గలుగవలయు నిదియొక్క విధంబు. మఱియెనిమిది జేకులొండె నాల్గింటనొండెఁ బొలుపగు

గద్దెయు నీ సంఖ్యానుపాదంబులు గల వట్టికళికలు గూర్చి మొదటి శ్లోకంబుతో సంఘటితంబు చేసి చెప్పుట యొక్క విధంబును రెండు విధంబులుగా లక్ష్యంబులు చెప్పెద.

శ్లో॥ శ్రీరమ్యహర్మ్యశిఖరాంచిత చారుతారా
తారావలీలలితచందన కీర్తిపూరా
పూరాయమాణ కరుణామృతనేత్రసార
సారంగహస్తనిగమ స్తవ తే నమోఽస్తు.

గద్య-స్తుతివర-సకలనిగమశిఖవసంతసంతతక్రీడాలోలాయమానగంగా
తరంగ రంగత్సురంగసంగత భృంగిరిట రంభాద్యప్సరో
విచిత్రాభినయన వివిధప్రశస్త ప్రశస్తవర్తనకేళిపరి
శ్రాంత విరాజమానదేవ.

కళిక—మానానూన సముంచితగానా
గానకళాపరి కల్పితతానా
తానవితానహిత శ్రుతివీణా
వీణాలంకృత విశ్రుతహస్తా!

ఇవ్విధంబున విశేషంబుగా రచించునది.

## చక్రవాళము

చక్రవాళలక్షణం బెట్టిదనిన - [కవిజన చింతామణి]

సీ॥ కమనీయ మధురవాక్యము లాఱుభాషల
నాఱుపద్యంబులు నతిశయిల్ల
నవియుదాహరణంబు చెలువునఁ బదపదం
బునకును నందమై పొలుపుమిగులఁ
బద్యగద్యంబులఁ బల్లవోత్కళికల
సంబుద్ధినైన ప్రాసాదులమర
చక్రవాళముఁ జెప్పఁజనుఁ బద్యగద్యతా
ళానుతాళంబుల నభిమతముగ

నొక్క పద్యంబు నివి నాల్గు నోలిగూర్ప
నది చతుర్భద్రయగు దీని యట్ల పద్య
గద్యతాళానుతాళ సంగతులొనర్ప
నదియచతురంత రంబని యార్యజనులు.

ఎట్లనిన పాదంబు కడపటియక్షరంబులు తరువాతిపాదంబు కడపట మొదలం గలుగఁ జెప్పుటయు, నివ్విధంబున నొక్కపద్యంబును దానిముందట నెనిమిది తేకులుంగలిగి చక్రవాళానుబంధంబగు గద్యంబు నెనిమిది పాదంబుల నొప్పి కళికలంగలిగి యది సంబాధక్రమంబులుగ నాఱుభాషలఁజెప్ప నిట్టిశ్లోక గద్య కళికోత్కళికల సమూహంబు ఋతుసంఖ్యఁజెప్పునది. మఱి చతుర్భద్రంబునకు నొక్క పద్యంబును నాల్గుతేకుల గద్యయు, తాళాను తాళంబులనొప్పు కళికోత్కళికలు నొనరించి యిట్టిప్రోవులు నాలుగు గలుగం జెప్పునది. దీనికి చక్రవాళ క్రమాక్షరంబులు ప్రయోగింపవలదు. చతురంతంబును చతుర్భద్ర యట్ల యొనరింపందగు.

## చక్రవాళము - మదీయము

స్ర॥ భాషాషడ్విప్రయుక్తం ప్రతిపదకృతవిశ్రాంతి సంపుష్టపుష్పం
ఘోషే షడ్గద్యపద్యం గుణ గణ సహితం కోరకైః పల్లవైశ్చ
దోషైస్త్యాజ్యాగుణాఢ్యం స్తుతిపరమతసంతోషదం చక్రవాళం
భూషం నోసత్కవీనాం బుధజననుతసంబుద్ధియుక్తం బ్రువంతి.

శ్లో॥ జయతి జయతి జయద్విశ్వ సముదయ మాంతరంగస్థితప్రళయ
అయం సర్గస్థితిసమయే మయదను జనూతన వంశమధనకర.

గద్య—దేవరణప్రచండ కోదండ। కోదండదీక్షాగురుప్రసిద్ధ। సిద్ధ చారణ శుద్ధాంతరంగ ప్రశస్త మునిజనప్రసన్న। ప్రసన్న ముఖకమల కృతశ్లోకవిరాజిత। జిత విమతదితికుమార। మారసంహార మనోహరతారక బ్రహ్మస్వరూప। సర్వరూప వస్తువిస్తారిత మహాప్రదీపిత దేవ

కళిక

దీపరూపసుప్రబోధ ధిక్కృతాసురప్రతాప
తాపసప్రసన్నహృదయ ధవళ కమలచిత్స్వరూప
రూపపదఖిల ఘనవసుమరుత్సఖాయ మానకోప
కోపదూరచారుహారగుణ విరాజ మానచాప
చాపముక్తబాణ పరమ సహ్యతోగ్రవైరభూప
భూపకులలలామ నామ భూపహాతమునీంద్రతాప
తాపధామరప్రబోధ దండితారి కుల కలాప
లాపనప్రపంచ వికృత లక్ష్యమాణరిపువిహార.

ఉత్కళిక

పరిజనాయమానవివిధ
ధరణి ధరచలేంద్రవిబుధ
ధర్మమార్గ మార్గణైక
కర్మనిర్జితారిలోక
కల్పితద్వీసప్తలోక
కల్పితార్యలోక హైక
కలిత మహిత కేలిలోల
లలిత పదకరదలజాలా। దేవా.

గద్య-అపుండళి ? తలరాజాధికృత్యయోగ। విశాలవక్షస్థల। శ్రీవత్స లాంఛన। నమితజగత్త్రయ యదుకులదీపక। కమల భవ ప్రయత్న విఫలీకరణ। నూతనగోపాలశిశు వర్తక। కరుణా మయవిలోచన। నవనీతచోర। రణత్ కింకిణీ ఘంటారవనినద మధువిధమంజుమంజీర కలిత। కలిత వచోవిరాజమాన ఘోష। ఘోషావిశేషలాలన యశోదానంద కరబాలక్రీడాభి రామ। రామ దామోదర శ్రీధామ। రమణీయకందుక క్రీడాసమయ, సమాగతప్రలంబ దుష్క్రియ నిర్వాపణ వినోదా। దేవ।

### కళిక

దనుజలలనానల్ప తల్పవిద్రవవిభవ
వననిధి దనుహరణముని సురపునఃప్రభవ
వనితాసహస్రభావజ కేళివిశ్రామ
మనసిజ ? భవకోటిమయ దివ్యగురుధామ
మకరకుండల రత్నమండల ద్యుతిభాస
సకలసుకవిస్తుత్యసంవికాసమలహాస
సమర నిర్జిత కంస సౌధదుర్భరవీర
రమణీయ సుకుమార రచితముక్తాహార । దేవ

### ఉత్కళిక

రక్షణబకహర రక్షిత సురవర
రవిశశిలోచన నరసురపూజిత
తరళమణిప్రభ భరత శుభా !
భరతకులసరసీహిమకర
కరకలితరథాంగ శంఖ ఖడ్గధర
ధరణీ ధర భరణ ఫణివర
వరభూషణ హృదయ వనజాత

గద్య— దేవ ! తమాలపల్లవప్రభాసిత । తనుచ్ఛాయావిరాజిత తమః పుంజ మంజు మంజరీ విచిత్రరత్న కిరీట కోటివిభ్రాజమాన శిరోరుహా । హార మకుటఘటిత శశిరేఖావైఖరీ లలాట పట్టికా సంఘటిత । త్రిపుండ్ర రేఖాలంకార । రణత్ భృంగ సంగీత మంగళ పుండరీక విశాలలోచన నవచరణ రమణీయ ప్రమోదలహరీ సంస్మిత కౌముదీ రమణీయక వదనపరిపూర్ణ సుమయూఖ । ఖచితనూత్నరత్నప్రభా మండిత గండపాలి లాలిత చంపక ప్రసూననాసాభాసుర । సురమహీరుహ కిసలయరుచిరారుణకోమలాధర రత్నరాజి విరాజమానపద కమల హారినీలముక్తాలంకారగ్రైవేయ వైజయంతీసముచిత

కంబుగ్రీవ। వక్షోలక్షిత శ్రీవత్సలాంఛన। నవరత్నవిచిత్ర లయస్వర మనోహర సువర్ణవేణు విరాజిత కంకణ ఝుంకార మణి మయాంగుళీయక కేయూరశోభిత మందారశాఖా సంయుక్త బాహుయుగళ లలిత సురసత్కమనీయ వర్త కీర్తన। నతనాభిసరోవరహరి సోపాన సమాన త్రివళిరోమ రాజి విరాజిత। తరళ తారకా కాంతి పూరసువర్ణరోచిస్ఫార చారుపీతాంబర స్ఫురత్కటిద్వయయుగ గరుడ గంధర్వ గీర్వాణ కోటి కోటీర మరీచిసంకలిత తరుణ తరణి కిరణ రుచిర చిరద నూపురకటి ప్రభాజంఘాల జంఘారమణీయ భువన పావన తరంగిణీ మంగళోదయస్నాన। నానా నిగమ స్తూయమాన శంఖచక్రాది వివిధలాంఛనోదంచిత తరుణపల్లవ మృదులనక్షత్రాదతులన ఖముఖరాంగుళి ప్రఫుల్ల త్రిభంగ సంగతపాదారవింద దమశమసంపన్న మునిప్రసన్న దేవ।

కళిక

సన్నద్ధ చాణూర సంహారఘనరూప
పన్నగాధిపతల్ప పావనమహద్రూప
పరమేశ పరమాత్మ పరమపద సురవరద
దరహాసచంద్రికా ధవళమునిముఖ కుముద
దనుజవనదహన పరతత్త్వ వరహృత్సదన
ననమదహిత ప్రహరణ విషదభజనజిన
నలిన వనకమలహితనాగేంద్ర ఫణిదళన
నలిన భవదివిజగణ నమిత ఖగపతిగమన

ఉత్కళిక

నరమనోహరకలన
నరరూపరిపుదళన
నయవిక్రమోదార
భయచక్రహతవైర

రిపుమత్తనిజలోక

... ... ...

కలితచిన్మయరూప

ఫలిత కల్పితరూప

శ్లో॥ పరమాహ్లాదరసప్రపూత విలసత్ప్రహ్లాదచేతస్సర
స్సరసీజాత మధుప్రమోదమధులిట్ సౌభాగ్యలక్ష్మీవరా
వరదానస్థిత హస్తహస్తి వరదవ్యగ్రగ్రగాహాని
ర్వ్యరభశ్చక్ర విభక్తి దేహహృత పారావారదైత్యేశ్వరా.

గద్య—రమాకపోల మకరికాపత్ర వల్లీమతల్లికా నల్లలిత హస్త
పల్లవ వసుంధరాధార సౌదామినీ నూతనలతాశోభిత ప్రసర
ప్రఫుల్ల హల్లచ్ఛదన సదమలనఖముఖ విలసిత కమలాలంకృత
వీణాప్రవాళవల్లకీనినదవేణునాద తన్మయప్రభావ యోగీం
ద్రనికురుంబపదబిల జంతుసంతాన సంతానభూజాత ఛాయా
సంజాత సంతోషయోషిజ్జన గోపాలపరంపరా మధ్యపరి
భ్రమరాసక్రీడాభిరామ దేవ.

కళిక

రామదామోదర శ్రవణమంగళనామ
నామ చింతారత్ననందిత గుణస్తోమ
సోమశేఖర పరిష్టుత కామినీనామ
కామజనక తమాకరనీలమణిధామ
మదవదసురానికర మథన చక్రస్ఫార
రదనవిలసిత కాంతిరమణీయమనసార
సారసామలచంద్ర చంద్రికానీహార
హారనిర్మల కీర్తి హారసద్గుణహార

ఉత్కళిక

రజతగిరి నిలయ ముని
నిజహృదయ సదన జన

కముఖసరణిగత తను
విభవభవరహిత తత
సుషిరఘన విततరత
లలితతను మహిత హిత
నలినచతురజననత
సులభబహుకలన నలి
నభవ కమలలోచన నలి
నాక్షీవామభాగనర దేహ
హలధరధనంజయాత్మక
కలుషవిధ్వంసనకలకమనీయ

గద్య—కమనీయగుణకలాప। పరంజ్యోతిస్స్వరూప। పరమభట్టారక। కంసమర్దన। నరభోజనకామినీప్రాణహరణ। రక్షోత్తాపయమళార్జునభంజన। జనవిద్విషధేనుకాసుర హరణైకశార్దూల। లలనాముఖ కమలమిత్ర। త్రయీమూర్తిస్స్వరూప। పరవీరభయంకర। కరకలిత శంఖచక్రారవింద। దళిత బలవచ్చాణూరముష్టికాసుర। సురపతి సంక్రీడనోల్లాసభాసుర। రణద్వేణువీణా నాదమోదితవల్లవీమనోవల్లభ। భంజిత కాళీశ్వరపౌండ్రక నరకజరాసంధబంధుర చేదీశ్వర రమణీయవిగ్రహ దేవ.

కళిక

హరమనోహర రామ నామసహస్రసంస్తుత ... ...
తరుణతరణి కళావిలాసిత తత్త్వనిర్ణయ బోధశోభిత
తనుమయాఖిల భూతతత్త్వ వితానవినిర్మైకవిగ్రహ ?
హననరక్షణజనన కరణమహావిభూతి సమేత వామదేహ ?
హవ్యకవ్యముఖ ప్రతుష్టసహస్రలోచన ముఖముఖాశన
నవ్యదివ్యవినోదమోదిత నారదాదిమునీంద్రసేవిత
నరసురాసుర సిద్ధకిన్నర నాగభోగి భవాత్మభావన
నవపరిగ్రహణైక సూతరణక్రియా మహనీయకారణ। దేవ

## ఉత్కళిక

నతసన్మౌని జనమనసిదీపిక
కలివినోద వికారరూపక
కనదశిక్షిత మహితశాత్రవ
వనమయూరకలాపశుభవన
నవసుధాకర చారుపుండ్రక
కవిజనస్తుత వచనదీపక
కమలలోచన విమతమోచన
నమితసజ్జన శమితదుర్జన

శ్లో॥ జననమరణదుఃఖచ్ఛన్న సంసార మాయా
జనిత నితర సౌఖ్యజ్ఞాన సంపన్న మోహాః
హాననముఖవికారాహంకృతో ? హంహార స్త్వత్
నిగమవినుత దేవద్భోగ దీపోమహాస్తే ?

గద్య— స్మితవదనచంద్రికా సముత్ఫుల్లఘోష యోషిజ్జన నయనోత్పల లక్షణ లక్షిత సకల నిగమాపహారణ సురరిపుప్రాణాపహారణ ప్రథమావతార। రక్షస్సుపర్వ పర్వీకర నేత్ర సత్రిత మందర మహానగ సంరక్షణాయమానద్వితీయావతార। రత్నసాను శిఖర చరన్మహాసత్త్వ దైతేయ ఘాతోద్ధూతసీమాతి విక్రమ మహార్ణవమగ్న భూమండల సముద్ధరతృతీయావతార। రక్షోవక్షస్థల విదారణ చతుర్థావతార। రమణీయ యజ్ఞోపవీత మౌంజీ కౌపీన ఛత్రక మండలు పవిత్ర చరిత్ర శ్రుతివచన సఖసంకలిత వాచామాధురీ ధురీణ త్రిపద పరిమిత బలిప్రదత్త మహీమండలస్వీకృత సమస్త భువనపంచావతార। రత్నగర్భ నిర్మల ధర్మ దుర్మండలేశ్వర పరిక్షయ నిష్ఠాగరిష్ఠ షష్ఠావతార। రామాభిరామ చంద్ర సాంద్ర చంద్రికాముఖ పతిత దశవదన ప్రముఖ సకలదనుజ సరసిజ ప్రదీప్తస ప్తమావతార। రణప్రచండ భుజావిష్టంభ వరిష్ఠ

ప్రదిష్టముష్టికాసుర ధేనుకాసురమహాత్ప్రలంబ బంధుర కేశి
శాసి సకలప్రముఖ మఖవద్విపమహావిశేష శోషీకరణ జఠరా
నందస్వరూపాష్టమావతార। రమణ పతివ్రతత్వ నిరాంతక
భువనభయంకర పురత్రయోపసంహార మిత్ర భూతనవమావ
తార। రంగత్తురంగఖురపుర పాటిత నిశాట తుచ్ఛమ్లేచ్ఛ శిక్ష
దక్ష కలికాలావసాన సంక్రీడనోన్మాద భవిష్యద్దశమావతార।
రచిత దశావతారాది వివిధలోక రక్షణ మానూనవైభవ।
దేవా!

### కళిక

వసుమతీ కమలానివాసినీ ముఖకమల
లసదమర కుసుమ రసలసిత మధుకర విమల
విమల భవహిమకరణ మంజునిగ్రహజాల
లలనా మనోహరాలస సమంచితలీల
లీలావతార పాలితలోక సుశ్లోక
కలకంద కల్యాణ (కల్యాణ) మయనాక
నాకీశరక్షచరణ శ్రీమనోహర
రాకాసుధాకర రమణీయ ముఖసాంద్ర

### ఉత్కళిక

రతిరాజ నతరూప
పతగవాహన పాప
పశులోక శార్దూల
లసిత విక్రమలోల
లంకాపురాధీశ
శంకాభయవినాశ
శరణభయహరనైక
కరుణామృతాలోక

కందము—కలిత సుసంప్లాలన స
ల్లలితత్సంజనక వివిధ లక్ష్మీనాథా
కలిత నిజభక్త మధుకర
సులభ శ్రీపాద పంకజోదయ జయతి.

## చతుర్భద్రము

శ్లో॥ శ్రీమత్కౌశిక నీల నీలరుచిరగ్రీవాయ దేవాసుర
స్తోమానేక మునీంద్రసిద్ధగణ సంస్తుత్యాయ నిత్యాత్మనే
రామాలక్షణ లక్షితార్ధ వపుషే రాజీవ రాజేలస
ద్భామాభోగ పరిద్వరాయ ప్రథమాసీమ్నేతిధామ్నే నమః

గద్య— దేవ! పురందరకరీంద్ర చంద్రకాంతి కాంతా సంక్రాంత సంతాన శాఖా మంగళ సంగీత సంగత భృంగాంగనారంజిత వికచ సురభి కుసుమ బహుపరిమళావాసితా సరళ దిగంతరాళ మణిమయ ప్రాకారతోరణాట్టాలక గోపురద్వార సమీచీన విచిత్ర సువర్ణరమ్యవైడూర్య వేదికాసింహాసనాసీన। నలిన భవవదన సదమల కేసర విరాజిత బిసప్రసూన మంజరీ మ్ముదిత సరస్వతీ విభ్రాజమాన పవిత్రస్తోత్ర సూత్రసంకలిత వివిధగుణగణాలంకార రమామనోహర। హరినీల దివ్యబాణ ప్రధాన సముజ్జ్వల రత్నసాను కోదండ మండిత సదమల భుజాదండ డమరుత్రిశూల ఖట్వాంగ పరశు కపాలవరదాభయ తరుణహరిణ కమల ఖడ్గాయుధ ఫణి ఫణావళీ లలిత మణిమయమండనాభిరామ కోమలహస్తారవింద దళిత దశగ్రీవ భుజాటోప పరంజ్యోతిరూపా! దేవ!

## కళిక

కాలానల కీలాహత ... ... మకరధ్వజ
హేలాధృత హాలాహల శూలాయుధ వృషభధ్వజ
దోషాకర భాషావర వేషామహా నిగమస్తుత
దోషాకర శేషాహి మ నీషాధిపవిభవ స్తుత

## ఉత్కళిక

అంబుజాక్ష నయనార్చిత పాదా
కంబళాశ్వతరగాయక మోదా
తుంబురు వీణాతూర్య వినోదా
శంబరారి మదసత్త్వ వినోదా

కళికోత్కళికలు నాలుగునొకవంకయగు. అట్టినాలుగు గలుగంజెప్పిన చతుర్భద్రము. అట్లుచతురంతరంబును రచియింపనగు. మఱికళికోత్తరంబున నాలుగు రేకుల నమరిన గద్యంబును నట్లచతుష్పాదంబులు గలిగిన కళికయు నొక్క జోకగావించి యిట్టివి పదియాఱు గలుగ జెప్పవలయు. ఇందు మొదలం గడపట నొక్కొక పద్యంబు గాని మఱియున్నచోటువలవదు గావున యిట్లురచించునది.

కం॥ ఆద్యంత పద్యముత్తర
గద్యంబును తడవసంఖ్య గద్యాంతమునన్
హృద్యమయిన కళికలునున్
నాద్యులు పౌరోత్తరమున కని రిరవనుచున్.

## త్యాగఘోష

(మదీయము) ఒక్కపద్యంబు గద్యయు, నాల్గుపాదంబుల కళికయు, గలుగంజెప్పి యిట్టివి నాల్గుగలుగంజెప్పవలయు నది చతుర్భద్ర భంగిని లక్షణయుక్తంబై త్యాగాదిగుణములు గలుగ నుడివినం త్యాగ ఘోషయని కవివరులు పల్కుదురు.

కవిజన చింతామణి—

క॥ అనుతాళరహితమై యొ
ప్పిననది చతుర్భద్రమనగ బెంపగుత్యాగా
ది నుతులను ద్యాగఘోషం
బనుచు కవీశ్వరులచేత నభిమతమయ్యెన్.

## జయఘోష

చతుర్భద్ర భంగిన శ్లోక గద్య కళికోత్కళికలు మూఁకలు నాల్గు చెప్పునది. ఇందు నాల్గు దిక్కులును పర్వతవనసరోవరాది వర్ణనయు దివ్యభూముల విశేషంబులును, దిగ్విజయాది పరాక్రమంబులు గలుగఁ జెప్పవలయునండ్రు.

కవిజనచింతామణి—

కం॥ నాలుగు నాలుగుగద్దెలు
నాలుగు దిక్కులనెసంగ నవవర్ణనలన్
మేలగుగద్యముపద్యము
జాలవిభక్తాలిఁ జెప్ప జయఘోషయగున్.

## రంగఘోష

నాట్యప్రసంగాదులయందుం జెప్పందగు.

వ. రగడయెట్లనిన - రగడ, మొదల నొక్కపద్యంబు గలిగియున్న తావుల బ్రయోగింపక, వళిప్రాసంబులు గలిగి తాళమానంబై పదాఱు పాదంబులు రగడలు, నాలుగు నొక్కపద్యంబు ద్విరదగతియు, హయచారియు హయగతియు తురగవల్గరియు జయఘోషయు, జయమంగళయు ననంబరగిన ఋషి సంఖ్యానామంబుల పేర నడకలుగలవని వెనుక జెప్పితింగావున నట్లయొనరించునది.

కవిజనచింతామణి

ఆ. వె. యతులుప్రాసములును నమరవర్ణంబులు
నమర మూఁడు నాల్గు నైదు మాత్ర
లొనరి తాళమానమునఁ బద్యమున తుది
మొదలఁ జెప్పరగడ గదియు మిగుల

కవితాలక్షణ సారచ్ఛందస్సు గద్య—

ఇది శ్రీవిష్ణు చరణారవిందయుగళ నిరంతర శేష విశేషవాత్సల్య సుకవిజన వినుతచారిత్ర హారితసగోత్ర ప్రవర్ధమాన నిత్య సత్యవ్రతకుతూహల అనంతామాత్య పుత్ర రామయనామధేయ ప్రణీతంబైన కవితాలక్షణ సారచ్ఛందస్సున సప్తమాధ్యాయము.

(ఆంధ్రసాహిత్య పరిషత్పుస్తక భాండాగారము సంఖ్య 4478. తాళపత్ర ప్రతి నుండి యథామాతృకముగ సముద్ధృతము.)

---

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయము,
విభాగము ........................
విభాగ సంఖ్య ........................